
# లోకానికి నేనే వెలుగు


## శ్రీసభ సినడాలిటీ : సహవాసం, భాగస్వామ్యం మరియు తెలుగు ప్రాంతంలో ప్రేషిత కార్యం




Synod 2021 2024

For a synodal Church

communion | participation | mission




సంపుటి : 45 అక్టోబర్ - డిసెంబర్ 2022 సంచిక : 4

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు

## ప్రచురణ

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయ ప్రచురణలు
రామాంతపురం, హైదరాబాదు.

## సంపాదక వర్గం :

ఫాదర్ పిల్లి అంతోని దాస్
ఫాదర్ దాసి సురేష్ కుమార్
ఫాదర్ కుర్మ తోమస్
ఫాదర్ సగినాల ప్రకాష్

## గురు విద్యార్థుల బృందం :

బ్రదర్ బొమ్ము మత్తయి
బ్రదర్ కదిరేపోగు జయన్న
బ్రదర్ రామంచ శరత్ కుమార్
బ్రదర్ బాపనపాటి అలెక్స్
బ్రదర్ కంది కిషోర్
బ్రదర్ కోడిగంటి శౌరి నిఖిల్ తేజ
బ్రదర్ చాట్ల అలెగ్జాండర్
బ్రదర్ నెకూరి జాయ్ చందు
బ్రదర్ పెండేల ఉమేష్ చంద్ర
బ్రదర్ వంపుగుళ్ళ ప్రదీప్‌కుమార్
బ్రదర్ పచ్చిగొర్ల ఒబేజ్
బ్రదర్ పగుర్ల భానుప్రసాద్
బ్రదర్ పెంటారెడ్డి బాల సంజయ్
బ్రదర్ బడిపాటి జాకబ్

## చందా వివరములు

సంవత్సరానికి మీ చందాను రూ॥ 100/- యం.ఓ., డి.డి.ల ద్వారా
**St. John's Regional Seminary Society, Hyderabad**
పేరున పంపించి మమ్మల్ని ప్రోత్సహించమనవి. అన్ని సంప్రదింపులకు
మరియు మీ విరాళము పంపవలసిన అడ్రస్:


**St. John's Regional Seminary**
Ramanthapur, Hyderabad - 500 013.
Ph: 91-040-29561761, 29561762
e-mail: stjohnshyd2@gmail.com

# లోకానికి నేనే వెలుగు

సంపుటి : 45 అక్టోబరు-డిసెంబర్ 2022 సంచిక : 4

## శ్రీసభ సినడాలిటీ : సహవాసం, భాగస్వామ్యం
## మరియు తెలుగు ప్రాంతంలో ప్రేషితకార్యం

**ఫాదర్ దాసి సురేష్ కుమార్**
సంచిక సంపాదకులు

**ఫాదర్ పిల్లి అంతోని దాస్**
ప్రధాన సంపాదకులు

భక్త యోహాను ప్రచురణలు, భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామాంతపురం, హైదరాబాదు-500 013.
ఫోన్ : 91-040-29561761, 29561762
E-mail : stjohnshyd2@gmail.com
Website : stjohnseminary.org

# విషయసూచిక

**సంపాదకీయం**

*– ఫాదర్ దాసి సురేష్ కుమార్, M.Th., Ph.D.*......................**03**

**ఉద్ఘాటన పత్రం**

*– ఫాదర్ రెడ్డిమాసు పాపయ్య, S.T.L., S.T.D.*.......................**05**

**1. దైవవాక్యంలో, సాంప్రదాయంలో మరియు చరిత్రలో సినడాలిటి**

*– ఫాదర్ నరిశెట్టి గోవ శౌరయ్య, M.S.F.S., S.T.D.*............**17**

**2. సినడాలిటి యొక్క వేదాంత శాస్త్రం: ఆగమనం మరియు నిష్క్రమణ స్థానం**

*– ఫాదర్ వల్లి విజయ జోజిబాబు, S.T.L., S.T.D.*...............**43**

**3. సినడాలిటి : సిలువనాథుని శ్రీకారంతో నీతియుక్తమైన మార్పు**

*– ఫాదర్ జోస్ డి. మలియేకల్, S.D.B., M.Ph., Ph.D.*........**56**

**4. సినడాలిటి – కలిసి పయనించుదాం క్రీస్తులో వ్రేళ్ళూను-కొనుట, పరిశుద్ధాత్మచే నడిపించబడుట**

*– ఫాదర్ గోపు ప్రవీణ్, O.F.M .,Cap., S.T.L.*.....................**81**

**5. కలిసిపయనించుట (Synodality): శ్రీసభ చట్టము**

*– ఫాదర్ తోమస్ కుర్మా, LL.B., J.C.D.*.........................**101**

**6. కలిసినడచే శ్రీసభ – మతపరమైన జీవితంలో ఎదుర్కొనే సవాళ్ళు మరియు పరిణామాలు**

*– ఫాదర్ మేడంకి ఆనంద్ ఆంధ్రు, S.T.L., S.T.D.*............**116**

# సంపాదకీయం



మానవ జీవితం ఒక ప్రయాణం. ఈ ప్రయాణంలో ఎన్నో ఆటుపోటులు, చేర్పులు మార్పులు, కాని చివరకు తన గమ్యం అనగా సృష్టి కర్తను చేరుకోకలిగినప్పుడే జీవితం సార్థకం అవుతుంది. ఈ ప్రయాణం అనేది ఒంటరిది కాదు. మానవుడు ఒంటరిగా ఏది సాధించలేడు. దైవకృప మరియు తోటి మానవుని సహకారం ఎంతో అవసరం. అప్పుడే మానవుడు అద్భుతాలను చవిచూడగలగుతాడు. ఏదైనా ఒక కార్యమును సాధించాలి అంటే ఒక కోణం నుంచే దానిని ప్రయత్నిస్తే సరిపోదు. వివిధ కోణాల నుండి ఆలోచించి ప్రయత్నిస్తే అద్భుత ఫలితాలను తప్పక సాధిస్తాం. దీనికి చక్కటి ఉదాహరణ ఇప్పుడు శ్రీసభలో జరుగుతున్నటువంటి "కలిసి పయనించుదాం" అనే ఒక విప్లవాత్మకమైన 2021-2024 పీఠాధిపతుల సమాఖ్య.

సహవాసము, భాగస్వామ్యము మరియు ప్రేషితకార్యము అనే ఈ మూడు అంశాలపై ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఈ ప్రక్రియ ప్రారంభం నుండి ఇప్పటి వరకు అనేక కోణాల నుండి ఎంతో మంది తమ భావాలను వ్యక్త పరిచారు. ప్రతి కోణాల నుండి పవిత్రాత్మ ప్రేరణను పొంది కొన్ని మార్పులను చేర్పులను చేస్తూ, ఈ సినడ్ ప్రక్రియను ముందుకు కొనసాగించడం జరుగుతుంది. అయితే, ఇది ఇలా వుండగా, తెలుగు శ్రీసభలో ఈ ప్రక్రియను మరింత పటిష్టం చేసే క్రమంలో ఈ "కలిసి పయనించుదాం" అనే అంశాన్ని అతి ముఖ్యమైన దైవశాస్త్ర కోణంలో పరిశీలించి, దైవ ధృక్పదంతో ఎలా ముందుకు వెళ్ళాలో, అలాగే, దైవశాస్త్రంలోని వివిధ శాఖల కోణాల నుండి పరిశీలించి అవి ఎటువంటి భావనను వ్యక్తపరుస్తున్నాయి అని పరిశీలించి, వాటిని ఆధారం చేసుకొని ఏ విధంగా ఆచరణలో పెట్టాలో, నిపుణులు అనుభవ పూర్వకంగా తమ ఆలోచనలు, అభిప్రాయాలు మరియు సూచనలు ఇవ్వటం జరిగింది.

దైవార్చన శాస్త్రం ప్రకారం చూసుకుంటే శ్రీసభ జీవితంలో మరియు దైవ ఆరాధనలో ఈ అంశం ఏ విధంగా మిళితం అయివుంది, అలాగే ఒకే మందగా ఒకే కాపరి మార్గంలో ఎలా ప్రయాణించాలో దైవార్చన శాస్త్ర థృక్పదం ఆధారంగా వివరించటం జరిగింది. అలాగే శ్రీసభ చట్ట ప్రకారం వీనిని ఏ విధంగా అర్థం చేసుకొని ఆచరణలో పెట్టాలో చక్కగా వివరించడం జరిగింది. ఇలా వివిధ దైవశాస్త్ర విభాగాలు, వాటి థృక్పదాలను ఆధారం చేసుకొని ఏ విధంగా ఈ "కలిసి పయనించుదాం", అనే అంశం కార్యరూపం దాల్చాలో ఈ పుస్తకంలో పొందుపరచిన వ్యాసాల ద్వారా చక్కగా వివరించడం జరిగింది.

ఈ సందర్భంగా తెలుగు శ్రీసభలో ఈ అంశాన్ని మరింత లోతుగా అర్థం చేసుకొని, పఠిష్టపరచడానికి తెలుగు కతోలిక దైవశాస్త్ర సమాఖ్య 2022లో "సినడాలిటి – దైవశాస్త్ర థృక్పధంలో", అను సదస్సును, జ్యోతిర్మయి సెంటర్, సిఖ్ విలేజ్, సికింద్రాబాద్, 28–29 సెప్టెంబర్, 2022 తేదిలలో ఆరుగురు ఉపన్యసితుల ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. పత్ర వ్యాసాలను అచ్చువేయుటకు అనుమతించిన విభాగ అద్యక్షులు మహా పూజ్యశ్రీ ప్రకాష్ మల్లవరపు, విశాఖపట్టణం అగ్రపీఠాధిపతులకు, ప్రప్రధముగా హృదయ పూర్వక అభినందనలు. అలాగే ముద్రణకు మనస్ఫూర్తిగా అంగీకరించిన విభాగ అభినయకార్యదర్శి గురుశ్రీ రెడ్డిమాసు పాపయ్య గారికి కృతజ్ఞాతాంజలులు. ఈ సదస్సులో ఉపన్యశించిన వ్యక్తులు : గురుశ్రీ నరిశెట్టి గోవ శౌరయ్య MSFS, గురుశ్రీ వల్లి విజయ జోజిబాబు, గురుశ్రీ జోస్ డి. మలియేకల్, SDB, గురుశ్రీ ప్రవీణ్ గోపు, OFM Cap, గురుశ్రీ తోమాస్ కుర్మ, గురుశ్రీ మేడంకి ఆనంద్ ఆంద్రు మరియు ఈ ఉపన్యాసాలను తెలుగులో అనువదించిన బ్రదర్ కొమ్మెర పవన్, బ్రదర్ కారసాల విజయ్‌బాబు, బ్రదర్ చాట్ల అలెగ్జాండర్, బ్రదర్ వంపుగళ్ళ ప్రదీప్ కుమార్‌కి మా ప్రశంసలను అందిస్తున్నాము.

భాగసామ్య శ్రీసభకు "సినడాలిటి 2021–2024" ప్రక్రియద్వారా జరుగు ప్రయత్నంలో ఈ పుస్తకం దోహదపడగలదని ఆశిస్తూ,

ప్రభు సేవలో
**ఫాదర్ దాసి సురేష్ కుమార్**
సంచిక సంపాదకులు

# ఉద్ఘాటన పత్రం



కతోలిక పీఠాధిపతుల సమాఖ్య - కతోలిక సిద్ధాంత, దైవశాస్త్ర విభాగ అధీకృతులయిన మల్లవరపు ప్రకాష్ అగ్రపీఠాధిపతుల అధ్యక్షతన, ఫాదర్ రెడ్డిమాసు పాపయ్య గారి పర్యవేక్షణలో ఎనిమిదవ సదస్సు, 28-29 సెప్టెంబర్ 2022 జ్యోతిర్మయి సెంటర్, సిఖ్ విలేజ్, సికింద్రాబాద్‌లో జరిగినది. దీనిలో 27 మంది పాల్గొన్నారు.

ఈ సదస్సు ఫ్రాన్సిస్ పాపుగారు ప్రారంభించిన "శ్రీసభ సినడాలిటి: సహవాసం, భాగస్వామ్యం మరియు తెలుగు ప్రాంతంలో ప్రేషిత కార్యం" అను అంశంపై మరియు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతంలోని శ్రీసభ ప్రబోధ పయనం కోసం నూతన మార్గాలను అందించే కార్యక్రమ ప్రాముఖ్యతను, కార్యాచరణ అంశాల ద్వారా ఏ విధంగా లబ్ధిపొందగలదని ఆరుగురు వక్తలు చక్కని వ్యాసాలను అందించారు. ఈ సంవత్సరం హైదరాబాద్ అతిమేత్రానులు మహాఘనత వహించిన కార్డినల్ పూల అంతోని గారు సభికులను ఉద్దేశించి సినడాలిటి గురించి ప్రసంగించారు, వారి ప్రసంగ సారాంశాన్ని కూడా ఇక్కడ పొందుపరుస్తున్నాము. బృంద చర్చలందు స్థానిక శ్రీసభ ఎదుర్కొంటున్న సవాళ్ళను గుర్తించి, రాగల మార్పులను జాగ్రత్తగా పరిశీలించి ఎంచుకోవలసిన విషయాలను పేర్కొంటూ, అనవసరమగు విషయాలను తిరస్కరించి తమ తమ అభిప్రాయాలను ఉగ్గడించారు.

## 1. పత్రాలు - వాక్కృతులు

ఈ సదస్సులో దైవశాస్త్ర నిపుణులైన ఆరుగురు వక్తలు "శ్రీసభ సినడాలిటి: సహవాసం, భాగస్వామ్యం మరియు ప్రేషిత కార్యం" పత్రాన్ని ఆధారము

చేసుకొని పరిశోధనాత్మకంగా ఉభయ రాష్ట్రాల శ్రీసభను దృష్టిలో ఉంచుకొని ప్రయోజిత పాత్రలను సమర్పించారు.

## 1.1 మహా ఘనత వహించిన కార్డినల్ పూల అంతోని గారు సభికులను ఉద్దేశించి సినడాలిటీ మీద సారాంశం

ఫ్రాన్సిస్ పాపుగారు తన పోంటీఫికెట్ ప్రారంభం నుండి ముఖ్యంగా "కలిసి పయనించు శ్రీసభ" అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను స్పష్టంగా గ్రహించారు. ఇది పాలక సంస్థ యెక్క అంతర్దృష్టుల యెక్క చట్టబద్ధమైన అభివృద్ధి మాత్రమే కాదు, ఇది శ్రీసభ గురించి పావన జనకులు ఫ్రాన్సిస్ గారి దృష్టిలోని ప్రేషిత కార్యం యెక్క భాగం. అటువంటి శ్రీసభ అనేది గాయపడిన మరియు దుర్బలమైన ప్రపంచానికి రక్షణాత్మక ప్రేమలో పరిచర్యలోకి పునరుత్థానమైన ప్రభువును అందించేది.

కలిసిపయనించుట అనే ప్రేషితకార్య సేవ ద్వారా క్రీస్తు ప్రభుని యెక్క పరిపూర్ణ శరీరం యెక్క అనుగ్రహాలను గ్రహించే మార్గం. ఇది శ్రీసభ యెక్క గాయాలను స్వస్థత పరిచే మార్గం. శ్రీసభ ఎంత సంపూర్ణంగా కలిసిపయనించే జీవితాన్ని గడపగలిగితే, అది మన ఉమ్మడి ఇంటి సంరక్షణను కలిగి ఉన్న మానవత్వం యొక్క అంతిమ వాస్తవికత అయిన 'సౌభ్రాతృత్వం' లేదా సంఘీభావం ప్రజలందరికీ సంకేతంగా ఉంటుంది. ఇతర మతాలు మరియు దేశాలతో కలిసి, వారి పాలక తత్వం మరియు కట్టుబాట్లు ఏమైనప్పటికీ, శ్రీసభ అందరు అభివృద్ధి చెందడానికి మార్గాలను కలిగి ఉన్న ఉమ్మడి ఇంటిని నిర్మించడానికి కట్టుబడి ఉంది. ఇది అసాధ్యమైన అదర్శం కాదు; ఇది విశ్వ ప్రపంచ జీవితం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన క్రీస్తుపై మనకున్న విశ్వాసం నుండి నేరుగా ఉద్భవించింది. దేవుని కృప నుండి స్వతంత్రగా దేవుడు కోరుకునే ఉద్ధేశ్యాన్ని మానవాళి సాధించలేదని శ్రీసభకు తెలుసు. శ్రీసభ స్వయంగా చురుకైన మూలం మరియు సంకేతం.

అయితే, ఫ్రాన్సిస్ పాపుగారు చేపట్టిన పని ఏమిటంటే, మొత్తం శ్రీసభ తను కలిసిపయనించు స్వభావాన్ని గ్రహించడంలో ఎలా సహాయపడాలి? ఇది పీఠాధిపతుల సలహాసమితిని దాటి ప్రతి మేత్రాసన మరియు విచారణ

యొక్క సాధారణ జీవితంలోకి చేరుకుంటుంది. శ్రీసభలోని సభ్యులందరూ కలిసిపయనించు జీవితంలో పాలుపంచుకునే మార్గాలను కనుగొని, అభివృద్ధి చేయవలసి ఉంటుంది, దాని నిర్మాణాలలో అధికారికంగా మాత్రమే కాకుండ శ్రీసభ అధ్యాత్మికత మరియు ప్రేషిత కార్యానికి కృషి చెయ్యాలి. కలిసిపయనించుట అనేది శ్రీసభ జీవనంలో ఒక లక్షణం మాత్రమే కాదు, అది మనం శ్రీసభగా ఉండే మార్గంగా మారాలి. మనందరికి, కలిసిపయనించుట అనేది పరివర్తన (రూపాంతరం) ప్రక్రియను కలిగి ఉంటుంది. సంఘ జీవితంలో ఆత్మ చురుకుగా ఉండే విధానాన్ని కనుగొనడం, మన సాధారణ సామాజిక, రాజకీయలకు మించి కొత్త లేదా ప్రత్యామ్నాయ అవగాహన మరియు పరస్పర చర్యలకు మనల్ని అహ్వానిస్తుంది. మరియు మతపరమైన అలవాట్లు కూడా, మన సంస్కృతి యొక్క కట్టుబాటును గుర్తించడానికి వచ్చిన అపనమ్మకం మరియు అనుమానం, వాఖ్యానం యొక్క అడ్డంకులను అధిగమించడానికి మనల్ని కదిలిస్తాయి. మరో మాటలో చెప్పాలంటే, సంస్కరణ లేదా అభివృద్ధికంటే మరేదాంట్లోనైన ప్రవేశించమని కలిసిపయనించుట మనకు పిలుపునిస్తుంది. శ్రీసభని నిజమైన ప్రేమ సమాజంగా మార్చడానికి దయ మరియు ధైరాన్ని కోరుతూ, ఇతర వాటి పట్ల నిష్కాపటతతో, పాలించే బదులు సేవ చేయాలనే సుముఖతతో, మరియు అయన సత్యానికి కట్టుబడి, క్రీస్తును అనుసరించాలనే కోరుతుంది. మన స్వంత రక్షణ మాత్రం కాక స్త్రీ, పురుషులందరికీ, ముఖ్యంగా మరిచిపోయిన, అణచివేయబడిన మరియు దోపిడీకి గురైన వారికి నమ్మకంగా ఉండాలి. శ్రీసభతో మళ్లీ ప్రేమలో పడాలని మరియు క్రీస్తులాగే అమెను ప్రేమించాలని కలిసిపయనించుట మనల్ని అహ్వానిస్తుంది.

విశ్వాసం, నమ్మిక మరియు ప్రేమ యొక్క విశ్వాస ప్రమాణాలు అన్ని క్రైస్తవ జీవితాలకు మరియు ప్రతినిదులకు పునాది. ఇవి అదికారం యొక్క సేవకు మార్గనిర్దేశం చేస్తాయి మరియు క్రీస్తు శరీరంలోని ప్రతి సభ్యునికి చెందినవి. ప్రతి సభ్యునికి విశ్వాసం, నమ్మిక మరియు ప్రేమతో వినడానికి హక్కు ఉంది. అది మన సంబంధాలన్నింటిని నిర్దేశిస్తాయి – విచారణలో లేదా సదస్సులో ఉన్నా మరియు ప్రపంచాన్ని దాని సందేహాలు, వ్యతిరేకతలు,

ఉదాసీనత మరియు బాధలలో కలిసే రహదారి సంకేతం. అవి కలిసిపయనించుట యొక్క కేంద్రీకృతమైన మార్గాలు, క్రీస్తులో సంపూర్ణమైన జీవితానికి మన పరివర్తనకు ఆత్మ - ఇచ్చిన దయగల మార్గాలు.

## 1.2 దైవవాక్యంలో, సాంప్రదాయంలో మరియు చరిత్రలో సినడాలిటి

(రెవ. ఫాదర్ డా. నరిశెట్టి గోవ శౌరయ్య, MSFS, S.T.D., వేదశాస్త్ర ఆధ్యాపకులు, ది సెల్స్ విశ్వవిద్యాలయం, అమెరికా).

రెవ. ఫాదర్ డా. నరిశెట్టి గోవ శౌరయ్య గారు "దైవవాక్యంలో, సాంప్రదాయంలో మరియు చరిత్రలో సినడాలిటి" అను అంశంలో పవిత్ర గ్రంథంలోని పాత మరియు కొత్త నిబంధనలలో, మొదటి సహస్రాబ్ది సంప్రదాయంలో మరియు రెండవ సహస్రాబ్ది గ్రంథాల చరిత్రలో, శ్రీసభ కలిసిపయనించు మార్గదర్శకాన్ని అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి మరియు ప్రచారం చేయడానికి సహయుం చేస్తారు. ఈ పత్రికలో, కలిసిపయనించుట అనే అంశంపై ప్రతిబింబించేలా మనలను నడిపించే పాత నిబంధనలోని మూడు పాఠాలను పరిశీలిస్తారు. కీర్తన 107 మరియు యోహెూషువా 24, నెహెమ్యా 8:1-2, మొదటి ప్రార్థన కవిత రూపం, రెండవది మరియు మూడవది బైబిల్ చరిత్రలో చాలా ముఖ్యమైన కథనాలు. నూతన నిబంధన నుండి, పునీత పౌలుగారు మరియు అపోస్తుల కార్యముల నుండి ఒక చిత్రం కనిపిస్తుంది. అది ఎటువంటి వెలుగును కలిసిపయనించు ప్రయానికి ప్రసరిస్తుంది అని అడుగుతున్నారు. సంప్రదాయాల నుండి, రెండవ శతాబ్దాల నుండి మొదటిగా పరిశీలిస్తున్నారు, అంతియోకు ఇన్యాసివారు వివిధ స్థానిక చర్చిల యొక్క కలిసిపయనించు మార్గాన్ని గురించి వివరిస్తున్నారు. ఇది తమను తాము ఉమ్మడిగా ఒకే చర్చిని కలిగి ఉన్నట్లు భావించింది. మూడవ శతాబ్దం మధ్యలో ఈ సాంప్రదాయానికి వారసుడు మురిము వాఖ్యాత అయిన కార్తేజ్‌కి చెందిన సిప్రియన్ గారు, ఎపిస్కోపల్ మరియు కలిసిపయనించు సుత్రాన్ని సూత్రీకరించడం ద్వారా ఈ సంప్రదాయాన్ని రూపొందించారు. చరిత్రనుండి రెండవ సహస్రాబ్దిని మొదటి నుండి పరిశీలిస్తున్నారు. కలిసిపయనించు ప్రక్రియ మెల్లగ వేరొక దారిని తీసుకుంది ముఖ్యంగ తూర్పు మరియు పడమరలో,

ప్రధానంగ క్యాన్‌స్టంట్‌నోపుల్ దేవాలయం మరియు రోమ్ దేవాలయం మధ్య ఐక్యత విచ్ఛిన్నం 11వ శతాబ్దంలో జరిగింది. కతోళిక శ్రీసభలో, గ్రెగోరియన్ రిఫార్మ్ మరియు పోరాటం కోసం "లిబర్టాస్ ఎక్లేసియాలు" పాపుగారి యొక్క అధికారాన్ని ధర్మ గురువుగా (ప్రైమేట్‌గా) ధృవీకరించడానికి సహకరించారు. చార్లెమాగ్నే కాలంలో సమూఖ్యలు కేవలం మతపరమైన స్వభావాన్ని కోల్పోయి, రాజు అధ్యక్షతన పీఠాధిపతులు పాల్గొనే జాతీయ సదస్సుల రూపాన్ని స్వీకరించారు. మధ్యయుగాల చివరిలో, పాశ్చాత్య సిజం రూపంలో ఒక ప్రత్యేక పరిస్థితి తలెత్తింది (1378-1417) తరువాత ఒకేసారి ఇద్దరు వ్యక్తులు మరియు తరువాత ముగ్గురు పాపుగారి యొక్క బిరుదును పొందుకున్నారు. రెండవ వాటికన్ మహాసభ ముగిసిన పాపుగారి యొక్క నిర్ణయానికి విశ్వాసం పట్ల తిరుగులేదను విశ్వాస సత్యాన్ని ప్రకటించింది రెండవ వాటికన్ మహాసభ, మొదటి వాటికన్ మహాసభ యొక్క అడుగుజాడల్లో నడుస్తూ శ్రీసభ యొక్క ప్రవృత్తిని మరియు ప్రేషితకార్యంలో ఐక్యమైంది.

### 1.3 సినడాలిటీ యొక్క వేదాంత శాస్త్రం: ఆగమనం మరియు నిష్క్రమణ స్థానం

(రెవ. ఫాదర్ డా. వల్లి విజయ జోజిబాబు, S.T.L., S.T.D., కతోలిక విశ్వవిద్యాలయం, లువేన్, బెల్జియం నుండి వేదాంత శాస్త్రము నందు డాక్టరేట్ పట్టము పొందియున్నారు).

రెవ. ఫాదర్ డా. వల్లి విజయ జోజిబాబు గారు "సినడాలిటీ యొక్క వేదాంత శాస్త్రం : ఆగమనం మరియు నిష్క్రమణ స్థానం" అను అంశంలో "సినడాలిటి" నేడు విశ్వశ్రీసభలో ఆనందంతో వెల్లువిరుస్తున్న అంశం. పరిశుద్ధపాపుగారు ఈ సినడాలిటీ ప్రయాణంను మొదలుపెట్టినప్పటి నుండి ఇప్పటివరకూ ప్రతి ఒక్కరికి విరివిగా ఉపయోగించే ఆధ్యాత్మిక పదంగా మారింది. 2021లో ప్రారంభమైన ఈ ప్రయాణం మరింత ముందుకు తీసుకువెళ్లాలని పరిశుద్ధ పాపుగారి ఉద్దేశం.

సినడాలిటీ యొక్క మూల అంశాలు చరిత్రలో శతాబ్దాల క్రితమే కనబడిననూ, ఈ భావన రెండవ వాటికన్ కౌన్సిల్‌లో ముఖ్య అంశం అయిన

“దేవుని ప్రజలు” అనే అంశం నుండి ఉద్భవించింది. పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారు తన భోధనలలో, నిర్ణయాల ద్వారా సినడాలిటి భావాలను పునరుద్ధిరించారు.

సినడాలిటి యొక్క వేదాంత శాస్త్రం త్రియేక దేవ భావాలతో ఇమిడివుంది. ఈ సినడాలిటి జ్ఞానస్నానం స్వీకరించిన ప్రతి ఒక్క విశ్వాసి, విశ్వాసులను సూచించే దేవుని ప్రజల శ్రీసభగా నిలుస్తుంది. సినడాలిటి అనేది విశ్వాసులందరి ఐక్యతను నొక్కివక్కానిస్తూ మరియు జ్ఞానస్నానం పొందిన ప్రతి ఒక్క క్రైస్తవుని శ్రీసభలో ముఖ్య భాగంగా స్వీకరిస్తుంది. కావున ఎన్నటికి మనం గెంటివేయబడిన జాతిగా ఉండి పోనక్కరలేదు. సినడాలిటిలో భాగస్తులము అయినట్లయితే శ్రీసభను అనుసరించే వారిగా ఉండినట్లే. శ్రీసభ యొక్క స్థితిని, ఔన్నత్యాన్ని సినడాలిటి వివరిస్తుంది. శ్రీసభ నిర్వహించు ఈ సినడాలిటి సదస్సులో, జ్ఞానస్థానం పొందిన ప్రతీ క్రైస్తవ విశ్వాసి, విశ్వాసుల యొక్క సలహాలను, నిర్ణయాలను, ఆత్మతో కూడిన అంశాలను పరిగణలోని తీసుకుంటారు. సత్యాన్ని అన్వేషించే మార్గంలో, శ్రీసభ అయిన దేవుని ప్రజల భావాలను శ్రద్ధగా ఆలకిస్తుంది సినడాలిటి. శ్రీసభలో జ్ఞానస్థానం పొందిన ప్రతి ఒక్కరి భాధ్యతను సినడాలిటి గుర్తుకు తెస్తుంది. అనగా శ్రీసభ చేయి సత్యాన్వేషణలో, సువార్త పరిచర్యలో, శ్రీసభ జీవిత విధానంలో శ్రీసభకు వెంటుండేది సినడాలిటి.

సినడాలిటి అనేది పూర్తిఅయిన అంశం కాదు. శ్రీసభ అభివృద్ధికి మూలంగా నిలుస్తూ, నూత్న నియమాలను, నిర్ణయాలను ప్రజల నుండి స్వీకరించి నూతన అధ్యాయానికి నాంది పలుకుతుంది. శ్రీసభలో ఓ నూతన వాతావరణాన్ని, నియమనిబంధనలను పునరుద్ధరించే ముఖ్య మూలరాయిగా ఈ కాలంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది సినడాలిటి.

## 1.4 సినడాలిటి : సిలువ నాథుని శ్రీకారంతో నీతియుక్తమైన మార్పు

(రెవ. ఫాదర్ డా. జోస్ డి. మలియేకల్, S.D.B., M.Ph., Ph.D., తత్వ శాస్త్ర అధ్యాపకులు, భక్త యోహను ప్రాంతీయ గురువిద్యాలయం, కొండడాబా, విజయనగరం).

రెవ. ఫాదర్ డా. జోస్ డి. మలియేకల్ గారు “సినడాలిటి : సిలువ నాథుని శ్రీకారంతో నీతియుక్తమైన మార్పు” అను అంశంలో నిశ్చయత కంటే

అనిశ్చితులు ఎక్కువగా ఉండే ప్రపంచంలో మనం జీవిస్తున్నాము. సైన్స్ చెబుతున్నట్లుగా ప్రస్తుత ప్రపంచంలో అనిశ్చిత సూత్రం మరింత ఎక్కువగా పనిచేస్తుందని మనం తెలుసుకుంటున్నాము. కాబట్టి మనం ఊహించలేని వాటిని ఎదుర్కోవాలి మరియు కొత్త సమస్యలను పరిష్కరించుకోవాలి. ఎందుకంటే ఇటువంటి సమస్యలు మనషులను తరచుగా కలవరపెడుతూ అస్తవ్యస్తంగా ఉంటాయి. కోవిడ్–19 మహమ్మారి అనుభవం ఒక రకంగా చెప్పుకోవలంటే ఒక కొత్త రుచిన ఇస్తూ మనకు ఒక గుణ పాఠాన్ని నేర్పించింది. కాని తరచుగా మనల్ని కలవరపెడుతూ మన ఆలోచన విధానాలను మరియు చర్య విధానాలను భంగం కలిగిస్తుంది. వేదాంత పరంగా, సినడాలిటిపై మనకు కలిగిన విశ్వాసంతో దేవుని ఆశ్చర్యక్రియలను బహిరంగంగ చూడడానికి ఆహ్వానం పలుకుతుంది. కాబట్టి శ్రీసభ మరియు దాని నాయకత్వం సాధ్యమయ్యే పరిస్థితులకు తెరవబడి ఉండాలి. నిరంతర కృషి తరచూ భాగస్వామ్య ప్రయాణం ఒక సంక్లిష్ట ప్రక్రియను నిర్మించడానికి ఎంతైన దోహదపడుతుంది. ఏ ఒక్క పురుషుడు ద్వారా అతని అధికారం ద్వారా ప్రత్యామ్నాయం నియంత్రించబడదు. కావున ఈ సినడాలిటి అనేది శ్రీసభలో మన వ్యక్తిగత జీవితాలలో శాశ్వత సూత్రం, మానవ కుటుంబం యొక్క ఐక్యతకు సంకేతం, మరియు పరికం (LG 1).

సినడాలిటి మన పట్ల, మన విధానంలో సామూహిక శూద్రులుగా ఉండటం నుండి, భారత సమాజంలోని ఉన్నత తరగతి ప్రయోజనాలకు సేవ చేయడం, సేవకులు స్ఫూర్తికి చిహ్నాలుగా మారడం వంటి అనేక మార్పులకు కూడా పిలుపునిస్తుంది. వేదసాక్షి స్టాన్ స్వామి S.J వంటి వ్యక్తిగత జీవితం భారతీయ సమాజం యొక్క మనస్సాక్షిని ప్రేరేపించాయి.

సినడాలిటి భారతీయ సమాజంలో అశాంతి సృష్టించే శక్తిగా మారే భాధ్యత నుండి తప్పించుకోకుండా, భాధ్యతను స్వీకరించాలని పిలుపునిస్తుంది. భగవంతుని శక్తితో సమాజాన్ని విప్లవాత్మకంగా మార్చేందుకు విశ్వాసం ఒక డైనమిక్ పాయింట్‌గా మారాలి. ఇది క్రైస్తవ జీవనాన్ని పెంచే సమకాలిన నిజ జీవిత అనుభవం యొక్క సంభాషణకర్తగా మారుతుంది. ఆ విధంగా, ఇది భారతీయ సమాజానికి అశాంతి కలిగించే పులిసిన పిండి అవుతుంది, ప్రేమ

మరియు కరుణను పులియబెట్టింది. ఇది "సిద్ధాంతాలను విధించే లక్ష్యంతో పదాల యుద్ధం చేయుదు కాని దేవుని ప్రేమను సరళంగా వ్యాప్తి చేస్తుంది" (ప్రతిలితుత్తి 4). మానవ సౌభ్రాతృత్వానికి మరియు సామాజిక స్నేహానికి సహోదరర భావాలను దారి తీస్తుంది. (FT 5).

"మేము ప్రేమ గురించి మాత్రమే మాట్లాడము, ప్రేమలో కూడా జీవించడానికి కష్టపడుతున్నాము. కొన్ని సినడ్‌లు సహాయపడవచ్చు కాని సినడాలిటి లేకుండా శ్రీసభ ఉనికిలో ఉండదు." కాబట్టి, క్రీస్తు యొక్క సిలువ చిహ్నమైన ప్రేమ ద్వారా మనం ముందుకు వెళ్తాము. ఇతరులలో క్రీస్తు యొక్క స్వరూపమైన ముఖాన్ని చూస్తాము. ఇది సినడాలిటిలో ఎదగడానికి దోహదపడుతుంది.

## 1.5. సినడాలిటి: క్రీస్తులో వ్రేళ్ళూని, ఆత్మచేత నడిపింపబడి, కలిసి పయనించడం

(రెవ. ఫాదర్ ప్రవీణ్ గోపు, OFM Cap., STL., పరిశుద్ధ గ్రంథ ఆధ్యాపకులు, విజ్ఞాననిలయం, జానంపేట్, ఏలూరు).

రెవ. ఫాదర్ ప్రవీణ్ గోపు గారు "సినడాలిటి : క్రీస్తులో వ్రేళ్ళూని, ఆత్మచేత నడిపింపబడి, కలిసిపయనించడం" అను అంశంలో క్రైస్తవులు క్రీస్తు ప్రతిరూపంలో ఎలా రూపాంతరం చెందుతారు, మరో క్రీస్తులా ఎలా మారతారు అన్నది ఈ వ్యాసం యొక్క సారాంశం. అయితే, క్రీస్తులో వ్రేళ్ళూని బలపడినప్పుడు, పరిశుద్ధాత్మచేత నడిపింప బడినపుడు ఇది సాధ్యమవుతుంది. ఈ వ్యాసము మూడు భాగాలుగా విభజింప బడినది: (1) సినడాలిటి ధ్యేయం, కలిసి పయనించడం, (2) క్రీస్తులో వ్రేళ్ళూనుకొనుట - క్రీస్తుయందు నడుచుట లేదా ఉండుట, (3) పరిశుద్ధాత్మచే నడిపింపబడుట క్రైస్తవ జీవితము.

మొదటి భాగము,శ్రీసభ జీవితము, ప్రేషితత్వములో సినడాలిటి, వాదెమెకుం, పీఠాధిపతుల సమాఖ్య 50వ వార్షికోత్సవ సందర్భముగా జగద్గురువులు ఫ్రాన్సిస్ ఉపన్యాసము, మొదలగు శ్రీసభ పత్రాలలో సినడాలిటిపై సినడ్ గూర్చిన స్ఫూర్తిని, లక్ష్యాన్ని తేటతెల్లము చేయుచున్నది. ఎమ్మావు మార్గములో యేసు దర్శనము (లూకా 24:13-35), క్రీస్తు-కేంద్రీకరణ,

పరిశుద్ధాత్మ నడిపింపు అను రెండు అంశాలు కనులకు కట్టినట్లుగా కనిపిస్తాయని పేర్కొన బడింది. ఈ వృత్తాంతం, క్రీస్తులో వ్రేళ్ళూనుకొనడం, పరిశుద్ధాత్మచేత నడిపింపబడటం, క్రైస్తవ జీవితానికి ప్రాముఖ్యమని తెలియజేయుచున్నది. "పరిశుద్ధాత్మచేత ఆవరింపబడినవారు, క్రీస్తులో వ్రేళ్ళూనుకొని పోతారు" అని పునీత అంబ్రోసు సరిగానే చెప్పియున్నారు.

రెండవ భాగం, క్రీస్తులో వ్రేళ్ళూని కొనిపోవడం, పరిశుద్ధాత్మచేత నడిపింపబడటం, పౌలు, యోహానుల దృక్పథములో పరిశోధన చేయబడింది. పౌలు ప్రకారం, క్రీస్తులో వ్రేళ్ళూని బలపడినవారు ఎన్నటికీ ఆయన నుండి విడదీయబడరు. మనం క్రీస్తుకు చెందిన వారమవుతాము. ఇది యేసుక్రీస్తుతో సన్నిహిత సహవాసాన్ని సూచిస్తుంది. యోహాను వేదాంతం ప్రకారం, క్రీస్తులో వ్రేళ్ళూని కొనిపోవడం శిష్యత్వ ప్రక్రియ. దీనిని వచ్చి చూడుము, ఉండుము, వెంబడించుము, సహవాసము, ఫలించుము అను భావనలద్వారా విశదీకరించబడినది. చేదు వేరు ఏదైనను మొలిచి కలవరపరచుట వలన అనేకులు అపవిత్రులై పోకుండునట్లు జాగ్రత్త పడుడు అను హెబ్రీ 12:15 వాక్యం మనకు హెచ్చరికగా సూచించబడినది. శ్రీసభ సహవాసమును, ఐఖ్యతను అపవిత్రము చేయగల చేదు వేర్లపట్ల జాగ్రత్త వహించాలని గుర్తుకు చేయుచున్నది.

మూడవ భాగం, క్రైస్తవ జీవిత ప్రయాణములో పరిశుద్ధాత్మచేత నడిపించ బడటం అనగా ఏమిటో తెలియజేయుచున్నది. క్రైస్తవ జీవితం ఆత్మానుసారమైన జీవితము. శరీరానుసారమైన జీవితము కాదు (రోమీ 8:4–5). సినడాలిటిపై ప్రధానకర్త పరిశుద్ధాత్మ నడిపింపు. పరిశుద్ధాత్మ చర్యద్వారా, దేవుడు తన ప్రజలకు చెప్పేది; ఒకరినొకరము ఆలకించడం వలన శ్రీసభ పునరుద్ధరింప బడును. పరిశుద్ధాత్మ స్వరాన్ని ఆలకించడానికి మనకున్న బాహ్య ప్రమాణాలు:పరిశుద్ధ గ్రంథము, శ్రీసభ అధికారిక బోధనలు. అంతర్గత ప్రమాణాలు: పరిశుద్ధాత్మ వరాలైన శాంతి, ఆనందము. పరిశుద్ధాత్మతో సహవాసమనగా ప్రేమానుబంధం. పరిశుద్ధాత్మ వాక్కుద్వారా, ఇతరుల ద్వారా, దేవునితో సన్నిహిత సంబంధానికి నడిపిస్తుంది. పరిశుద్ధాత్మతో నడిపింపబడువారు అధికముగా ఫలింతురు. శ్రీసభ పునరుద్ధరణయైన క్రీస్తు ప్రతిరూపంలో రూపాంతరం చెందడం, మరో క్రీస్తులా మారడమే పరిశుద్ధాత్మ ఫలము.

## 1.6. కలసిపయనించుట: శ్రీసభ చట్టము (ముఖ్యముగా శ్రీసభ చట్టమునకు కలిగే పరిణామాలు)

(రెవ. ఫాదర్ డా. తోమాస్ కుర్మా, L.L.B., J.C.D., శ్రీసభ చట్ట అధ్యాపకులు, భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు)

రెవ. ఫాదర్ డా. తోమాస్ కుర్మా గారు "కలిసిపయనించుట : శ్రీసభ చట్టము (ముఖ్యముగా శ్రీసభ చట్టమునకు కలిగే పరిణామాలు)" అను అంశంలో పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారు, 'కలసిపయనించుట' అనే పీఠాధిపతుల సమాఖ్య 2021-2024కు పిలుపునిచ్చుట ఒక క్రొత్త పద్ధతిని తీసుకొని వచ్చుటకు కాదు. శ్రీసభ ప్రేషితకార్యము కొనసాగించుటకు, ఒక ఆలోచనా విధానానికి బీజమువేయుట ఆయన ఉద్దేశము. కలసిపయనించుట అనేది సమయము వెచ్చించి, శ్రద్ధ కలిగి సాధించవలసిన విషయము. విజయవంతులు కావడానికి కాదు, కాని ఫలప్రదముగా ఉండుటకు, భాగస్వామ్యము కలిగి ఉండుటకు ఇచ్చిన పిలుపు. క్రీస్తు శరీరములో భాగస్తులైన విశ్వాసులందరు కలసి ఈ క్రీస్తు శరీరమనే శ్రీసభ ఏ విధంగా ముందుకు కొనసాగాలని నిర్ణయించుటలో భాగస్వామ్యము కలిగియుండుట. ఇది ఆత్మనడిపింపుతో, దైవ ప్రజలను తీర్చిదిద్దే ప్రక్రియ.

పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారు కలసిపయనించుట అనే అంశాన్ని శ్రీసభకు అక్టోబరు 10, 2021 లో అందించారు. ఈ 'కలసిపయనించుట' అనే పీఠాధిపతుల సమాఖ్య ప్రపంచములో ఉన్న మేత్రాసనాలన్నింటిలో ప్రాంతీయ సమాఖ్యల ద్వారా నిర్వహించబడుచున్నది. మూడు సంవత్సరాల సిద్ధపడి, ఆలకించి, వివేచించిన అనంతరం, పీఠాధిపతులు మరియొకసారి 2024 అక్టోబరు మాసములో రోమునగరములో సమావేశమై ఈ సమాఖ్యను పరిపూర్తి చేస్తారు. 'కలసిపయనించుట' అను ఈ పీఠాధిపతుల సమాఖ్య ముఖ్య ఉద్దేశము ఏమనగా, రాబోవు కాలంలో శ్రీసభలో అందరు కలసినూత్నీకరణ దిశగా ఏలా పయనించాలని, ఈ క్రింద ఇవ్వబడిన అంశాల ఆధారంగా వివేచించుట.

- సామాన్య విశ్వాసుల భాగస్వామ్యమును ఎక్కువగా పెంపొందించుట.

- శ్రీసభలో చోటుచేసుకున్న కొన్ని ఆమోదయోగ్యముకాని పద్ధతులను, పరిపాలనా విధానాలను సంస్కరించుట.
- ప్రేషితకార్య సువార్తీకరణపై దృష్టిని ఉంచుట.
- సమాజములో అట్టడుగున ఉన్నవారిని చేరుకొనుట.

పరిశుద్ధ పాపుగారి ఉద్దేశము ప్రకారము, "ఈ పీఠాధిపతుల సమాఖ్య ఉద్దేశము... ఏవో కొన్ని అధికారిక పత్రాలను ప్రచురించుట కొరకు కాదు కాని, కొత్త ఆశయాలను చిగురింపచేయుట, ప్రవచనాతీతమైన ఆశయాలను కలిగియుండుట, నమ్మికను వికసింపచేయుట, విశ్వాసపాత్రను ప్రేరేపించుట, గాయాలకు కట్టుకట్టుట, అందరు కలసి సంబంధాలను అల్లుట, నమ్మిక అనే ఉషోదయాన్ని మేలుకొలుపుట, మేధస్సును ఉత్తేజపరచి కాంతివంతమైన సంపదాభాండాగారమును తయారుచేయుటకు ఒకరి నుండి ఒకరు నేర్చుకొనుట, హృదయాలను వెచ్చదనముతో నింపుట, మన చేతులను సత్తువతో నింపుట."

- దైవ ప్రజలందరూ వివిధ రకాలుగా, ఈ కలసిపయనించుటలో నిమగ్నులను చేయాలి. జ్ఞానస్నానము పొందిన వారు విశ్వాస ప్రేరణతో *(sensufidelium),* ఇతరులు పరిజ్ఞానము ద్వారా వారికి కలిగిన ఆలోచనలు వ్యక్తపరచుట ద్వారా, ప్రేషిత కార్యములో శ్రీసభ వాటిని వినియోగించులాగున సహకరించుట. *(AG 9)*.
- దురదృష్టవశాత్తు, శ్రీసభలో విశాలమైన ఆలోచనావిధాన లోపమును గమనిస్తున్నాము, దీనిని "గురుత్వాధిపత్యము" అనిపేర్కొనవచ్చు. కాని సామాన్యవిశ్వాసులు నిర్వహించగల బాధ్యతలు ఎన్నో గుప్తముగా ఉన్నాయి. అనేక సార్లు గట్టిగా వ్యక్తపరుపబడిన విషయాలను మాత్రమే పరిగణనలోనికి తీసుకోబడుచున్నవి. అట్టడుగున ఉన్నవారి రోధన వినిపించుకొనక అంతమొందించబడుచున్నది.
- 'కలసిపయనించుట' ఫలభరితమై, నూతనత్వము శ్రీసభలో ప్రవేశించాలంటే, గురుత్వాధిపత్యమును అంతమొందించి, సామాన్య విశ్వాసుల భాగస్వామ్యమును పెంపొందించాలి, వారి స్థానాన్ని వారికి

ఇవ్వాలి (ప్రతి ఒక్కరు, “బలహీనులు” సైతం, వారి ఆలకించబడుచున్నారని తెలుసుకోవాలి). ఇది ఒక అవకాశాన్ని వారికి కల్పించుట కాదు కాని, ప్రతి ఒక్కరు వారి ఆలోచనలు పరిగణించబడుచున్నాయని అనుభవపూర్వకముగా తెలుసుకోవాలి.

- పైనపేర్కొనబడిన విధముగా అవలంభించని వారు, ఈ పయనంలో 'కలసిపయనించుటకు *(synodus)*నిరాకరించినవారైతే, అవలంభించేవారు ఈ పయనంలో కలసిపయనించేవారు.

## 1.7. కలిసినడచే శ్రీసభ – మతపరమైన జీవితంలో ఎదుర్కొనే సవాళ్ళు మరియు పరిణామాలు

(రెవ. ఫాదర్ డా. మేడంకి ఆనంద్ ఆంధ్రు, S.T.L., S.T.D., ప్రార్థన శాస్త్ర అధ్యాపకులు, భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు)

రెవ. ఫాదర్ డా. మేడంకి ఆనంద్ ఆంధ్రు గారు “కలిసినడచే శ్రీసభ – మతపరమైన జీవితంలో ఎదుర్కొనే సవాళ్ళు మరియు పరిణామాలు” అను అంశంలో ఫ్రాన్సిస్ పాపుగారి యొక్క ముఖ్యలక్ష్యం శ్రీసభలో మరొక కట్టడాన్ని, నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం కాదు. ఇది మొత్తం శ్రీసభ సువార్తలో పాల్గొనే వైఖరిని అమర్చడం. సమైక్య ప్రక్రియ సమయం మరియు కృషిని తీసుకుంటుంది. ముఖ్యలక్ష్యం సమర్థతగాదు, ప్రభావవంతం మరియు కలిసి భాగస్వామ్యం అనేది క్రీస్తుశరీరం ఎలా కొనసాగుతుందో ప్రభావితం చేయడానికి క్రీస్తు శరీరంలో పాలుపంచుకున్న సభ్యులకు ప్రారంభమార్గం. ఇది పవిత్రాత్మ సర్వేశ్వరుని నేతృత్వంలోని, దేవుని ప్రజలను రూపొందించే నిర్మాణ ప్రక్రియ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేత్రాసణలతో స్థానిక సమైక్య సమావేశంను అనుసరిస్తున్నాయి. రెండు సంవత్సరాలలో, ఓర్పుతో వినడం మరియు వివేచన తరువాత, పీఠాధిపతుల సమైక్యను పూర్తిచేయడానికి 2024 అక్టోబరులో మరోసారి రోమ్‌లో (వాటికన్‌లో) సమావేశమవుతారు. ఈ పీఠాధిపతుల సమైక్యలో ప్రక్రియ యొక్క ముఖ్య లక్ష్యం పునరుద్ధరించడం.

- శ్రీసభ ఈ క్రింది వాటిని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా శ్రీసభ మరియు దాని భవిష్యత్తును సమిష్టిగా గుర్తించగలుగుతుంది.

- సాధారణ కతోలికల విశ్వాసుల భాగస్వామ్యాన్ని పెంచేమార్గాలు.
- నిలకడలేని మరియు కాలం చెల్లిన శ్రీసభ ప్రపంచ శైలులు మరియు సమాధానాలను సంస్కరించడం.
- మిషనరీ సువార్తీకరణపై దృష్టి సారిస్తోంది.
- శ్రీసభలో వెనుకబడివున్న వారికి చేరువవుతుంది.

ఫ్రాన్సిస్ పాపుగారి ప్రకారం పీఠాధిపతుల సమైక్య ఉద్దేశ్యం పత్రాలను రూపొందించడం కాదు, కానీ, కలలను సహకారం చేయడం. ప్రవచనాలు మరియు దర్శనాలను రూపొందించడం, ఆశయాలను వర్ధిల్లడానికి అనుమతించడం, నమ్మకాన్ని ప్రేరేపించడం, గాయాలను కట్టడం, అ సంబంధాలను వ్యతిరేకించడం, ఆశల ఉదయాన్ని మేలుకొల్పడం నేర్చుకోవడం, ఒకరి నుండి ఒకరు ప్రకాశవంతమైన వనరులను సృష్టించుకోవడం అది మనస్సులకు, వెచ్చని హృదయాలనె ప్రకాశవంతం చేస్తుంది. మరియు మన చేతులకు బలాన్ని ఇస్తుంది.

దేవుని ప్రజలు మొత్తం, శ్రీసభ ప్రేషిత కార్యం అనుభవంలో పాల్గొనాలి. అయినప్పటికి వివిధ మార్గాల్లో వారి విశ్వాసం (విశ్వాసుల సంఖ్య)తో జ్ఞానస్నాం పొందినవారు, జ్ఞానస్నానం పొందనివారు తమ అంతరతృష్ణలను మరియు దృక్కోణాలను అందజేస్తారు. తద్వారా శ్రీసభ వాటిని స్వీకరించడానికి మరియు దానిని అమలు చేయడానికి వీలుకల్పిస్తుంది. (AG.P).

❋ ❋ ❋ ❋

# దైవవాక్యంలో, సాంప్రదాయంలో మరియు చరిత్రలో సినడాలిటి

– ఫాదర్ నరిశెట్టి గోవ శౌరయ్య, M.S.F.S., S.T.D
తెలుగు అనువాదం: బ్రదర్ కొమ్మెర పవన్



## పరిచయం

శ్రీసభలో 'సినడాలిటి' అనేది ముఖ్యమైన ప్రశ్నగా మారింది : ఇది పీఠాధిపతుల సమైఖ్య (2023) యొక్క తదుపరి సాధరణ కూడిక అంశం. సమకాలీన శ్రీసభ సర్వంలో ఇది ఒక కీలక అంశంగా మారడం ఆశ్చర్య కరం కాదా!. ఫ్రాన్సిస్ పాపుగారు ఆయన పాపుగారి బాధ్యతలు స్వీకరించిన తరునం నుండి 'సినడాలిటి గురించి మాట్లాడుతున్నారు. పీఠాధిపతుల సమావేశం యొక్క 50వ వార్షికోత్సవ సందర్భంగా ఒక చిరస్మరణీయ ప్రసంగములో, ఫ్రాన్సిస్ పాపుగారు ఇలా పేర్కోన్నారు'. రోమ్ నగర పీఠాధిపతిగా నా పరిచర్య ప్రారంభం నుండి, నేను సమైఖ్య శ్రీసభను మెరుగు పరచడానికి ప్రయాత్నించాను. సినాడాలిటి అనేది అత్యంత విలువైన వాటికన్ మహసభ వారసత్వలలో ఒకటి. ఫ్రాన్సిస్ పాపుగారిని ఎన్నుకొన్న తరువాత అంటోనియో స్పార్డోతో జరిగిన ముఖాముకి సమావేశాన్ని గూర్చి యేసు సభ ప్రతికలో ప్రపంచ వ్యాప్తంగ ప్రచురించారు, ఇటివల కాలంలో పాపుగారికి, అస్టైన్ ఇవేరి గారికి జరిగిన ముఖాముఖి సమావేశం గుర్చి ఒక పుస్తకాన్ని ప్రచురించారు. పుస్తకంలోని అంశలు అన్ని పాపుగారి లేఖలు (పాపల్ కక్ష్య), ప్రబోదాలు, ప్రసంగాలుగా ఉన్నాయి. ఫ్రాన్సిస్ పాపుగారికి కలిసిపయనించుట అనేది అయన వ్యక్తిగత అభిరుచికి సంబంధించింది కాదు. కాని శ్రీసభ నుండి ప్రపంచం ఏమి అశిస్తుంది మరియు ప్రభువు మనలను

ఎందుకు పిలిచియున్నారు అనేది అయన మాటాల్లో ఇలా చెప్పారు. మనం కలిసిపయనించే మార్గంలో కొనసాగాలి. మనం నివసించే ప్రపంచం, మరియు దాని వైరుద్యాలలో కూడా ప్రేమ మరియు సేవబావం ఉండాలి. శ్రీసభ తన ప్రేషిత కార్యం యొక్క అన్ని రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చింది. దేవుడు ఈ మూడవ సాహస్రాబ్దిలో శ్రీసభ నుండి అశించేది ఈ కలిసిపయనించు మార్గం. ఈ గ్రంథాలలో మరియు ఇతర చోట్ల, ఫ్రాన్సిస్ పాపుగారు రెండవ వాటికన్ మహాసభను అనుసరించడానికి ఒక మార్గంగా కలిసిపయనించుటకు తన నిబద్ధతను స్పష్టంగా ప్రదర్శించారు. అసక్తికరంగ, వాటికన్ 2 ఈ పదాలను పర్యాపదాలుగా ఉపయోగించి ఒక పాలక సంస్థలో మరియు సమావేశం రెండిటిలోనూ మాట్లాడారు. ఉదాహరణకు, పవిత్ర దైవార్చనా చట్టం (1963), ఈ అత్యంత పవిత్రమైన పాలకసంస్థ యొక్క ప్రారంభ పంక్తులలో మాట్లాడుతుంది. అదే విధంగా, లోకానికి వెలుగు శ్రీసభ పత్రంలో (1964) మొదటి పంక్తులు, ఈ సమావేశాన్ని (సినడాలిటిని) అత్యంత పవిత్రమైన సినాడ్‌గా పరిగనించాయి.

సమావేశం తరువాత, పీఠాధిపతుల సమైఖ్య స్థాపించడం ద్వారా ఇతర విషయాలతో పాటు ఈ సినాడాల్ పాలన విధానాన్ని కొనసాగించడానికి ప్రయాత్నాలు జరిగాయి. ఉదాహరణకు 2014 మరియు 2015 పీఠాధిపతులు చేరి కుటుంబాల గూర్చి 2016లో సమావేశం మయ్యారు. దీని తర్వాత చాలా చర్చింపబడిన తరువాత 'కుటుంబ ప్రేమ' అనే పత్రం వెలుగులోనికి వచ్చింది. పీఠాధిపతుల సమైఖ్య వంటి ఇతర పాలనా సాధనాలు కూడా సినాడల్ ఆత్మను పిల్చుకుంటాయి, ఇ సమావేశం ముందు నుండి ఒక సంస్థ, శ్రీసభలో పీఠాధిపతుల పత్రంలో దృవికరించబడింది. మరియు పునరుద్దరించబడింది. సామన్య క్రైస్తవులు అనే పత్రం ద్వారా సిపార్సు చేయబడిన విచారన స్థాయిలో వివిధ రకాల సంప్రదిపుల సంస్థల గురించి కూడా అదే చేప్పవచ్చు.

అయితే, కొన్ని సంవత్సారాలలో, సమైక్యత స్పూర్తి, దాని అకర్షణ మరియు శక్తిని కోల్పోయింది. పీఠాధిపతుల సమావేశ సమయంలో తక్కువ, మరియు చాలా తక్కువ సంభాషణలు జరిగాయి. ఫ్రాన్సిస్ పాపుగారు పీఠాధిపతులను

స్వేచ్ఛగా మాట్లాడాలని మరియు పవిత్రాత్మ స్వరాన్ని వివరించమని పదేపదే పిలుపునిచ్చారు. పీఠాధిపతుల సమావేశ స్థాయిలో కూడా, కలిసిపయనించు మార్గానికి అవసరమైన సహోదర మరియు సంభాషణ సంస్కృతి కొన్ని సార్లు లోపిస్తుంది. మరియు స్థానిక స్థాయిలో కూడా బిన్నంగా ఉంటుంది. మరోక బలహీనత ఏమిటంటే పాల్గోనేవారికి సంబంధించినది. ఎవరు పాల్గొన్నారు? ఎవరు లేరు? సామాన్య ప్రజల ప్రమేయం అంతంత మాత్రంగానే ఉంది, ఇది పీఠాధిపతుల సదస్సుల ఫలితాల విశ్వసనీయతను బలహీన పరుస్తుంది ఉదాహరణకు, పీఠాధిపతులు కుటుంబ జీవిత సమస్యలను (కుటుంబం పై సదస్సు సమయంలో) నిపుణలు నుండి గణనీయమైన నివిష్టం లేకుండ పరిగణించడం ఎలా సాధ్యమవుతుంది, అంటే వివాహమైన విశ్వాసుల? సహజంగానే, కుటుంబం మరియు ఇతర స్థానిక స్థాయిలలో కాకుండ ఇతర అంశాలకు కూడా సాధారణ అనుభవాలు ముఖ్యమైనవి. కాబట్టి, పవిత్ర గ్రంథాల దృక్కోణం నుండి కలిసిపయనించుట ఎలా అర్థం చేసుకోవాలో అధ్యయనం చేయడం మరియు శ్రీసభ యొక్క సంప్రదాయం మరియు చరిత్ర నుండి నేర్చుకోవడం మంచిది.

## 1.1.1 బైబిల్ గ్రంథంలో కలిసిపయనించడం

బైబిల్లో, దేవుడు తన ప్రజలతో ఈ నాటికీ మాట్లాడే విధంగా మాట్లాడాడు. అయినప్పటికి మనం చరిత్రలో చాలా కాలం క్రితం తరువాత మరోక క్షణంలోకి అడుగుపెడుతున్నామని, భిన్నమైన దాన్ని గమనిస్తున్నామని అర్థం చేసుకోవాలి. సంస్కృతి, మరియు మరోక భాషా నుండి పాఠలను వివరించడం, ఇవన్నీ నేటికీ మనతో మాట్లాడగలవు. పునీత అగస్టిన్ గారి 'కన్ఫెసన్స్' అనే పుస్తకంలో దేవుని "అందం ఎప్పుడూ పురాతనమైనది మరియు ఎప్పటికి క్రోత్తది" అని చెబుతుంది మనం ఈ వాక్యాని లేఖనాలకు కూడా అన్వయించవచ్చు, ఎందుకంటే ఈ గ్రంథాలు దేవుడు తన ప్రజలతో మాట్లాడే ప్రత్యేక మార్గాలలో ఒకటి. ఈ పత్రంలో మనం కలిసిపయనించుదాం అనే అంశంపై ప్రతిబింబించేలా చేసే పాత నిబంధనలోని మూడు పాఠలను పరిశీలిద్దాం : కీర్తన 107, యోహోషువ 24 మరియు నెహెమ్యా 8:1-12. మొదటిది

కవితా రూపంలో కూడిన ప్రార్థన, రెండవది మరియు మూడవది బైబిల్ చరిత్రలో ముఖ్యమైన సంధిలో కథనాలు. కలిసిపయనించు యొక్క సవాలు – అందరం దేవుని ప్రజలవలె నడవడం – కోత్త నిబంధనలో కూడా సమాంజసమైనది. దైవ వాక్యం శ్రీసభ యొక్క జీవితాన్ని మరియు ప్రేషిత కార్యన్ని కీలకంగా ఊహించుకోడానికి సినడ్ మనకు గొప్ప వనరును అందిస్తుంది. మరియు మనం ఊహించగలిగేది, ఆత్మ సహాయంతో మనం కావచ్చు. ఈ పత్రంలో పునీత పౌలు నుండి ఒక చిత్రాన్ని మరియు అపోస్తుల కార్యము నుండి ఒక కథను చూస్తాము. మనం కలిసిపయనించు ప్రయణంలో ఎటువంటి ఆలోచనాలను, వెలుగును ప్రసశించారని ప్రశ్నించుకుందాం?

## 1.1.1 పాత నిబంధనలో కలిసిపయనించుట

### 11.1.1 సంఘం యొక్క భాగస్వామ్యం

107వ కీర్తనలో కనిపించే చిత్రాలు ఆకలి, దాహం, అనారోగ్యం మరియు మరణం, దేవుని పట్ల తిరుగుబాటు మరియు ఆందోళన, లోతైన జలాలు మరియు తుపానుల భాషా గురించి మాట్లాడుతున్నాయి. ఇంకా దయగల మరియు ప్రేమగల దేవుని హస్తం వారికి ఆంహరం, వైద్యం, శాంతి భద్రతను తెచ్చిపెట్టెంది. ఇవన్నీ ప్రంశసలు మరియు కృతజ్ఞతకు కారణాలు. ఈ కీర్తన యొక్క బాష నిర్వసిత సంఘటన, ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తును వదిలి, తీర్థయాత్రకు వెళ్ళనట్లు ప్రేరేపించింది. పదేపదే పల్లవి, “ప్రభువు కనికరానికి, మెత్తం మానవ జాతికి ఆయన చేసిన అద్భుతాలకు (వ. 8,15,21,31) వారికి కృతజ్ఞతను తెలియజేయండి. ఈ ప్రయాణంలో వారితో పాటు ఉన్నావాడు దేవుడే అని ఒక తీగ ప్రబావితం చేస్తుంది. దైవిక సంరక్షణ మరియు గౌరవాన్ని తెలుసుకోవడం మరియు అనుభవించడం కోసం దేవుడు వారిని వ్యక్తిగతంగా విమోచించాడు. ఒక ప్రజలుగా, దేవుని ఉనికి మరియు సంరక్షణ గురించి వారి అవగాహనలో ఐక్యంగా ఉన్నందున, జరిగినదంతా, అన్నింటికీ వారి కృతజ్ఞతను పదేపదే వ్యక్త చేయడంలో ఐక్యత ఉంది. ఇప్పుడు ఉంది, ఇంకా రావలసినవన్ని మనం సూచిస్తాము.

మొదలుగా, 107వ కీర్తన యొక్క నిర్మాణం సందర్భంలో, మేము ప్రజల పల్లవిని మరియు వారి చరిత్రను రూపొందించిన పనులు, పాపాలు మరియు ఆశీర్వాదాలు పఠనాన్ని కూడా కనుగొంటాము. పల్లవిని అందరూ పునరావృతం చేయునప్పుడు, సంఘం వారి చరిత్రను వింటుంది మరియు ప్రతి బింబిస్తుంది. వారు గతము యొక్క పనులు వింటారు ఇప్పుడు మేము ఇక్కడి నుండి ఎక్కడికి వెళ్లేలనేది నిర్ణయం? దేవుడు ఉన్నాడు మరియు ఇప్పుడు ఉన్నాడు మనతో అని నముతున్నాము రెండవది, పాపభరితమైన గతము మరియు దైవిక రక్షణ రెండిటిని కలిపిన చరిత్రను విన్నప్పుడు, ప్రజలు ఒక్క ఉమ్మడి ఐక్యతను చుస్తారు. ఈ కీర్తనను దైవార్చను సందర్భంలో ఉపయోగించినట్లు మేము సూచిస్తునట్లుగా, దైవర్చన విధానంలో దాని క్రమ పఠనం రక్షించబడిన మరియు విమోచించబడిన ప్రజల ఐక్యతను ఏర్పరుస్తుంది. దీని పునరావృతం ప్రజలకు వారి గతాన్ని గుర్తుచేస్తుంది మరియు వారి వర్తమానం మరియు భవిష్యత్తును ప్రతి బింబించేలా వారిని ప్రోత్సహిస్తుంది. మూడవదిగా, దైవర్చన కీర్తన వలె సమాజం మొత్తం యొక్క భాగస్వామ్యం దేవుడు వారి పట్ల ప్రవర్తించిన విధానంలో విశ్వాసం యొక్క ఐక్యతను సృష్టించడానికి ఉపయోగపడుతుంది. వారి పల్లవి పారాయణం వారి గతాన్ని గుర్తు చేస్తుంది, కాని హృదయం మరియు చర్య యొక్క పునరుద్ధరణకు మార్గాన్ని కూడా సూచిస్తుంది. జీవితం యొక్క నూతనత్వనికి దేవుని మార్గనికి నమ్మకంగా ఉండాలనే లక్ష్యం.

### 1.1.1.2 ఒడంబడిక పునరుద్ధరణలో ఐక్యత

యెహోషువ 24వ అధ్యయంలోని దృశ్యం భూమిని స్వాదినం చేసుకున్న తరువాత ఇశ్రాయేలు ప్రజలందరిని ఒక చోట చేర్చింది. ఐగుప్తు పలయనం నుండి, ఎడారిగుండా మరియు వాగ్దాన భూమిని స్వాదినం చేసుకోవడం వరకు, దేవుడు వారిలో పాపం మరియు అవిశ్వాసం ఉన్నప్పటికి వారి పట్ల దైవీక శ్రద్ధను కనబరిచారు. ఇటివల తప్పించుకున్న హేబ్రియా బానిసల సమూహానికి దేవుడు ఒక కూటమిని ఇచ్చాడు (నిర్గము 19-23). దేవుడు వారికి ఇచ్చిన ఆదేశాలకు అవిధేయత చూపడం ద్వారా వారు తర్వాత ఒడంబడికను ఉల్లంఘించినప్పుడు (ముఖ్యంగా నిర్గము 32 మరియు సంఖ్య 11-12,14),

ఈ అవిశ్వాసం యొక్క క్షణాలలో సంబంధాన్ని పునరుద్ధరించడానికి మరియు దృఢీకరించడానికి మోషే మధ్యవర్తిగా పనిచేశాడు. దేవుడు తన వాగ్దనలను నేరవేర్చిన తర్వాత, మీరు దేవునితో మీ ఒడంబడికను పునరుద్దరించాలనుకుంటున్నారా అనే ప్రశ్న ప్రజలకు ఎదురైన పవిత్ర క్షణాన్ని యోహెూషువా గ్రంథం ముగింపులో వివరిస్తుంది. వారు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకొనే దశలో ఉన్నారు. యోహెూషువా 24 ఒడంబడిక పునరుద్దరణ వేడుక సందర్భంలో నిలుస్తుంది. ఈ వెడుక జరిగే ప్రదేశం షెకెమ్, ఒకప్పుడు కనానీయుల దేవతలను ఆరాదించే ప్రదేశం. ఇప్పుడు హేబ్రియా బానిసలు భూమిని స్వాదినం చేసుకున్నారు, ఒడంబడికను పునరుద్దరించడానికి షెకెము ఎంచుకున్నారు, ఇప్పుడు ఇశ్రాయేలు దేవుడు భూమికి ప్రభువు అని చూచిస్తుంది. మొత్తం ఆధ్యాయం ఒడంబడిక పునురుద్దరణ వేడుక నిర్మాణంలో వ్రాయబడింది. ఇది వారి గతం మరియు దానిలో దేవుని పాత్రగురించి చెబుతుంది. అందు మన ఇశ్రాయేలు ఒక ఎంపిక చేయడానికి పిలువబడుతుంది. ప్రజల చరిత్రను పఠించడం చాలా ముఖ్యం ఎందుకంటే ఇది ప్రజల పాపాలు మరియు దేవుని యొక్క విరుద్ధమైన కరుణ రెండిటిని వివరిస్తుంది. ప్రజల పట్ల దేవుని ప్రేమ మరియు శ్రద్దను చూడాటానికి ఇవన్ని ముఖ్యమైన అంశంగ మారుతాయి. దేవుని విశ్వసనీయత ప్రజల ఆవిశ్వాసానికి భిన్నంగ ఉంటుంది. మొదటగా, యోహెూషువా పుస్తకం యొక్క పునరుద్ధరణ కోసం ఇశ్రాయేలు ప్రజలందరిని ఒకచోట చేర్చింది. ఒడంబడిక పునరుద్ధరణలో కలుపబడిన విధానం. కలిసిపయనించు ఆశకు దగ్గరగ నడిచినట్లు వివరించబడింది (24:1). ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. రెండవది, మొత్తం సమాజం వారి ఇటివల తరాల చరిత్ర పారయాణాన్ని శ్రద్దగా వినడం ఎంతోముఖ్యమైనది (24:2–13). వారు ఒడంబడికను పునరుద్ధరించడానికి మరియు దాని బాధ్యతను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారా లేదా అనే విషయాన్ని పరిగణలోకి తీసుకోవడం వలన వీటన్నింటిని వినడం మరియు ప్రతిబింబించడం చాలా ముఖ్యం. మూడవది, గతంలో చేసిన వాగ్ధానాలకు అనుగుణంగా జీవించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారా అనే పరోక్ష ప్రశ్నను మనం చూస్తున్నాము. “మీరు ప్రభువును సేవించ గలరా? మీరు యావెను

విడిచిపెట్టి, అన్య దేవతలను అనుసరిస్తే, అప్పుడు ఆయన మీకు చెడు చేస్తాడు (యెహోషు 24:19-20). వారు అందరు కలిసి తమ గతం, వర్తమానం మరియు భవిష్యత్తు గురించి ఆలోచించాలి. వారి ఎంపిక ఎలా ఉంటుంది మరియు వారు ప్రేషిత కార్యం యొక్క భావంతో నిర్వహిస్తారా? నాల్గవది, వారి పూర్వీకుల కథనం విన్న ప్రజల ప్రతిస్పందన ఏమిటంటే, “లేదు, మేము ప్రభువును మాత్రమే సేవిస్తాము. దీనికి మేము సాక్షులం. అప్పుడు ప్రజలు యెహోషువాతో,” మేము మా దేవుడైన యావేను సేవిస్తాము మరియు ఆయన మాటాలను అలకిస్తాము (యెహోషు 24:21,22 బి,24 బి). ప్రజలు తమ సాక్ష్యాన్ని ధృవికరించడంలో చురుకుగా పాల్గొన్నారు. ఓడంబడిక యొక్క పునరుద్ధరణలో ఐక్యత యొక్క వ్యక్తికరణను ఇక్కడ కనుగొన్నము. ఐదవది, ఇప్పుడు ఒడంబడిక యొక్క పునరుద్ధరణతో, ప్రేసిత కార్య భావం ఉంది, వారు తమను తాము పని చేయడానికి కట్టుబడి ఉన్న ఒక మార్గం (యెహోషు 24:24) మరియు మోషే ఇద్దరూ పవిత్ర స్థలంలో ఒడంబడికను అనంచరించడానికి వారు ప్రతిజ్ఞాను వ్రాశారు. (యెహోషు 24:16) మరియు అతను వారికి సాక్ష్యంగా ఒక రాయిని ఏర్పాటు చేశారు (యెహోషు 24:27) యెహోషువా ప్రజలను, ప్రతి ఒక్కరు తమ స్వంత వారసత్వనికి వారు తమను తము ఏమిచేయడానికి కట్టుబడి ఉన్నారో, జీవించడానికి, ముందుకు తీసుకెళ్లడానికి, ఇప్పుడు వారు ప్రయణించిన ఈ కోత్త భూమి యొక్క ప్రజలుగా తోలగించారు. పునరుద్ధరించబడిన ప్రేషితకార్యంతో, వారు పునరుద్ధరింపబడిన వ్యక్తులుగా మారారు.

## 1.1.1.3 సంఘం యొక్క విశ్వాస యాత్ర

నెహెమ్యా 8:1-12, బాబిలోనియా చెర నుండి తిరిగి వచ్చినట్లు అర్థం చేసుకుంటాం, ఇశ్రాయేలు ప్రజలు దేవుని వాక్యాన్ని వినాలని ఆశపడ్డరు. వారు కలిసి బాబిలోనియా నుండి యెరుషాలేము వరకు చాలా దూరం ప్రయణించారు. బాధలు, కష్టాల ప్రయణం కావడంతో కలిసిప్రయాణించుట అంత తేలిక కాదని అర్థమైంది. ఇప్పుడు వారు తమ స్వదేశానికి తిరిగి వచ్చినందున, వారు దేవుని వాక్యము కొరకు ఆశపడుచున్నారు. వారు ఒక

చోట చేరి, ధర్మశాస్త్ర గ్రంథాన్ని వింటునప్పుడు, వారి హృదయాలు మిశ్రయ భావాలతో నిండిపోయాయి. వారి పాపాల గురించి, విచారం మరియు అదే సమయంలో దేవుడు తన మాట వినడానికి అనుగ్రహించిన దయ కోసం చాలా సంతోషించారు. మన జీవిత పయనంలో, మనం అవిశ్వాసం, అవిధేయత, ద్రోహం మరియు నిరాశాలను ఎదుర్కోంటాము. కాని, మనం దేవుని మాటలను శ్రద్దగా విన్నప్పుడు పద, మన గాయాలు మానిపోయాయి మరియు మన జీవితంలో దేవుడు చేసిన అద్భుతాలను చూడాటినికి మన కళ్ళు మళ్ళీ తెరవబడ్డయి. మన విశ్వాస ప్రయణంలో, దేవుడు మనతో పాటు నడుస్తాడు మరియు మన భాదలను ఆనందంగా మారుస్తాడు. ముందుగా, ఈ వచనంలో మనం సంఘం యొక్క కోణాన్ని చూస్తాము, ప్రజలందరూ అక్కడ కూడియున్నారు అని తెలియపరుస్తంది. పిల్లలు మరియు అర్థం చేసుకోగలిగిన ప్రతి ఒక్కరు సమావేశంలో పాల్గొన్నారు. వారు ఒకే కుటుంబంగ సమావేశమయ్యరు. ఇశ్రాయేలు ప్రజలందరూ ఈ సమావేశంలో ఇష్టపూర్వకంగా పాల్గొన్నారు. ఎవరును మినహాయించబడలేదు, సినాడల్ ప్రక్రియ కూడా పాల్గొనడానికి ప్రతి ఒక్కరినీ స్వాగతించే ప్రయాణం. వారి విశ్వాస ప్రయాణం యొక్క సంఘ కోణం మన కలిసిపయనించు ప్రక్రియకు స్ఫూర్తి దాయకమైన అంశం. రెండవది, ఈ వచనంలో మనం దేవుని వాక్యం పట్ల గౌరవాన్ని చూస్తాము. వారందరూ లేఖనాలను వినాలని ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. అందుకే వారు ఎజ్రాను మోషే ధర్మశాస్త్ర గ్రంథాన్ని తీసుకురావాలని, దానిని తమకు చదమని అడిగారు. ప్రజలు దేవుని వాక్యన్ని వింటున్నప్పుడు వారి స్పందన గురించిన వివరణాత్మక వర్ణనను గమనించండి. "ప్రజలందరూ ధర్మశాస్త్ర గ్రంథాన్ని శ్రద్ధాగా విని, చేతులు ఎత్తుకుని, "ఆమేన్! ఆమేన్ !" అని సమాదానమిచ్చారు. తరువాత వారు వంగి, తమ ముఖలను నేలకు చేర్చి యావేను ఆరాధించారు. ధర్మశాస్త్రంలోని మాటలు విని ప్రజలందరూ ఏడుస్తు ఉన్నారు. (నెహె 8:3-4,6,9) వారి గౌరవప్రదమైన వైఖరి అలాంటిది దైవవాక్కు పట్ల మరియు దేవుని వాక్యానికి విధేయతతో కూడిన ప్రతిస్పందన, సినాడల్ ప్రక్రియ అనేది ప్రభు నామంలో ఒక సమాజంగా గుమిగుడి దేవుని వాక్యన్ని వినడానికి ఒక సమయం. దివ్య గ్రంథ పరయనం (లెక్సియోదివినా) అనేది మన ఆధ్యాత్మిక

ప్రయానంలో ముఖ్యమైన అంశం. మూడవదిగా, మనం ఒక కలిసిపయనించు ప్రక్రియను చూస్తాము, ఇది సంతోషాలు మరియు దుంఖాల ఆరతో కూడిన ప్రయాణం. నెహెమ్యా 8:9 ఇలా చెబుతుంది. "ప్రభు యొక్క ఆనందం నిజమైన పశ్చాత్తాపం నుండి వస్తుంది. ప్రభువు మరియు ఆయన వాక్యం విశ్వాసులకు గొప్ప ఆనందాన్ని కలిగిస్తాయి. మనం కూడా ప్రభునందు ఆనందించుటకు మరియు సంతోషించుటకు పిలువబడ్డాము (కీర్తన 5:12–9:2–3,32:1, ఫిలిప్పీ 3:1,4:4) ప్రభుని ఆనందం దైవ వాక్యాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడం ద్వారా వస్తుంది. కలిసిపయనించు ప్రక్రియ అనేది భగవంతునితో కలిసి సంతోషించే సమయం, మన జీవితంలో ఆయన నిరంతర ఉనికికి కృతజ్ఞతలు తెలుపుతు ప్రయాణిద్దాం.

## 1.1.2. కొత్త నిబంధనలో కలిసిపయనించుట

### 11.2.1 ఒకే శరీరం మరియు ఒకే ఆత్మ

పౌలుగారు కొరింతు సంఘ విశ్వాసులకు లేఖను వ్రాస్తు, వారు కలిసి క్రీస్తు యొక్క ఒకే శరీరంలో భాగమని వారికి గుర్తు చేస్తున్నారు ఎందుకంటే శరీరం ఒకటే మరియు అనేక అవయవాలను కలిగి ఉంది మరియు శరీరంలోని అవయావాలు, అనేకమైనప్పటికి, ఒకే శరీరం, కాబట్టి అది క్రీస్తుతో ఉంది. మనమందరం ఒకే ఆత్మలో జ్ఞానస్నానం పొందాము. కనుక యూదులు లేదా గ్రీకులు, బానిసలు లేదా స్వేచ్ఛమయులు మరియు మనమందరము ఒకే ఆత్మను సేవించడానికి చేరాము. (1 కొరింతీ 12:12–13), అందరిలో ఒక ముఖ్యమైన ఐక్యత ఉంది అదియే ఆత్మద్వారా వచ్చిన జ్ఞానస్నానం. కాని ఈ ఐక్యత ఏకరూపత కాదు. పౌలుగారు తనను అలకించువారిని వైవిధ్యం లేని శరీరాన్ని ఊహించుకొమని ఆహ్వానిస్తున్నాడు. శరీరం అంటే కేవలం కనులు లేదా ముక్కు మాత్రమేనా (1 కొరింతీ 12:17). అలా అయితే శరీరం పనిచేయదు! ప్రతి భాగం శరీరానికి ఎంత అవసరమో పౌలుగారు అడుగుతున్నరు. ప్రతి బాగం దాని పాత్రను పోషించనప్పుడు, అది తన విలువను గుర్తించనందున (1 కొరింతీ 12:15–16) లేదా శరీరంలోని ఇతర భాగాలు దానిని తిరస్కరించడం వలన (1 కొరింతీ 12:21), శరీరం కాదు. భగవంతుడు అనుకున్నట్లు అది

పనిచేయుటలేదు. ఇ సహవాసం మత సంబంధమైనది, శ్రీసభ యొక్క జీవితం మరియు పరిచర్యలో జ్ఞానస్నానం పొందిన వారందరును బాగాస్తులు. ఇందులో పాల్గొనడం మాత్రామే కాదు. క్రీస్తు శరీరంగా శ్రీసభ యొక్క గుర్తింపు ఆత్మ ద్వారా క్రీస్తుతో చేర్చబడిన మరియు దేవునితో మరియు ఒకరితో ఒకరు అనుసంధానించబడిన విశ్వాసుల సంఘన్ని కలిగి ఉంటుంది.

పౌలుగారి దృష్టి స్థానికమైనది మాత్రమే కాదు. తన ప్రారంభ శుభాకాంక్షలలో, అపోస్తులుడు కొరింథియులకు వారు ఒక బాగమైన పెద్దశరీరాన్ని గుర్తుచేశాడు. కొరింతులోని దైవ సంఘమునకు వ్రాయునది మీరు క్రీస్తు యేసునందు పరిశుద్ధ పరుపబడి, ప్రతి స్థలమునందును మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రార్థించువారితో సహ పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినారు. ఆయన వారికిని మనకును ప్రభువు (1 కొరింతీ 1:2) ప్రత్యేకమైన స్థానిక వ్యక్తికరణను కలిగి ఉన్న క్రీస్తు శరీరం కూడా సార్వత్రిక వాస్తవికత ఈ వాక్యం యొక్క చిత్రం శరీరానికి ఇచ్చె కృపా వైవిద్యాన్ని ప్రదానంగా చేస్తుంది. కృపావరములు అనేకములు ఉన్నవి కాని, వానిని ఒసగు ఆత్మ ఒక్కడే. సేవలు అనేక పద్దతులలో జరుగుచున్నవి కాని సేవలను అందుకొను ప్రభువు ఒక్కడే. సేవచేయు సామర్థ్యములు అనేకములు ఉన్నవి. కాని అన్ని సేవలకును, అందరకును ఒకే దేవుడు సామర్థ్యము ఒసగును. అందరి మేలు కొరకై ఒక్కొక్కనికి ఆత్మ ప్రత్యక్షత అను గ్రహింపబడినది (1 కొరింతీ 12:4-7) ఈ వైవిద్యం ముఖ్యమైనది. పీఠాధిపతుల పాలన యొక్క విలక్షణమైన పాత్రాల వ్యతిరేఖంగా కలిసిపయనించుట యొక్క అవగాహనలు వ్యక్తికరించబడినట్లు నేను కొన్ని సార్లు విన్నాను. కలిసి పయనించడం అనే సదస్సు రోమునగరంలో పీఠాధిపతుల చర్చలతో ముగిస్తే దైవ ప్రజలు ఏ విధంగ ఎకతాటిపై నడుస్తారు? నడవడానికి ఎలా సాద్యపడుతుంది? పౌలుగారు ఇలా అంటున్నారు. దేవుడు శ్రీసభలో మొదట కొందరిని ప్రవక్తలనుగాను, తదుపరి కొందరిని భోధకులనుగాను, అపైన కొందరిని అద్భుతాలు చేయువారిని గాను, కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని పరిపాలకులనుగాను, కొందరిని వివిధములగు బాషాలు మాట్లాడువారిని గాను నియమించెను. (1 కొరింతీ 12:28). ఈరోజు ఈ వచనాన్ని వినడం అంటే నాయకత్వం వహించడానికి

మరియు బోధించడానికి పిలువబడే వారు ఉన్నారని అంగీకరించడం. సమస్య ఈ బేదంతో ఉండకుడదు; శ్రీసభలో నాయకత్వాన్ని ఎలా అర్థం చేసుకున్నారనేది పెద్ద సమస్య. శ్రీసభ ఒక రాచరికం కాదు; ఇది అపోస్తులులచే పాలించబడిన రాజ్యదిపత్యం కాదు కాని ఇది ప్రాతి నిద్య ప్రజాస్వామ్యం కూడా కాదు. జ్ఞానస్నానం పొందిన వారి రకరకాల పిలుపులతో రూపొందింపబడిన క్రీస్తు శరీరం, అదే ఆత్మ ద్వారా నడిపింపబడింది మరియు అందరికి మంచి సేవ చేయడానికి వివిధ ప్రతిఫలలను ఇస్తుంది, దీనికి క్రీస్తు ప్రభువు అధిపతిగ ఉంటాడు. ఫ్రాన్సిస్ పాపుగారు సేవను గుర్చి వివరిస్తు ఒక విలోమ పెరమిడ్ (హైరార్కి) యొక్క ఆ చిత్రాన్ని ఉపయోగించారు, ఇక్కడ “పిరమిడ్ పైభాగం అది ఎవరికి పరిచర్యలు చేస్తుందో మరియు అది సేవ చేసే స్థానం క్రింద ఉంది, యేసు ప్రభువు యొక్క శిష్యుల ఆధికారం అనేది సేవచేసే అదికారం రెండవ వాటికన్ మహాసభలో జోషప్ డి స్మేడ్ పీఠాధిపతులు ఇవిధంగ వ్యక్తం చేశారు.

“మీరందరు పిరమిడ్‌తో (హైరార్కి) సుపరిచితులు : పాపుగారు, పీఠాధిపతులు, గురువులు, ప్రతి ఒక్కరు బాధ్యత వహిస్తారు. వారు అంగీకరించిన అధికారంతో పవిత్రం చేయడం మరియు పరిపాలించడం బోధిస్తారు. అప్పుడు విశ్వాసులు శ్రీసభలో వారికి స్థాపించిన స్థానానికి అనుగుణంగా ఉంటారు. (అయితే) మనమందరం దేవుని ప్రజలలో ఒకరితో ఒకరు కలిసియున్నాము. అయినను మనకందరికి ప్రాథమిక చట్టలు మరియు విధులు ఉన్నాయి. మనమందరం దేవుని ప్రజల రాజయాజాకత్వంలో పాల్గొంటాము. పాపుగారు విశ్వాసులలో ఒకరు. పీఠాధిపతులు, గురువులు, సామాన్య విశ్వాసులు, మత పరమైన వారు మనము అందరమును విశ్వాసులం. మనమందరము ఒకే దివ్యసంస్కారలను తీసుకుంటాము, మనం అందరికి పాపక్షమాపణ అవసరం, దివ్య సత్ప్రసాదము, మరియు దేవుని వాక్యం అవసరం, మనమందరం దేవుని దయ వలన పరలోక రాజ్యనికి వెళ్ళె మార్గంలో ఉన్నాము. దానికి మనం జాగ్రత్తవహించాలి. అయితే శ్రీసభను గూర్చి మాట్లాడేటప్పుడు మనం ఒక నిర్దిష్ట క్రమానుగతత్వం, ఒక నిర్దిష్ట మతాదికారం, ఒక నిర్దిష్ట పీఠాధిపతుల దృవనత లేదా ప్రజాదరణలో పడకుడదు. మెదట్టమెదటగా అందరు దేవుని

ప్రజలు. ఎప్పుడైతే విశ్వాసులను ఐక్యతతో నడపడం మెదలౌవుతుందో, అప్పుడు పిరమిడును (హైరార్కి) క్రోత్తగా నూత్నికరించి దైవ అనుగ్రహలను ప్రతి ఒక్కరును గుర్తిస్తు అందరి మంచి కొరకు ఉంటారు.

పునీత పౌలుగారు ఎఫేసియులకు రాసిన లేఖలో ఒక సాదరణ జ్ఞానస్నానం ద్వారా ఒకే శరీరము మరియు ఒకే ఆత్మ యొక్క చిత్రాలకు తిరిగివచ్చారు. (ఎఫేసీ 4:1-14) దైవను గ్రహలు అనేకములు అయినను అవి ఐక్యతకు దారినివ్వలి.

"మానవులకు వరములు ఇచ్చినది" అయనయే ఆయన కొందరిని అపోస్తులులుగను, కొందరిని ప్రవక్తలు గాను, కొందరిని సువార్తీకులుగాను, కొందరిని కాపరులుగాను, బోధకులుగాను నియమించెను. క్రీస్తు శరీరము అనె సంఘాబివృద్ధికై పాటుపడుటకు పవిత్రులెల్లరును సిద్దము చేయుటకు ఆయన ఇట్లోనర్చను. కనుక మనమందరము విశ్వాసము విషయములోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞానము విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులముకాగలము; అనగా క్రీస్తు సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతను పొందగలము (ఎఫేసీ 4:11-13) ఇక్కడ శ్రీసభ ప్రయానంపై దృష్టిపడుతుంది. శ్రీసభ కలిసి పెరుగుతోంది మరియు అభివృద్ది చెందుతుంది. కలిసిపనిచేయడం అనేది కష్టమైనపని అని పౌలుగారు గుర్తించారు. మరియు ఐక్యంగ జీవించడానికి సాదువులుగను, సాత్వికులుగను, సహనశీలురుగను ఉండవలెను. పరస్పరము సహించుట ద్వారా మీ ప్రేమను ప్రదర్శింపుడు. మిమ్ము ఒకటిగ బందించు శాంతి ద్వారా ఆత్మ ఒసగు ఐక్యమును నిలుపు కొనుటకు సాధ్యమైనంత ప్రయత్నింపుడు (ఎఫెసీ 4:1-3). మధ్యధరా ప్రపంచం అంతటా విస్తరించి ఉన్న సంఘములు దేవుని ప్రజలు ఉనికిలో ఉన్నప్పుడు, పౌలు గారి యొక్క కాలము దీన్ని సరిగ్గా పొందాడం గమ్మతైనది. సంక్లీష్టమైన మరియు ఎక్కువగా అనుసంధానించబడిన ప్రపంచంలో అభివృద్ధి చెందిన సంస్థలతో, ప్రపంచం ద్వారా శ్రీసభకు సవాలు మరింత గొప్పగ మారింది. ఈ ప్రయాణం చాలా వరకు నడిపింపబడింది, ముఖ్యాంగ సంస్థాగత అధికారాన్ని ఉపయోగించడం చుట్టూ చాలా విషయాలు ఉన్నాయి. శ్రీసభ మొత్తం తన చరిత్ర నుండి వారసత్వంగా పొందిన మతధికారులతో నిండిన సంస్కృతి యొక్క బరువుతో

మరియు వివిధ రకాల దుర్వినియోగా (అధికారం, అర్థిక, మనసాక్షి, లైంగిక) అంటుకట్టుట చేయబడిన అధికారాన్ని అమలు చేయడానికి పిలువబడుతుంది. ఫ్రాన్సిస్ పాపుగారు కలిసిపయనించుట సదస్సును నిర్వహించడంలో ఆశ్చర్యంలేదు. సామన్య విశ్వాసులు, మతపెద్దలు, పీఠాధిపతులు, రోమునగర పీఠాధిపతులతో కలిసి ప్రయణం చేయడం అనేది మాటల్లో చెప్పడానికి సులభమైన భావన, కాని ఆచరణలో పెట్టడం అంత సులభం కాదు. హృదయాలు మరియు నిర్మాణాలు యొక్క చాలా మార్పిడి ఆవసరం, అలాగే సృజనాత్మకత, ఊహ మరియు మంచి సహనం ముఖ్యం.

## 1.1.2.2 యూదులు మరియు అన్యుల ఐకృత

దేవుని ప్రజలలో అన్యజనులను చేర్చి మైదానంలో అబ్యాసం శ్రీసభ గుర్తింపు మరియు లక్ష్యం గురించి శ్రీసభ యొక్క లోతైన అవగాహనకు ఇంకా పనిచేయాల్సి ఉంది, ప్రత్యేకించి, సున్నతి మరియు యూదుల ఆహరచట్టాల వంటి సరిహద్దు గుర్తుల సమస్య అంత సమగ్రమైనది. యూదుల లేఖానాలతో కొంతభాగం, నేరుగా ఎదుర్కోవలసి వచ్చేంది. అన్యులకు గదుల వద్ద బల్లా ఉండవచ్చు, కాని వారిని దేవుని ప్రజలో వీలినం చేయడం ఎలా గుర్తించాలి?

సున్నతి అచరణకు గట్టిగా కట్టుబడి ఉన్నవారు వారి వైపు పూర్వ సంప్రదయాన్ని కలిగి ఉన్నారు. ఈ కాలంలో యూదుల మతం చాలా వైవిధ్యంగా ఉంది, అయితే అన్ని సమూహాలు, తమ యూదుల గుర్తింపును దాచాలనుకునే లౌకీక వాదులు కాకుండా, సున్నతి చేయబడ్డరు. ఇంకా ఏమిటంటే, ఇశ్రాయేలు పూర్వీకుడైన అబ్రహము, మొదటి మతమార్పిడుగా పరిగణింపబడ్డాడు. సున్నతి యొక్క ఒడంబడిక ఇవ్వబడింది (అది 17:10–14). ఇది అతని ఇంటిలోని విదేశీయుడికి కూడా శాశ్వతమైన ఒడంబడికగా వర్తించబడుతుంది. అన్యజనులైన క్రైస్తవులందరికి ఆయనను ఆదర్శంగ ఉంచవచ్చు. అంతియోక్‌లో పునీత పౌలుగారు స్థాపించిన సంఘలలో అచరించినట్లుగా దేవుని ప్రజలలో సున్నతి రహిత చేరిక యొక్క అబ్యాసం క్రొత్త ముగింపు. యూదయ నుండి వ్యక్తులు అంతియోకుకు వెళ్ళినప్పుడు, ఈ రెండు అభిప్రాయలు పరస్పరం మరియు వైరుద్యంలోకి వస్తాయి. సున్నతిని గూర్చి వారికిని, పౌలు,

బర్నబాలకును తీవ్రమైన వాద ప్రతి వాదములు జరిగెను. అందుచే పౌలు బర్నబా, మరికొందరు, యెరుషాలేముకు వెళ్ళి ఈ విషయమును గురించి అపోస్తులులతోను, పెద్దలతోను మాట్లాడవలెనని నిశ్చయించిరి (అపోస్తుకార్యలు 15:2) అయితే ఇ వాదన వెలుగుకంటే ఎక్కువ వేడిని ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రతిష్ఠంభనను పరిష్కరించడంలో యేరుషాలెము పాత్ర, అపోస్తులుల మరియు సంఘ పెద్దల హొూదపై అదారపడింది. వారు యెరుషలేమమునకు చేరుకొనగానే క్రైస్తవ సంఘము, అపోస్తలులును, పెద్దలును వారికి స్వాగతమిచ్చిరి. దేవుడు తమతో ఉండి, చేసినదంతయు వారు వారికి తెలిపిరి. అందుచే అపోస్తులులును, పెద్దలును ఈ సమస్యను గురించి ఆలోచించుటకు సమావేశమైరి. (అపోస్తుకార్యములు 15:4,6). రోమన్ కతోలిక పఠనం ఈ కథయెక్క కదలికను రోమ్‌లో, పీఠాధిపతులు మరియు పాపుగారి సమావేశంలో చిత్రికరించనికి త్వరితంగా ఉంది, అయినప్పటికి చివరికి నిర్ణయాన్ని రూపొందిచేది పేతురు కాదు యాకొబుగారు (యోహను సోదరుడు) కావడం వల్ల ఇది కొంత క్లిష్టంగ ఉంటుంది. పౌలు మరియు బర్నాబాస్ యెక్క సాక్ష్యం అనేక మంది యెక్క ప్రత్యేక్ష అనుభవాన్ని వారి వివేచన కోసం అపోస్తులులు మరియు పెద్దలకు తీసుకొని వస్తుంది. ప్రతి ఒక్క అలోచన కూడా చట్టం మరియు ఆలోచనికి విజ్ఞప్తిలో స్పష్టంగా పేర్కోనబడింది (అపోస్తులకార్యలు 15:5). రెండు స్థానాలకు ప్రతి పాదకులు విశ్వాసులు అందరి అలోచనలు, నిర్ణయాలు, వివేచన కొనసాగుతున్న ప్రక్రియలో చేర్చబడతాయి.

## పీటర్ డివిలియర్స్ ఇలా పేర్కోన్నారు

"అపోస్తుల కార్యములు 15వ అధ్యయంలో వివేచన అనేది అస్పష్టత మరియు అనిశ్చితిలో కూడిన పరిస్థితిలో పాల్గొన్న మరియు సవాలు బయబడిన వారందరి కలయిక మధ్యలో జరుగుతుంది. ఇది మరింత అనుభవజ్ఞులైన వారి అంతదృష్టిని వెలికి తీయడం ద్వారా లోతైన అవగాహనను లక్ష్యంగా చేసుకునే సమావేశం. ఇ సమావేశంలో తెలివి పరంగానే కాకుండ పరిపక్వత పరంగా కూడా పెద్దలైనవారు ఉంటారు. ఆ పరిపక్యత, సమగ్రత, భాగస్వామ్యం చేయడానికి ఇష్టపడటం మరియు జాగ్రత్తగా వినడానికి నిష్కాపట్యత ద్వారా

వర్గీకరించబడుతుంది, అయితే, అన్నింటికంటే, ఐక్యత మరియు స్వంతం అనే భావానతో నడపబడుతంది. వారి ఆధ్యాత్మిక ప్రయాణంలో వారితో పాటు వచ్చేవారి పరిశీలనకు తమను తాము సమర్పించుకోవడానికి, మాట్లాడేవారి, మరియు వినేవారి యొక్క బహిరంగత కూడా ఇందులో ఉంటుంది.

సమావేశం యొక్క నిర్ణయం ఒక వర్గం తమ ఇష్టాన్ని మిగిలిన వారిపై రుద్దే ఆదికారా నాటకం కాదు. ఇది మొత్తం శ్రీసభ యొక్క సమ్మతితో అపోస్తలులు మరియు పెద్దలు. ఈ అంశంపై అంతీమ తీర్పు కాదు, కాని మోషే సంప్రదాయం యొక్క విలువను గుర్తించే రాజాస్థానానికి సంబంధించిన లేఖను తీసుకోవడానికి రాయబారులను ఎన్నుకుంటారు (అపో 15:22) అన్యులకు ఎటువంటి బారము లేకుండ, యూదులను మరియు అన్యులను అన్నోన్యాసహవాసములోనికి నడిపిస్తుంది క్రైస్తవ సంఘము. ఏది ఏమైనప్పటికి సున్నతికి వ్యతికంగా దృడమైన నిర్ణయం అనేది నిర్ణయాత్మకమైన ఎత్తుగడ, ఇది శ్రీసభ యొక్క గుర్తింపును ప్రాథమికంగా భవిష్యత్తులో రూపొందించింది. భాగసౌమ్య (సినోడల్) ప్రక్రియ తమ ప్రజలకు ఖచ్చితంగా ప్రతిఫలించేయకుండ, పీఠాధిపతుల సమైఖ్య ముగియడం చాలా విచారకరం. పునీత పౌలుగారు శరీరం యొక్క సారుప్యతను గుర్చి తీసుకొని అనుగ్రహలకు మరియు బాధ్యతలకువున్న వ్యత్యాసం కొరకు మేము వాదిస్తాము. పీఠాధిపతులకు శ్రీసభలో అధికారం ఉంది, పీఠాధిపతులు విశ్వాసులలో ఒకరిగా మరియు విశ్వాసుల పక్షన నిశ్చయంగా మాట్లాడగలిగితే తప్ప అది ప్రబావవంతగ ఉండదు ఎందుకంటే వారు విన్నారు మరియు పరిశీలించారు. పీఠాధిపతుల సమైఖ్య ప్రతి ఒక్కరి స్వరాన్ని వినేటటువంటి అంశం, ఇది శ్రీసభ ప్రతిస్థాయిలో నిర్వహించబడే ప్రక్రియ విల్ల జేమ్స్ జెన్నింగ్స్ గారు శ్రీసభ యొక్క వేరోక నమునాలో చేర్చుడం మరియు చెరడం మరియు పనిచేయడం వంటి సమస్యలకు ఎప్పుడూ సున్నితంగా ఉంటారు, అపోస్తులుల కార్యములు 15వ అద్యయంలోని యోరుషలేములోని సమావేశానికి, అన్యజనులు వాస్తవానికి హజరుకాలేదని గుర్తించారు. పౌలు మరియు బర్నబాస్ ఆ యొక్క సాక్ష్యం ద్వారా గురించి మాట్లాడతరు మరియు వారి కథలు సంబాషాణలోకి వచ్చాయి. అన్యజనులు అక్కడ ఉన్నారు, కాని అక్కడ లేరు, మాట్లాడతారు కాని మాట్లాడరు. ఇది అన్యోన్య మరియు పరస్పర చర్యలో,

సంభాషణలో మృదువైన నిజం కాకుండ మృదువైన సిద్ధాంతం యొక్క దృశ్యం. ముందుగా వారిని సంప్రదించడం, యేరుషాలేంలో సంప్రదింపులు వారి అభ్యర్థన మేరకు జరగడం, యేరుషలేములోని సభ వారికి సంఘటనలు చేప్పడం మరియు ఆ తర్వాత వారు సమాచారన్ని స్వీకరించడం, వారి ఆనందం దాని చెల్లు బాటును నిర్ధారించడం, సరిపోతుందా? విశ్వసులందరితో కూడిన సహవాసం, పీఠాధిపతుల మధ్య సమిష్టిలో దాని వ్యక్తికరణ మరియు దాని ద్వారా అన్ని సంఘాల మధ్య సహవాసం పరస్పర సంబంధాన్ని సూచించే సహవాసం యొక్క శ్రీసభ శాస్త్రం ప్రకారం ఇది వేదంతపరంగా తగినది కావచ్చు. కాని అచరణలో? ఈ ఉద్యమానికి చాలా నుండి కొంతమందికి మరియు వెనుకకు "చాలా మందిని నిజంగ భాగసామ్యంగ జరిగే విధంగా మార్గము కనగొనడం సవాలు, మరియు ఇది కేంద్రాన్ని పునరాజ్జీంపజేయుడానికి అంచు యొక్క జీవితాన్ని అనుమతిస్తుంది.

పునీత పౌలుగారు శరీరం యొక్క సారుప్యత మనకు త్రియేక దేవునితో మరియు ఒకరితో ఒకరు సహవాసంలోకి తీసుకువచ్చే సాధారణ జ్ఞానస్నానం సమయంలో ఇవ్వబడిన ఆత్మ అని గుర్తుచేస్తుంది. ఈ రూపకం బిన్నత్వంలో ఏకత్వం అనే సూత్రాల యొక్క ఊహత్మక అన్వేషణను మరియు సాధారణ మంచికి ఉపయోగపడే వివిధ అనుగ్రహాలు మరియు పిలుపులను అహ్వానిస్తుంది. మన జీవానికి వాక్కును, వాక్కును జీవానికి పోయాలి బాగస్వామ్యాన్ని మరల, మరల చదువుతు, తిరిగి చదువు, ఒక కొత్త సంపదను పాత పదాజలం నుండి కనుగొనవచ్చు అని శ్రీసభ పిలుపునిస్తుంది.

## 1.2 సంప్రదాయంలో కలిసిపయనించుట (సినడాలిటి)

కలసిపయనించుట అనేది అపోస్తులుల అరంభం నుండి, శ్రీసభ విశ్వసనియతకు హమిగా ఉంది. రెండవ శతాబ్దం ప్రారంబాలోనే అంతియోకు ఇన్యాసి వివిధ స్థానిక సంఘుల (దేవాలయం) యొక్క బాగసామ్యం గురించి వివరించారు, ఇది తమను తాము ఉమ్మడిగా ఒకే శ్రీసభగ ఉన్నట్లు బావించింది. ఎఫెస్ సంఘానికి రాసిన లేఖలు, జ్ఞానస్నాం యొక్క గౌరవం మరియు క్రీస్తుతో వారి స్నేహం కారణంగా దాని సభ్యులందరు ప్రయాణంలో సహచరులు అని

చేప్పారు. అంతే కాకుండ శ్రీసభను ఒకే శరీరంగా మార్చే దైవిక క్రమాన్ని అతను నొక్కి చెప్పాడు, క్రీస్తుయేసుతో తండ్రితో ఐక్యత యొక్క స్తుతిని పాడటానికి పిలిచారు. నిత్య గురువులు అనే పీఠాధిపతుల సమైఖ్య మరియు సంఘ సభ్యులు, వారి వివిధ పాత్రలో, నిర్మించాడానికి అందరు పిలువబడ్డారు. శ్రీసభ సంఘముగ సృష్టించబడింది మరియు పీఠాధిపతుల ఆద్యక్షత వహించే దివ్య బలిపూజా సంశ్లేషనలో స్పష్టంగా ఉంది, కలిసి పయనించుట చరిత్ర ముగింపులో దేవుడు తన రాజ్యంలో ఇప్పుడు నివసించే మరియు విశ్వాసంతో జరుపుకుంటాడనే నమ్మకం మరియు ఆశను ఇస్తుంది. ఎఫెసీయులకు రాసిన లేఖలో ఇన్యాసినారు పీఠాధిపతుల ఐక్యతను అభినందిస్తున్నాడు. ఈ కొంత వ్యవధిలో, నేను మీ పీఠాధిపతులతో సహవాసాన్ని అస్వాదించాను. ఇది కేవలం మానవునిగ కాదు, కాని ఆద్యాతిక స్వభావంతో శ్రీసభ (సంఘంగ) కలిసిన మీరు ఎంత సంతోషంగా ఉన్నారని నేను భావిస్తున్నాను. యేసు క్రీస్తు తండ్రితో ఉన్నట్లుగా, అన్ని విషయాలు ఐక్యతతో ఏకీభవిస్తాయి! ఎవరును తమను తాము మోసంగించుకోకుడదు ఎవరైనా బలీపీఠం లోపల ఉండకపోతే, అతను దైవ ప్రసదాన్ని కోల్పోతాడు. ఒకరు, ఇద్దరి ప్రార్థనకు శక్తి ఉంటే, మరి పీఠాధిపతుల, శ్రీసభ ఎలా ఉండేది! మెసగించుకొనువాడు శ్రీసభతో సమావేశమవ్వడం, దీని ద్వారా కూడా తన అంగికారాన్ని వ్యక్తపరిచాడు మరియు తనను తను ఖండించుకున్నాడు. ఎందుకంటే ఇది వ్రాయబడింది, “దేవుడు గర్వించేవారిని ఎదిరిస్తాడు.” మనం దేవునికిలోబడి ఉండేందుకు, పీఠాధిపతులకు వ్యతిరేకంగా ఉండకుండ జాగ్రత్తపడదాం.

ఇన్యాసివారు ఎఫెసీయులను దైవ ఆరాధన కోసం తరుచుగా కలుసుకోవాలని కూడా ఉద్బోధించాడు. ఆయన ఇలా అంటున్నారు, “అయితే దేవునికి కృతజ్ఞతలు చెప్పడానికి తరుచుగా కలవండి మరియు అయనకు స్తోత్రాన్ని ప్రదర్శించడం గురించి జాగ్రత్త వహించండి. మీరు ఒకే స్థలంలో తరుచుగా సమావేశమైనప్పుడు, సాతాను యొక్క శక్తులు నాశనం చేయబడతాయి. మీ విశ్వాసం యొక్క ఐక్యత ద్వారా నిరోదించబడతాయి. శాంతి కంటే విలువైనది ఏదిలేదు, శాంతి ద్వారా స్వర్గం మరియు భూమి రెండింటిలో అన్ని యుద్ధాలు ముగిశాయి.

మూడవ శతబ్దపు మధ్యలో వచ్చినవారైన కారైజి సిప్రియన్ గారు ఈ సంప్రదయనికి వారసుడు మరియు వాఖ్యత పీఠాధిపతుల మరియు కలిసిపయనించుట (సినడల్) సూత్రాన్ని రూపొందించి, దాన్ని జీవితాన్ని మరియు ప్రేషిత కార్యన్ని స్థానికంగ మరియు సార్వత్రిక స్థాయిలో పాలించాలి. పీఠాధిపతులు లేకుండ స్థానిక విచారనలో ఏమి చేయకుడదు. (నిహిల్సైవ ఎపిస్కొపో). అలాగే సరీసమనంగ గురువులు, ఉపగురువులు లేకుండ సమావేశం చేయకుడదు. (నిహిల్ సైనె కాన్సిలియో వెస్ట్రో). అలాగే ప్రజలు ఏకాభిప్రాయం లేకుండ నిర్వహించకుడదు. (ఎట్ సైన్ కాన్సెన్సస్ ప్లెబిస్) ఎల్లాపుడు పీఠాధిపతుల అధికారం ఒకటి అనే నియమానికి కట్టుబడి ఉంటారు, దానిలో ప్రతి సభ్యునికి అవిభక్త వాట ఉంటుంది. నాల్గవశతాబ్దం నుండి, మతపరమైన కార్యచరణ పరీదులు ప్రాంతీయ స్థాపించబడ్డాయి. ఇవి స్థానిక విచారణల మధ్య ఐక్యతను ప్రదర్శించాయి మరియు ప్రోత్సాహిస్తు అగ్రపీఠాల (మహానగరం) నేతృత్వంలో ఉన్నాయి. సాధారణ చర్చల దృష్ట్యా, ప్రాంతీయ సమైఖ్యలు (సినాడ్లు), బాగస్వామ్య శ్రీసభను అమలు చేయడానికి నిర్దిష్ట సాధనాలుగ ఉన్నాయి. నైసియా చట్టం (325) యొక్క శ్రీసభ చట్టం (6) రోము, అలెగ్జాండ్రియ, అంతియోకియ యొక్క ప్రాధాన్యతను మరియు ప్రాంతీయ పాదాన్యతను గుర్తించింది.

## శ్రీసభ నియామావళి ఇలా చెబుతుంది

ఈజిప్టులోని పురాతన ఆచారాలను, లిబియా మరియు పెంటపోలిస్ ప్రబలంగా ఉన్నాయి. అలెగ్జాండ్రియా పీఠాధిపతులు వీటన్నింటిలో అధికార పరిదిని కలిగి ఉంటారు, ఎందుకంటే రోమ్ నగర పీఠాధిపతులకు కూడా ఇదియో అచారం అదేవిధంగ అంతియోక్ మరియు ఇతర ప్రాంతాలలో సంఘలు తమ అదికారలను నిలుపుకొనివ్వండి మరియు ఇది విశ్వవ్యాప్తంగా అర్థం చేసుకోవాలి, మెట్రోపాలిటన్ (అగ్రమేత్రాసనాల) అనుమతి లేకుండా ఎవరైన పీఠాధిపతులుగా ఉంటే, అలాంటి వ్యక్తి ఒక వ్యక్తి కాకుడదని గొప్ప సమైఖ్య (సినడ్) ప్రకటించింది.

పీఠాధిపతులైతే, సహజ వైరుద్యాల ప్రేమనుండి ఇద్దరు లేదా ముగ్గురు పీఠాధిపతులు, మిగిలిన వారి ఉమ్మడి ఓటు హక్కును వ్యతిరేకిస్తే, అది సహేతుకమైనది మరియు మతపరమైన చట్టానికి అనుగుణంగా, అత్యదిక ఎంపిక ప్రజంగా ఉండనివ్వండి. కాన్‌స్టంట్‌నోపుల్ ఆదికారం ప్రదానంగా కాన్‌స్టంట్‌నోపుల్ సలహ సమితికి చెర్చబడింది 1 (381). శ్రీసభ నియమవళి 3 రోమ్ నగర పీఠాధిపతుల తర్వాత గౌరవ అద్యక్ష పదవిని ప్రదానం చేసింది. ఈ బిరుదు చార్సెడాన్ సమైఖ్యలో, (451) యేరుషలేము ఆదికారం జోడించిన తరువాత దృవికరించబడింది. తుర్పున, ఐదు అదికారల సలహ సమితి (పెంటర్కె) సాదకము యొక్క రూపం మరియు హమీగా, బాగసామ్యంగ ఐదు అపోస్తులుల అదికారంగ పరిగణింపబడుతుంది. ఇది (కలిసిపయనించుట) తుర్పున శ్రీసభ పితరులను (పెట్రిర్క్స్) గుర్తించినప్పటికి, పచ్చిమంలో ఉన్న సంఘం రోమునగర్ దేవాలయాన్ని ఇతరులలో ఒక పితృస్వాముడిగ పరిగణించదు, కాని విశ్వ శ్రీసభ యొక్క గుండెలో ఒక నిర్దిష్ట ప్రాధాన్యతను అపాదిస్తుంది.

అపోస్తుల చట్టం (34), ఇది ముడవ శతబ్దపు చివరి వరకు వెళ్తుతుంది మరియు తూర్పున ప్రసిద్ధి చెందింది, స్థానిక పీఠాధిపతుల యొక్క యోగ్యతకు మించిన ఏదైనా నిర్ణాయాన్ని మతాదికారుల సమావేశం ద్వారా తీసుకోవాలి. ప్రతి దేశం. యొక్క పీఠాధిపతుల వారితో ఎవరు పెద్దవారో వారిని గుర్తించాలి. అయన ఒప్పందం లేకుండా ఏ పని చేయకుడదు. కాని పెద్దవారిగ పరిగనింపబడెను వారు అందరి సమ్మతం లేకుండ ఎటువంటి నిర్ణయం తీసుకోకుడదు. శ్రీసభ ద్వారా ఈ విధంగా తీసుకురాబడిన ఒక 'సమైఖ్య సఖ్యత' చర్య పవిత్రాత్మతో క్రీస్తు ద్వారా తండ్రియైన దేవునికి మహిమ చేకూరాలి. ప్రాంతియ అదికారుల, స్థానిక (చివరికి పితృస్వరాజ్య) స్థాయిలో సమావేశాన్నికి అహ్వానించడం మరియు సదస్సు (సినడ్) దగ్గర తగిన ప్రశ్నలకు విలువలతో కూడా సమాదానాలు ఇవ్వడం. ఇవాన్ని ప్రభువు సమావేశమైన పీఠాధిపతుల ద్వారా తెలియజేస్తారు (వ్యక్తికరిస్తారు).

మూడవ శాతాబ్దం నుండి మేత్రసన మరియు ప్రాంతీయ స్థాయిలలో క్రమానుగతంగా సమావేశాలు (సినడ్‌ల్) జరుగుతున్నప్పటికీ, స్థానికంగా తలెత్తిన క్రమశిక్షణా, మతపరమైన మరియు సిద్ధాంతపరమైన విషయాలతో వ్యవహరించినప్పటికి తీసుకున్న నిర్ణయాలు అన్ని దేవాలయలతో (చర్చిలతో) ఐక్యత యొక్క వక్తికరణ పై దృడ నమ్మకం ఉంది. ఈ మతపరమైన భావన అనాది ప్రతిస్థానిక అలయాం (చర్చిల) ఒకే శ్రీసభ అనేదానికి సంకేతం, ఇది సమైఖ్యల లేఖల భాగస్వామ్యం, ఇతర సంఘలకు పంపబడిన సమైఖ్య చట్టల జాబితాలు, వివిధ వీక్షనల మధ్య పరస్పర గుర్తింపు కోసం అభ్యర్థనల నుండి స్పష్టంగా తెలుస్తుంది. ప్రతినిదులను నిత్యం మార్చడం వలన ప్రయాణం ప్రమాదంగా మారుతుంది. మొదటినుండి, రోమ్ నగర దేవాలయం, ప్రత్యేక గౌరవాన్ని పొందింది, ఎందుకంటే రోమ్‌నగర పీఠాధిపతులైన పునీత పేతురుగారు క్రీస్తునకు వారసుడిగా గుర్తించబడ్డడు. పునీత పౌలుగారు రోమ్‌నగరంలోనే శిరచేదనం కావించబడ్డాడు. అపోస్తులుల దృడ విశ్వాసం రోమ్‌లో ఉంచబడింది, అదికారిక పరిచర్యలు అన్ని పీఠాధిపతుల సంఘ ఐక్యతలు అన్ని రోమ్ నుండి జరుపబడాతాయి. సమైఖ్యతను (సినాడాలను) నిర్వహించబడటంలో శ్రీసభకు గొప్ప చరిత్ర కలదు. ఇవన్ని రోమ్‌నగర దేవాలయాన్ని అన్ని దేవాలయలకు ఒక సూచన, బిందువుగా చేస్తాయి, సకల వివాదాలను పరిస్కరించుకోడానికి శ్రీసభను సంప్రదిస్తారు. తద్వారా శ్రీసభ అదికారంతో విజ్ఞపనతో పయనిస్తుంది. ఇంకా రోమ్‌నగర పడమరలో పరిపాలనా సారంగా మరియు నియమాను సారంగా ఇతర దేవాలయాల యొక్క సంస్థాగత నమునాగా మారింది. 325లో చక్రవర్తిచే ప్రారంభించబడిన మొదటి బహిరంగ అసెంబ్లి, నైసియాలో జరుపబడింది. హజరైన వారిలో తూర్పులోని వివిధ ప్రాంతాల నుండి పీఠాధిపతులు మరియు రోమ్ పీఠాధిపతులు యొక్క ప్రతినిదులు ఉన్నారు. సమావేశాల యొక్క విశ్వాసాలు మరియు దీని చట్టల నిర్ణయాలు మొత్తం చర్చి కోసం ఒక ప్రామాణికి విలువను కలిగి ఉన్నట్లు గుర్తించబడ్డాయి, ప్రతికూల ప్రతిచర్యలు ఉన్నప్పటికి, ఇది చరిత్ర అంతటా, ఇతర సందర్భాలలో కూడా ఉంది. పీఠాధిపతులు తమ పరిచర్యను భాగసామ్యంగా అమలు చేయడంతో, సార్వత్రిక స్థాయిలో, ఉత్థానమైన ప్రభువు

యొక్క సిరయొక్క మొదటి సంస్థాగత వ్యక్తీకరణంగా నైసియా అసెంబ్లి పవిత్రాత్మలో దేవుని ప్రజలకు మార్గనిర్దేశం చేసింది. మొదటి సహస్రాబ్దిలోని వరుస సమావేశలలో ఇలాంటి అనుభవాలు ఉన్నాయి, ఇది కథోళిక శ్రీసభ యొక్క గుర్తింపుకు ప్రామాణికమైన రూపాన్ని ఇచ్చింది. అసెంబ్లిలలో బహిరంగ సమావేశలలో యొక్క అధికారన్ని అమలు చేయడానికి అవసరమైన వైఖరి గురించి. అసెంబ్లిలలో బహిరంంగ సమావేశలలో యొక్క అధికారన్ని అమలు చేయడానికి అవసరమైన వైఖరి గురించి క్రమంగా స్పష్టత ఉంది. వివిధ పాలన అదికారం సమావేశం (సిఫోనియా, రోమ్ పీఠాధిపతు సమాఖ్య (సినర్జియా), (సింఫోనిసిస్). ఇతర పితరులయొక్క మరియు వారి బోధనల ద్వారా సమావేశాల అదికారం స్పష్టంగ తెలుపబడింది.

విదానం విషయానికి వస్తే, మొదటి సహస్రాబ్దిలోని స్థానిక సమావేశాలు, ఒకవైపు, అపోస్తులుల సంప్రదాయాన్ని అనుసరించాయి మరియు మరోవైపు, ఆచరణాత్మక విధానాలకు సంబంధించినంత వరకు, అవి నిర్వహించబడిన ప్రదేశం యొక్క సంస్కృతి ద్వారా ప్రభావితమయ్యాయి.

స్థానికంలో ఒక సమైఖ్య విషయంలో శ్రీసభ, సూత్ర ప్రాయంగా మొత్తం సంఘం పాల్గొంది, ప్రతి సమూహం దాని సంబంధిత పాత్రకు అనుగుణంగా ఉంటుంది. ప్రాంతీయ సమైఖ్యలలో పాల్గొనేవారు వివిధ మేత్రాసనాల పీఠాధిపతులు. అయితే విచారణ గురువులు మరియు మత గురువులు సహకారం అందించడానికి అహ్వానించవచ్చు. మొదటి సహస్త్రాబ్దిలో జరిగిన సమావేశంలో పీఠాధిపతులు మాత్రమే పాల్గొన్నారు. మొదటి సహస్త్రాబ్దిలోని సమావేశాలను రుపొందించినవి మేత్రాసన మరియు ప్రాంతీయ సమైఖ్యలు.

## 1.3 చరిత్రలో 'కలిసిపయనించుట' (సినడాలిటి)

రెండవ సహస్త్రాబ్ది ప్రారంభం నుండి, కలిసి పయనించుట ప్రక్రియ క్రమంగా తుర్పు మరియు పశ్చిమ దేశాలతో వివిధ రూపాలను సంతరించుకుంది, ప్రత్యేకించి కాన్‌స్టంట్‌నోపుల్ దేవాలయం మరియు రోమ్ నగర దేవాలయం (11 శత్దాబం) మధ్య ఐక్యత విశ్చినమైన తర్వాత మరియు మతపరమైన భూభాగాలు అలెగ్జాంద్రియా, అంతియోక్ మరియు యేరుషాలేము

యొక్క పితృస్వామ్యులు ఇస్లాం యొక్క రాజకీయ నియంత్రణలోకి వచ్చారు.

కథోళిక శ్రీసభలో, గ్రెగోరియన్ సంస్కరణ మరియు లిబార్టాస్ ఎక్లేసియా కోసం పోరాటం చేశారు. పాపుగారి యొక్క అధికారాన్ని ప్రాథమిక అని దృవీకరించడానికి దోహదపడింది. ఇది పీఠాధిపతులను చక్రవర్తి అధినం నుండి విముక్తి చేసింది, మరోవైపు, సరిగ్గా లేకుంటే ఐదవ శతాబ్దం నుండి, రోమన్ సమైఖ్య రోము అసెంబ్లి యొక్క పీఠాధిపతిగా పనిచేసింది, రోమన్ ప్రాంతియతలోని పీఠాధిపతులే కాకుండా రోమ్‌లో ఉన్న పీఠాధిపతులు కూడా హజరయ్యారు. గురువులు మరియు ఉపగురువులు కూడా అలాగే హజరయ్యారు, మరియు ఇది మధ్యయుగాలలో అసెంబ్లిలకు నమునగా మారింది. పాపుగారు మరియు శాసనమండలి వీటికి అధ్యక్షత వహించారు. అయితే అవి కేవలం పీఠాధిపతులు మరియు మతదికారులతో కూడిన సమావేశాలు కావు. అవి పాశ్చత్య క్రైస్తవమాత సామ్రాజ్యం యొక్క వ్యక్తికరణ కూడా. ఇది వారి వివిధ పాత్రలలో, మతపరమైన అదికారుల పీఠాధిపతులు, మతాదికారులు మరియు మతపరమైన అదికారమున్న తది తరులు మాత్రమే కాకుండా వీరులు కూడా అధికారులు చక్రవర్తి లేదా రాజుల ప్రతినిధులు మరియు ఉన్నత ప్రముఖులు అలాగే వేదాంత మరియు నియమావళి నిపుణులు స్థానిక అలయాల స్థాయిలో, చార్లెమాగ్నే ప్రవేశపెట్టిన పాశ్చాతు రోమన్ సామ్రజ్యంలో విస్తృతంగ కలిసి పయనించారు. విధానాన్ని పాక్షికంగ కొనసాగిస్తూ, కలిసి పయానించుట కేవలం మతపరమైన స్వభావాన్ని కోల్పోయి, రాజు లేదా జాతీయ సమావేశ రూపాన్ని సంతరించుకున్నాయి, దీనిలో పీఠాధిపతులు రాజు అధ్యక్షతన పాల్గొన్నారు. చార్లెమాగ్నే సామ్రాజ్యాన్ని ఫ్రాంక్‌లు పశ్చిమ రోమన్ సామ్రజ్యం యొక్క పునురుద్దరించడంగ బావించారు. అతని అంగ్ల సలహదారులు ఉపగురువు యార్క్ అల్కుయిన్, చార్లె, డేవిడ్ రాజు వలె, తన ప్రజలను మోక్షనికి మార్గనిర్దేశం చేయడానికి. రాజు నాయకత్వం మరియు గురువుల బోధన యొక్క విధులను మిళితం చేశాడు. 775వ సంవత్సరం నాటికీ క్యాతవర్ఫ్ చార్లెమగ్నేకు తన పాత్రను తండ్రితోనూ, పీఠాధిపతుల పాత్రను కుమారినితో పోలుస్తూ ఇలా వ్రాశాడు, “నా రాజా, మీ రాజు దేవుని పట్ల భయం మరియు ప్రేమతో, మీరు అతని స్థానంలో ఉన్నారని ఎల్లప్పుడు గుర్తుంచుకొండి. అతని సభ్యులందరినీ

జాగ్రత్తగా చూసుకొండి మరియు పరిపాలించండి మరియు తీర్పు రోజున మా కోసం రెక్కలు చాపండి మరియు పీఠాధిపతులు రెండవ స్థానంలో ఉన్నాడు. అతను క్రీస్తు స్థానంలో మాత్రమే ఉంటాడు, కాబట్టి దేవుని ప్రజలపై దేవుని చట్టాన్ని ఎంత శ్రద్ధగా స్థాపించాలో మీతో మీరు ఆలోచించండి. మళ్ళీ, 794లో ఆక్విలియకు చెందిన పౌలినస్ అతన్ని "రాజు మరియు గురువు అని పిలాచాడు, కరోలింగియన చక్రవర్తి యొక్క ప్రధాన పనులలో శ్రీసభ సమైఖ్యలను ఏర్పాటు చేయడం, పీఠాధిపతులను నియమించడం, మతాధికారుల క్రమశిక్షణ మరియు ప్రజానైతీకము కాపాడుకోవడం మరియు మంచి మత సిద్ధాంతన్ని ప్రచారం చేయడం వంటివి ఉన్నాయి.

మధ్య యుగాల చివరలో, పాశ్చాత్య విభేదాలు (1378–1417) వరకు ఏకకాలము ఇద్దరూ మరియు తరువాత ముగ్గురు వ్యక్తులు పాపుగారి బిరుదును పొందుతున్నప్పుడు ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఏర్పడింది. ఇద్దరు పాపుగార్ల అధిపత్యం చెలాయించడంతో, ఇంగ్లండ్, డెన్మార్క్, ప్లాన్టర్స్ దేశాలు అని విభజించబడింది. పవిత్ర రోమన్ సామ్రజ్యం, స్వీడన్, నార్వే, ఐర్లాండ్, హంగేరి మరియు వెనిస్ అన్ని పాపు అర్బన్ VI గారు (రోమ్)కి తమ విధేయతను ప్రతిజ్ఞ చేశారు. మరోవైపు ఫ్రాన్స్, బుర్గుడి రాజ్యం, సాహాయ రాజ్యం, నేపుర్స్ రాజ్యం, అర్గాన్, కాస్టైల్, లియస్, స్కాట్లాప్ మరియు సైప్రస్ క్లెమెంట్ 7కి తమ విధేయతను ప్రతిజ్ఞ చేశారు. ప్రజానికం ఉన్మాదంలోనికి కురుకు పోయింది.

"విభేదాలు ఇప్పుడు పూర్తి వాస్తవం, మరియు నలభై సంవత్సరాలుగా కథోలిక మత సామ్రజ్యం తన విధేయతను చాటుకున్న ఇద్దరు ప్రత్యర్ధి పాపుగార్లు విచారకరమైన దృశ్యలతో వ్యవంగరింత ఒడింది. ఇది చర్చి దాటిన అత్యంత ప్రమాద కరమైన సంక్షోభం. ఇద్దరు పాపుగార్లు ఒకరికొకరం వ్యతిరేకంగా పవిత్రాయుద్ధం ప్రకటించారు. ప్రతి పాపుగారు, కార్డినల్స్‌ను సృష్టించడానికి మరియు అగ్రమేత్రనులను, మేత్రానులను మరియు మఠాధిపతులకు నిర్ధారించే హక్కును కలిగి ఉన్నారు. తద్వార రెండు కార్డినల్స్ కళాశాలలు ఉన్నాయి మరియు చాలా వాటిలో ఉన్నాయి. శ్రీసభలో ఉన్నత స్థానాలకు ఇద్దరు హక్కుదారులను ప్రతి పాపుగారు సేకరించడానికి ప్రయత్నించారు. అన్ని మతపరమైన అదాయాలు, మరియు ప్రతి ఒక్కరు తన అనుచరులందరితో

మరోకరిని బహిష్కరించారు.” అయితే శ్రీసభ చరిత్రకు ఇది ఒక పాఠాన్ని మిగిల్చింది, ఇది ఎల్లప్పుడు శ్రీసభలో ఉన్న విభేదం ప్రమాదంగ ఉంది, ఇది భూజలను తడుము కోవడంగ జరుగుతుంది. శ్రీసభ యొక్క నిరంతర సంస్కరణ నేపథ్యంలో అనుసరించే సమైఖ్య విధానాన్ని సరిగ్గా ఉపయోగించకుండా ఐక్యత అనేది జరగదు. సంప్రదాయాలు మరియు పాపుగారి యొక్క ప్రాథమా అధికారాన్ని దాని స్వంతముగా చుస్తుంది.

మొదటి వాటికన్ మహసభ (1869–1870) పాపుగారి యొక్క ప్రాముఖ్యత మరియు దోషరహిత సిద్ధాంతాన్ని ఆమోదించింది, లోకానికి వెలుగు శ్రీసభ అనే శ్రీసభ పత్రం కథోలిక విశ్వాసం యొక్క నాలుగు సిద్ధాంతాలను నిర్వచించింది. పేతురు గారి అపోస్తులత్వ ప్రాదాన్యాత, అది రోమ్‌నగర పీఠాధిపతులకు శాశ్వతంగ ఉంటుంది. రోమ్‌నగర పీఠాధిపతుల ఆదికారం, ప్రాథమికత మరియు బోధన ఆదికారం తప్పు పట్టలెనటువంటిది. రోమ్ పీఠాధిపతుల ప్రాథమికత, మరియు వారి కొరకు పేతురు గారు శాశ్వతమైన ఐక్యతను స్థాపించారు. దేవుని ప్రజల విశ్వాస సేవాలో పీఠాధిపతుల అదికారం యొక్క ఐక్యత మరియు అవి భాద్యతను హమి ఇచ్చే పరిచర్య సమావేశం ద్వారా సమర్పించబడింది.

పంతోమ్మిదవ శతాబ్దాం రెండవ సగం నుండి, ఒక కొత్త సంస్థ ఉనికిలోనికి వచ్చి ఒక నిర్దిష్ట ప్రాముఖ్యతమ సంతరించుకుందని మర్చిపోకుడదు. పీఠాధిపతుల సమావేశాలకు ఖచ్చితమైన చట్టం రూపంలో ఉంచకపోవచ్చు, కాని, మేత్రనుల సమావేశం ఒక దళం, అవి ఒక నిర్దిష్ట బాగంలో మరియు మారుతున్న బౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా మేత్రానుల పరిచర్య నిర్వచించడం యొక్క సమూహిక వివరణ పునఃస్థాపనకు సంకేతం. అదే స్ఫూర్తితో, 20వ శతాబ్దం సందర్భంగా, లియో XIII పాపుగారు ఒక సమగ్రమైన లాటిను అమెరికన్ సమావేశాన్ని ప్రారంబించాడు, ఇది ఖండంలోని శ్రీసభ ప్రాతలలోని మహానగరాలను (మేత్రాసనాలను) ఒక చోట చెర్చింది. (1899) వేదాంత శాస్త్రం పరంగ మరియు శ్రీసభ అనుభవ పరంగా, శ్రీసభ తన గురువులతో గుర్తింపబడటం లేదు. పవిత్రాత్మ చర్య ద్వారా మొత్తం శ్రీసభ,

సంప్రదాయం యొక్క అంశం లేదా అవయవం. సామన్య విశ్వాసులు అపోస్తులుల విశ్వాసన్ని ప్రకటన చేయడంలో క్రియాశీల పాత్రను కలిగి ఉన్నారు.

మొదటి వాటికన్ యొక్క మాటల ద్వారా రెండవ వాటికన్ కొనసాగింది, లోకానికి వెలుగు శ్రీసభ అనే శ్రీసభ పత్రం, శ్రీసభ యొక్క స్వభావం మరియు ప్రేషిత కార్యమును ఐక్యతగ రూపాదించినప్పుడు, కలిసి పయనించుట యొక్క సరైన పునఃప్రారంభం అయింది ఊహలతో దైవరహస్యాలు మరియు దివ్యసంస్కారాల శ్రీసభ, తన ప్రేమనుభావంతో విశ్వాసులు చరిత్ర అనే స్వర్గానికి ప్రయాణిస్తున్నారు. అందరు జ్ఞానస్నానం అనే దివ్యసంస్కారం ద్వారా సమనమైన గౌరవంతో ఒకే ప్రేషిత కార్యానికి నియమించబడ్డారు. రోమ్ పీఠాధిపతులతో క్రమానుగత ఐక్య అదికారం మరియు సాముహికత యొక్క దివ్యసంస్కరాల. సిద్ధాంతం శ్రీసభలో పీఠాధిపతులు అనే శ్రీసభ పత్రం స్థానిక దేవాలయం ఒక అంశం అని నొక్కిచెప్పింది మరియు పీఠాధిపతులు తమకు అప్పగించిన పీఠం యొక్క మత సంబధమైన సంరక్షణను వారి గురువులతో ఐక్యతగా నిర్వహించమని ప్రోత్సహిస్తుంది, నిర్దిష్ట, శాసన కమిటి లేదా గురువుల సమైఖ్య సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటుంది మరియు ఆహ్వానాన్ని రూపొందించింది.

ప్రతి మేత్రాసనంలో గురువుల మండళిని ఏర్పాటు చేయండి, దానిలో విచారణ గురువులు, మత పరమైన మరియు సామాన్య ప్రజలు పాల్గొనాలి. ఇది ఒక ప్రాంతలోని అలయాల మధ్య ఐక్యత స్థాయిలో, గౌరవనీయంగ పయనించుట మరియు సదస్సులు సంస్థను తిరిగి ఉత్తేజపరచాలి మరియు మేత్రానుల సమావేశాలను ప్రచారంచేస్తు ఆహ్వానించాలి.

**ముగింపు**

అపోస్తుల కార్యములు 1:14 వచనం "వీరందరు, వీరితో పాటు కొందరు స్త్రీలు, యేసు తల్లియగు మరియమ్మయు, ఆయన సోదరులును ఒకచోటచేరి ఎడతెగక ప్రార్ధన చేయుచుండిరి. మొదటగ మరియతల్లి ఉనికిని అపోస్తులుల మధ్యలో సూచిస్తుంది, మరియు మరియ మాతా యొక్క మాతృ ప్రేమను,

మార్గనిర్దేశం, గూర్చి తెలియజేస్తుంది. మరియ మాతా సువార్తను ప్రకటించడానికి అపోస్తలులకు ఆదర్శ ప్రాయమైనది, ఎందుకంటే యేసు ప్రభువును దీవి నుండి భూవికి తీసుకురావడం ద్వారా మొదటి సువార్తికురాలుగ ఉంది. రెండవదిగ, కలిసి పయనించుటలో, దైవస్వరాన్ని, ఆత్మను అలకించండంలో ఆమె ఒక మాతృక, అలాగే తన సర్వాన్ని, పరిపూర్తిగా పరిశుద్ధాత్మకు అప్పగించుకుంది, నడిపింపబడింది. మంగళవార్త సమయంలో మరియమాత పవిత్రాత్మచే అవహింపబడింది," మేఘము సమావేశపు గుడారమును కప్పివేసేను. ప్రభు తేజస్సు దానిని నింపివేసెను. (నిర్గమ 40:34). పరిశుద్దాత్మ శక్తితో (లూకా 1:38) తన గర్భంలో యేసును దాల్చింది. ఇతర సంఘటనలలో కూడా పవిత్రాత్మ ద్వారా నడిపింపబడింది. ఎలిశబేతమ్మను దర్శించుట, స్తోత్రగీతము అలపించినపుడు, యేసు ప్రభువును ఆలయంలో సమర్పించిన మొదలైన సమయంలో మరియమాత నడిపింపబడింది. ఈ సంఘటనలకు అంతిమఘట్టం పెంతకొస్తు, పరిశుద్దాత్మ కొరకు మరియమాతా వేచియున్నారు. మరియ మాతా పవిత్రాత్మను ఎరిగినది మరియు దానిని గుర్తించేది కూడా, కాబట్టి అమె వివేచనా గీటురాయి (ప్రయాణం), మరియమాత శిష్యత్వనికి మార్గదర్వంగా ఉంటుంది. ముడవదిగ, అమె అపోస్తుల ప్రార్థనలో ఐక్యం ఉంది, అమె అధ్యాత్మిక ఉనికి నేటికి సాధారణ నమ్మకం కాదు కాని కాదనలేని వాస్తవం. అమే తన కుమారుడైన యేసుపట్ల శ్రద్దవహించిందో మనపట్లకూడా శ్రద్దగ ఉంటుంది. మరియ మాతా కుమారులు మరియు కుమారైలకు అనుకూలంగా తన కుమారునికి అమె ఎడతెగని మధ్యవర్తిత్వం తీసుకువస్తుంది. అ తల్లి మాతృప్రేమతో, మనతో పాటు కలిసి పయనిస్తుంది.



తెలుగు అనువాదం:
**బ్రదర్ కొమ్మెర పవన్**

❋ ❋ ❋ ❋

# సినడాలిటీ యొక్క వేదాంత శాస్త్రం : ఆగమనం మరియు నిష్క్రమణ స్థానం

– ఫాదర్ వల్లి విజయ జోజిబాబు, S.T.L., S.T.D
తెలుగు అనువాదం: బ్రదర్ కారసాల విజయబాబు



ప్రముఖ రచయిత దేశన్ స్టోజోనిక్ తెలిపినట్లుగా "ఈ ప్రపంచంలోకి రావడం నిజంగా ఒక నిష్క్రమణ, మనం దానిని నిష్క్రమణ అని పిలుస్తాము, కాని అది తిరిగి రావడం మాత్రమే" మనం ఈ లోకంకు రావడమే ఓ నిష్క్రమణంగా, మరియు కృపావరంగా భావించవచ్చు. ప్రస్తుతం, శ్రీసభ సినడాలిటీ అనే అంశంపై నడుస్తూ, 2023లో ముగియనుంది, కానీ సినడెలిటీ యొక్క నిష్క్రమనం మరొక ఆగమనంకు పునాది, శ్రీసభ అభివృద్ధికి ఆగమనం, నూతన సువార్త వ్యాప్తి కొరకు ఆగమనంగా నిలుస్తుంది. విలయం షేక్స్పియర్ చెప్పిన విధంగా "నేను ఈ భూమిపైకి రాకను తృణీకరించాను మరియు నా నిష్క్రమణను నేను తృణీకరించాను, ఇది ఒక విషాదం" పైన తెలిపిన విధంగా కాకుండా, ఆగమనం మరియు నిష్క్రమాణలు విషాదం కాదు, కానీ ఒక ఆశీర్వాదం. తేనె మరియు పాలతో ప్రవహించు, మరియు శ్రీసభ భవిష్యత్తు కొరకు ఉన్న వాగ్ధాన ఆశీర్వాదంగా ఉంది.

మన ప్రపంచంలో రోజువారీ రాకపోకల సందడి మనం బస్స్టాండ్ మరియు రైల్వేస్టేషన్లలో నిరంతరం చూస్తాం. వాటివలే సినడాలిటీ ఆగమనం, మరియు నిష్క్రమణ ప్రక్రియలో ఎంతో సందడి నెలకొని ఉంది. పరిశుద్ధ పోపుగారు అయిన ఫ్రాన్సిస్ జగద్గురువులు తాను ఎన్నికయినప్పటి నుండి, మరియు 2021లో ప్రారంభమైన సినడాలిటి ప్రక్రియలో శ్రీసభలో సందడి పునరుద్ధించుకుంది.

ఈ సినడాలిటీ ప్రక్రియ కొన్నిసార్లు కాలానుగుణ సంఘటనలను తెలియచేసేదిగా ఉంటుంది. ముఖ్యంగా రెండవ వాటికన్ మహాసభకు పూర్వము, నూతనంగా చోటుచేసుకున్న సంఘటనలను తెలియచేసేదిగా ఉంది.

సినడాలిటీ అనే అంశంలో అనేక ఆత్మీయ, వేదాంత శాస్త్రం అర్థాలు ఇమిడి ఉన్నాయి. సినడ్ చర్చి, సినడ్ ప్రయాణం, అనేక అర్థాలతో ముడిపడి ఉంది. సినడ్ అంటే మనందరికి ముందుగా గుర్తుకవచ్చేది పీఠాధిపతుల సినడ్, కానీ ప్రస్తుతం మనం చూస్తున్న సినడ్, పీఠాధిపతుల సినడ్ వలే కాకుండా ఓ కొత్త అధ్యాయనానికి నిదర్శనంగా ఉంది. శ్రీసభ తన బిడ్డలమైన మనందరితో సహవాసం చేస్తూ ఇప్పటివరకు నడిచిన దారిని చూచిస్తుంది. సినడాలిటీ అనేది కేవలం శ్రీసభ చేపట్టిన కార్యం మాత్రమే కాదు, శ్రీసభ అనుసరించే, జీవించే ఓ మార్గం కూడా.

వేదాంత శాస్త్రంమమ ఆధారంగా తీసుకొని, సినడాలిటీ యొక్క ముఖ్య ఉద్దేశాలను మనం క్షుణంగా తెలుసుగొనగలం. పరిశుద్ధ పోపుగారు రాసిన కొన్ని విశ్వ లేఖలను ఆధారంగా చేసుకొని మనం సినడాలిటీ యొక్క ఉద్ధేశం తెలుసుకుందాం.

ఫ్రాన్సిస్ పాపుగారు తాను జగద్గురువుగా నియమించ బడినప్పటనుండి అనేకసార్లు సినడాలిటీ గురించి తెలియజేసాడు. అతను స్వయంగా చెప్పిన మాటలు "రోమునగర బిషప్‌గా నా పరిచర్య ప్రారంభం నుండి, రెండవ వాటికన్ సభ యొక్క అత్యంత విలువైన వారసత్వాలలో ఒకటైన సినడ్‌ను మెరుగపరచడానికి ప్రయత్నించాను" జగద్గురువు ప్రాన్సిస్‌గారు తాను రాసిన విశ్వలేఖలో తెలుపుతూ – రెండవ వాటికన్ సభ ఫలితాలను అనుసందాను చేస్తూ, సినడ్ మార్గంను తెలుపుతూ, ప్రస్తుతకాల క్రైస్తవులందరికీ క్రీస్తును అందుబాటులో ఉంచగలం అని వివరించాడు. సినడాలిటీ కేవలం, వ్యక్తిగత అవగాహన మాత్రమేకాదు, శ్రీసభ నుండి ప్రపంచం ఆశించేది మరియు క్రీస్తు తన శ్రీసభ నుండి కోరుకునేది.

ఈ మాటలు ఫ్రాన్సిస్ పాపుగారు, బిషప్‌ల సినడ్ సమావేశం యొక్క 50వ వార్షికోత్సవం, (17 అక్టోబర్ 2015) జగద్గురువుల రాసిన లేఖ –

మిసరికొర్‌దీ వుల్ట్స్, 4వ భాగం నుండి తీసుకొనబడింది. శ్రీసభ యొక్క సారాంశాన్ని పరిశీలించడానికి, గుర్తింపు అనేది కార్యంగా మరియు శ్రీసభ యొక్క ఖచ్చితమైన మరియు దాని యొక్క కొన్ని కార్యకలాపాలు మాత్రమే కాకుండా తిరిగి ఆలోచించడం అవసరం. పరిశుద్ధ పాపుగారు రోము ప్రజలకు చేసిన ప్రసంగంలో దీనిని వివరించారు.

సినడిలిటి అనేది శ్రీసభ యొక్క పాఠ్య పుస్తకంలో ఒక అధ్యాయం కాదు, సమావేశాలలో నిషేదించబడే ఒక వ్యవహారం లేదా నినాదం కాదు, ఇది శ్రీసభ యొక్క గుర్తింపును, స్వభావ వ్యక్తీకరణ, ఆమె రూపం, శైలి మరియు లక్ష్యం. శ్రీసభ యొక్క మరొక వివరన లేదా నిర్వచనంలో ఆ పదాన్ని తగ్గించుకుండా శ్రీసభ సినడల్‌గా వుందని మనం మాట్లాడవచ్చు. ఇది వేదాంత పరమైన అభిప్రాయం కాదని, నా యొక్క స్వంత ఆలోచన కాదని నేను భావిస్తూన్నాను. కాని దీని ఆధారంగా అది మొదటి మరియు ముఖ్యమైన అపోస్తులు కార్యాలలో భాగంగా వీటిని పరిగణించవచ్చు పరిశుద్ధ పాపుగారు చెప్పినట్లే సినడాలిటి శ్రీసభను క్రొత్త దారిలో వుంచడానికి పాత వాటిని వదిలేయమని ఆహ్వానిస్తుంది. దీని అర్థం ఏమన మారుతున్న మార్గన్ని నిర్ణయించవచ్చు, మనల్ని వెనక్కి నెట్టివేసి, కలిసి నడవకుండా నిరోధించే కాన్ని ఆలోచనలను వదలివేయడం.

## 1. సినడ్ ఒక ఆత్మీయ శ్రీసభ

ఫ్రాన్సిస్ పాపుగారికి సినడాలిటి అనేది శ్రీసభ యొక్క ఒక రూపం మాత్రమే కాదు, శ్రీసభగా వుండే మార్గం కూడా. ఇలా వుండాలి అంటే కేవలం సంస్థలను మార్చడమే కాకుండా మొత్తం మనిషి యొక్క ఆలోచన వ్యవస్థలో మార్పు అనేది అవసరం. క్రమానుగత మంత్రిత్వ శాఖను అర్థం చేసుకోవడానికి సినడాలిటి అత్యంత సముచితమైన Frame workను అందిస్తుంది అని ఫ్రాన్సిస్ పాపుగారు ప్రత్యేకంగా వ్యాఖ్యానించారు. సినడాలిటి అనేది శ్రీసభ యొక్క నిర్మాణాత్మక అంశం అని పాపుగారు అన్నారు. మరో అర్థం ప్రకారం ఇది అంతర్జాతీయ వేదాంత సూచిక, లేదా శ్రీసభయొక్క స్థితి నిర్దిష్టమైన mudus Vivendi et operandi.

ఫ్రాన్సిస్ పాపుగారి యొక్క అత్యంత ముఖ్యమైన Ecclesiological ఉపన్యాసాలలో, సినడాలిటి మార్గం అనేది థర్డ్ మిలీనియం (2000 సం॥ల నుండి దేవుడు ఆశించే మార్గం అని పేర్కొన్నారు. దేవుడు మనల్ని ఏం కోరుతున్నాడు అంటే ప్రజలు (విశ్వాసులందరు కలిసి అందరు కలిసి పయనించాలి నడవాలి/పయనించాలి).

## 2. సినడాలిటి మరియు పవిత్రాత్మ

పరిశుద్ధ పాపుగారు తరచుగా సినడాలిటి మరియు పవిత్రాత్మకు సంబంధం మాట్లాడుతు వుంటారు. ఆస్టిన్ ఇవెరింగ్‌తో ఒక సారి ముఖాముఖిగా పాపుగారు ఇలా పేర్కొన్నారు. "సినడల్ మార్గం పవిత్రాత్మ యొక్క పాత్ర అని ఏ విధంగా చెప్పవచ్చు. మెము వింటాము, దీని గురించి చర్చిస్తాము, అన్నింటి కన్నా మేము వాటిని ఆత్మ ఏం చెబుతుందో శ్రద్ధతో ఆలకిస్తాము. మేము దానిని పొందుకుని, పరిశుద్ధాత్మలో జీవించ గలిగితేనే తప్ప దాని గురించి మేము మాట్లాడలేము."

ఆత్మ యొక్క ప్రాముఖ్యత Adsumus అని పిలవబడే వాటిలో కూడా స్పష్టంగా 2021–2023 ప్రక్రియ కోసం Vademecum, ఇక్కడ పవిత్రాత్మ ముఖ్యపోషకుడిగా ఊహించబడింది. సినడాలిటి సూత్రం ITC పత్రం సూచించినట్లు ప్రజల యొక్క పరిచర్య ప్రయాణంలో మరియు క్రీస్తు ప్రభుని దేహలో జరిగినటువంటి ఆత్మ యొక్క క్రియనే సినడ్. జ్ఞానస్నానం పొందిన వారందరి సమన గౌరవానికి ఆధారం పవిత్రాత్మ యొక్క బహుమతి ఏదైతే ఒక్కటే అన్నిటిలోను అది ఒకటే.

## 3. దివ్య సత్ప్రసాదం Synodality మూలం

దివ్య సత్ప్రసాదం Synoxis స్ఫూర్తి, స్పృహ మరియు చురుకైన భాగస్వామ్యం Synodalityకి కారణం. రొట్టె ఒకటే వున్నను, మనం చాలా మంది వున్నా అందరం ఒకటే శరీరం, మన అందరం ఒకే రొట్టేలో పాలుపంచుకుంటున్నాం. (1 కొరింతీ 10:17) దివ్యసత్ప్రసాదం వివిధ స్థానిక దేవాలయాలన్నిటిని ఒకే దగ్గరకు తీసుకొని వచ్చే సమావేశ స్థలం. ఇది శ్రీసభ ముఖ్యపత్రాలు అయిన Ordo ad synodum synods నుండి ప్రారంభమై

1984 నాటికి ప్రార్థనా స్వభావాన్ని రూపుదిద్దుకుంది. ఇది దైవాక్యర్చన యొక్క Synodal సమావేశానికి దివ్యసత్ర్పసాదం వేడుకను చేర్చడం, మరియు సువార్త ప్రచారానికి ప్రారంభ మరియు కేంద్ర భాగంగా కనిపిస్తుంది. Faggioli దైవార్చన మరియు Synodalityలో లోతైన సంబంధాన్ని, దృడంగా చెబుతూ "Synodal అనుభవం అనేది (సమావేశాలు, పీఠాధిపతుల సమావేశాలు, డమాసిస్ Synod)లు వీటిలోని ప్రార్థినలకు సంబందమైనవే. Synods కేవలం నిర్ణయాత్మకమైన కణాలు కాదు. కాని మొదటగా శ్రీసభ అన్నిటిలోను తనను తాను దృవీకరిస్తుంది. దానిలోని భాగాలు, ఒకే దేవుని ప్రజలు అని చెబుతుంది. ప్రార్థనల క్రమములో విభజించబడిన శ్రీసభ అనుభవం, మతాధికారులు మరియు లౌకికుల వేరు చేయబడిన ప్రదేశాలతో, సినోడాలిటీకి ఆటంకం కలిగిస్తుందని మరియు ప్రార్థనలలో మతాధికారులు మరియు లౌకికులకు శ్రీసభలో సినడాలిటీ స్ఫూర్తిని కలిగిస్తుందని సూచించింది.

## 4. సినడాలీటీ మరియు ఐక్యత

ITC వేదాంత మూలాదారల ద్వారా ఉన్న ఐక్యత యొక్క మత సంబంధమైన వృక్కోణంలో, సినోడాలిటీ సరైనా అవగాహన కోసం ప్రాథమిక సూత్రాలను సూచిస్తుంది. దాని మొదటి అధ్యాయాల క్రమం. శ్రీసభ యొక్క రహస్యం (అధ్యాయం 1) దేవుని ప్రజలు శ్రీసభ యొక్క క్రమానుగత రాజ్యాంగం (చ3) శ్రీసభ సోపాన క్రమం దేవుని ప్రజలకు సేవ చేస్తుందని వివరిస్తుంది. దేవుని రక్షణ ప్రణాళికకు అనుగుణంగా వారు తమ లక్ష్యాన్ని నెరవేర్చుకోవలి."

సినడాలిటి అంటే జ్ఞానస్నానం పొందిన వారందరూ సినడోలు, ప్రయాణంలో సహచరులు, వారు చురుకైన పాత్ర పోషించడానికి పిలువబడ్డారు. ఎందుకంటే వారు క్రీస్తు యొక్క ఒకే యాజకత్వంలో (CG10) భాగస్వామ్యం వహిస్తారు. మరియ సాధారణ మంచిని దృష్టిలో ఉంచుకొన పవిత్రాత్మ ద్వారా సత్యం మరియు జీవితం వాక్యనికి సాక్ష్యమివ్వడానికి మరియు ప్రకటించడానికి పిలుస్తారు. ఎందుకంటే వారు క్రీస్తు ప్రవచనాత్మక గురుత్వంలో మరియు రాజకత్వ ప్రజలలో సభ్యులు (CCC 783-786). పీఠాధిపతుల తమ ప్రత్యేక అపోస్తోలిక ఆధికార్మిక భోధనలలో. పవిత్రం చేయడం మరియు దేవుని ప్రజలకు

సేవ చేయడంలోను వారు మత సంబంధ సంరక్షణకు అప్పగించబడిన స్థానిక శ్రీసభను పరిపాలించడంలో ఉపయోగిస్తారు.

## 5. దేవుని దర్శించే యాత్రికులు / భక్తులు

సినడాలిటి యొక్క వేదాంతం శ్రీసభను దేవుని యాత్రికులుగా చూస్తుంది. ఒకరితో ఒకరు నడుస్తూ, కలిసికట్టుగా నడుస్తూ దేవున్ని దర్శించే ప్రయాణంలో ఉన్నారు. ఫ్రాన్సీస్ ఫోప్‌గారు కలిసి నడవడం విశ్వ శ్రీసభ యొక్క నిర్మాణాత్మక మార్గం అని భోదించారు. ITC దృవీకరిస్తున్నట్లుగా "శ్రీసభ పయాణంలో, సినడల్ రూపం ద్వారా పతిస్థానిక శ్రీసభలో మరియు వాటి మధ్య ఒకే క్రైస్తవ ఐక్యతను కలిగి ఉండేలా వ్యక్తపరుస్తుంది మరియు ప్రోత్సహిస్తుంది. శ్రీసభ యాత్రిక స్వభావాన్ని దృష్టిలో ఉంచుకొని, దేవుని యాజకులను అనగా బోదించేవారును, మరియు లౌకికులు, అనగా దేవుని వాక్యాన్ని విని పాటించే వారును సినడలిటి ద్వారా వ్యత్యాసం చూపించకుండా, సమూలంగా పునరద్దిరింస్తుంది. చివరికి విశ్వశ్రీసభ ఎల్లప్పుడూ దేవుని వాక్యాన్ని ప్రధానంగా నేర్చుకుంటుంది.

## 6. విశ్వ శ్రీసభ సభ్యులందరి ఉమ్మడి గౌరవం మరియు వృత్తి

సినడ్‌లో ముఖ్యమైన మరియు అత్యత ప్రాథమిక ఆందోళన శ్రీసభ సభ్యులందరి ఉమ్మడి గౌరవం మరియు వృత్తి. పునీత పౌలు గారు చెప్పిన విధంగా "విశ్వాసం ద్వారా మనమిప్పుడు క్రీస్తుని/దేవుని బిడ్డలము, మనమందరమూ జ్ఞానస్నానం ద్వారా క్రీస్తును ధరించాము. ఇకపై యూదులము మరియు గ్రీకులము అనే వ్యత్సాస లేదు, బానిస మరియు స్వతంత్రుడు లేదా స్త్రీ మరియు పురుషుడు అనే తేడా లేక మనమందరమూ క్రీస్తుతో ఒక్కటే." (గలతీ 3:26–28). జ్ఞానస్నానం అనే దేవద్రవ్యాను మానం ద్వారా, విశ్వాసలందరూ క్రీస్తు యొక్క యాజక, ప్రవచన మరియు రాజ కార్యాయంలో పాల్గొంటారు. సినడల్ శ్రీసభ యొక్క జీవితం మరియు ఆశయం కోసం అందరి భాగస్వామ్యం మరియు భాగస్వామ్య బాధ్యతను నిర్థారించడానికి మరియు లీనం చేయడానికి ప్రయత్నింస్తుంది. శ్రీసభలో వైవిధ్యాలు మరియు మంత్రిత్వ శాఖలు శ్రీసభ యొక్క "ఒకే ప్రయాణం"లో సేవ చేయడానికి మరియు

సుసంపన్నం చేయడానికి ఉద్దేశించబడ్డాయి. ప్రతి సభ్యుడు శ్రీసభ చరిత్రంలో క్రీయాశీల పాత్ర పోషించడానికి వీలు కల్పిస్తుంది.

విశ్వాస భాగస్వామ్యం మరియు సహవాసంను మెరుగుపంచడమే, ముఖ్య సిద్ధాంతాలని ప్రాన్సిస్ పాపుగారు తెలిపారు. దేవుని ప్రజలు 'ఆధ్యాత్మిక గృహం మరియు పవిత్ర యాజకత్వం' అని పిలువబడే జ్ఞానస్నానం పొందిన వారందరినీ దేవుని కృప కలిగి ఉన్నారని పేర్కొన్న తరువాత, రెండవ వాటికన్ కూడిక ద్వారా 'అభిషేకం కలిగియున్న విశ్వాసులు అందరూ క్రీస్తు శరీరం' అని చెప్పింది. అది పవిత్ర ఆత్మ నుండి వచ్చింది అని పేర్కొంది. (యోహాను 2:20–27) విశ్వాసం విషయంలో తప్పు చేయకూడదు. ఈ లక్షణం మొత్తం దేవుని ప్రజల విశ్వాసం భావనలో చూపబడింది. ఈ లక్షణం విశ్వాసులు చివరకు పీఠాధిపతుల నెతిక విషయాలలో సార్వత్రిక ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరుస్తుంది. ఇవి విశ్వసనీయతిలో తప్పుపటట్టలేని ప్రసిద్ధ పదాలు.

## 7. శ్రీసభగా దేవుని ప్రజలు

సినడల్ సందర్భంగా పాపుగారు "శ్రీసభ యొక్క రూపం దేవుని ప్రజలు" అని ప్రారంభంలో, అంటోనియో స్పాడారో అనే గురువుతో తన ఇంటర్వ్యూలో చెపాడు/చెప్పారు. శ్రీసభ ఆలయ ప్రతిరూపము అనగా నాకు ఎంతో ప్రీతి. ఎందుకన, ఆలయము పవిత్రమైనది, విశ్వాసులతో కూడినది. ఈ నిర్వచనం నేను తరచుగా ఉపయోగిస్తాను, అంతేకాక, దినినే మనం/ ద్వితీయ వాటికన్ మహాసభ నుండి వెలువడిన పత్రాలలో ఒకటియైన "లోకానికి వెలుగు శ్రీసభ (సంఖ్య 12) చుడవచ్చు. ప్రజలకు చెందినవారిగ ఉండటం అనేది చాలా నిగూడమైన వేదాంతపు అర్థం, విలువ కలిగివుంది. రక్షణ ప్రణాళికలో, దేవుడు సర్వ మానవాళిని రక్షించాడు. దేవునికి చెందిన వారిగ లేకపోతే దీనికి పూర్తి అర్థం లేకుండా పోతుంది. ఎవరు కూడ ఒంటరిగ ఉంటు తనను తాను రక్షించుకోలేరు, కాని దేవుడే ఈ సమాజంలో (మానవ కుటుంబం) ఒకరితో ఒకరికి సంబంధాల ద్వారా ఆకర్షిస్తుంటాడు.

సువార్తనందంలో, శ్రీసభ అనేది సువార్తికరణ యొక్క ప్రతినిధిగా, ఒక క్రమానుగ్రత సంస్థ కంటే ఎక్కువ. (శ్రీసభ) దేవునివైపు ప్రజలను ఒక యాత్రికుల

మార్గంలో ముందుకు నడిపిస్తూ సాగుతున్న వాటిలో మొదటిది మరియు ప్రధానమైనది. తదనుగుణంగా, "ఆలయము లేక శ్రీసభ అంటే దేవుని ప్రజలుగా ఉండాలి." (EG.114,115). ఫ్రాన్సిస్ పాపుగారు శ్రీసభని దేవుని ప్రజలుగా ఊహించుకోవాడమే కాకుండ, విశ్వాసానికి సంబంధించిన విషయాలలో దేవుని ప్రజలను తప్పుపట్ట లేరని కుడా నొక్కి ఒక్కణించారు.

ప్రజలే ఒక పాత్ర్యాంశంగా ఉంటారు. చరిత్రలో శ్రీసభ, దేవుని ప్రజలతో సంతోషంతో ముందుకు సాగుతుంది. శ్రీసభతో కలిసి ఆలోచించడం, అంటే ప్రజలతో కలిసి భాగం అవ్వడం నా ప్రత్యేకత. విశ్వాసులందరు కూడా, వారి విశ్వాసపు విషయాలలో, ధృడమైన నమ్మకము కలిగి జీవిస్తారు, అందుకనే, వారు వాటియందు అపనమ్మకము కాని, అవిశ్వాసముకాని కనబరచలేరు.

## 8. దేవుని ప్రజల విశ్వాస పరిపూర్ణత

ఫ్రాన్సిస్ పాపుగారు ద్వారా స్వీకరించబడిన మరియు అభివృద్ధి చేయబడిన కౌన్సిల్ యొక్క ప్రామాకమైన, మతపరమైన మార్పును మనం ఇక్కడ గమనించవచ్చు. దీనినే, విశ్వాసుల యొక్క ఐక్యతగా మనం పిలుస్తాము. విశ్వాసపాత్ర అనే భావన యొక్క అర్థం ఏమిటంటే, ఇది ఒక సంపూర్ధతను కలిగి ఉంటుంది, మరియు వివిధ విషయాలు యొక్క మతపరమైన మార్పు అని పిలవబడే కొత్తదనం, అనగా విశ్వాసుల యొక్క సంపూర్ణత, లేదా పరస్పరం సంబంధం అర్థం చేసుకున్న విశ్వాసులందరు.

సువార్తనందంలో (EG. 119,198) శిష్యత్వానికి మరియు సువార్త పరిచర్యకు పిలవబడే వారిగ దేవుని ప్రజలను సూచిస్తుంది. లోకానికి వెలుగు (LG 9&12)లో దినిని గురించి మనకు మరింతగా అర్థం అవుతుంది. విశ్వాసులు అనగా వ్యక్తుల సముహరంగా లేక భేదంలేని ద్రవ్యరాశిగా అర్థం చేసుకుంటారు. శిష్యరికం ద్వారా ప్రపంచంలోని శ్రీసభ యొక్క సువార్తలో ప్రతిసభ్యుడు తన సోంత మార్గంలో తన వంతుగా (LG 31) పాల్గోనడం ద్వారా ఏర్పడే శ్రీసభ యొక్క శరీరంగా అర్థం చేసుకోవచ్చు.

## 9. పీఠాధిపతుల సమావేశం యొక్క ప్రాధాన్యత

పరిశుద్ధ పాపుగారు శ్రీసభ కంటే అధికుడుకాదు. బదులుగా, ఒక

జ్ఞానస్నానం పొందిన వారిలో ఒకరిగా ఆయన శ్రీసభ యందు ఉన్నాడు, మరియు పీఠాధిపతులలో ఒక పీఠాధిపతిగా ఉన్నరని" ఫ్రాన్సిస్‌గారు బోధిస్తున్నారు. సంస్థాగత సంస్కరణలకు ఇది ఒక ముఖ్యమైన అంశం, అదియే "పాపుగారి అధికారంలో మార్పు" ఇది శ్రీసభలో అవసరమైన వికేంద్రీకరణ (EG 32). సువార్త పరిచర్యద్వారా శ్రీసభలో ఐక్యత కోసం అన్వేషించాలి కాని ఆదేశాల ద్వారా కాదు.

## 10. పీఠాధిపతుల సమావేశం మరియు పరస్పర గౌరవం/సామూహికత

ఈ రెండింటి మధ్య తేడా గుర్తించడం చాలా ముఖ్యం. మొదటి పదం శ్రీసభ యొక్క జీవితం మరియు సువార్తలో దేవుని ప్రజల ప్రమేయం మరియు భాగస్వామ్యాన్ని సూచిస్తుండగా, విశ్వశ్రీసభకు స్థానిక దేవాలయాలకు ఉన్న సంబంధాన్ని సామూహికత తెలియజేస్తుంది. కొలిజియాలిటి అనే పతం పీఠాధిపతుల సేవలో పీఠాధిపతుల పరిచర్యను, వారి సంరక్షణ మరియు సామ్రస్యతను సూచిస్తుంది. రోమ్ యొక్క పీఠాధిపతితో కలిసి, స్థానిక పీఠాధిపతులు వారికి అప్పగించిన స్థానిక మేత్రాసనాలలో వారి భాధ్యతలు నిర్వర్తించడం ద్వారా విశ్వ కతోలిక శ్రీసభకు మరియు స్థానిక దేవాలయాలకు మధ్య సామ్రస్యతను సూచిస్తుంది. కొన్‌జీయాలిటీ అనేది ఒక ప్రాంతంలోని స్థానిక చర్చిల మధ్య మరియు విశ్వ శ్రీసభ మధ్య సామ్రస్యతను పీఠాధిపతులు వారి బోధనల ద్వారా, వారు నిర్వర్తిస్తున్న దేవాలయ బాధ్యతల ద్వారా గ్రహించబడుతుంది. దాని స్వభావం ప్రకారం, సినోడాలిటికి పీఠాధిపతులు సహకారం ఎంతో అవసరం.

Collegiality అనేది పేతురుగారు ద్వారా పొందిన పీఠాధిపతుల అధికారన్ని సూచిస్తుంది. (LG 22-23). సినోడాలిటి అనేది మొత్త మతపరమైన జీవితానికి మరియు దాని రుపానికి బదులుగా ఒక నిర్మాణాత్మకమైన చిహ్నం. కాబట్టి ఇది పరస్పర గుర్తింపుల ద్వారా కలిసి ప్రయాణిస్తున్న దేవుని ప్రజలను కలిగి ఉంటుంది. ఈ సందర్భంలో సామూహికత అనేది సినోడాలిటీ ఆధారంగా భావించబడాలి మరియు అర్థం చేసుకోవాలి అంతేకాని, దీనికి విరుద్ధాంగ కాదు అందువలన సినడాలిటి మనకు ఒక ఖచ్చితమైన, వివరణాత్మక ఫ్రేమ్ వర్క్‌ను పీఠాధిపతుల బాధ్యను గురించి తెలుపుతుంది.

ఎపిస్కోపల్ కాలేజియాలిటి, పీఠాధిపతులకు మాత్రమే మాట్లాడే హక్కు ఇస్తుంది. కాని సీనాడాలిటి, మొత్తం, దేవుని ప్రజలకు మాట్లాడే హక్కు ఇస్తుంది, ఇది ప్రపంచ నలుమూలల నుంచి ఎవరైన మాట్లాడే స్థానం కల్పించబడుతుంది, దినినే మన ఫ్రాన్సిస్ జగద్గురువులు ద్వితీయ వాటికన్ తరువాత ఒక సంచలన్మాతకు మార్పు తీసుకువస్తున్నరన్ని, "మాసిమె ఫాగియోలి"లో అభిప్రాయపడ్డారు.

జగద్గురువులు సినడాలిటీ సరించి భోధించడమే కాదు, తన జీవితం ద్వారా దీనిని వ్యక్తి పరుస్తాడు. తన చుట్టూ ఉంటూ ఎంతోమందికి, తన జీవితల ద్వారా సినడాలిటీని భోదిస్తున్నాడు. తాను స్వీకరించిన అస్సిస్సీపుర ఫ్రాన్సిస్‌గారిని నిదర్శనం గానే జీవిస్తూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. సాధారణమైన వస్త్ర ధారనతో ప్రజల మధ్య సంచరిస్తూ, తాను ప్రజలను దీవించే ముందు, తన కోసం ప్రార్థించమని అందరినీ కోరతాడు. చిన్న గదిలో నివసిస్తూ, ప్రజలమధ్యనే ఎక్కువ సమయం గడుపుతాడు. తన మొదటి పవిత్ర గురువారం నాడు, అతను మహిళా ఖైదీలు, ముస్లిం్ మహిళల పాదాలను కడిగాడు. వికారమైన వ్యథాతో భాధపడుతున్న యువకుడిని కైగిలించు కొని, క్రీస్తు చూపించిన ప్రేమను వ్యక్తిపరిచాడు. తాను పర్యటనకు వెలుతూ, రోమ్ నగర తీరాలలో చనిపోయిన వలసదారుల మృతదేహాలను తరుచుగా సుభ్రంచేసాడు. శరణార్థులను సందర్మించాడు.

## 11. బహిరంగ మార్గంగా సినడాలిటీ

సినడాలిటీలో భాగమైన ఒక సంస్థలో పనిచేస్తున్న, మఠకన్య ఇలా తెలుపుతూ... సినడాలిటీ అనేది ముందుగానే నిర్ణయించబడిన మార్గం కాదు, కానీ ఎందుకంటే మనమధ్యకు రాబోతున్న క్రీస్తు, తన ప్రజలద్వారా మన హృదయాలను కదిలించగలడు, కావున సినోడ్ ముందుగా రూపోందినది కాదు, మానవ అంతర్గతాలను కదిలించడం. (సినడ్ మార్గం – 61/3). సినడ్ కేవలం మతపరమైన పునఃపంపీణీ మాత్రం కాదు, మనందరి బాధ్యత. శ్రీసభ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే దేవుని ప్రజలను, వారి హృదయాలను తెలుసుకోవడం, తద్వారా సువార్తీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం. దివ్యసంస్కారములను అందించటం కంటే, క్రీస్తును ప్రజలకు భోధించడంను

ముఖ్య ఉద్ధేంగా పరిగణలోకి తీసుకోవాలి. క్రీస్తు నన్ను సువార్తను ప్రకటించుటకు పంపెనుకాని జ్ఞానస్నానమును ఒసగుటకు కాదు (1 కొరింతీ 1:17)

## 12. సినడ్ – ప్రజల ప్రార్థన వినే శ్రీసభ

సినడ్ యొక్క వేదాంత శాస్త్ర భావాలను అన్వేషించే తరునంలో, ముఖ్యమైన అంశం వెలువడినది, అదేమిటంటే శ్రీసభ అనేది ప్రజల భావాలను ఆలకించునది.

సహోదరిరీ, సహోదరులు చేప్పే మాటలను ఆలకించడం, పవిత్రాత్మను ఆలకించి, అనుసరించడమే శ్రీసభ యొక్క గోప్ప కార్యం అని జగద్గురువు తెలవారు. జగద్గురువు నుండె మొదలుకొని, శ్రీసభలో ప్రతి వ్యక్తి తన తోటివారిని ఆలకించాలి. ఆలకించడం మనందరి హక్కు, కానీ వాటి ద్వారా తీసుకునే నిర్నయాలు, సళహోలు మాత్రం, అధికారం చెలాయించే వారిపై ఉంటుంది.

శ్రీసభ ప్రతినిత్యం దేవుని మాటను వినేందుకు సిద్ధంగా ఉంటుంది. ఎందుకంటే మనం ఎవరి మాటలయినా వినే సమయంలో, వారి స్వరంలో భావాలను ఆలకిస్తాం, కాని వారి మాటలు, భావాలు వారిలో ఉన్న ఆత్మ యొక్క లోతైన స్వరు నుండి వెలుముతున్నాయి. ఆత్మయందు ఉండు లోతైన స్వరం, ముఖకదలికలు, విలాపం, నిరసన, సాక్షాలు అను అనేక భావాలను వ్యక్తపరుస్తుంది.

శ్రీసభ అనేక సంస్కృతులను, జీవితాలను, ప్రజల యొక్క అనేక విభిన్న కథనాలకు శ్రద్ధ వహిస్తుంది. ఆలకించడంకు, వినడం మధ్య చాలా వ్యత్యాసం ఉంది. వినడం కేవలం మన వినికిడికి మాత్రమే పరిమితమైనది, కానీ ఆలకించడం అనేది ఆత్మతో ముడిపిడి ఉంటుంది. పరిశుద్ధ పాపుగారు, ఇవాంజియో గౌదియోం, 171 నందు చెప్పినట్లు. మన తోటివారు చెప్పేది ఆలకించడం కూడా ఒక వరం. నైతిక విలువలతో కూడిన నడవడికను స్వీకరించగలిగి, పోరుసవారి జీవితాలను, మన జీవితాలకు ముడిపడి ఉంటాయిని నమ్మగలం.

## 13. వివేకవంతమైన శ్రీసభ

ITC పత్రాల ప్రకారం, వివేచన అనేది సినడ్ ప్రక్రియలో కేంద్రబిందువు.

ITC, శ్రీసభ మరియు సినడ్, వివేకం శ్రీసభకు దేవుడు ఒసగిన గొప్పవరం. ఎందుకంటే, వివేచన ద్వారా దేవుడు మానవాళికి అందిస్తున్న వరాలను తెలుసుగొనగలం. నిరంతరం మారుతున్న ప్రస్తుత సమాజ పరిస్థితులను ఎదురుకుంటూ, సంక్లిష్టమైన పరిస్థితులలో కూడా దేవుని ప్రేమిస్తూ, క్రీస్తు రక్షణ కార్యాన్ని మనందరం ముందుకు తీసుకుపోయేందుకు వివేచన కేంద్ర బిందువుగా ఉంటుంది.

వివేచన అనేది వ్యక్తిగత విషయం అయినప్పటికీ, మన పూర్తి విశ్వాసంతో ముడిపడివుంది. వివేచన యొక్క ఫలితం ఏదైన్పటికీ దాని ద్వారా మనం పటిష్టమైన విశ్వాసంలోకి అడుగుపెడతాం. వివేచన లక్షణాలలో ఇదీ ఒకటి. భోధకుడిగా మారేందుకు ప్రతి విశ్వాసి కూడా శ్రీసభ అనే పాఠశాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలి, వినయత్వం కూడిన భోధన, మన విశ్వాస జీవితంలో ఉన్న స్థితి గతులను తెలుసుకునేందుకు ఉపయోగపడుతుంది. ఇది నిజం కనుక, తమ జీవితాలలో క్రీస్తుకు సాక్షుల నిలబడే తల్లీదండ్రులు, పీఠాధిపతులు, గురువుల విషయంలో కూడా ఇది వర్తిస్తుంది.

## కొన్ని పరిశీలనలు

- సినడాలిటీ ప్రక్రియ త్రిత్వైక అంశం నుండి ప్రేరణను పొందింది. దేవుని ప్రజలు, పీఠాధిపతులు, లౌకిక, మరియు ఆధ్యాత్మిక భావనలను స్వీకరించడంలోనూ, అద్యాయనం చేయటం, అన్యఇంచటంలో పవిత్రాత్మ ఎంతో సహాయపడుతుంది.
- సినడ్ యొక్క ప్రక్రియ శ్రీసభలో జరుగు వాస్తవీకరణగా ఉండాలి కాని రాజకీయంగా ఉంటకూడదు. శ్రీసభలో సభ్యత్వం అనేది విశ్వాసం ద్వారా పొందాము కానీ అంగీకరించపోతే, ఇది కేవలం పోటీ ప్రయోజనాల చర్చలుగా మారుతుంది.
- సినడ్ ప్రక్రియ గురించి వివిధ పత్రాలలో నిస్సందేహంగా వివరించలేక పోవడం వల్ల, శ్రీసభలో కాలానుగల అధికారం యొక్క అర్థం ప్రశ్నర్థకంగా మారింది. ఈ సమస్యవలన ఆధునిక ప్రపంచంలో, శ్రీసభ అధికారాన్ని తిరస్కరించే సమస్య ఉంది. అధికారం కేవలం వ్యక్తిగతంగా పరిమితం కాకపోవడం వల్ల, ఇది అధికారంను అందరికీ అందించే ప్రక్రియలా మిగిలిపోతుంది.

- సిలో–మలబార్, సిలో మళంకరా దేవాలయాలు ప్రారంభం నుండి కొన్ని సినడ్ నిర్మాణాలను కలిగి ఉన్నాయి, ఇవి శ్రీసభ మనుడకు దోహదపడుతాయి. సినడ్ యొక్క ముఖ్య ఉద్దేశాలను ఇటువంటి చోట అభివృద్ధి చేయటంలో, సినడ్ యొక్క వేదాంత విలువలను కాపాడగలం.
- ప్రస్తుతం, శ్రీసభలో చోటు చేసుకుంటున్న ప్రతి మార్పు కూడా రెండవ వాటికన్ మహాసభను ఆధారంగా నిలుస్తుంది. కానీ ప్రస్తుత ప్రపంచం, పరిస్తితులు రెండవ వాటికన్ మహాసభ సమయంలోని పరిస్థితులు ఒకేలా లేవు, కావున సినడ్‌లో తీసుకునే అంశాలు, నిర్నయాలు రెండవ వాటికన్ సభ పరిమితులను దాటి ఉండాలి, అప్పుడే ప్రస్తుత ప్రపంచంకు అనుగునంగా శ్రీసభ ముందుకు వెల్లగలదు.

## ముగింపు

సంక్లిప్త చర్చల ద్వారా వెలువడినడి ఏమిటంటే, సినడ్ ద్వారా కొత్త మార్గన్ని చూచిస్తుంది, ఉపోద్ఘాతంలో తెలిపిన విధంగా సినడ్ ప్రారంభ స్ధానం నుండి మొదలుకొని దేవుని ప్రజలలోకి చేరుకునే నిష్క్రమణ స్ధానంగా ఉంది. భిన్న సంస్కృతులను, మరియు లౌకిక వ్యవహారాలను కలిగియున్న ప్రపంచంలో, ప్రతి ఒక్క విశ్వాసికి ప్రత్యేకమైన సహకారం అందించడం సవాలుగానే ఉంది. శ్రీసభ అధికారంను నిలుపుకునేందుకు, కొన్ని నూత్న పద్ధతులు, ప్రక్రియలను ప్రోత్సహించాలి, అలా చేసినప్పడే సినడ్ ప్రసంశలు అందుకొన గలుగుతుంది.

సినడ్ అనేది క్రమబద్ధంగా సిద్దపరచినది, కావున నూత్నశ్రీసభను నిర్మంచడంలో, కొన్ని క్రొత్త ప్రక్రియలు, అంశాలను పరిగనలోకి తీసుకోవాలి సినోడల్ చర్చ రెప్పపాటులో పూర్తయ్యేది కాదు, ఎందుకంటే ఇది దేవుని వైపు నడుస్తున్న ప్రతి విశ్వాసి యొక్క అభివృద్ధం. ఇది ఒక గోప్ప ఇతిహాసం లాంటిదీ, ప్రతి నిజమైన సమాజం తనను తాను రూపోందించే ప్రక్రియలో ఒక ప్రశంస పద్యంగా, ఆందోళన పద్యం ఉంటుంది, మరియు పరస్పర చర్చలలో పాల్గొన్ని వారికి జీవితాన్ని ఇవ్వడం మాత్రమే కాదు, క్రీస్తుకు సాక్షులుగా నిలిచేవారినిగా చేస్తుంది. శ్రీసభ ముఖ్యమైన అంశంగా, చర్చగా సినడ్ చిరస్తాయిగా నిలిచిపోతుంది, అదే విధంగా రోమన్ కతోలిక శ్రీసభ అభివృద్ధికి కీలకమైన మైలు రాయిగా నిలిస్తుంది.


తెలుగు అనువాదం:
**బ్రదర్ కారసాల విజయబాబు**

# సినడాలిటి : సిలువనాథుని శ్రీకారంతో నీతియుక్తమైన మార్పు

– ఫాదర్ జోస్ డి. మలియేక్కల్ S.D.B., M.Ph., Ph.D.
తెలుగు అనువాదం: బ్రదర్ చాట్ల అలెగ్జాండర్



"సినడాలిటి : సిలువనాథుని శ్రీకారంతో నీతియుక్తమైన మార్పు''. అనే ఈ అంశాన్ని సమర్పించడానికి, తెలుగు కతోలిక పీఠాధిపతుల మండలిలోని వేదశాస్త్ర అధికారవర్గం నుండి నాకు పిలుపు రావడాన్ని, నేను చాలా గౌరవ ప్రధంగ భావిస్తున్నాను. ఎంతో సవాలుతోకూడుకున్న ఈ అంశంపై నాకు అవకాశం కల్పించినందుకు, వేదశాస్త్ర అధికారవర్గ ప్రధానులుగ వ్యవహరిస్తున్న ఆర్చ్ బిషప్ డాక్టర్ మల్లవరపు ప్రకాష్‌గారికి మరియు ఫాదర్ రెడ్డిమాసు పాపయ్య అధికారవర్గ కార్యదర్శి మరియు అందు సభ్యులందరికి ధన్యవాదాలు చెప్పడం నా భాధ్యతగ భావిస్తున్నాను.

ఈ సమయంలో నేను ఎమ్మువుస్‌కు వెళ్ళే మార్గంలో (లూకా 24:13-34) జెరుసలెం నుండి బయలుదేరుతున్న జంట శిష్యులు, దుర్భలమైన ప్రపంచంలోకి ప్రవేశించి, వారు క్రీస్తుని గురించి వింటూ, పునరుత్థానమైన వ్యక్తి యొక్క పాదరక్షజాల్లోకి ప్రవేశించినట్లు భావిస్తున్నాను. యెరుషలేమును వీడివెళ్తున్న వారి విచారకరమైన జీవితాన్ని భయటకు తీస్తు అదే కథనాలను పరిశోధించడానికి, పునఃనిర్మించడానికి, వారి జీవితాల్లో క్రొత్త అర్థాన్ని, లక్ష్యన్ని కనుగొనడానికి, క్రొత్త దృష్టి, క్రోత్త ఆలోచనతో జెరుసలేము తిరిగి వెళ్ళుడానికి వారికి అర్థవివరణ కలిగిన విషయాన్ని వెల్లడిచేశారు. లూకాగారు చిత్రించిన విధంగ యేసు ప్రభు యొక్క శక్తిశీలనమైన ప్రత్యక్షతను తోటి సహచరులను

వినడంలో నిమగ్నమైన తన తోటి బాటసారుల ప్రేమతో, మరింత సన్నిహితంగ ఆహ్వానింపబడి, అతనిని గుర్తించడానికి, వారి కళ్ళు తెరచి చూడడానికి వీలు కల్పిస్తుంది, కాని అతనిని చూట్టా తిప్పించి మీదఎక్కించు కోవడానికి కాదు. తన బరువును మీద తీసుకోడానికో, పునరాలోచనలో నిందలు వేయడానికో, అతనిని తిరుస్కరించినందుకో, లేదా అతడు ఉండడానికి వైద్యం చేయనందుకో, తనకున్న సమయంలో ఈ విధంగ చేయటం కాదు.

లూకా సుదీర్ఘంగ చిత్రించిన సినడల్ ఎమ్మావుస్ ప్రయాణంలో, గురువు రోడ్డువెంబడి  ఇతర శిష్యుల కోసం వెతుకుతు, అదే దారిలో వారి జీవిత కథలను తెలుసుకుని స్పష్టమైన అవాంతరాలను ఎదురోవడానికి పునరుత్థాన నిరీక్షణ యొక్క విస్మృత దృశ్యాలకు దారి, తీస్తుంది. ఈ అంశంలో పరిచయ వ్యాఖ్యల తరువాత, ఎమ్మావూస్‌కు వెళ్ళి మార్గంలో శిలువ వేయబడిన వ్యక్తిని ఎదుర్కోన్న పౌలుయొక్క కథన వేదాంత శాస్త్రం పై కసరత్తు చేస్తు అతని దృష్టి ధ్యేయం రూపాంతరం చెందడానికి, నేను సిలువనాథుని శ్రీకారంతో అర్థవివరణను క్లుప్తంగ పరిశోధించాలనుకుంటున్నాను. ఆ తరువాత, నేను సినడాలిటిని  లిఖించే సిలువనాథుని శ్రీకారంతో నివసిస్తాను. ఇది నీతియుక్తమైన మార్పును చేసే ప్రక్రియగ చివరి విభాగంలో నేను ఈ సిలువనాథుని నీతియుక్తమైన మార్పును గొప్ప స్థాయికి చేర్చి, సమాజంలోని జీవితాలను విభిన్న మార్గాల కోణాలతో విస్తృతంగ తీసుకువస్తాను.

**పౌలుగారిలో క్రీస్తుని శ్రీకారం :-** నేను, యేసు అనే మెసయ్యా గురించి తెలుసుకోవాలని, మీకు తెలియజేయాలని నిర్ణయించుకున్నాను. యేసుక్రీస్తు సిలువ వేయబడిన మెసయ్య (1 కొరింతీ : 22) ఈ విశేషమైన పదాలు పౌలుగారి యొక్క ధైర్య సాహస సామర్థ్యలనుండి సంగ్రహించాయి. పౌలుగారు, యేసు అపోస్తులుడిగ, నిస్వార్థసేవతో ఎన్నో క్రైస్తవ సంఘలను వ్యక్తులను దేవునితో పరస్పర సంబంధం ఉన్న వ్యక్తులుగ గుర్తింపులు తెచ్చారు. వారి తక్షణ సందర్భంలో (1 కొరింతీ 1:18-2:5) దేవుని స్వభావం, దైవిక కార్యకలాపాలు గురించి, దేవుని గురించి మనకు ఏమి తెలుసు? అనే దాని గురించి లోతైన విషయాన్ని సూచిస్తాయి. మరో మాటలో చెప్పాలంటే,

కొరింతీయన్స్ నుండి వచ్చిన ఈ ఒక్క వాక్యంలో మనుకు పౌలుగారి క్రిస్టాలజి మాత్రమే కాకుండ సరైన పౌలిన్ థియెలజీ (అంటే దేవుని సిద్ధాంతం) న్యూమటాలజీ, మినిస్ట్రీ, ఎక్లేషియాలజీ, అధ్యాత్మికత, జ్ఞానశాస్త్రం మరియు నైతికత గురించిన సూచన ఉంది. నిజానికి పౌలుగారు అనేక రకాల సంబంధిత అంశాల గురించి చర్చిస్తు, క్రీస్తు గురించి మాట్లాడుతూన్నాడు. దానిని మనం కూడ మాట్లాడలేము దానినే మనం ఈ రోజు వేదాంత నీతి లేదా నైతిక వేదాంతశాస్త్రం అని పిలుస్తున్నాము.

క్రీస్తు శ్రీకారం (సిలువ ఆకారంతో) మరియు 'అనుకూలత' నుండి 'క్రూసిసార్మిటి' అనే పదాన్ని కేవలం సిలువ వేయబడిన మెస్సయ అయిన యేసుకు అనుగుణంగ నిర్వచించవచ్చు. క్రూసిఫార్మిటి అనేది పౌలులో, మిగిలిన క్రొత్త నిబంధనలో మరియు క్రైస్తవ సంప్రదాయం అంతట శిలువ వేయడం ద్వారా యేసు మరణం, వేదాంత శాస్త్రం యొక్క ఆధ్యాత్మిక నైతిక కోణం. పౌలుకు సంబంధించి సిలువ వేయబడిన మెస్సయాకు ఈ అనుగుణ్యత అనేది ఒక విముక్త నైతిక సూత్రం. ఆధ్యాత్మిక లేదా ఆధ్యాత్మిక వాస్తవికత, ఈ మార్మిక వాస్తవికుత వైరుధ్యంగ, ఈ ప్రపంచ వాస్తవికతో, యేసు శిలువలో పాతుకుపోమాయి. ఇది ఈ లోక సంబంధమైన అనేక రకాల ఫలితాలకు తక్కువ విరుద్ధమైనది కాదు. సిలువ వేయబడిన కాని పునరుత్థానం చేయబడిన మెస్సయ, అతని ప్రజల పరస్పర నివాస విషయాలను మరింత క్లిష్టతరం చేయడానికి, విశ్వాసులు మరింతగా విశ్వాసంలో జీవించడానికి, వారు దేవునితో నివశించే ఆత్మను సూచించడానికి, పౌలు పరస్పర నివాసం యొక్క భాషను ఉపయోగిస్తున్నాడు. (ఉదా: రోమీ 8,9,11).

ఈ పరిస్థితికి మరింత స్పష్టత కల్పించడానికి, పౌలుగారు దేవుని కుమారుడైన క్రీస్తుని ఆత్మగ మరియు దైవ స్వరంగ మాట్లడారు. అంతేకాకుండ ఆయన ఇవన్ని దేవుని శ్వాసలో చేశాడు. ప్రత్యేకంగ రోమన్ల మొదటి భాగంలో ఈ పరస్పర సంబంధం అంటే విశ్వాసం (లేదా విశ్వసనీయత) యేసు మెసయ్యగ తన సిలువ మరణంను ఉదహరించి ప్రేమ లక్షణాలను వ్యక్తపరుస్తు ఆత్మఫలాన్ని చేకూరుస్తుంది. (గలతీ 6:22).

సిలువ రూపము, యేసు మెస్సయగ. సిలువ ఆకారపు ఉనికి, సిలువ వేయబడిన క్రీస్తును సూచిస్తు ఆయన జీవిత ఆకృతిగ, మూలంగ ఉండుటను సూచిస్తుంది. పౌలుగారు స్వయంగ వీటన్నింటిని ఈ విధంగ తెలియజేస్తున్నారు. (గలతీ 2:19–20) ఇకపై నేను లేదా మనం మన స్వంత జీవితాలను జీవిస్తున్న! నాలో మరియు మనలో నివసించేది దేవుడు. సిలువ వేయబడి, మన కోసం తన రక్తన్ని చిందించి, భారాన్ని మోసి, ప్రాణాన్ని త్యాగం చేసి మరల సజీవునిగ పునరుత్థానం చేయబడిన ఆయన ఆత్మయే మనలో విశ్వాసాన్ని మరియు ప్రేమను పొందపరచి మనకు శక్తినిస్తుంది. ఈ వాస్తవికత యొక్క సాపేక్ష నాణ్యతకారణంగ, మనం జగ్రత్తగా ఉండాలి (ఇతరులు చెప్పినట్లుగ). శిలువపై దృష్టి పెట్టకుండ, సిలువ వేయబడిన వ్యక్తిపై దృష్టి పెట్టాలి, క్రూసిఫార్మిటి అంటే, కథనాత్మక ఆధ్యాత్మికత. ఒక కథను చెప్పె ఆధ్యాత్మికత, సిలువ వేయబడిన క్రీస్తు కథ. పౌలుగారి యొక్క క్రీస్టాలజీ అతి ప్రాథమికమైనది ఆయన దీనిగురించి ఫిలిప్పిమన్లకు రాసిన లేఖలో చెర్చబడిన కథన పథ్యం (2:6–11). పౌలుగారు వ్రాసిన రాయకపోయిన, ఏకాభిప్రాయం క్రమంగ విభిన్నమైనది. ఆయన దానిని స్పష్టంగ స్వంతం చేసుకున్నాడు, దానిని అంతర్గతీకరించాడు మరియు దానిని తన కథగ ప్రకటించాడు. పౌలుగారి సువార్తలోకాని, ఆయన ఉచ్చరణలోగాని, వేదంత శాస్త్రంలోగాని ఈ కథనం యొక్క ప్రాముఖ్యత ఆయన లేఖల అంతటా దానిని విస్తృతంగ ఉపయోగించడం బట్టి దీనిని మనం తప్పక అతని 'మాస్టర్ స్టోరి' అని పిలవాలి.

వృత్తాన్ని రెండు భాగాలుగా విభజించడం సాధ్యమవుతుంది (21) మరియు (22). యేసుక్రీస్తుని స్వీయశూన్య (సాక్ష్యత్కరం) మరియు స్వీయ సాక్ష్యత్కరం (సిలువ వేయడానికి అనుగుణంగ ఉంటుంది. అయితే ప్రతిసందర్భంలోను విషయం అదే స్వీయ ఇచ్చె చర్యకు అనుకూలంగ గొప్ప స్థానం యొక్క స్వార్ధ ఉనికిని తిరస్కరించడం. వేదాంత పరంగ క్రీస్తు యొక్క సాక్ష్యత్కరం మరియు సిలువ వేయడం అనేది ఏకీకృత స్వయం యొక్క రెండు దశలు అని, అందులో అతని సిలువ మరణం వల్ల అది ప్రత్యేకమైనది, స్వతంత్రమైనది ఊపించ లేని కార్యం అని ఇది మనస్సు యొక్క కొనసాగింపు అని మేము చెబుతున్నాము.

ఇది క్రీస్తుని సాక్ష్యత్కారంలో వ్యక్తీకరించబడింది. పౌలుగారు తన పాఠకులకు వారి జీవితానికి క్రీస్తు శాస్త్రం ఆధారంగ ఈ పద్యం అందించారు. ఇది రెండు విధాలుగా యేసు అమరమైన, సిలువ వేయబడిన ఉన్నతమైన స్థానంలో మెస్సయ్య ఒక ఉదాహరణ. కూసిఫాం అనేది ఇతరుల వినయానికి సంబంధించిన ప్రథాత, క్రైస్తవ సంఘంలో క్రీస్తుని ఉనికికి అవసరమైన ఒక ముఖ్యమైన ప్రేమ బంధం.

## సిలువ ఆకారం కలిసి, మానవసంబంధాలను మెరుగుపరచే నైతిక మార్పు

ఫ్రెంచ్ తత్వవేత్త ఇమ్మాన్యుయేల్ లేనివాస్ యొక్క ఎథికల్ ఫిలాసఫి ఎథిక్స్ ఆఫ్ ఆల్టెరిటి, మానవ సంబంధాలను మెరుగు పరచుకోవడం కోసం దాని పిలుపుతో, దైవిక, మానవ విశ్వాసానికి మధ్య ఒక సిలువ ఆకారాన్ని కలిసే గొప్పతనాన్ని తిసుకురావడానికి సహాయపడుతుంది. ఇది లేనివాస్ యొక్క స్వరనాథం గురించిన కథనం. ఎన్‌కౌంటర్, ప్రీ రిఫ్లక్టికల్ ఎయిడ్‌లో పాతుకుపోతుంది. అయితే లెనివాస్ యొక్క ప్రాధాన్యత తగ్గించలేని మార్పుతో ఉంది. లెనివాస్ ప్రకారం ఇతర రెపటర్స్ (reptunes) యొక్క సౌకర్యవంతమైన అంతటిని చీల్చివేస్తుంది. సంపూర్ణత లేని నియంత్రణ వైపు వారణలను తప్పించును. ఈ సంభాషణ నన్ను నా స్వంత అవసరాలు లేదా కోరికలు నుండి దూరం చేస్తుంది. ఇది నా పట్ల ఆసక్తిని కోరుతుంది మరోకరి శ్రేయస్సుకు నేను ప్రాదాన్యత ఇవ్వాలి అని సూచిస్తుంది. ఇది మరోకరి శరీర ధర్మం వల్లనో మనస్తత్వ శాస్త్రం వల్లనో కాదు, మరోకరి మార్పు కారణంగ, ఎదుటి వారి ముఖం, నన్ను ప్రశ్నార్ధకంగ పిలుస్తు నాకు ఒక ఎంపికు అందిస్తుంది. నేను అవతలి వ్యక్తికి తగిన గౌరవాన్ని ఇవ్వగలనా లేదా నా స్వంత అహాన్ని నొక్కి చెప్పగలన? అని ప్రశ్నీస్తుంది. ఈ సంభాషణలో మరోకరి ముఖం నన్ను దైవిక ఆజ్ఞకు గురించేస్తుంది. కాబట్టి నేను కూడ లెనివాస్ పదాలతో దౌర్జన్యం కాకుండ దైవం యొక్క జాడను ఎదుర్కోన్నాను.

ఈ ఆదేశం నేను ప్రపంచంలో ఎలా ఉన్నాను. అనే దానిని పూర్తిగ మార్చుడానికి నన్ను నిర్భందిస్తుంది. ఈ ప్రపంచంలో నా మనుగడ ఎలా ఉంది అలానే నా జీవనం ఇతరుల కొరకు ఎలా ఉంది అని మార్చ నిర్దేశం

చేస్తుంది. వ్యక్తి తన బాధ్యత నుండి ఎప్పటికి విముక్తి పొందుటకు ఈ బాధ్యత తగ్గించబడదు. దాని ఫలితంగ ఎర్పడే చర్యలకు లేదా షరతులతో కూడినది. ఇది ప్రాథమికమైనది, నైతిక సంబంధం, ఎల్లప్పుడు ఏ ప్రతిబింబానికైన ముందుగ ఉంటుంది. కాని మరోకరితో ముఖముఖి కలయిక స్పష్టంగ వ్యక్తమవుతుంది. మానవాళి ఒకరితో ఒకరు ముఖముఖిగ కలుసుకోవడంలో ఒక సమ్మతిని కోరుతున్నారు అనే వాస్తవాన్ని లేనివాస్ దృష్టికి తెచ్చాడు. ఈ భాద్యత సృహతో ఉద్దేశ్య పూర్వకంగ ఏ వస్తువు కూడ తగ్గించబడదు. ఇది ఆబ్బేర్ఫిషిరేషన్‌కు, ముందు ఉంటుంది. అంతర్లీనంగ అంతర విషయాన్ని ఏర్పరుస్తుంది, దాని ప్రస్తావన వ్యక్తికి చాలా అవమానంగ ఉంటుంది. ఇది ప్రామాణీకమైన సాంఘీకత యొక్క కొత్త విధానాన్ని డిమాండ్ చేస్తుంది. "ఈ అత్యవసరం ఆశ్చర్యకరమైనది. మరోకరితో జరిగిన కలయికలోని బలహీనులు, పేదలు, వితంతువులు మరియు అనాధల పట్ల ఈ బాధ్యతతో నేను ముడిపడి ఉన్నాను.

అమారం (Embodiment) అనేది కీలకమైన 'లెనివాసియస్' అంశాలలో ఒకటి. లెనివాస్ ప్రకారం, శరీరం అనేది ఒక రూపం మాత్రమే కాదు. శరీరం యొక్క సంకోచం, దాని విభ్భిన్నత యొక్క విలక్షణమైనది. ఇది తిరిగి మార్చుకునేది కాదు. ఇది మరోకరి యొక్క ఆవశ్యకత, నా మనుగడలో, మరిగిపోయే నా రక్తన్ని, ఒక కర్తవ్యంగ మార్చడం. ఇక్కడ చేసేది కలిగి ఉండడాన్ని సాధ్యం చేస్తుంది. అటువంటి 'సంకోచం' నైతికతపై కాకుండ నైతిక బాధ్యతను నొక్కి చెబుతుంది. స్వీయత్వం లేదా అహం తనదైన రూపంలో ఉంటుంది. ఎలా అంటే, కాంక్రీటు నేను అనుకుంటే, నా కాంక్రీటు నిర్ధిష్ట శరీరంలో నేను మరోకరి ముఖంలో సార్వత్రిక బాధ్యతను అనుభవిస్తాను, అతనితో ప్రయణం ద్వారా మాత్రమే మానవ అనుభవమును వస్తుంది. ఈ పిలుపుకు నా బహిర్గతం యొక్క ఖచ్చితమైన స్థానంగ నా కార్పోరియాలిటి పని చేస్తుంది. లెనివాస్ అటువంటి జవాబు తారీతనం గురించి మాట్లాడాడు. ప్రవచనాత్మక ఎన్నికలు, ద్వారా ప్రతిస్పందనగ అతని ఉచ్చారణ ఒక సాధారణ లేనివాసియస్ పద్ధతిలో నేను నిజంగ ఇతరుల కోసం ఉన్నట్టయిత,

సంఘీభావంగ ప్రత్యుత్తరం ఇస్తు బైబుల్‌లో చెప్పినట్లు నా శరీరాన్ని సమర్పించడం ద్వార నేను ఈ దైవిక ఆజ్ఞను అందుకుంటాను. ఈ దైవిక ఆజ్ఞ ఎద్దైన థిమటైజేషన్‌కు ముందు నన్ను ప్రభావితం చేస్తుంది. లేనివాస్ ఒక ఇంటర్వ్యూలో స్పష్టంగ పెర్కొనట్లుగ ఇది ఒక రూపకం కాదు. మరొక దానిలో, దేవుని యొక్క నిజమైన మనుగడ ఉంది. మరోక దానితో నా సంబంధంలో నేను విశ్వాన్ని వింటాను. దేవున్ని నేను స్పష్టంగ చూడటం కాదు కాని నా పొరుగువారిలో నేను దేవున్ని చూస్తాను నా కార్యలలో ఆయన వాక్యాన్ని వింటాను. మరోక వ్యక్తి నాశనానికి వ్యతిరేఖంగ దైవ వాక్కు మాట్లాడుతుందని నేను తెలుసుకున్నాను. ఒక స్త్రీ పై హింసను ప్రయోగించడానికి, నా స్వంత శరీరాన్ని ఉపయోగించు కోవడం కాదు. కాని ఆ స్త్రీ తరుపున నేను ప్రమాదానికి గురికావడం, ఆమె బాధల భారాన్ని భవించడం అనేది లెనివాస్ యొక్క లోతైన వ్యక్తిగత బాధకరమైన అనుభవాలు అతని మొత్తం మేదస్సును మంచి కార్యాలు చేపట్టడంలో బలపరుస్తాయి.

ఈ సమయంలో నేను లేనివాసియస్ తాత్విక అంతర్దృష్టులను ముందుకు తీసుకెల్లడం సమగ్రపరచడం బాధలు సమకాలిన మానవ పరిస్థితులపై వేదాంత శాస్త్రం చెప్పిన విషయాలపై ఎమ్. షాన్ కొప్‌ల్యాండ్ యొక్క రచనలను తీసుకురావాలనుకుంటున్నాను. ఆమె రచనలు జాత్యాహంకారం యొక్క నిజమైన అనుభవాలతో నిండి ఉన్నాయి. స్త్రీ ద్వేషం వైదొలగిన, సాంఘీక సాంస్కృతిక మతపరమైన నిర్మాణానికి వారి కపటబొప్పింవులు, స్థల పరిమితులు దృష్ట్యా, ఆమె అంతర్దృష్టుల సేకరణ క్లుప్తంగ, సూచనాత్మకంగ ఉంటుంది.

ఇతర వ్యక్తులను మినహాయింవడం లేదా తారుమారు చేయయడం శిక్షించడం వంటి నిర్ధిష్ట ప్రత్యేకతను కొన్ని పాఠాలు నొక్కి చెబుతున్నాయి. దురదృష్టవ శాత్తు, ఈ పరస్పర అనుసంధానం, తప్పుడు నిర్మాణాత్మకమైన భావనను విధించడం ద్వార, ప్రత్యేకత కలిగిన కొద్దిమంది కోరికల ప్రకారం సమాజిక వ్యక్తులను నిర్ణయించే ధోరణి ద్వార తగ్గిపోయింది. నియామకావళి నిబంధనలకు వెలుపల పడిపోయే వారిపట్ల ఉదాసీనత లేదా క్రూరత్వాన్ని ప్రదర్శించడం, ప్రామాణికతలో ఈ ధౌర్జన్యానికి పూర్తి విరుద్ధంగ కోప్‌ల్యాండ్

క్రీస్తు యొక్క శక్తిని ప్రదర్శిస్తాడు. అతను ఆకలిలో ఉన్నవారికి దాహంతో ఉన్నవారికి, అనారోగ్యంతో ఉన్నవారికి, ఖైదు చేయబడిన వారిని నిర్మోహమాటంగ కాపాడుతాడని చెప్పోచున్నాను. నా కుటుంబంలోని అతి తక్కువ మంది సభ్యులతో ఒకరిని వారు చూచినట్లే, మనంకూడ చూడాలి. ఇది మత్తయి 25:40 NRSU అంతట ఉపయోగించబడింది. యేసు తనను తాను పేదలు, బందీలు, గుడ్డివారు, అణగారిన వారి తరుపున అభిషేకించిన వ్యక్తిగ గుర్తించబడ్డాడు. (cf. లూకా 4:16–21) "ప్రజలందరిని తన వైపుకు ఆకర్షిస్తాడు John (12:32). కోప్ ల్యాండ్ ప్రత్యేకత, సార్వత్రికతపై ఈ ఏకకాల ఉద్ఘాటనను యేసు తన స్వంత శరీరాన్ని అర్పించడంతో కలుపుతూ "పేద వారిగ, తృణీకరించబడిన శరీరంలకోసం, అందరి కోసం, మన కోసం క్రీస్తు రక్షణ పాలనను, దేవుని పాలన అయిన బాసిలియాట్‌కి విశ్వసనీయంగ తన శరీరాన్ని ఇచ్చాడు. నజరేయుడైన యేసు స్వాతంత్ర్యాన్ని పంచె ఉదాహరణ అతని స్వాతంత్ర్యంతో నిండి ఉంది అని గ్రహించాలి.

కోప్‌ల్యాండ్ గమనించినట్లుగ, అన్యాయమైన ఊషలు, వైఖరులు, నమూనాలు క్రీస్తుని యొక్క ముసుగుని అనుకరించడానికి, మేము భాద్యత వహిస్తాము. మేము ప్రేమ యొక్క అవతార మూలాలు, నిర్మంచిన కథనాలను, ఊహలను, నియమాలను, ప్రాధాన్యతలను, వైఖరులను ప్రశ్నించడం డీకోడ్ చేయడం జరుగుతుంది. అలానే ఆ అర్థాలు, విలువలను మనం ఒక సంస్కృతిగ తెలియజేయడం, వ్యక్తీకరించడం, కొనసాగుతున్న తీవ్రమైన, ప్రామాణికమైన విమర్శలకు పిలుపునిస్తుంది.

కోప్‌ల్యాండ్ తన నైతికతను శ్రద్ధగల, తెలివైన, సహేతుకమైన, బాధ్యాతాయుతమైన, ప్రేమపూర్వకమైన సంబంధాన్ని క్రీస్తు ఎలా మూర్తిభవిస్తున్నాడో వివరిస్తుంది. అతను గాయపడిన, బలహీనమైన అవమానించబడిన, వారి శరీరాలను కలుసుకుంటాడు, రక్షిస్తాడు చేస్తాడు, పరిచర్య చేస్తాడు, గాయాలను నయం చేస్తాడు. సంక్షిప్తంగ, క్రీస్తు మనకు మార్గన్ని ఇస్తాడు, ఎందుకంటే బాసిలియా ప్రాక్సిస్ ద్వార మనం ప్రయాణించే మార్గంలో ఆయనే న్యాయం చేయడం, సామాజిక విమర్శ, ప్రేమ, సంఘీభావం,

అతని దేహం ప్రపంచంలో స్పష్టంగ తెలియచెప్పునట్లుగ మనకు గుర్తు చేస్తుంది. క్రీస్తు సాక్ష్యాత్తార విలువలు దేవుని ప్రతి రూపం కోసం మన తగ్గంపు అంచనాలను తుడిచి పెట్టి, సంపూర్ణికరించన, క్రమబద్ధీకరించన, విస్తృతమైన నీతిని ప్రదర్శిస్తాడు. ఇతరులతో యేసు యొక్క కలయిక మార్పు, సారుప్యత యొక్క తప్పుడు విభజనలను విడిచి పెడతాయి. కోప్ల్యాండ్ అతని అపూర్వమైన ప్రామాణికమైన సంబంధాన్ని హైలైట్ చేస్తుంది. నేను, ఈ పరిశీలనలను మరింత విస్తరింపజేస్తాను క్రీస్తుతో, క్రీస్తు ద్వారా మార్పులు సారూప్యంగ సంపూర్ణంగ కలుస్తాయి.

క్రీస్తుని శరీరంగ మారినప్పుడు, క్రీస్తు మానవ ఉనికిలో ఇప్పటికీ ఉన్న ఒక ఉద్రిక్తతను ఎరిక్ ప్రజైవార్స్ మానవత్వం, దేవుని మధ్య అంతకు మించి సంబంధాన్ని పెర్కొన్నాడు. దానిని మూర్తీభవించాడు. ఊహించని విధంగ, యేసు తోటి మానవులకు, పరలోకంలో ఉన్న తన తండ్రికి సంబంధించి, తనను తాను తగ్గించుకున్నాడు. గెత్సేమనే తోటలో (మత్తయి 26:36-46) తండ్రి చిత్తానికి పూర్తి నిష్కాపట్యతతో, క్రీస్తు మార్పులను నిలుపుతూ (అంటే, దేవుడు, సృష్టికి మధ్య అసమానత యొక్క అపోఫాటిక్ అనుభవం) అపూర్వమైన రీతిలో ఆకర్షిస్తాడు. అతను మనందరితో పంచుకునే సారుప్యత సంబంధం. ఇది అతని మానవత్వం నిర్ధిష్టమైన క్రీస్తు శరీరంలో మానవాళి అంతా విమోచించబడింది, దేవునిలో సహవాసంతో, లోతుగ ఆకర్షించబడుతుంది. ఇది దేవుడు జీవుల మధ్య వ్యత్యాసాన్ని తుడిచి పెట్టదు, ఎందుకంటే క్రీస్తు యొక్క కొనోటిక్ ప్రేమ పూర్తిగ వర్తించలేనిది. ఇది కృతజ్ఞతను మాత్రమే హైలైట్ చేస్తుంది. మనం సృష్టించిన సామర్థ్యాలపై ఆధారపడి ఉంటుంది.

క్రీస్తు యొక్క సార్వత్రి కత, నిర్ధిష్టంగ ప్రశ్నించబడటం మరొకరి కోసం ఎన్నుకోబడటం ఒక అపోహ యొక్క సంకోచంపై లేనివాస్ యొక్క ఉద్ఘాటనను వెల్లడిస్తుంది. లోనిర్గాన్ యొక్క పరిశీలన ప్రకారం మనమందరం క్రీస్తులో ఒక గాఢమైన సంబంధాన్ని కలిగి ఉన్నాము. పేదలు, వితంతువుల, అనాథల పట్ల, బాధ్యత పట్ల మన ప్రతిస్పందనలన్నీ అంతర్లీనంగా ముడిపడి ఉన్నాయి. మన మందరం క్రీస్తు శరీరంలో ఏకీకృతం అయ్యాము క్రొత్తగ తయారయ్యాము,

అయితే ఈ ఏకీకరణ క్రీస్తు శరీరం యొక్క ప్రత్యేకతను క్రొత్తగా చేయబడిన వాటి యొక్క ప్రత్యేకతను క్రీస్తుతో రద్దు చేయదు.

ఈ మిగిలిన తప్పులు మనలో ప్రతి ఒక్కరికి. ఒకరిపట్ల ఒకరికి ఉన్న బాధ్యాతను బలపరుస్తుంది అట్టడుగున ఉన్నవారి పోరాటాం ప్రాధాన్యత ఇవ్వడానికి మనల్ని పురికొల్పుతుంది. "చరిత్ర బాధితులు శరీరాలను వేదాంత మానవ శాస్త్రంలో కేంద్రంగా ఉంచడం, (తిరగడం) ఇతర 102 సంస్కృతులకి సంంధించిన క్లాసిక్ భావనను అధిగమించడం, ఆవశ్యకత పునాదులవాదం, సంపూర్ణమైన కథనాలు, యూరోసెంట్రిజం, క్రమానుగత ఆలోచనా విధానం అభ్యాసం సోదర భావం లేకపోవడం ప్రస్తుత కథనం. కాబట్టి నిష్కాపట్యత, వినయం మనం ప్రార్థించే క్షితిజాలకు ఆకృతి చేయాలి. మనం ఎవరికి ప్రార్థిస్తామో వారి స్వరానికి ప్రతిస్పందించాలి. మన క్షితిజాలను రూపొందించే స్థానాలు, ప్రత్యేకించి జాతి, లింగ, లైంగికత మొదలైన వాటికి సంబంధించినవి తప్పుడు సమాచారం, ప్రస్తుతత అవశేషాలపై అచంచలుగా వేయబడతాయి. జాత్యహంకారం, నిహిలిజం, హొూలెంఫోబిమా, ట్రాన్స్ ఫోబిము, జెనోఫోబియా, ఇస్లామోఫోభియా ఇతర మతాల నిర్మాణాల సంక్లిష్టత ఉద్దేశ్వపూర్వక భాగస్వామ్యం ఉంది.

ఇప్పుడు గతంలో కంటే ఎక్కువగా కతోలిక వేదాంత శాస్త్రం నిజంగా క్రైస్తవ వేదాంత శాస్త్రం కావాలంటే, ఆది అంచులలో ఉన్న వారందరి అవసరాలకు శ్రద్ధగా తెరవబడి ఉండాలి.ప్రార్థనలు బ్లాక్ కతోలికులు బ్రాన్ కతోలికులు, మహిళా కతోలికులు, గే కతోలికులు, ట్రాన్స్ కతోలికులు, విడాకులు తీసుకున్నవారు, ముఖ్యంగా అనుభవాలు పోరాటాల పట్ల మన సర్వసాధారణమైన వాటిని ఇస్తాయి. "ఇతరలుగ అట్టఅడుగున ఉన్న బహుళ వర్గాలను కలిగి ఉన్న కతోలికులు, క్రైస్తవులుగా తమను తాము గుర్తించుకొని వారిని క్రైస్తవ మతంలో సభ్యులని అని స్పష్టంగ గుర్తించడానికి ఇష్టపడే వారి పట్ల మన ప్రతి స్పందనలను మనం ప్రతిబింబించాలి. "ఆ వ్యక్తి యొక్క నిష్కాపట్యత వైపు తిరగటం పూర్తిగ భిన్నమైన ఇతరులతో కూడా సంఘీభావం ఆ వ్యక్తి యొక్క ప్రతిజ్ఞ కారాణంగా, ఈ వ్యక్తులు వారి శరీరాలను కూడా క్రీస్తు

శరీరంలోకి చేర్చబడ్డాయని శద్ధతో ప్రతిస్పందిస్తున్నాను.

మన ప్రార్థన మార్పులకు మన నైతిక ప్రతిస్పందన నుండి పూర్తిగ స్వతంత్రమైనదిగ పరిగణించబడదు. స్వీయ – అనుకూల విషయాలవలె, ఒకదానితో ఒకటి అనుసంధానించబడి, ఒకిరనొకరు ఎదుర్కోనే నైతిక బాధ్యత ద్వారా ప్రేరేపించబడినట్లుగా మన స్వంత అభ్యాసాలను ప్రతిబించించవలసి ఉంటుంది. అన్యాయం అట్టడుగున ఉన్న మన వ్యక్తిగత మతపరమైన సంక్లిష్టతను ప్రశ్నించడం మన చర్యలు సంస్థలపై భయం, పక్షపాతం ద్వేషం ప్రభావం చూపడానికి మనం అనుమతి ఇవ్వడం అనే విషయాన్ని మనం నిక్కచ్చిగా అసౌకర్యంగా పరిగణించాలి. ప్రత్యేకించి ఇది అందులలో ఉన్నవారి పోరపాట్ల పట్ల తీవ్రతరం అయినట్లయితే మన స్వంత ప్రార్థన జీవితాలను నిజాయితీగా పరిశీలించడం ద్వారా, మన ముందస్తు భావనలు సులభంగా నిర్వచించబడిన పరిమితుల నుండి కాకుండా, ఇతరులందరిలో దేవుని ప్రతి రూపాన్ని ఎదుర్కోవడంలో సవాలు చేయబడటానికి, మార్చడానికి మేము చురుకుగా ప్రోత్సహించాలి అని అడుగుతున్నామా?

అదేవిధంగా, అట్టడుగున ఉన్న వారిని ఎదుర్కోవడానికి ప్రాధాన్యత ఇవ్వడానికి మనం చురుకుగా ప్రయత్నించినప్పటికి ఈ వర్గంలోకి ఏ సముహంను అనుమతించారో పొడిగింపు ద్వార పూర్తి స్థాయిని పొందాలని మేము ఇప్పటికే నిర్ణయించుకున్నాము అని మనం అడగవచ్చు. బహిరంగంగ కొన్ని సమూహాలు చాలా సమస్యాత్మకమైనవి. మన స్వంత అవగాహనలకు చాలా సవాలుగ ఉన్నాయని, వాటిని ఇతర తరగతికి బహరిష్కరిస్తున్నామని మనం ముందుగానే దానిని ధిమటైజ్ చేసిన చేయకపోయిన నిర్ధారించాయి. మనం అయోమయంగ, అసౌకర్యంగ, భయంవల్ల బ్రతికే బ్రతుకు అసలు బ్రతుకేనా?

ఈ చివరి ప్రశ్నపై ఆధారపడి, మన ప్రార్థన నిజంగా మన ధోరణులను అనంతంగా అధికమించే దేవుని పూర్తి ప్రభావానికి అనుగుణంగా ఉందా? అని అడగడం ప్రాముఖ్యతను అధికం చేస్తు, అనుకోకుండ పరిమితి, సంపూర్ణీకరణ తగ్గింపు వర్గీకరణవైపు క్రీస్తు మాదిరిన అనుసరించి, మనలను

పంపిన వ్యక్తి యొక్క ఇష్టానికి మనల్ని మనం మలుపుకోవాలి. మన అంచనాలను ధిక్కరించే ఆత్మ యొక్క లోతైన సృజనాత్మక కదలికలను గుర్తించాలని కోరుతు, యేసు ద్వారా నిందారోపణ చేసిన కపటుల జాబిలాలో మనల్ని మనం చేర్చుకోకూడదు. దేవుని ప్రభావం అనేక విధాలుగా వ్యక్తమవుతుంది వీటిలో కనీసం మనలో మరోకరి అవసరాల ద్వారా మాట్లాడటం చేయాలి. మనం మరోకరి అవసరం కోసం మాట్లాడటలని, ఫ్రాన్సిస్ పాపుగారు సూచించారు. "A listening Church" ఎదుటి వారిని వినగలిగే దేవాలయం ఒక ప్రారంభబిందువును అందిస్తుంది.

ప్రస్తుత ధ్రువణత వెలుగులో ఈ మతపరమైన విధానాన్ని ప్రతిబింబిస్తు, ఫ్రాన్సిస్ యొక్క TED టాక్ నుండి మరోక కోట్ నేను లోనెర్గాన్ లెనివాస్ కోప్ల్యాండ్ నుండి గీసిన ఇతివృత్తాలతో శక్తివంతంగా ప్రతిధ్వనిస్తుంది. “భవిష్యత్తు మీద ఇది కలయిక ద్వారా రూపొందించబడింది. ఎందుకంటే జీవితం ఇతరులతో మన సంబంధాల ద్వారా ప్రతి ఒక్కరి మనుగడ ఇతరులతో లోతుగా ముడిపడి ఉంటుంది. జీవితం కేవలం ఒక్కక్షణంలో గడిచిపోదు. జీవితం పరస్పర చర్యలకు సంబంధించినది.

**సినడాలిటి సిలువ నాధుని శ్రీకారంతో కలిసినది :-** అవును ప్రతి ఒక్కరి స్నేహసంబంధం ఇతరులతో లోతుగా ముడిపడి ఉండాలి. మనం ఒక బహుముఖ సంస్కృతిగా ఎదగాలి ఇక్కడ మన విభేదాలు జతకాకూడదు. సహజీవనం, పరస్పరం ప్రకాశించాలి. ఇది సినడాలిటి యొక్క సాఫ్ట్‌వేర్ జీవిత దృశ్యాలలో కలిసి నడవడం, దానిని నిర్దేశించని కోర్సులను దాటడానికి ధైర్యం చేయడం. ఈ సందర్భంలో, సినడ్ కోసం సన్నాహక పత్రం వివిధ రకాల నేపథ్యాల వ్యక్తులతో (సంఖ్య 17-21) నిరంతర సంభాషణలో యేసు అనే వ్యక్తిని ప్రవక్తిస్తుందని తీసుకోవపోవడం సవాలుగా ఉంది. అతని వివాదాస్పద పరిస్థితులను పరిష్కరించడంలో విఫలం కాలేము ఆయన సంభాషణకర్తలను గౌరవించాడు, అంతే కాకుండ ఏకైక త్రిసభ్యత ఆయనకు ఉంది. శిష్యుల మధ్య ఆయనకు ఒక ప్రేమబంధం ఉంది. ఈ గతిశీలత అపోస్తులుల చట్టాలలో కూడ కొనసాగించబడింది ఉదాహరణకు కోర్నెలియస్ యొక్క మార్పు కథనంలో

(అపోస్తుల 10) చూస్తాం.

## ప్రత్యాన్నయ యొక్క సాక్షాత్కారంగా సినడాలిటి

**సితాకోకచిలుక ప్రభావం : –** సమూకాలిన మానవుల ఆకాంక్షలతో కూడిన సినాడాలిటి ప్రకంపనులు, జీవితంలోని ప్రతి రంగంలో తమ స్వేచ్ఛ స్వయ గురించి ఎక్కువగా తెలుసుకుని వారి గౌరవం గురించి స్పృహ కలిగి ఉంటారు. ప్రజల ఆత్మాశ్రేయత క్రియాశీల ఏజెంట్లుగా ఉండాలనే వారి అంక్షలు వారిని అనుమతించవు వీరిని విలువైన వారిగ పరిగణించాలి, ఆజ్ఞాపించాలి, ఆదరించాలి. మంచి ఉద్దేశ్యాలతో ప్రోత్సహించడం అనేది వ్యక్తుల యొక్క ఆత్మాశ్రేయతను వారు ఎంతో విలువైనదిగా భావించే, ఆరాధించే సామర్థ్యాన్ని కూడ తీసివేస్తుంది. మరోవైపు తిరుసభ ఆధునిక పూర్వ శ్రామిక మనస్తత్వంతో భూస్వామ్య పద్ధతిలో అధికారంతో పనిచేస్తుందనే అభిప్రాయం ఉంది. ప్రపంచం అభివృద్ధి చెందినా సంస్కృతి విలువలు ప్రవర్తన రీతుల యొక్క పరివర్తనలను పరిష్కరించలేవు. ముఖ్యంగ అభివృద్ధి చెందుతున్న పట్టణీకరణతో, ఆధునికత ద్వారా సమర్ధించబడిన ప్రజల స్వేచ్ఛ గౌరవం క్రైస్తవ మతం యొక్క ప్రధాన విలువలకు చెందినవి కాబట్టి ఇది చాలా విలువైనది. జూడాయుజం యొక్క కష్ట పరిమితులు దాని చట్టాలు, ఆచారాలు సంప్రదాయాల నుండి యేసు తమకు తెచ్చిన స్వేచ్ఛ గురించి ప్రారంభ క్రైస్తవ సంఘాలకు బాగా తెలుసు. క్రైస్తవులు తమ సంఘలలో స్వేచ్ఛా గాలిని పీల్చుకున్నారు.

మనము న్యూటోనియన్ భౌతికశాస్త్రం యొక్క యాంత్రిక నిర్మాణాత్మక ప్రపంచ దృష్టికోణం నుండి విశ్వం యొక్క కొత్త క్వాంటం భావనను చేరుకున్నాము. యాంత్రిక దృష్టిలో అన్ని భాగాలు మోటారు ద్వారా తరలించబడతాయి. ఎలాంటి భాగాలనైన మార్చవచ్చు ఫలితంగా ఈ భావనలో ప్రతిదీ ఊహించదగిన రేఖల వెంట కదులుతుంది. కానీ, మరోవైపున విశ్వం యొక్క క్వాంటం భావనలో ప్రతిదీ ఒక దానికొకటి ఆధారాపడే గొలుసుతో ప్రతిదీ కదిలిస్తుంది. ఇక్కడ ప్రతిభాగం మిగిలిన వాటితో పయనమై ప్రక్రియలో ఉంటుంది. ఇది మొత్తం ఊహాత్మకత లేనప్పుడు ఆశ్చర్యాలను అనుమతిస్తుంది. అంతేకాదు, ఇక్కడ సీతాకోకచిలుక ప్రభావం అని కూడ ఒకటి ఉంది.

సీతాకోకచిలుక రెక్కల చప్పుడు కూడ తుఫాను దిశను పూర్తిగ మార్చగలదు. వాతావరణ పరిస్థితులలో అతిచిన్న మూలకం కూడ పెద్ద ప్రభావాన్ని చూపగలవని దీని అర్థం. ఈ కొత్త సమగ్ర పరస్పర ఆధారిత ప్రపంచిక పర్యావరణ ప్రతిబింబాలపై పెరుగుతున్న శ్రద్ధతో పదునుగా మారింది. సైన్స్ యొక్క రెండు విధానాలు పైన పేర్కోన్న విధంగ తిరుసభలో ఈరోజు నాయకత్వం విలువలును రూపొందించబడుతుంది. ఎలా ఉపయోగించబడుతుంది అనేదానిపై కూడ పరిణామాలను కలిగి ఉంది. నాయకత్వం యొక్క యాంత్రిక నమూనా సీతకోక చిలుక ప్రభావానికి విఘతం కలిగించే సేంద్రీయ నమూనాకు చోటు కల్పించాలని సరైన ఆకాంక్ష ఉంది. అందువల్ల ప్రతి ఒక్కరి సమ్మేళనం సహకారంతో కూడిన తిరుసభ సర్వ సభ్యత్యంలోని ప్రతి సభ్యుడిని తీవ్రంగ పరిగణలోకి తీసుకుంటుంది. వాస్తవికత యొక్క ఈ అధునిక సైన్స్ పునీత పౌలుగారి వేదంతపరంగ వ్యక్తీకరించబడింది. ఆయన తిరుసభని ఒక శరీరంగ భావించాడు. ఆ శరీరం మరెవరిదోకాదు క్రీస్తు, అని నిరూపించాడు. దీనిలో సభ్యులందరూ పరస్పరం ఆధారపడే సంబంధంలో కట్టుబడి ఉంటారు. ప్రతి సభ్యుడు వారి అవసరతనుబట్టి ప్రత్యేకమైన పాత్ర పోషిస్తారు. (కొరింతీ 12:13-27, రోమీ 12:38). అధిక తక్కువ ప్రాపంచిక కులపరిమితి లేదు కాని, ప్రతి ఒక్కరు వేర్వేరు గొలుసులు, పరిమితులు కలిగి ఉన్నప్పటికి వివిధ విధులతో సమాన గౌరవం కలిగి ఉంటారు. తిరుసభలో సభ్యుడు అని సూచించబడిన తరువాత జీవితాన్ని సేవకు ప్రభావితం చేస్తుంది. అతిచిన్న సభ్యుడిని ప్రభావితం చేసేది ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తుంది. "ఒక చిన్న సమస్య వలన విక్రమదారులు, అందరూ కలిసి బాధపడతారు (1 కోరింతీ 12:26) కాబట్టి ఏది నిర్లక్ష్యం చేయకూడదు పక్కన పెట్టకూడదు. అందుకే తిరుసభ అనేది మెజారిటి మాత్రమే నిర్ణయించే ప్రజాస్వామ్యం కాదు. ఎవరో నిర్ణయించే రాచరికం కాదు. కాని అన్ని మనస్సుల కలయిక, విశ్వాసం, ప్రేమ ఆశతో ఆతిధ్యం ఇస్తుంది. అన్ని గాత్రాలు ఒకే విధంగ మాట్లాడవుకదా! అందువల్ల స్థలాన్ని సమయాన్ని సృష్టించడం అత్యవసరం ముఖ్యంగ చిన్న స్వరాలు వినడానికి. దేవుడు బలమైన గాలి భూకంపం, అగ్నిలో ఉన్నాడు అలానే నిశ్చలమైన చిన్న స్వరంలో కూడా ఉన్నాడు. (cf 1 రాజులు 19:21)

సినోడాలిటి అనేది ప్రపంచం యొక్క ఆధునికి శాస్త్రీయ ధృక్పథాన్ని తిరుసభ తన జీవితంలో, మిషన్‌లో ఏమి ఉండాలనే దాని యొక్క ఉత్తమ క్రైస్తవ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది. అధిక, తుక్కువ "Secundum sub et supra" – యొక్క క్రమానుగత మనస్తత్వంతో రోపొందించబడిన తిరుసభ. అంతేకాకుండ, చాలా నిర్లక్ష్యం చేయబడిన సభ్యులు తిరుసభ సంఘనికి దోహదపడే ప్రభావాన్ని విస్మరించడం ద్వారా తిరుసభకు హాని కలిగించవచ్చు. దేవాలయంలోని పాత్ర ఉదాహరణగా చెప్పవచ్చు ఇది స్త్రీ పురుషులు అనే తేడా కంటే కొత్త నిబంధనలలో కోత్త ఫ్రేమ్‌వర్క్‌లో పునరాలోచించాల్సిన అవసరం ఉంది. మనం భిన్నమైన వ్యాఖ్యానాన్ని అవలంబిస్తే ప్రస్తుత ప్రసంగం మొత్తం స్త్రీల ప్రశ్నను మార్చడానికి కట్టుబడి ఉంటుంది. దేవాలయం ద్వారా ఇంకా ప్రధాన స్రవంతిలో ఉన్న ట్రాన్స్ వ్యక్తుల ఆందోళనల విషయంలో కూడ ఇది నిజం. ఆలోచన చర్య ముఖ్యంగా తెలుగు క్యాథలిక్ కమ్యునిటీల విశ్వాసనీయత యొక్క భారీ వ్యయంతో మాత్రమే మాతాధికారులను కొనసాగించవచ్చని పోప్ ఫ్రాన్సిస్ గారు అనేక సందర్భాలలో పిలుపు నిచ్చారు.

## సినడాలిటి ఒక ప్రత్యేక ఆంత్రికనాడి యొక్క ప్రయాణం

సినడాలిటి అనేది సహకరంతో కొనసాగుతున్న రూపం కమ్యూనిటి ప్రభావాన్ని సులభతరం చేసే సాధనం ప్రజాస్వామ్యంలో, చాలా నిర్ణయాలు తీసుకోబడతాయి. ఎక్కువ విజయం సాదించవచ్చు అనుభవం ఉన్న వారు నిజంగానే చాలా తప్పు చేశామని చూపిస్తుంది. ఒక వ్యక్తి యొక్క మాట ప్రామాణికతనం కలిగి ఉండవచ్చు సత్యానికి దగ్గరగా ఉండవచ్చు. ఈ ఒక్క వ్యక్తి నాయకుడిగా ఉండాల్సిన అవసరం లేదు కాని శరీరంలో ఒక సాధారణ సభ్యుడే. ఆమె స్వరానికి చాలా గొప్పగా నాయకుల కంటే అధికంగ పేరు ఉండవచ్చు. అందుకు ఆమె తన స్వరాన్ని కోల్పోకూడదు. చర్చ్ ప్రజాస్వామ్యం కాదని మనం చెప్పినప్పుడు, చిన్న రాచరికం, అధికార వాదం చర్చ్ నిరంకుశత్వాన్ని ఆమోదించడానికి ఉద్దేశింపబడలేదు. నా ఉద్దేశ్యం ఏమిటంటే, మనం ప్రతి స్వరాన్ని వినాలి పరిగణలోకి తీసుకోవాలి, రాజకీయ విధానంలో తరచు జరిగే విధంగ ఎక్కువ మెజారిటి నాయకుడి ఇష్టాన్ని విధించడం కంటే

ఏకాభిప్రాయంతో విషయాలను నిర్ణయించుకోవాలి. కాని తరుచుగా తిరుసభ ప్రజాస్వామ్యం కాదు అనే సూత్రం దేవుని పేరిట అధికార పద్దతులకు లైసెన్స్‌గా సౌఖ్యవంతంగ వ్యాఖ్యానించబడుతుంది. వాటికన్ 2 పూర్వ ప్రపంచంలో జ్ఞానం, అనుభవం, విద్య ఒకరి అభిప్రాయాలను వినిపించడానికి మొగ్గు ఎక్కువ అని వాదించవచ్చు. కానీ ఇంటర్నెట్ ప్రపంచంలో వీటికి చాలా ఎక్కువ ప్రముఖ్యత ఉంది. అందువల్ల జ్ఞానం అంతర్దృష్టులు అత్యంత కేంద్రీకృత శరీరం నుండి మాత్రమే ప్రవహించాలని వాదించలేము. మనుపెన్నడు లేనంతగ ఇప్పుడు అంచులలోని అత్యంత దూరపు సభ్యులు దోహదపడే అవకాశం కోరికను కలిగి ఉన్నారు. దీనికి సరైన ప్రక్రియ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి.

విమోచన ప్రక్రియలో భాగంగ పక్షపాతాల వివాదాలు లేకుండ గౌరవ ప్రదంగ వినడం. వినడం అనేది సమాజ జీవితానికి మానసికంగా అనుకూలమైన సాధనం, మరియు వేదంత పరమైన అవసరం. ఎందుకంటే తిరుసభ అనేది బహుమతుల, ఆకర్షణలతో కూడిన దేవుని ఆలయం అని మనం నమ్ముతున్నాము. ఆ విలువలను కోల్పోకూడదు, నిశ్శబ్ధం చేయకూడదు ఎందుకంటే దాని పెరుగుదల అభివృద్ధి వైపు దారి తీస్తుంది. తిరుసభ విశ్వాసపాత్రలో ఆత్మ వాస్తవ గౌరవప్రదమైనదిగ, పరస్పర అభ్యుదయం కలిగి ప్రయాణించే మార్గన్ని ఉమ్మడిగా గుర్తించాలని డిమాండ్ చేస్తుంది. ఇది 'Synod' అనే పదానికి ఖచ్చితంగా మంచి అర్థాన్ని ఇస్తుంది. మార్గంలో, ప్రయాణంలో కలిసి ఉండటం అంటే మళ్ళీ వినడం అనేది విశ్వాసులకు అందించే దాతృత్వ చర్యగా మర్యాదగా పరిగణించబడదు. బదులుగా, బాప్టిజం ద్వార చర్చ్‌లో సమాన పౌరులుగ, వ్యక్తిగతంగ సమిష్టిగా చర్చ్ సభ్యులు ఉండే హక్కు ఉంది. ఇంకా శ్రద్ధగ, వినడం అనేది చర్చ్ మిషన్ యొక్క ఉమ్మడి మంచి కోసం అభిప్రాయాలను నిర్ధారించడం విశ్వాసుల సలహాలకు విలువ ఇవ్వడం వరకు వెళ్ళాలి. సలహా కోరటం అనేది ప్రజలకు ఇచ్చే గౌరవాన్ని ప్రజల ఆందోళనలలో ప్రమేయాన్ని తెలియాజేస్తుంది. నిజానికి ఇదే 'క్రూసిఫాం' అని లెవినాసియన్ అంటునన్నారు.

## సినడాలిటి క్రైస్తవ మానవ శాస్త్రం యొక్క మార్మిక ఆశ్చర్య ఉద్భావన

రెండవ వాటికన్ మాహాసభ యొక్క చర్చ్ శాస్త్రంతో పాటు, సినాడాలిటి అనేది క్రైస్తవ ద్వంద్వ రహిత సాక్ష్యాత్కార మానవ శాస్త్రంపై ఆధారపడి ఉంటుంది. దాని ప్రకారం, మానవులు ఒక రహస్యం అని చెప్పవచ్చు వారి జ్ఞానం తెలివి, స్వేచ్ఛతో వారు దైవిక రహస్యంతో పాల్గొంటారు. కాబట్టి విశ్వాసులు మనుషులు అనే చర్చ్ సంఘం గౌరవించాలి. ఇది మానవ మనస్సు హృదయం ఎలా పని చేస్తుందో రహస్యంగా, అస్పష్టంగా ఉంటుంది. జంతువుల ప్రవర్తన నుండి మానవులను వేరు చేసేది ఏమిటంటే, ఒక మానవ వ్యక్తి తన ఉద్దేశాలు చర్యల గురించి వివరణ ఖాతా ఇవ్వగ సామర్థ్యాన్ని కలిగి ఉంటాడు. అందువల్ల ఏ వ్యక్తిని గౌరవం లేని వస్తువుగా పరగణించకూడదు. వారి దృష్టికోణాలు అభిప్రాయాలు, ఉద్దేశ్యాల పరంగ ప్రజల మనస్సు హృదయ సాధనకు అత్యంత గౌరవం పవిత్రత గౌరవ భావంతో సంప్రదించాలి. సువార్తలలో చాల స్పష్టంగా యేసు ప్రజల పట్ల లోతైన గౌరవాన్ని చూపిస్తాడు వారు ఏనుకుంటున్నారో, ఆయన చెప్పేది వారు ఎలా చూస్తారు అనే వానిపై శ్రద్ధవహిస్తారు. పేద వ్యక్తి మినహాయింబడిన లేదా అణచివేతకు గురైనపుడు సినడాలిటిని ప్రేరేపించినపుడు ఈ శ్రద్ధ చాలా స్పష్టంగ కనిపిస్తుంది. విశ్వాసులకు తమ చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరిచే అనుభూమిని కలిగి ఉంటారు. స్త్రీ, పురుష బేధాలు లేకుండ ప్రతి ఒక్కరిని ప్రత్యేక గుర్తింపు వృత్తులలో విలువ నిచ్చే అవకాశంగా ఉండాలి. ఇది ఒక ఆధ్యాత్మిక సౌందర్య అనుభవం. ఇది కేవలం సహకారం ఏకాభిప్రాయ నిర్మాణ వ్యాయామాలకు మించి ఉంటుంది. మానవ వ్యక్తుల యొక్క సత్యం, మంచితనం అందం (సత్యం, శివం, సుందరం) భగవంతుని ప్రతిరూపం వాస్తవానికి మొత్తం సృష్టిని మనం అనుభవించగలిగినప్పుడు నిజమైన ఆనందం మన మానవ నైజంలో కనిపిస్తుంది. కార్ల్‌రహ్నార్ ప్రముఖంగ ఇలా పేర్కొన్నారు. "భవిష్యత్‌లో భక్తుడైన క్రైస్తవుడు ఏదో ఒక ఆధ్యాత్మికతగా ఉంటాడు. అన్ని అనుభవించిన వాడు, ఏదీ లేకుండ పోతాడు. లోతైన క్రైస్తవ మానవ శాస్త్రంలో ఈ విధంగ పాతుకుపోయిన సినడాలిటిని సృష్టిస్తుంది. విశ్వాసులలో కోత్త ఆలోచనా విధానం

వాస్తవికతకు ప్రతిస్పందించే మార్గం క్రూసిపారమ్, ముఖంలో దైవాన్ని చూపిస్తుంది. ఎదుటి వాని ముఖంలో దైవాన్ని చూసేలా చేస్తుంది.

## సినడాలిటిలోని బృందము

## ప్రజల యొక్క సమయ, స్థల, గాధలను వినుటం

చర్చ్ అనేది సైన్యంతో సమానమైన సంస్థ కాదు, ఇక్కడ సైనికులు ఆజ్ఞాపించిన బృందాలును అమలు చేసేది కాదు. దీనికి విరుద్ధంగ, చర్చ్ యొక్క సారాంశం ప్రేమ, విశ్వాసం ఆశ ఉమ్మడి తీగగా, బాప్తిజం పొందిన వారందరిని ఉమ్మడి బృందంగ మంచి కోసం పోరాడటం చేసేలా చేస్తుంది. ప్రజలు ప్రవేశాల సంకేతాలను చదవడం ద్వారా ఈ బృందం చరిత్రలో గుర్తించబడాలి. ఉమ్మడిగా ప్రతి బింబించడం ద్వారా వివేచన చేయడం సమర్ధవంతంగ జరుగుతుంది. చర్చ్ ఏకాభిప్రాయ నిర్మాణ ప్రక్రియ బృందం యొక్క ప్రభావానికి దోహదపడుతుంది. చర్చ్ సంఘంలోని ప్రతి ఒక్కరిపై సహ–బాధ్యాతను రేకెత్తిస్తుంది. చర్చ్‌లో పాల్గొనే సంస్థల 'ప్రధాన లక్ష్యంగా' పోప్ ఫ్రాన్సిస్ తన అపోస్టోలిక్ ప్రబోధంలో పీఠాధిపతుల వివిధ స్థాయిలలో భాగస్వామ్యానికి ఉత్ప్రరకం అని భావించడం ఇక్కడ చాల సందర్భోచితిమైనది.

చర్చ్ యొక్క మిషన్ పరిధి సార్వత్రిక నియమిత మంత్రిత్వశాఖ యొక్క నిర్మాణాలలో పరిమితం చేయబడిందని ఏ విధంగానైన సూచించడం కొత్త నిబంధనా సమాచారం, సంప్రదాయం రెండవ వాటికన్ మహాసభ యొక్క బోధనలకు పూర్తి విరుద్ధం లూమెని జెంన్సియుమ్ మతాధికారుల ప్రపంచంలో చర్చ్ యొక్క తగ్గింపుకు వ్యతిరేకంగా హెచ్చరిస్తుంది. ప్రపంచం పట్ల చర్చ్ యొక్క మొత్తం రక్షిత మిషన్‌ను తమపై మాత్రమే తీసుకోవడానికి క్రీస్తుచే నియమించబడలేదని వారికి (మంత్రులు) కూడ తెలుసు (LG 30) ఇందులో సూచించబడినది ఏమిటంటే ఈ మిషన్ మొత్తం దేవుని ప్రజలను కలిగి ఉంటుంది, అని లూమెన్ జెన్సియం తెలియజేస్తుంది. వారి భాగస్వామ్యం సహకారం చర్చ్‌లోని సంస్థ నిర్ణయం తీసుకునే ప్రక్రియ సహకారం పరస్పర వ్యవస్థను ఏర్పాటచేసే విదంగా ఉండాలి. సినడాలిటి యొక్క సూత్రం అభ్యాసం ఖచ్చితంగా అదే. మరోమాటలో చెప్పాంటే, మనం చర్చ్ యొక్క పాలనలో

అధిక సామర్థ్యలతో మమేకమై వ్యవహరించడం లేదు కాని చర్చ్ యొక్క లక్ష్యం సాక్షాత్కారంతో సినడాలిటి అనేది ఒక అనివార్య సాధనం, మనం ఒక అద్భుతమైన తిరుసభగ చేరాము. విశ్వాసం కంటే ఇతర వ్యక్తీకరణలను కలిగి వెళ్తున్నాము. ప్రపంచమే భగవంతుని సంస్కారం అందు ఎదురయ్యే ప్రశ్నలు సమస్యలను విశ్వాసంతో ఎదుర్కోవాలి. సమాజంలో మండిపడుతున్న ప్రశ్నలు సమస్యలకు ప్రతిస్పందనకు వివేచన ప్రమేయం అవసరం. తరచుగా సమస్యలకు ప్రతి స్పందించడంలో ఎడతెగక నాయకత్వం యొక్క ఉత్సాహన్ని దేవుని సవాలు చేయవచ్చు శిశువుల నోటి నుండి  జ్ఞానం బయటకు రావచ్చు. అందువల్ల పెద్ద సమాజానికి సంబంధించిన మిషన్  పనిలో దేవుని ప్రజల అనేక స్వరాలను అనుమతించడం యొక్క ప్రాముఖ్యత నేటి పరిస్థితుల్లో న్యాయం మానవ హక్కుల కోసం నిలబడటం, శాంతి సృష్టి యొక్క సమగ్రత కోసం పిలుపునిస్తుంది. చర్చ్ బృందం పక్షాన సమిష్టి చర్య విరుద్ధమైన అత్యంత సంక్లిష్టమైన మిషన్ పరిస్థితిలో, ఆలోచించడం, ఉద్దేశపూర్వకంగ కలిసి పని చేయడం అవసరం. ఏది ఏమైనప్పటికి ప్రిపటరేరీ డాక్యుమెంట్‌లో మిషన్ గురించి అవగాహన నాకు చాల తక్కువగా ఉంది దాని గురించి ఒకే పేరాగ్రాఫ్‌కి తగ్గించడం కంటే నెట్‌ను విస్తృతంగ, లోతుగా డైవ్ చేయాల్సిన అవసరం ఉంది (నం 29) సినడాలిటి మరియు మిషన్‌ల పరస్పర సంబంధం మనలో కీలకమైనది. భారతీయ సందర్భం ఏది ఏమైనప్పటికి, అన్వేషించవలసిన పని ఇతివృత్త సమస్యలతో మిషన్‌లో చర్చ్‌లో సమాజంలో మాట్లాడే విధానం ఉండాలి. (నం 30).

ఈ సందర్భంలో పత్రం చాలా సందర్భోచితమైన ప్రశ్నను తెస్తుంది, దీనిని మనం భారతదేశంలో తీవ్రంగ పరిగణించి ప్రతిస్పందించాలి. ఈ ప్రశ్న వివిధ 'Sui iuris' దేవాలయాలు ఉన్న భాగాల్లో సహకారం ఎలా పని చేస్తుంది, (నం 30) వేడుకలను జరుపుకోవాలా? వద్దా అనే సమస్యల వల్ల ఆచార దేవాలయాల శక్తి సమయం ఎలా తగ్గిపోతుందో మనం రోజు చూస్తున్నాము. ఈ దేశంలోని లౌకిక పత్రికలలో విస్తృతంగా నివేదించబడిన ఒక సమస్య దేశం మిషన్ సాక్షి యొక్క భగ్గనమండే సమస్యలపై దృష్టి సారించి ప్రస్తుత

మూడు ఆచారాలలో ఎక్కువ సినడాలిటిని మనం ఆశించవచ్చు పెద్ద సమాజం మతం ముఖ్యంగా క్రైస్తవ మతం యొక్క పరిణామంపై ఆసక్తి విద్యార్థి సుభాష్ ఆనంద్ ఘూటాగా స్పందించారు.

**సినడాలిటి : కొనసాగుతున దైవిక పునర్నిర్మాణానికి పిలుపు**

సినడాలిటి సందర్భంలో, పాస్టరల్ యొక్క సంకుచిత అవగాహన కారణంగ, ముఖ్య మతాధికారుల ద్వార తెలుగు సంఘాలలోని కొన్ని ప్రాంతాలలో దేవుని మతపరమైన వ్యక్తులు భావాలను నేను మౌళికంగా చెప్పాలను కుంటున్నాను. 6వ పాల్ పోపుగారి ద్వారి 'ఎవాంజెల్లి నున్షియాంది' ప్రచూరించిన సుమారు 50 సంవత్సరాల తరువాత కూడ ఇది చాలా అసాధారణం కాదు. దాని విస్తృత వ్యాప్తి ఆదరణ, మత ప్రచారానికి దాని సమగ్ర విధానాన్ని ఆపరేటివ్ సిద్ధాలతంలో మతాధికారులు పీఠాధిపతులు గ్రహించలేదు. ఇది పాస్టరల్ గురించి చాలా ఇరుకైన అవగాహనకు దారి తీస్తుంది. ఆదివారం క్రైస్తవ మతం వలె మిషన్ యొక్క ఇరుకైన అవగాహన గురించి పోప్ ఫ్రాన్సిస్‌ని వినిపించినట్లుగ ఎవాన్జీలి గౌదియంలో ఉంది. చర్చ్‌లో ఉన్న ప్రతి ఒక్కరు వారిని వారే ఒక చర్చ్‌గ చూస్తారు. లౌకికులు, మతస్థులులను, చర్చ్‌లో రెండవ తరగతి పౌరులుగా చూస్తారు. పర్యవసానంగ సూచించినట్లుగ దేవుడు మతస్థులు ఏమి చేస్తున్నారో మహిళా సాధికారత ట్రాన్స్ పర్సన్‌లతో మంత్రిత్వన్ని సామాజిక పనిగా పరిగణించబడుతుంది. సామాజిక చట్టపరమైన సాధికారత మానవ హక్కుల కోసం పనిచేస్తుంది. పాస్టరల్ యొక్క జ్ఞానాన్ని విస్తృతం చేయడం పునర్మించాల్సిన అవసరం స్పష్టంగా ఉంది.

**సినడాల్ సిరా :**

**మతపెద్దలు స్థిరాస్థి వ్యాపారులు భూమి సొరచేపలాంటివారు**

చర్చ్ యొక్క ఆస్తులకు సంబంధించి స్థానిక మత అధికారులలో ఉన్న అవగాహన సంబంధిత సమస్య కొన్ని సమయల్లో మతస్థులు తప్పుడు అంతర్జాతీయవాదం అని ఆరోపించబడవచ్చు, దాని ద్వారా వారు పరిసరాల నుండి వేరుచేయబడతారు. కాని వారు చాలా అరుదుగా గ్రహింతర వాసులుగా అపరిచితులుగా చూపబడతూ, రాజ్యనికి సాక్షులుగా వారి విలువలు లేకుండ

కేవలం సహించబడతారని చెప్పడం కూడ అంతే నిజం. మహిళలు, అలాగే పురుషులు తమ భూమి ఆస్తులను స్థాయిక సామన్యులు స్థానిక మతాధికారులు చూస్తున్నారని భావించే సందర్భాలు చాలా తక్కువ ఉన్నాయి, ప్రత్యేకించి ఈ ప్రాంతం యొక్క భూమి విలువ మెచ్చుకున్నట్లయితే, తిరుసభ చట్టం యొక్క వక్రీకృత వివరణల ద్వార, సరైన రికార్డుతో, మతపరమైన యాజమాన్యంలోని ఆస్తుల నుండి కూడ తొలగింపు ముప్పు ఉంది. కొన్ని సార్లు స్థానిక సామాన్యులు స్థానిక స్థిరాస్థి మత అధికారుల, భూమి సొరచేపలులాంటి వారుగ కనిపిస్తారు. మతపరమైన దేవుని ప్రజలు, వారి బాధితులు వారి హక్కులు, స్థలాన్ని నొక్కి చెప్పడానికి సుదీర్ఘ పోరాటం చేయవలసి ఉంటుంది ఈ దృగ్విషయాలు అసాధారణమైనవి కావు. లూమెన్ జెన్సియమ్ మానవ న్యాయం గురించి మాట్లాడుతుంది.

## సిలువ అనేది సినడల్‌కి ఒక తిరోగమమనం

వ్యవస్థీకృతం చేయబడి ఒక సంస్థగా మారిన మరొక అభ్యాసం తెలుగు కతోలిక దేవాలయాలు ఇతర మేత్రాసనాల మతాధికారులు US వంటి దేశాలకు వెళ్ళడం వలన. 'యునివర్సాలిటి ఆఫ్ మిషన్' పేరుతో U.K జర్మని, అక్కడికి పంపబడినప్పటికి, భారతదేశంలోని స్థానిక సామాన్య అభీష్టానుసారం, సంబంధిత విదేశాలలో ఉన్న చర్చ్ బిషప్‌లతో అవగాహనతో, మతసంబంధమైన సంరక్షన పేరుతో చేపట్టే మొత్తం ప్రక్రియ, బ్యూరోక్రాటిక్ వంటి గొప్ప కథోలిక చర్చ్‌తో కొనసాగుతుంది. ఇది నిస్సందేహంగ, కార్యాచరణ, ఆచరణంలో, వ్యక్తుల సంబధిత మేత్రాసనాలకు డబ్బు సంపాదించే లాభ దాయకమైన వ్యాపారం అవుతుంది. కొన్ని మేత్రాసనాలను వారి దీర్ఘకాల అప్పుల నుండి రక్షించడం ఆర్థిక నిర్వహణ లోపం బహుశ ఇతరుల సంపదను పెంచడం వల్ల ఆర్థిక వ్యవస్థ కంటే రాజు కోమ ఆర్థిక వ్యవస్థ యొక్క కటకం కింద చూడవలసి ఉంటుంది వాస్తవానికి వ్యక్తిగత కుటుంబాలకు మధికారుల నుండి కాకుండ ఉంటాయి.

అనేక మేత్రాసనాలలో కొత్తగా మారిన ఈ పద్ధతికి వ్యతిరేకంగ లేవనెత్తాల్సిన విషయం ఇతర మతాలలోని నాయకత్వం, భ్రమణం ద్వార

అర్చకులను విదేశాలకు పంపే ఈ పద్ధతిలో పాల్గోనని, సాంప్రదాయికమైనదిగ పరిగణించబడుతుంది. ఇది ఒక నకిలీ సర్వత్రికత క్రింద ఆచరించబడుతుంది. ఇది చర్చ్ యొక్క సార్వత్రిక మిషన్ కోసం అయితే బుర్నేనా ఫాసో నుండి కామెరున్ సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ సబ్ సహ్రిన్ ఆఫ్రికా వారిని మిషనరీలుగా ఎందుకు పంపకూడదు? దక్షిణ అమెరికాలోని గురువుల మేత్రాసనాలలో కూడ పెద్ద సఖ్యలో ఆకలితో అలమటిస్తున్నవారు ఉన్నారు. ఈ అభ్యాసం నియో–కాలనైజేషన్ యొక్క వ్యక్తీకరణ. ఇక్కడ గురువు కార్మిక వాణిజ్యం సరుకుగా మార్చబడతాడు. పనిలో ఉన్న కాని వాణిజ్యంలో నిమగ్నమవ్వడం. తిరుసభచట్టం మతాధికారులను ఖచ్చితంగ నిషేదిస్తుంది. (లాటిక్ కోడ్ 286, 1983) ఇది మేత్రాసన ప్రజల పట్ల వారు మూర్తీభవించిన నిబద్ధతను ఉల్లంఘించడం, వారు వారి సేవకుల పాదాలను కడుగుతారు, వారితో పాటు సినాడాలిటిలో మెల్కొంటారు వారు పర్యవేక్షకులు మాత్రమే కాదు, చాలా మార్గం నుండి, రిమోట్ కంట్రోల్ ద్వారా నిజమైన సార్వత్రికత స్థానిక నేలలో పాతుకుపోయే వారి మంత్రిత్వ శాఖలను పునర్మించడం వారి నిబద్ధతను తిరిగి ఆవిష్కరించడం ఆ నిబద్ధతను పునరుద్ధరించడం మనకు తగినంతపని మేత్రాసనాలలో లేదు బదులుగా వారు తమ మేత్రాసనాలను సరిహద్దులను మత సంబంధమైన వినూత్నత ద్వారా నిర్ధిష్ట సమయాలలో చేసుకోవాలి. యాజకత్వం మరింతగ మెరుగుపడాలి. విదేశాలలో ఈ యాజకత్వం భవిష్యత్ అభ్యర్ధులలో జీవితాన్ని పెంపొందిస్తుంది.

మంత్రివర్గ ఔట్‌స్కోరింగ్ సంబంధించిన ఈ దృగ్విషయం తెలుగుజాతిపై గొప్పపోషణకు కారణమవుతాయిని తిరుసభ భావిస్తుంది. మిషన్ ఆఫ్ యూనివర్సాలిటి పేరుతో ఈ నియోకొలోనియల్ కో ఆప్షన్‌ను సవాలు చేయడం అనేది ప్రత్యేకమైన "Missio Ad Gentes", "Mission Una Cuon Getibus", Mission Inter Gentes. ఇది ఈ మిషన్‌కి అత్యవసరమైనవి.

## సినడాలిటి అత్యవసర మతసంబంధమైన వివిధ అంతస్థులు

మనం ఇప్పుడే గుర్తించినట్లుగ, మత సంబంధమైన విధానంలో సోషల్ డార్వినిజం నుండి విముక్తి పొందాల్సిన అవసరం ఉంది, అలాగే ఒక కళ

అనేది ఒక ఆవశ్యకత. ఇక్కడ మనం బడుగు బలహీన వర్గాల దుస్థితితిని గోడుని వినవలసి ఉంటుంది. ఇందులో స్త్రీలను చాలు తక్కువ వారుగ చూస్తున్నారు. అందులో గిరిజనులు, ట్రాన్స్ వ్యక్తులును వినడంలో మనం మరింత ముందడుగు వేయాలి. వారు మాట్లాడాలి తిరుసభ యొక్క అధికార నిర్మాణాలపై దళిత ఆడిట్ అవసరం బలహీనుల జ్ఞానం నుండి దళితలు, ఆదివాసీయులు కోరుకునేది సంఘుల నుండి మన భవిష్యత్‌ను నిర్మించుకోవాలి. వలసదారులు, శరణార్ధులలో ఎప్పటికి విస్తృతంగ ముందుకు సాగాలి. వారి మతాలకు సహకరిస్తు ప్రజలకు ఆధిపత్యం చేసే మితవాద నిరంకుశశక్తులను సహకరించకుండ మనం అప్రమత్తంగ ఉండాలి. ఈ ఆవవ్యకతతో పాటు, ప్రజాస్వామ్య దేశాల్లో కూడా జనాభా పెరుగుతున్న సందర్ధంలో ఒక ప్రజస్వామిక ఆవశ్యకత తక్షణమే అవసరం సినడాలిటి దాని విషయాను బహుళ దృక్కాణాల నుండి చూడడాన్ని నొక్కి చెబుతుంది. దీనికి అధికస్ధాయి ఆధ్యాత్మికత అవసరం అలాంటి సానుభూతిని అంతర్జాతీయ ఐక్యరాజ్య సంబంధాలలో భాగం చేయాలి. ఉదారవాదం ద్వార సూక్ష్మంగ నిర్మూలించబడుతున్న వారి గుర్తింపులను నొక్కి చెప్పడానికి బలహీనుల ఆయుధమైన వాటిని ఈ రకమైన సినడాలిటి రక్షిస్తుంది. ఇది మెజారిటిరియన్ ప్రజాస్వామ్య ప్రక్రియకి విరుద్ధంగ ప్రాధాన్యత ఈ సందర్భంలో, పోపుగారు ఊహించిన ప్రాముఖ్యతను సంతరించుకుంది. “పరిపాలన నాయకత్వం ఉమ్మడిగ మంచి లక్ష్యాన్ని అందిస్తోంది.

తిరుసభలో పని చేస్తున్న ఆకర్షణ సంస్ధీకరణ యొక్క మాండలికానికి వ్యతీరేకంగ, ద్వంద్వ వివరణ కలిగి ఉంది. (మత్తయి 5:21) ఇది తిరుసభ స్తబ్ధత నుండి కాపాడే ఉపన్యాసాలు అభ్యాసాల యొక్క స్ధిరమైన పునర్మించడానికి మార్గం సుగమం చేస్తుంది. ప్రజల ఉద్యమంగ ఉద్యమంలో ఉండటం ఇది వ్యక్తిగత సంస్థాగత స్ధాయిలో మరింత పారదర్శక జవాబు దారితనప్పును సుగమనం చేస్తుంది.

సినడాలిటి ప్రజా క్షేత్రంలో, ప్రజా హేతబద్ధతగ ప్రజాస్వామ్య ఉత్ప్రేరకంగ ఆచరణలో ఉంటుంది. ఈ ప్రక్రియలో ‘ఆర్ట్ ఆఫ్ లైఫ్ అండ్ గవర్నెన్స్’లో ఒక ప్రక్రియగ విమోచనను విలువ చేసే భారతదేశంలోని వివిధ మత వనరులపై

మనం వనరులను పెట్టుకోవచ్చు ఎక్కువ జనాభాకు మతం ముఖ్యం అయిన భారతదేశంలో ఇది మరింత సందర్భోచితమైనది.

**ముగింపు**

**సినడాలిటికి ఏలా ముందుకు తీసుకేళ్ళాలి**

మనం నిశ్చయత కంటే ఎక్కువ అనిచ్చుతులు ఉన్న ప్రపంచంలో జీవిస్తున్నాము. సైన్స్ చెబుతున్నట్లుగ భౌతిక ప్రపంచంలో అనిశ్చిత సూత్రం లోతుగా పాతకుపోయింది, సామాజక ప్రపంచంలో అదే సూత్రం మరింత ఎక్కువగా పనిచేస్తుందని మనం తెలుసుకుంటున్నాము. దీనిలో మనం ఊహించలేని, వాటిని ఎదుర్కోవాలి కొత్త సమస్యలను పరిష్కరించాలి. ప్రశ్నలు, అదురదుగా కలవరపెట్టె విధంగ అస్తవ్యస్తంగ ఉంటాయి. కోవిడ్-19 మహమ్మారి అనుభవం మనకు స్టోర్‌లో ఉన్నవాటికి కొద్దిగ రుచిని అందించింది. ఇది స్పష్టంగ ఊహించదగిన రేఖల వెంట కలదని ప్రపంచం బదులుగా మనల్ని కలవరపెడుతుంది. దీనికి అంతరాయం కలిగిస్తుంది అన్ని ఆలోచన యొక్క నమూనాలు మరింత చర్య యొక్క రీతులు. వేదంత పరంగ మనం సినడాలిటిపై విశ్వాసాన్ని దేవుని ఆశ్చర్యాకార్యాలకు బహిరంగంగా చూడవచ్చు. చర్చ్ సంఘాల నాయకత్వం సందిగ్ధంగ ఉండే పరిస్థితులకు తెరవబడి ఉండాలి. ఆవిష్కరణ ఏకాభిప్రాయం యొక్క భాగస్వామ్యం నియంత్రించేలేని సంక్లిష్ట ప్రక్రియ. సినడాలిటి అనేది చర్చ్ యొక్క జీవితం ప్రేషితకార్యం మిషన్‌లో శాశ్వత సూత్రం, దాని స్వభావాన్ని మతకర్మగా ప్రతిబింబిస్తుంది. అంటే మొత్తం మానవ కుటుంబం యొక్క ఐక్యతకు సంకేత పరికరం.

సినడాలిటి మన మంత్రిత్వ శాఖల పట్ల మన విధానంలో సామూహిక శూద్రులుగ ఉండటం నుండి భారతీయ సమాజంలోని ఉన్నత వర్గ ప్రయోజనాల సేవ చేయడం, సేవకుల స్ఫూర్తికి చిహ్నాలుగా మారడం కొనసాగుతున్న మత సంబంద పద్ధతిలో కీలక మార్పును కూడ పిలుస్తుంది. అమరవీరుడు స్టాన్ స్వామి ఎస్‌జె వంటి భారతీయ సమాజం యొక్క మనస్సాక్షిని మనం పేరేపించి నడవాలి.

భారతీయ సమాజంలో అశాంతి సృష్టించే శక్తిగా మారే భాధ్యత నుండి తప్పించుకోకుడా, భాధ్యతను స్వీకరించాలని సినడాలిటి పిలుపునిస్తుంది. భగవంతుని శక్తితో సమాజాన్ని విప్లవాత్మకంగ మార్చేందుకు విశ్వాసం ఒక డైనమిక్ పాయింట్‌గా మారాలి. ఇది క్రైస్తవ జీవనాన్ని పెంచే సమకాలీన జీవన అనుభవం యొక్క గహణ సంభాషణకర్తగ మారుతుంది. ఆ విధంగ అది భారతీయ సమాజానికి కలతపుట్టే పులిసిన పిండి అవుతుంది. ప్రేమ కరుణను కలిసి సిద్ధాంతాలను విధించి వ్యాప్తి చెందిస్తు మానవ సౌభ్రాతృత్వానికి సామాజిక స్నేహనికి చిహ్నంగ ఉంటుంది.



తెలుగు అనువాదం:
**బ్రదర్ చాట్ల అలెగ్జాండర్**

మేము ప్రేమగురించి మాత్రమే మాట్లాడతాము. మేము ప్రేమలో జీవించడానికి కూడ కష్టపడుతున్నాము. కొన్ని సినడ్‌లు సహాయ పడవచ్చు కాని సినడాలిటి లేకుండ చర్చ్ ఉనికి లేదు.

కాబట్టి క్రీస్తు యొక్క సిలువ రూపమైన ప్రేమ ద్వార మనం ముందుకు వెళ్తాము. ఇతరులలో క్రీస్తు యొక్క స్వరూపమైన ముఖాన్ని చూస్తాము. ఇది సినడాలిటి ఎదుగుదలకు ఒక ప్రక్రియ.

❀❀❀❀

# సినడాలిటి - కలిసి పయనించుదాం క్రీస్తులో వ్రేళ్యూనుకొనుట, పరిశుద్ధాత్మచే నడిపించబడుట

- ఫాదర్ ప్రవీణ్ గోపు, OFM Cap., S.T.L.

## 1. సినడాలిటి ధ్యేయం - కలిసి పయనించడం



సినడాలిటి ధ్యేయం ఏమనగా విశ్వ శ్రీసభ కలిసి ఒకే మార్గములో పయనిస్తూ క్రీస్తులో వ్రేళ్ళూని, పరిశు ద్ధాత్మచేత నడిపింపబడి, క్రీస్తువలె జీవించుటకు మనలను మనం మార్పు, రూపాంతరం చెందడం. సినడాలిటి అనగా దైవప్రజలు కలిసి నడిచే మార్గము అని అర్థము. ఆ మార్గము యేసు క్రీస్తే. నేనే మార్గము, సత్యము, జీవము (యోహాను 14:6) అని స్వయముగా ప్రభువే చెప్పియున్నారు. దైవప్రజల ప్రయాణపు లక్ష్యం దైవరాజ్య నిర్మాణం (వాటికన్ II, లోకానికి వెలుగు శ్రీసభ నం. 9). ఈ ప్రయాణం, దైవప్రజలందరూ కలిసి సహ బాధ్యతతో చేసే ప్రయాణము. శ్రీసభ తన ప్రేషిత కార్యములోని (పరిచర్య) అన్ని విభాగాలలో తన సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని, మనం జీవిస్తున్న ఈ లోకము మనల నుండి ఆశిస్తుంది. ఈ మూడవ సహస్రాబ్దిలో, దేవుడు మనలనుండి ఆశించేది కూడా ఈ సినడాలిటీ మార్గమే అని జగద్గురువులు ఫ్రాన్సిస్ స్పష్టం చేసియున్నారు (పీఠాధిపతుల సమాఖ్య 50వ వార్షికోత్సవం, 17 అక్టోబర్ 2017).

సినడాలిటి, శ్రీసభ స్వభావములో అంతర్భాగం (Vademecum, పేజి 10). శ్రీసభ, సినడ్ రెండూ ఒకటే అర్థం అని పునీత జాన్ క్రిసోస్తమ్ అన్నారు. అక్టోబరు 2023లో జరుగబోయే 16వ విశ్వశ్రీసభ పీఠాధిపతుల సమాఖ్య సమావేశ అంశం, సినడాలిటి: సహవాసం, భాగస్వామ్యం, ప్రేషితత్వం.

దీనిద్వారా, జగద్గురువులు ఫ్రాన్సిస్, సినడాలిటి స్వభావమైన సహవాసం, భాగస్వామ్యం, ప్రేషితత్వములను కనిగొని, మూడవ సహస్రాబ్దిలో శ్రీసభ ఎలా ఉండాలో అందరం కలిసి నేర్చుకోవాలని పిలుపునిస్తున్నారు. అనగా దైవరాజ్యము వైపునకు ఫలభరితముగా పయనించే శ్రీసభను కోరుచున్నారు. ప్రతీ స్థానిక శ్రీసభలో ఇది మార్పును తీసుకొని రావాలి. అందరు కలసి పనిచేసినప్పుడే ఇది సాధ్యపడుతుంది. ఫలభరితమైన ప్రేషిత కార్యమును సాధించాలంటే, ఒకరినొకరు ఆలకించాలి. సంభాషణద్వారా మన భావాలను ఇతరులతో పంచుకోవాలి. ఒకరినొకరు ఆలకించడం అనగా పరిశుద్ధాత్మ స్వరాన్ని ఆలకించే ప్రామాణికమైన అనుభూతి. సినడాలిటిపై జరుగు సినడ్ యొక్క ఉద్దేశం శ్రీసభ పునరుద్ధరణ. మనమందరం కలలుగనే శ్రీసభను సాకారం చేసుకోవడం. దానికై దైవప్రజలను ప్రేరేపించడం. దేవుని చిత్తాన్ని వెదకుటకు, సహవాసం, సంపూర్ణ భాగస్వామ్యం, ప్రేషితకార్యమును పరిపూర్తి చేయుటకు, దేవుడు నిర్దేశించిన మార్గాలను మనం అన్వేషించాలి, అనుసరించాలి (Vademecum, పేజీలు 7-11).

ఎమ్మావు మార్గములో యేసు దర్శనము (లూకా 24:13-35), క్రీస్తు-కేంద్రీకరణ, పరిశుద్ధాత్మ నడిపింపు అను రెండు అంశాలూ కనులకు కట్టినట్లుగా కనిపిస్తాయి. యేసు, శిష్యులను సమీపించి, వారివెంట నడవసాగగా, వారు ముచ్చటించు కొనుచుండిరి, తర్కించుకొనుచుండిరి (లూకా 24:14-15). నిజముగా వారిది ఆసక్తికరమైన సంభాషణ. యేసు వారితో చేరి కలిసి ప్రయాణం చేయుచున్నాడు. సినడ్ అనగా యేసు మార్గములో కలిసి పయనించడం. యెరూషలేములో నజరేయుడైన యేసును గూర్చిన సంఘటనలపై వారికి విశ్వాసము లేనందున, వారు యేసును చూచినను గుర్తింపలేక పోయిరి (లూకా 24:15-16). వారు యేసును కేవలం ఒక ప్రవక్తగా మాత్రమే గుర్తించారు (లూకా 24:19). వాస్తవానికి యేసు మెసయ్య (లూకా 24:26), ప్రభువు (లూకా 24:3). యేసుక్రీస్తు ఇశ్రాయేలు ప్రజలను విమోచిస్తాడన్న నిరీక్షణను వారు కోల్పోయారు. ఈవిధముగా, వారు యేసు ప్రేషిత కార్యమును సరిగా అర్ధము చేసుకొనలేక పోయారు. ఖాళీ సమాధి గురించి స్త్రీలు ఇచ్చిన సాక్ష్యమును వారు విశ్వసించలేదు (లూకా 24:9). యేసు మృతులలోనుండి సజీవుడై లేచాడని

వారు విశ్వసించలేదు (లూకా 24:25). ఎందుకన, వారు క్రీస్తులో వ్రేళ్ళూనుకొనిపోలేదు మరియు పరిశుద్ధాత్మచేత నడిపింపబడలేదు.

అప్పుడు యేసు, మోషే మొదలుకొని ప్రవక్తలందరి లేఖనములలో తనను గూర్చి వ్రాయబడినవి అన్నియు వారికి వివరించెను (లూకా 24:27). యేసు మాటలాడుచుండగా, వారి హృదయములు ప్రజ్వరిల్లినవి (లూకా 24:32). అనగా, వారు పరిశుద్ధాత్మచేత నడిపింపబడినారు. దేవునివాక్కు వివరణ తరువాత, యేసు రొట్టెను తీసికొని, ఆశీర్వదించి, విరచి, వారికి ఇచ్చెను (లూకా 24:30). దానితో వారికి కనువిప్పు కలిగినది. వారు యేసును గుర్తించారు (లూకా 24:31). వారు పరిశుద్ధాత్మచేత ప్రేరేపింపబడి, నడిపింపబడినారు కాబట్టే, ఇది వారికి సాధ్యమైనది. సినడ్ యొక్క ప్రాముఖ్యమైన అంశాలు: కలిసి పయనించడం, చర్చించడం, మనతోనున్న యేసును గుర్తించడం, ఆయనను స్వాగతించడం,మన హృదయాలతో మాట్లాడనివ్వడం, ప్రజ్వరిల్ల చేయనివ్వడం. కలిసి పయనించుటలో, క్రీస్తు-కేంద్రీకృతమైన, పరిశుద్ధాత్మ నడిపించు పరస్పర సంభాషణలను చవిచూస్తాము. ఇదే నిజమైన సినడల్ శ్రీసభ.

కనుక, ప్రతీ క్రైస్తవ జీవితానికి అవసరమైన అతిప్రాముఖ్యమైన అంశాలు: క్రీస్తులో వ్రేళ్ళూనుకొనిపోవడం, పరిశుద్ధాత్మచేత నడిపింపబడటం. పరిశుద్ధాత్మచేత ఆవరింపబడినవారు, క్రీస్తులో వ్రేళ్ళూనుకొని పోతారు అని పునీత అంబ్రోసు ఒక శ్లోకములో చక్కగా చెప్పియున్నారు. క్రీస్తులో వ్రేళ్ళూను కొనిపోవడం, పరిశుద్ధాత్మచేత నడిపింపబడటం, క్రీస్తులో మన గుర్తింపును ధృవీకరిస్తున్నాయి. మరోమాటలో చెప్పాలంటే, క్రీస్తులో వ్రేళ్ళూనుకొనిపోవడం అనగా మనం క్రీస్తు సారూప్యమును కలిగియుండటం. పరిశుద్ధాత్మచేత నడిపింపబడటం అనగా క్రీస్తు స్వాధీనమవడం, ఆయనచే పరిపాలించబడటం, నడిపింపబడటం (2 కొరింతీ 3:5బీ, గలతీ 3:27బీ, ఎఫెసీ 3:17బీ, రోమీ 8:29). ఇక జీవించునది నేను కాదు. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు (గలతీ 2:20) అనునది క్రైస్తవ జీవితసారాంశం. ఈ మార్పు, రూపాంతరం ఆత్మయగు ప్రభువునుండి ప్రసరించును (2 కొరింతీ 3:18).

## 2. క్రీస్తులో వ్రేళ్ళూనుకొనుట క్రీస్తుయందు నడుచుట లేదా ఉండుట

క్రీస్తులో వ్రేళ్ళూనుకొనిపోవడం అనగా క్రీస్తునందు బలమైన పునాదిని కలిగియుండటం. క్రీస్తు-కేంద్రీకృతమైన జీవితాన్ని జీవించడం. క్రీస్తునందు దృఢమైన విశ్వాసాన్ని కలిగి జీవించడం. సువార్తానందం నెం.11లో ఇలా చదువుచున్నాము, సువార్తా మూలాలను కనుగొనడానికి నిజాయితీగా ప్రయత్నిస్తామో, సువార్తా సందేశంలోని నూతనత్వాన్ని అనుభవానికి తెచ్చుకోగలుగుతామో, అప్పుడు సువార్తా ప్రబోధం చేయడానికి మనకు సరికొత్త మార్గాలు కనిపిస్తాయి. ఈనాటి ప్రపంచానికి అనువైన అర్ధవంతమైన భాషలో అర్ధవంతమైన సంకేతాల ద్వారా సువార్తా సందేశాన్ని అందజేసే మార్గాలు కనబడతాయి. మన అనుదిన జీవితములో, అనేక సవాళ్ళతో కూడిన పరిస్థితులలో, క్రీస్తులో వ్రేళ్ళూనుకొని పోవడం ఎంతో ముఖ్యమని ఇది సూచిస్తుంది.

పెంతకోస్తు పండుగ రోజున, పరిశుద్ధాత్మ రాకతో యేసుక్రీస్తునందు శ్రీసభ స్థాపించబడినది. అందుకే, క్రీస్తులో వ్రేళ్ళూనుకొనిపోవడం ఎంతో ముఖ్యం. ఇది పరివర్తనకు, రూపాంతరమునకు మార్గము. చెట్టుకు బలమైన వేర్లు ఎలాగో, క్రైస్తవులకు క్రీస్తు అలాగే. లోతుగా వ్రేళ్ళూనిన చెట్టు నేలపై బలముగా నిలబడుతుంది. లోతుగా వ్రేళ్ళూనుట రాతిమీద పునాది (లూకా 6:48) వంటిది. క్రీస్తులో లోతుగా వ్రేళ్ళూనిన క్రైస్తవులు, ఆధ్యాత్మిక జీవితములో బలముగా నిలబడతారు. అధికముగా ఫలిస్తారు. క్రైస్తవులకు మూలం క్రీస్తు. ఆయన శక్తికి మూలం. జీవమునిచ్చువాడు. చెట్టుకు వేర్లు జీవాధారమైనట్లుగా, క్రైస్తవులకు యేసుక్రీస్తు జీవనాధారము. క్రైస్తవులు క్రీస్తులో వ్రేళ్ళూనిన యెడల, వారు సురక్షితముగా, బలముగా ఉంటారు. జీవాన్ని నిలబట్టేది ఆయనయే.

మనం సాధారణముగా, సహాయం కొరకు, అద్భుతాల కొరకు ఆకాశం వైపుకు చూస్తాము. కాని, మనం ఎంతవరకు క్రీస్తులో లోతుగా వ్రేళ్ళూనుకొని పోయామని చూడము. క్రీస్తులో మనకు బలమైన మూలాలు ఉన్నప్పుడు, జీవితములో తుఫానులను తట్టుకొనే శాంతి, ఓదార్పును కలిగియుంటాము. ఇది రాతిమీద పునాది వేయడం లాంటిది (ఎఫెసీ 2:20). మనం అన్ని

తుఫానులను తట్టుకొనగలము ఎందుకన, మనం క్రీస్తు అను మూలరాయిపై నిర్మించబడి యున్నాము. క్రీస్తులో వ్రేళ్ళూనుకొనడం, క్రీస్తును స్వీకరించడమే. అనగా, క్రీస్తును విశ్వసించడం. యేసుక్రీస్తు మన రక్షకుడని, ప్రభువని విశ్వసించడం. క్రీస్తు శరీరములో భాగము అవడం (1 కొరింతీ 12:27బీ కొలొస్సీ 1:18). మన అనుదిన జీవిత ప్రవర్తనద్వారా, క్రీస్తు సత్యములో నడవడం, జీవించడం. మనం ఏమి చేసినను, క్రీస్తు పేరిట చేయడం. మనం ఎల్లప్పుడూ క్రీస్తుతో అనుసంధానమై ఉండటం. ఎల్లప్పుడూ క్రీస్తులో ఐక్యమై జీవించడం, అత్మీయముగా పోషించబడటం.

## 2.1. క్రీస్తులో వ్రేళ్ళూనడం - పౌలు దృక్పథం

పౌలు తరుచుగా క్రీస్తులో అన్న పదాన్ని ఉపయోగించాడు. క్రీస్తులో వ్రేళ్ళూనుకొనిపోవడం అనగా విశ్వాసులు యేసుక్రీస్తు నుండి విడదీయరాని వారిగా ఉండటం. ఆయనతో సన్నిహిత అనుబంధాన్ని కలిగియుండటం. క్రీస్తుతో సహవాసం క్రీస్తుకు చెందినవారముగా సూచిస్తుంది. ఆయన మరణపునరుత్థానములో క్రీస్తుతో గుర్తించబడటం. యేసుక్రీస్తులో ఉండటం అనేది ఒక విశ్వాసికి ఖచ్చితముగా అవసరం. లేనిచో, క్రీస్తుకు చెందినవారము కానేరము (గలతీ 3:26-27). ఎవరైనను క్రీస్తునందువున్న యెడల, వారు నూతన సృష్టి అని పౌలు నొక్కిచెప్పాడు (2 కొరింతీ 5:17). వ్యక్తులు ఒక్కొక్కరుగా క్రీస్తు నందు ఉన్నట్లు పౌలుచెబుతున్నట్లుగా రోమీ 8:1; ఫిలిప్పీ 1:1, 14; ఎఫెసీ 3:12; కొలొస్సీ 1:2 లో చూస్తున్నాము. అలాగే, సంఘాలన్ని కలసి క్రీస్తులో ఉన్నట్లుగా కూడా రోమీ 12:5; గలతీ 1:22; 1 తెస్స 1:1; 2:14; 2 తెస్స 1:1 లో చూస్తున్నాము.

మీరు యేసుక్రీస్తును ప్రభువుగా స్వీకరించితిరి కనుక ఆయన సాహచర్యములో ఉండుడు. ఆయనను ఆధారముగా చేసికొని, మీ జీవితమును నిర్మించుకొనుడు. మీకు బోధించిన విధముగా విశ్వాసమును నానాటికి పెంపొందించుకొనుడు. అమితముగా కృతజ్ఞులై ఉండుడు(కొలొస్సీ 2:6-7). మీకు బోధించిన విధముగా అనునది పవిత్ర గ్రంథము, పవిత్ర సంప్రదాయము, జ్ఞానస్నానముద్వారా కలుగు విశ్వాసము, క్రీస్తులో వ్రేళ్ళూనుకొనుటను

నిర్ధారిస్తుంది. వ్రేళ్ళూనుకోవడం, పునాది వేయడం సువార్త వలన కలుగు విశ్వాసముపై ఆధారపడి యుంటుంది. లోతైన వ్రేళ్ళుకలిగియుండుట యొక్క ప్రాముఖ్యత, యూద సంప్రదాయములో బాగా గ్రహించబడినది (వ్రేళ్ళు జొన్పించు చెట్టు యిర్మీయా 17:8దాని వేళ్ళ అగాధ జలములోనికి పాకెను; యెహెజ్కేలు 31:7 రాతిమీద మొలచిన మొక్కలవలె; సీరా 40:15).

ఆయన సాహచర్యములో ఉండుడు (కొలొస్సీ 2:6). గ్రీకు క్రియాపదమైన నిపెరిపతెయో అనగా ఆయనలో జీవించడం. అనగా ఆయనతో నడవడం అని అర్ధము. ఇది నైతిక ప్రవర్తనతో సంబంధం కలిగియున్నది. పౌలు వాడిన అనుసరించు అను పదము (ఫిలిప్పీ 3:17), చేయుట, ప్రవర్తించుట, జీవించుట అను అర్ధాలను స్పురిస్తుంది. అనగా ప్రభువు కోరిన విధముగా జీవించడం (కొలొస్సీ 1:10). ప్రభువునందు నడుచుకొనుటయనగా ఆత్మయందు నడుచుకొనుటు (గలతీ 5:16). కనుక, క్రీస్తులో ఉండటం క్రైస్తవుల జీవన విధానాన్ని మారుస్తుంది. పౌలు నాలుగు లక్షణాలను పేర్కొన్నాడు: క్రీస్తును ఆధారముగా చేసుకోవడం, జీవితాన్ని నిర్మించుకొనడం, విశ్వాసాన్ని పెంపొందించుకొనడం, కృతజ్ఞులై ఉండటం (కొలొస్సీ 2:7). క్రైస్తవ జీవిత ఎదుగుదలకు మొదటి మూడింటికి (passive voice), దైవీకచర్య అవసరమని సూచిస్తున్నాయి.

నిర్మించుకొనడం, 1 కొరింథీ 3:9లో ప్రస్తావించబడిన పొలము, భవనము, అలాగే ఎఫెసీ 3:17లో ప్రస్తావించబడిన పాతుకొనిపోవుట, వ్రేళ్ళూనికొనుట అనువాటిని లీనం చేస్తుంది. మీరు దేవుని పొలము. మీరు దేవుని భవనము కూడా (1 కొరింథీ 3:9). మీరు ప్రేమలో పాతుకొనిపోయి, వ్రేళ్ళూనికొనిపోయి.. (ఎఫెసీ 3:17) నిర్మించుకొనుడు అనగా విశ్వాసులు ఇంకా నిర్మాణములోనే ఉన్నారని, ఇంకా పూర్తికాలేదని సూచిస్తుంది. విశ్వాసాన్ని పెంపొందించుకొనడం, విశ్వాసం ద్వారా బలపడుతుంది. కృతజ్ఞులై ఉండటం (active voice) అనగా దేవుని చర్య మనలో కృతజ్ఞతను రేకెత్తించాలని దీని భావము. పచ్చని ఆకులు ఆరోగ్యవంతమైన చెట్టుకు చిహ్నమో, కృతజ్ఞత ఆరోగ్యకరమైన ఆధ్యాత్మిక జీవితానికి తిరుగులేని గురుతు.

## 2.2. క్రీస్తులో ప్రవేశ్యూనడం - యోహాను సువార్త

### 2.2.1. వచ్చి చూడుడు (యోహాను 1:35-51)

వచ్చి చూడుడు అని యేసు శిష్యులను ఆహ్వానించాడు. యేసు యొద్దకు వచ్చుట ("సమీపించుట్టు" యోహాను 3:1; "వచ్చుట్టు" యోహాను 5:40; 6:35,37,45), యేసును చూచుట (యోహాను 6:40) విశ్వాసాన్ని వివరిస్తుంది. తన యొద్దకు వచ్చు వారికి యేసుక్రీస్తు నిత్యజీవమును వాగ్దానం చేసాడు (యోహాను 5:40). 'యేసును చూడటం' అనగా, యేసు, 'క్రీస్తు', 'మెస్సయా' (యోహాను 1:41) అని గుర్తించడంలోని అంతర్దృష్టిని తెలియజేస్తుంది. ఆయనను చూచువారికి నిత్యజీవం వాగ్దానం చేయబడినది. "కుమారుని చూచి విశ్వసించు ప్రతివాడు నిత్యజీవమును పొందుటయే నా తండ్రి చిత్తము" (యోహాను 6:40). యోహాను ప్రకారం, విశ్వాసముద్వారా గ్రహించడమే చూడటం. కనుక, వచ్చి చూడుడు (యోహాను 1;39) అన్న యేసు ఆహ్వానం, ఆయనతో సహవాసానికి, సన్నిహిత సంబంధానికి నాంది పలుకుతుంది. అంతర్గతముగ, ఆధ్యాత్మికముగా యేసు చెంతకు రావడం, ఆయనను విశ్వసించడం (యోహాను 9: 7, 15, 19, 21, 25, 39). చూడలేనివారు (ఆధ్యాత్మిక అంధులు) యేసు చెంతకురానివారు, ఆయనయందు విశ్వాసము లేనివారు. యేసు పరిసయ్యులను ఆధ్యాత్మిక అంధులుగా సూచించాడు ఎందుకన, వారు ఆయనను విశ్వసించలేదు. ఆయన ఎక్కడనుండి వచ్చెనో వారు గ్రహింపరైరి (యోహాను 9:29-30). మేము దృష్టిగలవారమని, చూడగలుగు చున్నామని వారు చెప్పుచున్నారు. కాని, వారియందు పాపదోషము నెలకొనియున్నది (యోహాను 9:41). పాపము ఉన్నయెడల, వారు అంధులు. అలాగే, అంతయు దైవకార్యమని యేసు చెప్పియున్నాడు, తండ్రి ఏది చేయుటను కుమారుడు చూచునో, దానినే కాని తనంతట తాను ఏమియు చేయజాలడు. తండ్రి ఏమి చేయునో కుమారుడు దానిని అట్లే చేయును (యోహాను 5:19).

శిష్యులు, తాము చూసిన దానినే సాక్ష్యమునిచ్చిరి (యోహాను 1:41-45; 19:35). ఆ ఇద్దరు శిష్యులు యేసు ఎక్కడ ఉన్నాడో వచ్చి చూచి ఆరోజు ఆయనతో గడిపిరి (యోహాను 1:39). యేసును చూచుటయొక్క ఫలితం,

సువార్తను ఇతరులతో పంచుకోవడం. అంద్రెయ తన సహోదరుడగు సీమోనును కనుగొని మేము మెస్సయాను కనుగొంటిమి అని చెప్పాడు (యోహాను 1:41). అలాగే, ఫిలిప్పు నతనయేలును కనుగొని, చూచిన దానికి సాక్ష్యమిచ్చాడు (యోహాను 1:45). వచ్చి చూడుము అన్న యేసు మాటలనే ఫిలిప్పు నతనయేలుతో పలికాడు (యోహాను 1:46). తద్వారా, యేసును చూచిన నతనయేలు తన విశ్వాసాన్ని ప్రకటించాడు (యోహాను 1:49). ఈ విధముగా, విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోవడం జరిగింది. చూడటం అనేది యేసు-శిష్యుల మధ్యనున్న పరస్పర సంబంధాన్ని, సహవాసాన్ని, ఐక్యతను సూచిస్తుంది. విశ్వాసాన్ని పంచుకోవడం, మాటద్వారా, క్రియద్వారా క్రీస్తుకు సాక్ష్యమివ్వడం సినడల్ శ్రీసభలో జరగాలి.

## 2.2.2. యేసుయందు ఉండుట (యోహాను 13-17)3

ఉండుట అను క్రియా పదానికి ప్రాథమిక అర్థం, ఒక ప్రదేశములో ఉండడం, రాత్రిపూట ఉండడం, నివసించడం, నిశ్చలముగా ఉండడం. తండ్రి-కుమారుల మధ్య, కుమారుడు-విశ్వాసుల (శిష్యుల) మధ్యనున్న సంబంధము, సహవాసము యొక్క శాశ్వతత్వమును వ్యక్తపరచడానికి యోహాను ఉండుట అను క్రియా పదాన్ని ఉపయోగించాడు. ఉండుట అనే క్రియా పదము కేవలము సాధారణ అర్థములో మాత్రమేగాక (యోహాను 2:12), వసించుట, నివసించుట అను వేదాంతపరమైన అర్థములో కూడా ఉపయోగించ బడినది (యోహాను 15:5). ఉండటం అనేది శిష్యత్వానికి సంబంధించిన ఒక అంశం. దీనిని యోహాను 15:1-17లో స్పష్టముగా వ్యక్తపరచబడినది. ఉండుట యేసు-శిష్యుల మధ్యనున్న సంబంధాన్ని, సహవాసాన్ని వివరిస్తుంది. ఆ సంబంధములోనున్న పరిపూర్ణతను సూచిస్తుంది.

ఆయనయందు ఉండుటకు, అధికముగా ఫలించుటకు యేసు శిష్యులను పిలిచాడు (యోహాను 15:4-7). యేసు వారియందు ఉండునని హామీ ఇస్తున్నాడు. యేసునందు నివసింపని శిష్యులు, ఏమీ చేయలేరు. అట్టివారు తీర్పునకు గురియగుదురు (యోహాను 15:6). యేసుతో ఉండకపోవడం అవిశ్వాసముతో సమానం, అది తీర్పునకు పిలుపునిచ్చును. యేసుపై

విశ్వాసముద్వారా (1 తిమోతీ 2:15; 2 తిమోతీ 3:14), విధేయతద్వారా, ప్రేమలో నెలకొని యుండుటద్వారా (యోహాను 15:9-10) అధికముగా ఫలింతురు. నా యందు ఉండుడు, నా ప్రేమయందు నెలకొని ఉండుడు అను భావాలు యేసుతో శిష్యుల సన్నిహిత సహవాస ఐఖ్యతను సూచిస్తున్నాయి.

యేసు పిలచిన ప్రధమ శిష్యులను యేసు తనతో ఉండమని పిలిచియున్నారు. యేసు వారితో వచ్చి చూడుడు అని పలికారు. వారు వచ్చి యేసు నివాస స్థలమును చూచి, ఆనాడు ఆయనతో గడిపిరి (యోహాను 1:39). ఎవరియందైన ఉండడం సంబంధానికి సంకేతం. ఇది వ్యక్తుల మధ్యనున్న సహవాస సంబంధాన్ని సూచిస్తుంది. ఇది దేవుని ప్రేమపూర్వక సాన్నిహిత్యానికి ప్రాధమిక చిహ్నం. కాబట్టి, ప్రధమ శిష్యుల పిలుపులో చూస్తున్నట్లుగా, యేసుయందు ఉండటం శిష్యత్వానికి పరాకాష్టగా కనిపిస్తుంది.

## 2.2.3. యేసును వెంబడించుట

పాత నిబంధనములో వెంబడించుట, అనుసరించుట యనగా ఒక వ్యక్తి వెంటబడి వెళ్ళుట (1 రాజు 19:20), వెంటబడుట (హోషేయ 2:7) అని అర్ధము. ఇశ్రాయేలు ప్రజలు ప్రభువు వెంటబడి, వెంబడివెళ్లాలని కాదు కాని, వారు ప్రభువు ఆజ్ఞలను పాటించాలని (ద్వితీయే 5:29-30), ప్రభువు నిర్ణయించిన మార్గములో నడవాలని (ద్వితీయే 13:5), దేవుని లక్షణాలను అనుసరించాలని (నిర్గమ 15:2; ఆది. 5:1) అర్ధము. నూతన నిబంధనములో, అనుసరించడం యేసు శిష్యునిగా ఉండుటకు ప్రత్యేకించబడినది. ఇది క్రీస్తును అనుసరించడాన్ని సూచిస్తుంది. యోహాను సువార్తలో, అనుసరించడం యొక్క ఇతివృత్తాన్ని 1:37, 38, 40, 43లో చూడవచ్చు. అనుసరించడం అనగా కేవలం ఒకే దిశలో నడవడంగాక, లోతైన అర్ధము కలిగియున్నది. ఎందుకన, అనుసరించడం అనేది శిష్యత్వము యొక్క అంకితభావము (యోహాను 8:12;10:4,27; 12:26;13:36;21:19,22). అనుసరించుట అను క్రియాపదమునకు తరుచుగా శిష్యునిగా అనుసరించడం అని అర్ధము (యోహాను 1:43; 8:12; 12:26; 21:19, 20, 22). అనుసరించడం అను క్రియాపదానికి వివిధ అర్ధాలున్నాయి. సాధారణముగా, ఎవరితోనైనా

వెంబడించడం, వెళ్ళడం అని అర్థం. ఉదాహరణకు జనసమూహము ఆయనను వెంబడించెను (6:2). విధేయించడం, వెంబడించడం, వెంట వెళ్ళడం (యోహాను 11:31) అని అర్థం. లోతైన అర్థం, శిష్యునిగా ఒకరిని అనుసరించడం. ఇది యేసుపట్ల నిబద్ధతను సూచిస్తుంది (యోహాను 1:44; 8:12; 10:4, 27; 12:26; 21:19, 20, 22), శిష్యునిగా సాన్నిహిత్యము కలిగి యుండటం. అనుసరించడం అనేది విశ్వాసానికి మొదటి మెట్టుగా అర్థమవుతుంది.

అనుసరించడం ఒక వ్యక్తితో సన్నిహిత సంబంధాన్ని కలిగియుండటం. చారిత్రక యేసును అనుసరించడం (యోహాను 1:37; 6:2; 11:31; 13:36), అనుసరించడం అనేది క్రైస్తవ జీవన విధానం. సమయముతో, స్థలముతో సంబంధం లేకుండా క్రీస్తును అనుసరించడం (యోహాను 8:12;10:4–5). లోకానికి వెలుగుగానున్న క్రీస్తును అనుసరించువారు శిష్యులు. ఆయనను అనుసరించువారు అంధకారమున నడువక జీవపు వెలుగును పొందును (యోహాను 8:12). కాపరిగా ఆయనను అనుసరించడం (యోహాను 10:4, 27). నన్ను వెంబడించుము అని యేసు పేతురుతో అన్నప్పుడు, పేతురు తన మరణముతో దేవున్ని మహిమ పరపనున్నాడని సూచించాడు (యోహాను 21:19, 22). కనుక, శిష్యునిగా యేసును అనుసరించడం, యేసు ప్రేషితకార్యము కొరకు మన జీవితాన్నికూడా త్యాగం చేయాల్సి ఉంటుందని స్పష్టం చేస్తుంది.

## 2.2.4. యేసుతో సహవాసము

ఆ దినమును శిష్యులు తనయందును, తాను శిష్యులయందును ఉన్నామని గ్రహింతురని యేసు వాగ్దానం చేసాడు (యోహాను 14:20). తండ్రి–కుమారుల మధ్య, కుమారుడు–శిష్యుల మధ్యనున్న ఈ ఐఖ్యత, సహవాసం, ప్రేమ సంబంధముగా, ఆజ్ఞలకు నిబద్ధులై ఉండాలని వ్యక్తపరచబడినది. నా ఆజ్ఞలను స్వీకరించి పాటించువాడే నన్ను ప్రేమించువాడు. నన్ను ప్రేమించువాడు నా తండ్రి వలన ప్రేమింపబడును. నేను వానిని ప్రేమించి, వానికి నన్ను తెలియపరచు కొందును (యోహాను 14:21).

శిష్యులతో యేసుకున్న సహవాసం, అతని నిరంతర సాన్నిధ్యముతో వ్యక్తపరచ బడుచున్నది. శిష్యత్వానికి బహుమానం యేసు నిరంతర సాన్నిధ్యం. శిష్యరికం అనేది నిరంతర ప్రక్రియ కాబట్టి, యేసుతో సహవాసము క్రీస్తు అనే వ్యక్తిలో క్రమముగా వ్రేళ్ళూనడం. ప్రధమ శిష్యులు మొదటిగా యేసును రబ్బీ (బోధకుడు) అని సంబోధించారు (యోహాను 1:38). కాని, వారు యేసుతో నివసించిన తరువాత, మేము మెస్సయాను (క్రీస్తు, అభిషిక్తుడు) కనుగొంటిమి అని చెప్పారు (యోహాను 1:41-42). ఫిలిప్పు యేసును యోసేపు కుమారుడు, నజరేతు నివాసి యేసు అని వర్ణించాడు (యోహాను 1:45). నతనయేలు యేసును దేవుని కుమారుడు, యిస్రాయేలు రాజు అని వర్ణించాడు (యోహాను 1:49). శిష్యులకు యేసును గూర్చిన ఈ అవగాహన, వారి శిష్యత్వ ప్రయాణములో యేసుతో సన్నిహితముగా ఉండేలా చేసింది. ఈ సహవాసం క్రీస్తు శరీరము, శ్రీసభ.

## 2.2.5. ఫలించుటకు యేసులో వ్రేళ్ళూనుట

ఫలించడమునకు (యోహాను 15:1-8), ప్రత్యామ్నాయముగా కోత కోయడము (యోహాను 4:38), గొర్రెలను కాయడము (యోహాను 10:1-16; 21:15-19), చేపలు పట్టడము (యోహాను 21:3-14)గా కూడా వ్యక్తపరచ బడినది. యోహాను 15:1-17లో శిష్యులు ఒకరితోనొకరు కనబరచుకోవాల్సిన దృక్పథమును యేసు తెలియ పరచినాడు. యేసు నిజమైన ద్రాక్షావల్లి, శిష్యులు కొమ్మలు (యోహాను 15:1, 5). పాత నిబంధనములో, ద్రాక్షావల్లి ఇశ్రాయేలు ప్రజలకు చిహ్నముగా యున్నది. అయితే వారు ఫలించడములో అన్నివిధాలుగా విఫలుమైనారు (కీ. 80:8-16; యెషయా 5:1-10; యిర్మియా 2:21; యెహెజ్కేలు 19:10-14; హొషేయ 10:1; 14:7). పాత నిబంధనములో ఇశ్రాయేలుకు భిన్నముగా, నూతన, నిజమైన ఇశ్రాయేలుగా యేసు వారి దైవీక ఉద్దేశాన్ని నెరవేర్చాడు. శిష్యులు ఆయన కొమ్మలని యేసు చెప్పాడు. ఫలింపజాలని శిష్యులు అనగా తన శిష్యత్వాన్ని ప్రదర్శింపనివారు పనికిరానివారు. అట్టివారు తీసివేయబడుదురు. ఫలించే శిష్యులు అధికముగా ఫలించుటకై, తండ్రి కత్తిరించి సరిచేయును. బహుశా,

యూదా ఇస్కారియోతు ఫలింపజాలని ఒక కొమ్మ అయి యుండవచ్చు, అందుకే తీసివేయబడవలసి వచ్చినది (యోహాను 13:27-30). కొమ్మల లక్ష్యం ఫలాలను ఇవ్వడం. ఫలించడం అనేది క్రీస్తులో వ్రేళ్ళూనినశిష్యరికమునకు ప్రధాన లక్షణం.

ఫలించాలంటే, యేసు శిష్యులయందును, శిష్యులు యేసుయందును ఉండాలి (యోహాను 15:4). యేసుయందు ఉండడమనగా యేసుతో సన్నిహిత సహవాసము కలిగి యుండడము. అట్టివారు మాత్రమే ఫలించగలరు. నేను ద్రాక్షావల్లిని. మీరు కొమ్మలు. ఎవడు నాయందు ఉండునో, నేను ఎవనియందు ఉండునో అతడు అధికముగా ఫలించును. నేను లేక మీరు ఏమియు చేయజాలరు (యోహాను 15:5). అంతేగాక, అధికముగా ఫలించడానికి, మరణించాల్సిన అవసరతను కూడా యేసు గుర్తుకు చేసారు.ఫలించుట వలననే ఒకడు యేసు శిష్యుడని నిరూపించుకొన గలడు. మీరు అధికముగ ఫలించుట యందు నా తండ్రి మహిమ పరపబడును (యోహాను 15:8). ఫలించడమనగా, సుగుణాలను, సత్కార్యములను కేవలం అభివ్యక్తపరచడం కాదు. నిజమైన ద్రాక్షావల్లియైన యేసుక్రీస్తుతో లోతైన ఐఖ్యతను కలిగియుండడం, అలాగే అంతిమముగా దేవునితో ఐఖ్యతను కలిగియుండడము. ఈ సహవాసము, ఐఖ్యత వలననే శిష్యులు ఫలిస్తారు. కనుక, శిష్యులు క్రీస్తులో వ్రేళ్ళూనికొనిపోవడం చాలా ముఖ్యము. ఎందుకన, ఆయన లేక శిష్యులు ఏమియు చేయజాలరు. శిష్యులు తమ శూన్యతను గుర్తెరిగి ఎల్లప్పుడు యేసుపై ఆధారపడాలి. ఫలించాలంటే శిష్యులు యేసుయందు ఉండడం ముఖ్యము.

## ముగింపు

మొక్క జీవము కలిగియుండాలంటే, వేర్లు ఎంతో అవసరము. అదేవిధముగా, మనము సంపూర్ణముగా ఫలవంతమైన జీవితాన్ని కలిగి యుండాలంటే, యేసుతో సన్నిహిత సహవాసము అవసరము. మొక్క వేర్ల ఆరోగ్యాన్ని, బలాన్నిబట్టి, జీవము కలిగి యుంటుంది. క్రీస్తు బోధనలనుండి, మనం పోషింప బడిన యెడల మనం ఆయన లక్షణాలను కలిగి యుండగలము.

సరియైన పోషణ లేనిచో, మొక్క ఎండిపోవును. మనం క్రీస్తుయందు ఉండని యెడల, సంపూర్ణ జీవాన్ని పొందలేము. అట్లయినచో, అల్లకల్లోల

పరిస్థితులలో, స్థిరత్వమును కలిగియుండలేము. ప్రతికూలతలోనికి నెట్టబడే అవకాశాన్ని ఎక్కవగా కలిగి యుంటాము. మార్కు 4:6, 17; మత్తయి 13:6, 21లో వేరులేని చెట్టు ఎండిపోవును అని చూస్తున్నట్లుగా, శ్రీసభ సభ్యులుగా మనం కలిసి చేసే ప్రయాణములో ఒకరిపట్ల ఒకరికి ఉన్న బాధ్యతలను గుర్తుచేయుచున్నది. చేదు వేరు ఏదైనను మొలిచి కలవరపరచుట వలన అనేకులు అపవిత్రులై పోకుండునట్లు జాగ్రత్త పడుడు (హెబ్రీ 12:15). చేదు వేరు వలన దేవుని దయను కోల్పోవడానికి మూడు మార్గాలు ఉన్నాయి, కనుక జాగ్రత్త వహించుదాం: ఒకటి విశ్వాస హీనమగు దుష్ట హృదయము (హెబ్రీ 3:12), రెండు పరుగు పందెము నుండి తప్పుకొనడము (హెబ్రీ 12:1), మూడు మన పాపములు (హెబ్రీ 2:1-3; 4:1; 6:4-6; 10:29, 35, 39; 12:25). శరీరమున ఒక్క అవయవము బాధపడినచో, దానితో పాటు అన్ని అవయవములును బాధపడును (1 కొరింతీ 12:26) అన్న పౌలుగారి మాటలను జ్ఞాపక పరచుకుందాం.

పాపము అనేది చాలా అరుదుగా ఒంటరిగా సంభవించును. పాపము ద్వారా చేదుగా మారిన ఒకరి హృదయము ఇతరులకు కూడా విషాని కలిగించగలదు. తద్వారా, సమస్త శ్రీసభపై, సమాజముపై దీని ప్రభావం ఉండగలదు. వృక్షములను వేళ్ళతో సహానరికి వేయుటకు గొడ్డలి సిద్ధముగా నున్నది. కనుక మంచి పండ్ల నీయని ప్రతి వృక్షము నరకబడి అగ్నిలో పారవేయ బడును (మత్తయి 3:10). ఇది దేవుని తీర్పును గుర్తుకు చేయుచున్నది. ఇది కేవలం ఫలించని కొమ్మను నరికివేయడం కాదు, పూర్తిగా చెట్టునే నరికివేయడం. ఇది పశ్చాత్తాపం చెందని వారికి, క్రీస్తులా మార్పు, రూపాంతరం చెందని వారికి తీర్పును, వినాశనాన్ని సూచిస్తుంది.

## 3. పరిశుద్ధాత్మచే నడిపింపబడుట - క్రైస్తవ జీవితము

పరిశుద్ధాత్మ మన కార్యాలకు అత్యున్నత మార్గదర్శి. క్రైస్తవ జీవితము పరిశుద్ధాత్మతో నింపబడిన యేసు మార్గములో నడచుట. క్రీస్తులో వ్రేళ్ళూనిన జీవితము, ఆత్మను అనుసరించి జీవించుట లేదా ఆత్మను అనుసరించి క్రమముగా నడచుట (గలతీ 5:25) ఆత్మ-కేంద్రీకృతమైన, ఆత్మ-నియంత్రిత

జీవితము. క్రైస్తవ జీవితము ఆత్మానుసారము జీవించుట (రోమీ 8:4). క్రీస్తు వైపుకు నడచు జీవితము. ఆత్మానుసారము జీవించుట యనగా పరిశుద్ధాత్మను నిరంతరం గౌరవించి, అనుసరించడం.

దైవప్రజలు పరిశుద్ధాత్మచేత నడిపింపబడుదురు. ఎందుకన, వారు శరీరానుసారముగా కాక, ఆత్మానుసారముగా జీవింతురు (గలతీ 5:16–17). దేవాలయమైన వారి హృదయాలలో పరిశుద్ధాత్మ వసించును (లోకానికి వెలుగు శ్రీసభ, నం.9). క్రీస్తు యేసునకు చెందినవారు వ్యామోహములతోను, కాంక్షలతో కూడిన తమ శరీరమును సిలువ వేసిరి (గలతీ 5:24). శరీరమును సిలువ వేసినచో, క్రీస్తు పునరుత్థానమును అనుభవించెదము (రోమీ 5:3–5).

విశ్వాసి జీవితములో పరిశుద్ధాత్మ దేవుని ఉనికి, దేవుని శక్తి, క్రైస్తవ నైతిక, ఆధ్యాత్మిక జీవితాల నడిపింపు. పరిశుద్దాత్మ సాన్నిధ్యం, యేసుక్రీస్తుకు నిజమైన శిష్యులుగా జీవింప సాధ్యం చేయును. క్రైస్తవ గుర్తింపు జ్ఞానస్నానం, పవిత్రాత్మ ధృవీకరణయందు ఆధారపడియున్నదని లూకా పెంతెకోస్తు సంఘటనను వివరిస్తూ చెప్పియున్నారు (అ.కా. 2:1–13). మన విశ్వాసానికి, రక్షణకు పరిశుద్ధాత్మ తప్పనిసరి. వేదాంత సుగుణాలైన విశ్వాసం, ఆశాభావం, ప్రేమ మనకు ఒసగుతుంది. వానినుండి సకల క్రైస్తవ సుగుణాలు, చర్యలు ఒసగబడతాయి (సత్యోపదేశం 1812–1813). పరిశుద్ధాత్మ మనలో యేసు సుగుణాలను పెంపొందిస్తుంది.

## 3.1. పరిశుద్ధాత్మచే నడిపింపబడుట అనగా ఏమి

పరిశుద్ధాత్మ వివిధ రకాలుగా పనిచేయును. పరిశుద్ధాత్మ మనలను నడిపించును, మార్గనిర్దేశం చేయును. పరిశుద్ధాత్మ అంతర్గత ప్రేరణద్వారా, బహిర్గత దిశద్వారా మనలను నడిపించును. పరిశుద్దాత్మచేత నడిపింపబడటం అనగా పరిపాలింపబడుట. పరిశుద్ధాత్మ శక్తి ప్రాపంచిక విషయాలకు విరుద్ధముగా మన హృదయాలను నడిపించ గలదు. పరిశుద్ధాత్మ మనలను పరిశుద్ధులను చేయును. దేవుని యొద్దకు నడిపించును. ఆత్మానుసారముగా జీవించిన యెడల, శరీరానుసారమైన వాటిని నశింప జేసెదము. అప్పుడు, మనం జీవింతము. దేవుని ఆత్మవలన నడుపబడువారు దేవుని పుత్రులు (రోమీ

8:13-14). అనగా, మనం దేవుని రాజ్యమునకు వారసులగుదము. దేవుని కుటుంబ సభ్యులముగా జీవించెదము. మనం దైవస్వభావములో పాలుపంచుకొనునట్లు పరిశుద్ధాత్మ చేయును (2 పేతురు 1:4; 1 యోహాను 3:1). దేవుని బిడ్డలుగా జీవించడమనగా పరిశుద్ధాత్మచేత నడిపింపబడటం (గలతీ 5:18). వాక్కుద్వారా మనలను తండ్రియొద్దకు నడిపించును (రోమీ 8:15; 1 కొరింతీ 12:3). పరిశుద్ధాత్మ మనలను వాక్కు (యేసుక్రీస్తు) యొద్దకు నడిపించును. తద్వారా, ఆవాక్కుద్వారా తండ్రియొద్దకు వెళ్ళెదము. తండ్రిలో మన జీవితం పరిపూర్ణమగును. పరిశుద్ధాత్మ, తండ్రి-కుమారులతో మన సహవాసమును, సంబంధమును, ఐఖ్యతను వెల్లడి చేయును.

పరిశుద్దాత్మచే నడిపింపబడటం అనగా శరీరానుసారముగా జీవించడం కాదు. ఆత్మానుసారముగా జీవించడం. మన మనసులను ఆత్మసంబంధమైన విషయాలపై ఉంచడం (రోమీ 8:4-5). పరిశుద్ధాత్మ మన మనస్సాక్షితో ప్రభావితముగా మాట్లాడుతుంది. మనలో అవగాహనను ప్రకాశింప జేస్తుంది. మన కోరికలను నియంత్రిస్తుంది. తనకు సమర్పించుకొను వారికి ఎలా జీవించాలో ఆదేశిస్తుంది. కాబట్టి, దేవుని ఆత్మచేత నడిపింపబడటం అనగా ఆయన మార్గదర్శకములో, పాలనలో ఉండటం. దైవకార్యానికి లొంగిపోవడం. పరిశుద్ధాత్మ పాపమునుండి మన ఆత్మశరీరములను పావనపరచును. పరిశుద్ధాత్మ మూడు విభిన్న కార్యాలను నడిపించును. ఒకటి, జీవమును, అనుగ్రహమును, నూతన స్వభావమును మనతో పంచుకొనును (యెహెజ్కే 36:26). రెండు, మనయందు కార్యసిద్ధిని కలిగించును (ఫిలిప్పీ 2:13). అప్పుడు జీవితం వెలుగుగా మారును. మూడు, మనలో దేవుని కార్యమును నిర్దేశించి, పాటించునట్లు చేయును. లోక సంబంధమైనవారు లోకసంబంధమైన ఆత్మతో నడిపింప బడుదురు. మీరు లోకపోకడను అనుసరించితిరి. వాయు మండల సంబంధమైన అధిపతికి మీరు విధేయులైతిరి (ఎఫెసీ 2:2).

## 3.2. సినడాలిటి - పరిశుద్ధాత్మ నడిపింపు

శ్రీసభలో కలిసి పయనించుటకు ప్రకాశింపజేసే, జీవింపజేసే ఆత్మయే, యేసు ప్రేషిత కార్యములో పనిచేయు ఆత్మ. ప్రభువు వాగ్దానం చేసిన

పరిశుద్ధాత్మ, యేసు సువార్త ప్రేషిత కార్యాన్ని నిర్ధారించుటకు తననుతాను పరిమితము చేసుకొనదు. కాని, ఎప్పటికప్పుడు, కొత్త లోతులను వికసింపజేసి, శ్రీసభ ప్రయాణాన్ని కొనసాగించడానికి అవసరమైన నిర్ణయాలను ప్రేరేపిస్తుంది (యోహాను 16:26-27; 16:12-15; Preparatory Document, no. 16). పరిశుద్ధాత్మ పరిచర్యద్వారా, దేవుడు తన ప్రజలకు చెప్పునది ఏమంటే, ఆలకించడం ద్వారా శ్రీసభ పునరుద్దరింప బడుచున్నది (Vademecum, పేజి 8). మనం ఒకరినొకరము ఆలకించడానికి, తద్వారా మానవ ప్రయత్నాలను మార్గనిర్దేశం చేయడానికి, శ్రీసభలో జీవాన్ని ఊదడానికి, ఈ లోకములో మన ప్రేషితత్వములో లోతైన సహవాసములో నడిపించు పరిశుద్ధాత్మ యొక్క ప్రేరణలను ఆలకించడానికి పిలువబడి యున్నాము (Vademecum, పేజీలు 9-10).

దేవునిచేత నడిపింప బడటానికి బదులుగా, మనకు మనముగా నడవాలనుకొనే శోధనను మనం తప్పక జయించాలి. సినడాలిటి ఒక కార్పొరేట్ వ్యూహాత్మక ప్రక్రియకాదు. ఇది పరిశుద్ధాత్మచే నడిపింపబడు ఆధ్యాత్మిక చర్య. దేవుడు మనకోసం నిర్దేశించిన మార్గములలో పయనించే యాత్రికులమని, సేవకులమని మరచిపోవడానికి మనం శోధింపబడవచ్చు. మన కృషి యంతయు మనలను మార్గమున నడిపించు దేవుని సేవలో ఉంచుదాం. దైవీక కుమ్మరి చేతిలో మనం మట్టిమి (యెషయ 64:8 Vademecum, పేజి 21). కపట ప్రవక్తలు చాలమంది లోకమంతట వ్యాపించి ఉన్నారు. కనుక ప్రతి ఆత్మను నమ్మక ఆ ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షింపుడు (1 యోహాను 4:1).

సమస్యలపై మన దృష్టిని సారించే బదులుగా, పరిశుద్ధాత్మ ఎక్కడ జీవాన్ని నింపుతుందో అభినందించి, దేవుడు మరింతగా పూర్తి చేయుటకు తోడ్పడుదాం. కనుక, సినడాలిటి శ్రీసభ నిర్మాణాలపై దృష్టి పెట్టక, పరిశుద్ధాత్మ ప్రేరణతో ముందుకు కొనసాగే మార్గాన్ని గుర్తించడానికి ప్రయాణించే అనుభవముపై దృష్టి పెట్టాలి (Vademecum, పేజి 21). ఒకరినొకరు ఆలకించడం, పరిశుద్ధాత్మచే మార్గనిర్దేశం చేయబడి కలిసి ముందుకు పయనించడం వంటి నిజమైన సినడల్ అనుభవాన్ని సాధ్యమైనంత ఎక్కువ మందికి కలిగించడమే ఈ సినడల్ ఉద్దేశము.

## 3.3. పరిశుద్ధాత్మ స్వరాన్ని గుర్తించడం

పరిశుద్ధాత్మపట్ల విధేయత కలిగియుండుట యనగా, ఆయన స్వరమును గుర్తించగల వివేచనమును కలిగియుండటము. స్వరమును ఆలకించు వివేచనము కష్టమే కాని ఇది తప్పని సరి. అందరూ దేవుని చిత్తాన్ని తెలుసుకొని, ఉత్తమమైన వాటిపట్ల వివేచన సామర్ధ్యాన్ని కలిగియుండాలి (రోమీ 2:18). పరిశుద్ధాత్మ యొక్క స్వరాన్ని ఆలకించడానికి, ప్రశాంతమైన ఆత్మపరిశీలన వైఖరి మాత్రమే సరైన మార్గము. క్రైస్తవులు పరిశుద్ధాత్మ స్వరాన్ని ఆలకించి, హృదయములో దానికి మనలను మనం సమర్పించుకోవాలి. పరిశుద్ధాత్మ స్వరాన్ని ఆలకించుటకు మనకు రెండు బాహ్య ప్రమాణాలు కలవు: పరిశుద్ధ గ్రంథము మరియు శ్రీసభ అధికారిక బోధనలు. పరిశుద్ధ గ్రంథానికి విరుద్ధముగా ప్రవర్తించమని ఎప్పటికీ పరిశుద్ధాత్మ మనలను ప్రేరేపించదు. పరిశుద్ధాత్మ క్రీస్తుకు అనుగుణముగా వ్యవహరించును. క్రీస్తును సూచించును. క్రీస్తులోనికి లోతుగా మనలను ఆకర్షించును (1 కొరింతీ 12:3; 1 యోహాను 4:2-3). శ్రీసభ అధికారిక బోధనలద్వారా, సత్యాత్మ, అసత్యాత్మల తారతమ్యమును గుర్తించగలము (1 యోహాను 4:6). పరిశుద్ధాత్మ స్వరాన్ని ఆలకించుటకు అంతర్గత ప్రమాణాలు శాంతి, ఆనందము, నమ్మకం, పరిశుద్ధాత్మ శాంతిని, ఆనందాన్ని ప్రసరింప జేస్తుంది (గలతీ 5:22బీ రోమీ 14:17బీ 8:6). పరిశుద్ధాత్మ నడిపింపు వలన, అంతిమ లక్ష్యాన్ని అనుభవించ గలము: నీ యజమానుని ఆనందములో పాలుపంచు కొనుము (మత్తయి 25:21). ఆనందము, శాంతిని పొందుము (యోహాను 14:27). ఆనందానికి, శాంతికి మూలం పరిశుద్ధాత్మ (యోహాను 20:22).

కాల సంకేతాలను చదవడములో మనకు సహాయకారిగా నిలచే పవిత్రాత్మ ప్రేరణలకు శ్రద్ధవహించాలని సువార్తానందం నం. 14 మనకు తెలియ జేస్తుంది. ఈ సమయములో, దేవుని మాటలను ఆలకించడానికి శ్రీసభ సినడల్ శ్రీసభయై యుండాలని జగద్గురువులు ఫ్రాన్సిస్ సూచించారు. ఒకరినొకరు ఆలకించినపుడే, దేవుడు శ్రీసభకు చెప్పునది (దర్శన17 2:7, 11, 17, 29; 3:6, 13, 22) తెలుసుకొనడానికి, సత్యస్వరూపియగు పరిశుద్ధాత్మ స్వరాన్ని శ్రీసభ వినగలదు (యోహాను 14:17).

## 3.4. పరిశుద్ధాత్మతో ఐఖ్యత, సహవాసము

పరిశుద్ధాత్మతో సహవాసమనగా ప్రేమానుబంధం. శిష్యులందరు ఒకరుగ ఐక్యమై ఉండునట్లు యేసు ప్రార్థించారు (యోహాను 17:21). శిష్యుల మధ్యన ఐక్యత కొరకు యేసు తండ్రిదేవునికి చేసిన తీక్షణమైన ప్రార్థన. దేవునితోను, తోటివారితోను సహవాసములో జీవించునట్లు పరిశుద్ధాత్మ మనలను నడిపించును. విభజన అను విత్తనాలు ఫలించలేవు. ఒకరి ఆలోచనలను అందరిపై రుద్దడం లేదా ఒత్తిడి చేయడం, భిన్నముగా ఆలోచించే వారిని కించపరచడం వ్యర్థము (Vademecum, పేజి 22). సినడల్ శ్రీసభ నిర్మాణ క్రమంలో పరిశుద్ధ గ్రంథమునుండి రెండు అంశాలు ప్రేరణ కలిగించాయి: ఒకటి, నిరంతర సువార్తా ప్రేషితత్వ ప్రయాణములో నిమగ్నమై ప్రాతినిధ్యం వహించే సామూహిక క్రైస్తవ సంఘము. రెండు, పేతురు, ఆదిమ క్రైస్తవ సంఘము విశ్వాసాన్ని పంచుకున్న పరిశుద్ధత్మానుభవము. కలిసి ప్రయాణం చేస్తూ, ప్రభువును అనుసరిస్తూ, పరిశుద్దాత్మకు విధేయతను చూపే ఈ సినడల్ అనుభవం, పై రెండింటిపై ధ్యానంనుండి ప్రేరణ పొందగలదు (Preparatory Document, no. 16). సినడల్ శైలిలో సంఘముతో కలిసి, పరిశుద్ధాత్మ స్వరాన్ని వివేచన వరముద్వారా మనం నిర్ణయాలు తీసుకుంటాము.

## 3.5. పరిశుద్ధాత్మ నడిపింపు - ఆత్మ ఫలాలు

పరిశుద్ధాత్మచే నడిపింపబడే క్రైస్తవ జీవితము ఆత్మ ఫలాలను ఇస్తుంది (గలతీ 5:18, 22-23). క్రైస్తవునిలో జీవించే క్రీస్తు జీవితమే పరిశుద్ధాత్మ ఫలము. మనము ఫలాలను కలిగి యున్నట్లయితే, క్రీస్తుయొక్క ప్రతిరూపాన్ని ప్రతిబింబిస్తున్నామని అర్థము. పరిశుద్ధాత్మ శక్తిద్వారా మాత్రమే మనం ఫలించగలము. వారి క్రియలనుబట్టి మీరు వారిని తెలిసికొందురు (మత్తయి 7:16). మన క్రియలద్వారా, నిర్ణయాలద్వారా తండ్రి దేవున్ని మహిమ పరచుటకు పరిశుద్ధాత్మ మనలను ప్రేరేపించును, అనగా పరిశుద్ధాత్మ ఫలాలను ఫలించడం (గలతీ 5:22-23). భూలోక ప్రయాణములో పరిశుద్దాత్మచే నడిపింపబడిన యేసుక్రీస్తువలె మనలను మార్చుకోవడం (లూకా 4:1). కాబట్టి మనలో యేసుక్రీస్తును పునరావృతం చేయడమే ఆదర్శం. మన ఆత్మలు

యేసుక్రీస్తువలె రూపాంతరం చెందేవరకు పరిశుద్ధాత్మ మన ఆత్మలను ప్రకాశంపజేస్తుంది, శక్తివంతం జేస్తుంది. ఇదియే పరిశుద్ధాత్మ పవిత్రీకరణ.

ఆత్మ జీవ ప్రదాత, నూతన జీవమునొసగును (1 కొరింతీ 3:6). శ్రీసభ పరిశుద్ధాత్మచే నడిపింపబడటం అనగా భూలోకసంబంధమైన వాటిని, చెడును, మానవ బలహీనతలను విచ్ఛిన్నం చేసి, నూతన జీవితాన్నినింపి, దేవునిలో భాగస్తులగునట్లు చేయును.

పరిశుద్ధాత్మ మన విశ్వాసాన్ని వికసింపజేస్తుంది (1 కొరింతీ 2:4; 1 తెస్స 1:5). విశ్వాసం క్రైస్తవ జీవితానికి ఆధారం. విశ్వాసము శిఖరాగ్రానికి ఖచ్చితమైన మార్గము (పునీత సిలువ యోహాను). విశ్వాసము దేవునితో ప్రాథమిక సంభాషణ. పరిశుద్ధాత్మ, ఓదార్చువాడు మనకు నిరీక్షణ ఒసగును. నిరీక్షణ అను సుగుణము దేవునితో సన్నిహిత సహవాసాన్ని సాధిస్తుంది.

దేవుడు మనకొసగిన పవిత్రాత్మద్వారా తన ప్రేమతో మన హృదయములను నింపెను (రోమీ 5:5). పరిశుద్ధాత్మ దేవుని అనంతమైన, వ్యక్తిగత ప్రేమ, అత్యంత పరిపూర్ణమైన ప్రేమ అనేది దాతృత్వము (ప్రేమ సేవబీ 1 కొరింతీ 13:4-7). పవిత్రత సాధించడానికి సరైన మార్గము దాతృత్వము. ఇది మనము క్రీస్తులా రూపాంతరం చెందుటకు, దేవుని మహిమతో నింపబడుటకు, క్రైస్తవ పరిపూర్ణతకు మార్గము.

పరిశుద్ధాత్మ మనలను దేవునిపట్ల విధేయత చూపునట్లు చేయును. మన ప్రవర్తనను మార్చును. ప్రేమతో దేవునికి మనం సమర్పించుకొనునట్లు చేయును. పరిశుద్ధాత్మ మన ఆత్మలను పవిత్రం చేయును. పరిశుద్ధాత్మ మనకు స్వేచ్ఛను ప్రసాదించును.

సినడాలిటిపై సినడ్ ఫలితం, క్రీస్తుని శ్రీసభలో నెలకొన్న సన్నిహిత సహవాసము, ఐఖ్యత (Episcopalis Communio, నం.10). ప్రభువుతో ఐక్యము చెందువాడు ఆధ్యాత్మికముగా ఆయనతో ఒకటి యగును (1 కొరింతీ 6:17). పరిశుద్ధాత్మచే నడిపింప బడటం, యేసుక్రీస్తు ద్వారా దేవునితో కొనసాగుతున్న సహవాసము, ఐఖ్యత. ఇది దేవునితో నూతన సంబంధాన్ని (అబ్బా) ఏర్పరస్తుంది. దేవుని ఆత్మవలన నడుపబడువారు దేవుని పుత్రులు

(రోమీ 8:14). ఈ విధముగా దైవస్వభావములో భాగస్తులగునట్లు చేయును (2 పేతురు 1:4). దేవుని బిడ్డలుగా జీవించడమనగా పరిశుద్దాత్మచేత నడిపింప బడటం (గలతీ 5:18). తద్వారా, మనం దేవుని కుటుంబానికి చెందినవారము.

## ముగింపు

పరిశుద్ధాత్మ శాశ్వతముగా మనలో నివసించుటకు యేసుక్రీస్తు ఇచ్చిన వాగ్ధానము (యోహాను 14:16-17), పరిశుద్ధాత్మ దేవుని అనంతమైన ప్రేమ. ఆ ప్రేమ మనలో కలకాలము వసిస్తుంది. ఎందుకన, మనం దేవుని ఆలయము, దేవుని ఆత్మకు నివాసము (1 కొరింతీ 3:16). దేవుడు తన ప్రేమచేత మనలో నివసిస్తున్నాడు. దేవుని ప్రేమ మనలో వసింపని యెడల మనం క్రీస్తువలె రూపాంతరం చెందలేము. క్రీస్తు ఆత్మ తన యందు లేనివాడు ఆయనకు చెందడు (రోమీ 8:9).

యేసు దేవుని వాక్కు. ప్రేమను (పవిత్రాత్మ) మనలో ఊపిరి పోయువాడు. ప్రేమనుండి ప్రేమగల జ్ఞానము ఉద్భవిస్తుంది. అది వాక్కుకు పోలియుండు నట్లుగా, క్రీస్తువలె మారుటను పరిపూర్తి చేస్తుంది (పునీత థామస్ అక్వినాస్). పరిశుద్దాత్మతో మన సహకారమే మన సమర్పణ పవిత్ర జీవితము. జ్ఞానస్నానమున మనము సజీవ దేవుడగు పవిత్రాత్మ ఆలయాలుగా నూత్నీకరింప బడినాము. మనం దేవునికి సమర్పణ గావింప బడినాము. కనుక, చీకటిని, సైతానును, విగ్రహారాధనను పారద్రోలాలి (2 కొరింతీ 6:14-16). అశు ద్ధమైన, భూసంబంధమైన వానినుండి వేరుగా ఉండాలి. తద్వారా, మనలో దేవుని ఆత్మ ప్రవేశించును. ఈ పరిశుద్ధాత్మ ఫలాలన్నీ మనలను క్రీస్తువలె రూపాంతరం చెందామని సూచిస్తున్నాయి. ఇదియే శ్రీసభ యొక్క పునరుద్ధరణ.

❋ ❋ ❋ ❋

# కలిసిపయనించుట (Synodality): శ్రీసభ చట్టము (శ్రీసభ చట్టమునకు కలిగే పరిణామాలు)

- ఫాదర్ తోమస్ కుర్మా, LL.B., J.C.D.

## ఉపోద్ఘాతం



సినడ్ అనేది, "దైవ ప్రజలు కలసి పయనించే ఒక త్రోవ." సాధారణంగా సినడ్ అనగా తిరుసభకు ఆత్మావలోకనము చేసుకొనే ఒక ప్రక్రియ. పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారు రోము నగర పీఠాధిపతిగా ఎన్నికైనప్పటినుండి, ఈ ఆలోచన కలిగియున్నారు. పునీత పేతురుగారి మహాదేవాలయమునందు వారిని రోమునగర విశ్వాసులకు, ప్రపంచానికి పరిచయము చేసిన సమయమున వారు మొట్టమొదట ఉచ్ఛరించిన మాటలు మనము గమనించినట్లైతే, ఆయన ఈ విధంగా పలికారు. "ఈ పయనాన్ని మనము కలసి ప్రారంభించుదాం, పీఠాధిపతి– ప్రజలు, పీఠాధిపతి– ప్రజలు..."

శ్రీసభలో చోటుచేసుకున్న ప్రస్తుత పరిస్థితిని అర్థముచేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా, ముఖ్యముగా ఫ్రాన్సిస్ పాపుగారిచ్చిన పిలుపు, కలసిపయనించుదాం అనే అంశంపైననే "సినడ్"కు పిలుపు నివ్వడం గమనార్హం. కలసిపయనించుదాం అనే భావంయొక్క అంతరార్థంతెలుసుకోవడానికి, శ్రీసభ పాండిత్య భాండాగారము నుండి అనేక అధికారిక పత్రాలను పరిశీలించడం జరిగింది. ఈ కలసిపయనించుట అనేది శ్రీసభకు క్రొత్తేమీ కాదు. కాని ఈ ప్రస్తుత నేపథ్యంలో కలసిపయనించుట అంటే ఏమిటో అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యం. ఈ 2021–2024 పీఠాధిపతుల సమాఖ్య ఎందుకు ప్రత్యేకమైనదంటే, ఈ సమాఖ్య "కలసిపయనించుట" అనే అంశం పైనే

కేంద్రీకృతమైనందువలన ప్రత్యేకమైనది. శ్రీసభ జీవనము, ప్రేషితకార్యముపై శ్రీసభ తనకు తాను నిర్వహించుకొనే ఆత్మపరిశీలన వంటిది. శ్రీసభలో అంతర్భాగముగా ఉన్నటువంటి నిధులను వెలికి తీయాలంటే, ఈ ప్రక్రియను మనము లోతుగా అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యం. ఈ 2021–2024, సినడ్ సందర్భముగా అందరిని ఒక చోట చేర్చి ఏవో కొన్ని కార్యక్రమాలను నిర్వహించడం కాదు కాని, ఇప్పటి నుండి తరతరాలకు పవిత్రాత్మ ప్రేరణతో, శ్రీసభను కలసి పయనించే దైవ ప్రజలుగా తీర్చిదిద్దడానికి నాంది పలకాలి. ఈ నేపథ్యంలో కలసిపయనించుట అనగా శ్రీసభ జీవనమును ప్రేషిత కార్యమును తీర్చిదిద్దే ఒక ప్రత్యేకమైన విధానము, శ్రీసభ ఉనికి, పవిత్రాత్మ ప్రభావము వలన క్రీస్తు ప్రభు ఆదేశించిన ఒక సమూహముగా ఏర్పడి సువార్తను ప్రకటిస్తూ కలసిపయనించే దేవుని ప్రజలు. ఈ కలసిపయనించుట అనేది శ్రీసభ సామాన్య జీవనశైలిలో, క్రియలలో వ్యక్తపరపబడాలి.

ఈ వ్యాసము శ్రీసభలో దైవ ప్రజల భాగస్వామ్యాన్ని ముఖ్యముగా సామాన్య విశ్వాసుల భాగస్వామ్యాన్ని శ్రీసభ చట్ట నేపథ్యములో అనేక అంశాలపై దృష్టిని సారించి అందించుటకు ప్రయత్నిస్తుంది. ఎందుకనగా, భాగస్వామ్యము ఈ 2024 పీఠాధిపతుల సమాఖ్యలో ఒక ముఖ్యమైన అంశము. కార్డినల్ విలియమ్ నాపియర్ చాలా చక్కగా విశదీకరించిన విధముగా, కలసిపయనించుట అనేది సార్వత్రిక శ్రీసభ జీవనము, సేవ ప్రాంతీయ శ్రీసభలో ప్రస్ఫుటముగా కార్యరూపము దాల్చుట. పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారు, శ్రీసభ అన్ని విషయాలలో ఆలకించడం అనే ప్రక్రియ పైన ప్రత్యేక శ్రద్ధను చూపాలని ముఖ్యముగా సామాన్య విశ్వాసుల పట్ల వారు వ్యక్తపరచే వాటిని శ్రద్ధగా ఆలకించాలని ఉద్బోధించారు. ఈ కలసిపయనించుటను అవగాహన చేసుకునే పయనములో ఉత్పన్నమయ్యే ప్రశ్నలను పరిగణించే ఆవశ్యకత ఏర్పడుతుంది. శ్రీసభ చట్టములో ఉన్న వివిధ అంశాలను ముఖ్యముగా పాలన అధికారములో సామాన్య విశ్వాసుల భాగస్వామ్య విషయములో దైవశాస్త్ర దర్పణముతో పరిగణించాలి. అన్నింటికంటే ముందుగా ఈ అంశాలను పరిశీలించే సందర్భములో చారిత్రకముగా, ఆచారముగా శ్రీసభలో కొన్ని బాధ్యతల నిర్వహణ, పనులు ఈ విధంగా

జరిగాయి. కాబట్టి అవి ఈ విధంగానే జరగాలి అనే అలోచన నుండి, విశాల హృదయము, విశాల దృష్టి కలిగి ఉండాలి. భాగస్వామ్యము అనగా పరిపాలన బాధ్యతలను నిర్వహించడం, కేవలము ఒక పదవిని కలిగియుండుట కాదని, ప్రతి ఒక్క విశ్వాసి చేయగలిగిన దానిని సహృదయముతో అందించాలి. ఎందుకంటే మనమందరము ప్రభువునందు ఒకే జ్ఞానస్నానము, ఒకే ధ్యేయం కలిగి త్రివిధ పరిచర్యలో భాగస్వాములము, రెండవ వాటికను మహాసభ ఉద్భోదించిన విధముగా, వివిధ స్థాయిలలో సంప్రదింపులు చేయుట ద్వారా కలసి జీవించుట అనే సుగుణాన్ని పెంపొందించగలము.

కలసిపయనించుట అనగా నివేదికలు అందించు నిమిత్తము అన్ని స్థాయిలలో కొన్ని సమావేశాలు నిర్వహించడం కాదు లేదా 2023 పీఠాధిపతుల సమాఖ్యకు, శ్రీసభనుద్దేశించి పరిశుద్ధ పాపుగారు ఏర్పాటు చేసిన ప్రణాళికను నామమాత్రముగా నిర్వహించుట కాదు. కలసిపయనించుట అంటే వీటన్నింటికంటే మించినది. 1983 శ్రీసభ చట్టము రెండవ వాటికను మహాసభకు అనుగుణంగా రూపుదిద్దబడినది కనుక, చాలా వరకు శ్రీసభ కలసి పయనించుటకు కావలసినవన్నీ శ్రీసభ చట్టములో పొందు పరచబడ్డాయి, ముఖ్యముగా శ్రీసభ జీవనము, ప్రేషిత కార్యములో దైవ ప్రజల భాగస్వామ్యము. ఆ దిశలో పయనించు సమయమిది. ప్రతి ప్రాంతీయ శ్రీసభలను సంప్రదించుట అనే అంశముపై ప్రత్యేక శ్రద్ధ వహించుట ఎంతో అవసరము. ఈ ప్రారంభ దశలో, పీఠాధిపతుల సమాఖ్య కార్యదర్శి ఇచ్చిన సూచనలను అనుసరిస్తూ, పీఠాధిపతులు వారికి ఇవ్వబడిన ప్రశ్నలను, ఈ సందర్భముగా ప్రాంతీయ శ్రీసభలలో ఏర్పాటు చేయబడిన గురువుల, ఉపగురువుల, సామాన్య విశ్వాసుల సమావేశాలలో, వ్యక్తిగతముగా, సమిష్టిగా, దైవాంకిత జీవితాలలో ఉన్న స్త్రీ, పురుషుల నుండి వచ్చే విలువైన సూచనలను పక్కన పెట్టకుండా, అదేవిధంగా, ప్రాంతీయ శ్రీసభలో భాగస్వామ్యముగల గురువుల మండలి (Presbyteral Council), కాపరి పరిచర్య బాధ్యత మండలి (Pastoral Council) ఈ స్థానిక విభాగాలన్నీ శ్రీసభ కలసి పయనించే శ్రీసభ ఏర్పాటుకు చాలా కీలకమైనవి.

శ్రీసభ పాలన బాధ్యతలో సామాన్య విశ్వాసుల భాగస్వామ్యమును పరిగణిస్తూ, శ్రీసభ చట్టము సరిపడిన విధంగా, రెండవ వాటికను మహాసభ బోధన మేరకు, ముఖ్యముగా కలసిపనిచేయుట, అనే పద్ధతులను వివిధ స్థాయిలలో కలిగియున్నది. రెండవ వాటికను మహాసభ ఆశయాలు ఎంత ఉన్నతమైనవంటే, ఏ శ్రీసభ పత్రముగాని, 1983 శ్రీసభ చట్టము సైతము ఆ ఆశయాలను, ఉన్నతిని పుణికిపుచ్చుకోలేదు. H. Witte రెండవ వాటికను మహాసభ తరువాత, సామాన్య విశ్వాసులనుద్దేశించి ఈ విధంగా అంటారు, 19, 20వ శతాబ్దాలలో సామాన్య విశ్వాసుల స్థితి, మూగబోయినవారై గురుత్వ అధికారానికి లోబడి ఉండే స్థితి నుండి, రెండవ వాటికను మహాసభ తరువాత, క్రమేపి శ్రీసభ ప్రేషిత కార్యములో భాగస్వామ్యము కలిగి ఒక గౌరవ ప్రదమైన స్థితి కలిగినవారై ఉన్నారు. ఈ నేపదథ్యములో సామాన్య విశ్వాసులు శ్రీసభ పాలనా బాధ్యతలో ఎంత వరకు భాగస్వామ్యము కలిగియున్నారో మనము స్పష్టముగా తెలుసుకోవలసిన ఆవశ్యకతయున్నది. శ్రీసభ చట్టమును పొందుపరచు తరుణములో వాడిన పదజాలమును పరిగణలోనికి తీసుకొని, వారు పొందిన జ్ఞానస్నానమును బట్టి వారికి ఇవ్వబడినటువంటి శ్రీసభ పాలనా బాధ్యతలో ఏవిధముగా పాలుపంచుకోగలరో తెలుసుకోవచ్చు. పాలనా బాధ్యతలో భాగస్వామ్యము కలిగియుండడమా? లేక పాలనా బాధ్యతకు సహకరించడమా? ఎందుకంటే శ్రీసభ చట్టము "సహకరించుట" అనే పదాన్ని వాడింది. (cooperari possunt) "వారు సహకరించవచ్చు" అనే అర్థముతో వాడబడింది. భాగస్వామ్యము అనే వాడుకను పొందుపరచలేదు. ఈ వాడుక శ్రీసభలో సామాన్య విశ్వాసుల పాలనా బాధ్యత భాగస్వామ్యమును ఉద్దేశించి, ఈ పీఠాధిపతుల సమాఖ్య సందర్భముగా అనేక ప్రశ్నలకు దారి తీస్తుంది.

## శ్రీసభ పాలనా బాధ్యత - సామాన్య విశ్వాసుల భాగస్వామ్యము

సామాన్య విశ్వాసుల, శ్రీసభ పాలనా బాధ్యత విషయమై అనేక పర్యాయములు చర్చనీయాంశముగా మారుతుంది. 1917 సంవత్సరపు శ్రీసభ చట్ట పునరుద్ధీకరణ నుండి, సామాన్య విశ్వాసుల శ్రీసభ పాలనా బాధ్యత విశ్లేషణ విషయమై చాలా సమస్యలు తలెత్తాయి. ఈ సందర్భముగా

ముఖ్యపాత్రను వహించినది మ్యూనిక్ మరియు రోమను పాఠశాల విభాగాలు. ఈ రెండు వేర్వేరు ఆలోచనా విధానాలు వ్యక్తపరిచాయి. 1917 శ్రీసభ చట్టము 118 ప్రకారము గురుత్వములో ఉన్నవారు మాత్రమే పాలనాధికారమును పొందవచ్చు. 1917 శ్రీసభ చట్టము క్షౌరము (Tonsure) పొందిన వారందరు గురుత్వములో భాగస్తులని పరిగణిస్తుంది కాని 1983 శ్రీసభ చట్టము ఆవిధముగా పరిగణించదు. 1983 శ్రీసభ చట్టము (266 §1) ఉపగురుపట్టమును పొందినప్పటి నుండి, గురుత్వములో ఉన్నవారిగా పరిగణిస్తుంది.

రోమను విభాగము, రెండవ వాటికను మహాసభ సామాన్య విశ్వాసుల పాలనా బాధ్యత గురించి చర్చించలేదు కాని చారిత్రకముగా సామాన్య విశ్వాసులు పాలనా బాధ్యతను నిర్వహించిన సందర్భాలను ప్రస్తావించుట ద్వారా చారిత్రకముగా కొనసాగించబడిన దానికి వ్యతిరేకముగా ఉండుటకు అయిష్టతను వ్యక్తపరిచిందని తెలియజేసింది. మ్యూనిక్ విభాగము, రెండవ వాటికను మహాసభ గురుత్వము యొక్క ఏకత్వమును, అవిభక్తమైన గురుత్వ అధికారము గురించి ప్రస్తావించినదని తెలియజేస్తూ, ఎవరైతే గురుత్వ అంతస్తులో లేరో వారు శ్రీసభ పాలనా బాధ్యతలో భాగస్తులు కాలేరని వాదించింది. పాలనా బాధ్యతకు మూలము గురుత్వాభిషేకమని వక్కాణించింది. ఈ విభిన్న అభిప్రాయాల నేపథ్యంలో 1983 శ్రీసభ చట్టము లిఖించే స్థాయిలోనే 'భాగస్వామ్యము'నకు బదులుగా 'సహకారము' అనే పదమును వాడడం జరిగింది.

పాలనాధికారము, పాలనా పరిధి మధ్య వ్యత్యాసాన్ని మనము దైవశాస్త్ర, శ్రీసభ చట్ట నేపథ్యములో అవగాహనచేసుకోడానికి ప్రయత్నించాలి. శ్రీసభ చట్టము ఒక పరిచర్యగా దైవశాస్త్రమలో మిళితమైయుండి, దేవుని ఆత్మ ప్రేరణతో, దైవ ప్రజల నిర్దిష్ట పరిస్థితులలో, ప్రాంతాలలో వారి ఆధ్యాత్మిక అవసరాలకు తగిన విధముగా సహాయపడుతుంది. శ్రీసభలో పాలనాధికారము దైవనిర్ణయమును అనుసరించి, గురుత్వమునొందిన వారికి మాత్రమే ఒసగబడ్డాయి. కాబట్టి పాలనాధికారము ఎవరు కలిగి ఉన్నారు, ఎంతవరకు? శ్రీసభ చట్టము ప్రకారము పరిశీలించవలసిన విషయము.

“దైవనిర్ణయముననుసరించి, శ్రీసభలో చట్టపరంగా, ఎవరైతే గురుత్వమును కలిగియున్నారో వారు పాలనాధికారమునకు అర్హులు. దీనినే పాలనా పరిధి అని కూడా అంటారు.” “క్రైస్తవ విశ్వాసులలో, సామాన్య విశ్వాసులు చట్టపరంగా ఈ అధికార విషయములో సహకరించవచ్చు.” శ్రీసభ చట్టము 129 §1 లో వినియోగించబడిన పదజాలముననుసరించి, దైవచిత్తానుసారము, చట్టపరంగా, గురుత్వమును పొందిన వారు మాత్రమే పాలనాధికారమును కలిగియున్నారు. గురుత్వములో లేనివారు గురుత్వమును పొంది, పాలనాధికారము కలిగిన వారితో సహకరించగలరు అని తెలియజేస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని శ్రీసభ చట్టము 274 §1, ఈ విధముగా తెలియజేస్తుంది. “కేవలము గురుత్వములోనున్న వారు మాత్రమే పాలనాధికారము కలిగిన విధులను లేదా శ్రీసభ పాలనాధికారము అవసరమైన బాధ్యతను పొందవచ్చు.” మరియు శ్రీసభ చట్టము 150 ఈ విధంగా తెలియజేస్తుంది, “పూర్తి స్థాయిలో ఆత్మల రక్షణ బాధ్యతలు కలిగి వాటిని నిర్వహించుటకు గురుత్వము అనివార్యమైన పనులకు కేవలము గురుత్వ అభిషేకమును పొందనటువంటి వ్యక్తికి ఇవ్వరాదు.” ఈ విధంగా డీకనుపట్టా పొందిన వారికి కూడా పూర్తిస్థాయిలో ఆత్మల రక్షణ కార్యము కలిగిన పనిని అప్పజెప్పరాదు. కాబట్టి ప్రస్తుత శ్రీసభ చట్టము ప్రకారము, శ్రీసభలో సామన్య విశ్వాసులు గురుత్వాభిషేకము పొందిన గురువులతో కలసి పాలనాధికారములో కేవలము సహకరించగలరు. వారు పొందిన జ్ఞానస్నానమును బట్టి వారు గురువులతో సహకరించగలరు.

శ్రీసభ చట్టము ప్రకారము, పాలనాధికార విషయములో సామాన్య విశ్వాసులకు అప్పజెప్పదగ్గ పనులు ఈ క్రింద చూడవచ్చు.

- మేత్రాసన ప్రధాన మంత్రి (Chancellor of a diocese) శ్రీ.చ. 482 §1
- మేత్రాసన కోశాధికారి (Finance Officer of a diocese) శ్రీ.చ. 494
- మఠవాస సంస్థ కోశాధికారి (Finance Office of a religious Institute) శ్రీ.చ. 636

- మేత్రాసన ఆర్థిక మండలి (Member of a Diocesan Finance Council) శ్రీ.చ. 492
- విచారణాధికారి (in charge of a Parish) శ్రీ.చ. 517 §2
- శ్రీసభ ఆస్తుల అధికారి (Administrator of Ecclesiastical Goods) శ్రీ.చ. 1279
- న్యాయమూర్తి (Judge) శ్రీ.చ. 1421§ 2
- శ్రీసభ చట్ట న్యాయవాది (Auditor) శ్రీ.చ. 1428
- న్యాయ పరిరక్షకుడు (Promoter of Justice) శ్రీ.చ. 1435 మరియు
- వివాహ బంధ సంరక్షకుడు (Defender of the bond) శ్రీ.చ. 1435

శ్రీసభలో ఉన్న పదవులను శ్రీసభ చట్ట పరంగా పరిశీలిచింనప్పుడు, శ్రీ.చ. 145§1 ఈ విధముగా తెలియజేస్తుంది, "శ్రీసభ పదవి అనగా ఆధ్యాత్మిక సౌలభ్యము కొరకు ఏ పనియైనా దైవములేదా శ్రీసభ నిర్ణయము మేరకు స్థిరముగా ఏర్పాటు చేయబడినది." శ్రీసభ పదవి దైవము లేదా శ్రీసభ నిర్ణయము మేరకు ఏర్పాటు చేయబడిన ఒక పని. ఏ బాధ్యతలైతే గురుత్వ అభిషేకము పొందిన వారికి కేటాయింపబడినవో వాటిని సామాన్య విశ్వాసులకు అప్పజెప్పరాదు. వాటిని మినహాయించి ఇతర ఏ ఉద్యోగమునకైనా సామాన్య విశ్వాసులు వారు అర్హులైతే, వారు ఆ పనులకు సరియైనవారైనట్లైతే వాటిని వారికి అప్పజెప్పవచ్చు.

శ్రీసభ చట్టము 1983 అమలులో వచ్చినప్పటి నుండి, చట్ట ప్రకారము వివిధ శ్రీసభ పదవులలో సామాన్య విశ్వాసులను నియమించుట ద్వారా శ్రీసభ పాలనా బాధ్యతలో వారికి భాగస్వామ్యమును కలిగించుటకు ప్రయత్నాలు జరిగాయి. ఇటీవల 'కలసిపయనించుట' అనే అంశముపై పీఠాధిపతుల సమాఖ్య ద్వారా ఫ్రాన్సిస్ పాపుగారు ఇచ్చిన ఆహ్వానము మేరకు ఈ విధముగా యోచించు వారికి క్రొత్త ఆశలు చిగురించాయి. ఎందుకనగా గురుత్వ అభిషేకముతో ముడిపడని పదవులను సామాన్య విశ్వాసులకు సంక్రమింపజేస్తూ, ఏ పదవులైతే

పూర్తిగా ఆత్మల రక్షణ బాధ్యత కలిగి ఉండవో ఆ బాధ్యతలను సామాన్య విశ్వాసులకు వాటిని కేటాయించుట ద్వారా, వాటిని సామాన్య విశ్వాసులకు సాధారణంగా కేటాయించబడిన పదవులుగా పరిగణించాలని యోచిస్తున్నారు. గురుత్వ అభిషేకాన్ని పొందిన వారు మాత్రమే నిర్వర్తించగల బాధ్యతలను గురుత్వ అభిషేకమును పొందిన వారికి మాత్రమే కేటాయించాలని ప్రతిపాదన. చాలా సార్లు సామాన్య విశ్వాసులుగాని, అభిషేకము పొందిన గురువులుగాని, వారికి కేటాయించిన బాధ్యతలు కాక ఇతరులు నిర్వర్తించవలసిన వాటిని వారు వేరొకరి పేర నిర్వర్తిస్తున్నారని వారి వాదన. ఈ పరిస్థితికి పరిష్కారము చేయవలసిన అవసరమున్నది. అది ఏమిటంటే, విచారణ సంఘానికి సహజ నాయకుడు ఎవరు? ఎందుకంటే అభిషేకము పొందిన గురువు ఈ బాధ్యతను నిర్వర్తించుటకు అందుబాటులో (కొన్ని ప్రాంతాలలో) లేదు. ఇటీవల ఒక ప్రయోగము అమలులో వచ్చింది, 'విచారణ కాపరి బాధ్యత వహించు నాయకుడు' "విచారణ కాపరి బాధ్యత వహించు నాయకుడు నివాసముండే విచారణ గురువుకు సరిసమానము కాబట్టి వారు కాపరి బాధ్యతకు సంబంధించిన విధులన్నీ వారు నిర్వహించు ఆవశ్యకతను కలిపించాలి..."

లిండా రోబిటైల్ వారి అలోచనను ఇలా వ్యక్తపరుస్తున్నారు, 'సామాన్య విశ్వాసులు ఖాళీలను పూరించు వారిగా' ఉంటున్నారు. శ్రీ.చ. 517§2 నేపథ్యములో గురువుల కొరత ఉన్నచోట సామాన్య విశ్వాసులు ఖాళీలను భర్తీచేయు వారిగా వినియోగించబడుచున్నారు. కొంతమంది పండితులు, గురువుల కొరత లేకున్నా, సామాన్య విశ్వాసులకు పైన పేర్కొన్న విధముగా గురుత్వ అభిషేకముతో ముడిపడి లేని బాధ్యతలను, కార్య నిర్వహణ బాధ్యతలను సామాన్య విశ్వాసులకు సంబంధించిన పనులనుగా ఏర్పాటుచేసి ఆ పనులను వారికేఅప్పజెప్పమని అభిప్రాయమును వ్యక్త పరుస్తున్నారు."...శ్రీ.చ. 517§2 ప్రకారం ఏర్పాటు చేయబడిన కాపరి బాధ్యత బృందము, గురువుల కొరత లేకపోయినా, కొన్నిసార్లు మేత్రాసనాలలో అమలు చేయవలయును. ఎందుకంటే కేవలము ఇది సామాన్య విశ్వాసుల యుక్తమైన స్థానమును జ్ఞానస్నానము పొందిన విశ్వాసులుగా వ్యవహరించుటకు ఉపయుక్తము." లిండా రోబిటైల్

యోచనేమిటంటే, ఇలాంటి పదవులన్నీ సామాన్య విశ్వాసులకు సాధారణంగా ఒసగబడే పదవులుగా, ఆత్మల రక్షణ బాధ్యత కలిగిన పదవులను ఉదాహరణకు దివ్యసంస్కారల ధృవీకరణ, దివ్యబలిపూజ సమర్పించుట, వ్యాధిగ్రస్థుల అభ్యంగనము అభిషిక్త గురువులకు మరియు భద్రమైన అభ్యంగనము చట్ట రీత్యా పీఠాధిపతుల అంతస్థులో ఉన్నవారికి ఒసగబడే పదవులుగా ఏర్పాటుచేయాలని వారి ఆలోచనను వ్యక్తపరిచారు. ఇంకా ఎక్కడైతే గురువుల కొరత ఉన్నదో ఆ ప్రాంతాలలో జ్ఞానస్నానము, జ్ఞాన వివాహమును నిర్వహించు బాధ్యతను చట్టరీత్యా సామాన్య విశ్వాసులకు ఒసగబడుతున్నాయి.

## సామాన్య విశ్వాసులను గురువులుగా వర్గీకరించుట, గురువులను సామాన్యులుగా వర్గీకరించుట

శ్రీసభలోని జీవన విధానమును బట్టి ఎవరిది ఏ బాధ్యత అను నిర్దిష్టత లేనపుడు, సామాన్య విశ్వాసులను గురువులుగా వర్గీకరించుట మరియు గురువులను సామాన్య విశ్వాసులుగా వర్గీకరించు ప్రమాదము పొంచియున్నది. ఈ విషయముపై చాలాసార్లు పాపుగార్లు, పీఠాధిపతుల సామాఖ్య, శ్రీసభ జీవనము, ప్రేషిత కార్యమును ఉద్దేశించి, ఏ జీవన విధానానికి తగిన ఆ నిర్దిష్ట పనిని వారు నిర్వహించాలని ప్రస్తావించారు. కెనడా దేశ పీఠాధిపతుల వేందాతవిభాగము ఈ విధముగా తెలియజేసింది, సామాన్య విశ్వాసుల పిలుపు గురువులు చేయవలసిన పనులను వారు చేయుట ద్వారా శ్రీసభలో వారు పొందిన పిలుపును తక్కువ చేయబడుతుంది.సామాన్య విశ్వాసుల పిలుపు గురువులుగా వర్గీకరించుట వలన తక్కువ చేయబడుతుంది, ముఖ్యముగా వారిని క్రింది స్థాయి వారినిగా పరిగణించినప్పుడు (గతములో కొన్ని తరాలుగా ఈ సమస్య నెలకొనియున్నది) లేక గురువులు నిర్వర్తించవలసిన బాధ్యతలను వారికి అప్పజెప్పినప్పుడు (మన ఈ రోజులలో సమాన్యమైన విషయము) వారి పిలుపు యొక్క ఔన్నత్యము తక్కువ చేయబడుతుంది. శ్రీసభ ప్రేషిత కార్యమునకు, ఔన్నత్యముగల పిలుపైన సామాన్య విశ్వాస జీవితము ఎంతో కీలకమైనది, దానిని నిర్మూలించుట తగదు, అంర్గతముగా క్రీస్తు ప్రభుని ప్రపంచానికి అందించుటకు, అంతర్గతము నుండి బహిరంగముగా సువార్తను వ్యాప్తి

చేయుటకు సామాన్య విశ్వాసులు కీలక పాత్రను పోషించగలరు. అదే విధముగా అంతర్జాతీయ వేదాంత విభాగము ఈ కోణములో ఆలోచింపచేయమని సామన్య విశ్వాసులను గురువులుగా వర్గీకరించవద్దని అదేవిధముగా గురువులను సామాన్య విశ్వాసులు చేయగలిగిన పనులను చేయుట ద్వారా సామాన్య విశ్వాసులుగా వర్గీకరించవద్దని పిలుపునిస్తుంది. “కాపరి పరిచర్య మార్పుకు శ్రీసభ జీవనమునకు గొప్ప సవాలు ఏమిటంటే ప్రతి ఒక్కరికి ఒసగబడిన వరాలను, పాత్రలను సామాన్య విశ్వాసులను గురువర్గీకరణ చేయకుండా అదేవిధముగా గురువులను సామాన్యలుగా వర్గీకరణ చేయకుండా, పరస్పర సహకారాన్ని ఉద్ధృతం చేయుట ద్వారా సువార్తకు సాక్షులుకాగా ఉండుట, మరియు ఏ పరిస్థితిలోను అతి గురువర్గీకరణ అనుమతించరాదు ఎందుకంటే దాని వలన వారిని (సామాన్య విశ్వాసులను) నిర్ణయ వ్యవస్థ నుండి దూరము చేస్తుంది.” కనుక, ప్రస్తుత కలసిపయనించుట అనే పీఠాధిపతుల సమాఖ్య విశ్వాసులకు శ్రీసభలో వారి నిర్దిష్ట పాత్ర ఏమిటని అర్థముచేసుకొనుటకు దోహదపడాలి తద్వారా శ్రీసభ జీవనములో, ప్రేషిత కార్యములో వారు చక్కగా పాల్గొనగలరు.

## చారిత్రకముగా గురువులు, సామాన్య విశ్వాసులు నిర్వహిచే విధులను పునఃపరిశీలించుట

ప్రస్తుతము గురువులు, సామాన్య విశ్వాసులు చారిత్రకముగా తరతరాలుగా నిర్వహిస్తున్న విధులను అతి జాగ్రత్తగా పరిశీలించవలసిన సమయమిది. 16 బెనెదిక్తు పాపుగారు, శ్రీసభలో సామాన్య విశ్వాసుల అంతర్జాతీయ కథోలిక కార్యాచరణ విభాగ 6వ సామన్య సమావేశసందర్భముగా వారి సందేశములో ఈ విధముగా అన్నారు, “సహబాధ్యత అనేది ఆలోచనా విధానములో మార్పును కోరుతుంది ముఖ్యముగా శ్రీసభలో సామాన్య విశ్వాసుల పాత్రనుద్దేశించి, వారు కేవలము గురువులకు “సహకారులుగా” పరిగణింపకూడదు, కాని వాస్తవానికి శ్రీసభ ఉనికికి, కార్యసాధనకు “సహబాధ్యత” కలిగిన ప్రజలుగా పరిగణించాలి.” ఫ్రాన్సిస్ పాపుగారు సామాన్య విశ్వాసుల విషయములో, వారిని శ్రీసభలో వివిధ పదవులలో నియమించుట ద్వారా ఒక నిర్దిష్ట స్థానాన్ని కల్పిస్తున్నారు.

ఉదాహరణకు సామాన్య విశ్వాసులను, దైవాంకితులైన మఠకన్యలను రోమను కూరియా అత్యున్నత పదవులలో నియమించారు. ఒకానొకప్పుడు ఇలాంటి నియామకాలు ఊహించనలవికానివి. ఫ్రాన్సిస్ పాపుగారు జూన్ 2, 2018 లో రోము నగరములోని పాపుగారి లాతెరాను విశ్వవిద్యాలయమునకు ప్రధానాధికారిగా మొట్టమొదటి సారి ఒక సామాన్య విశ్వాసిని నియమించారు. మొట్టమొదటి సారిగా ఒక దైవాంకిత మఠకన్యను వాతికను నగరములో అత్యున్నత పదవులలో రెండవ స్థానానికి అనగా, వాతికను నగర దేశానికి ప్రధాన కార్యదర్శినిగా నియమించారు. ఇటీవల ఫ్రాన్సిస్ పాపుగారు ముగ్గురు దైవాంకిత మఠకన్యలను పీఠాధిపతుల విభాగానికి సలహా మండలిగా నియమించారు. ఈ మధ్యనే అమలులోకి వచ్చిన "ప్రెదికాతే ఎవాంజేలియుమ్" (Predicate Evangelium) అనే అపోస్తోలిక పత్రము ద్వారా రోమను కూరియా, శ్రీసభకు, ప్రపంచమునకు, అందించు సేవలను ఉద్దేశించి పాపుగారు కొన్ని సంచలనమైన మార్పులను చేశారు. వాటిలో సామాన్య విశ్వాసులు కూడా ఈ రోమను కూరియా విభాగ సభ్యులుగా నియమింపబడవచ్చు అనే గొప్ప మార్పును చేశారు. 1988లో రెండవ జాన్ పౌలు పాపుగారిచే ఏర్పాటుచేయబడి, ఇప్పటి వరకు అమలులో ఉండి, ఈ మధ్యనే రద్దు చేయబడిన "పాస్తోర్ బోనుస్" (Pastor Bonus) మేరకు సామాన్య విశ్వాసులు రోమను కూరియా విభాగ సభ్యులుగా నియమింపబడు అవకాశము కలిగియుండలేదు. "కూరియా విభాగాల సభ్యులుగా రోమునగరములోగాని, వెలుపలగాని నివసిస్తున్న కార్డినళ్ళు, వారికి కొంత మంది పీఠాధిపతులు, ఒక ప్రత్యేక విషయములో పరిజ్ఞానమున్నవారైన పీఠాధిపతులు, ముఖ్యముగా మేత్రాసన బాధ్యతలు ఉన్న వారు, ఒక విభాగ లక్ష్యాలను అనుసరించి గురువులు, ఉపగురువులు, దైవాంకితులైన మఠవాసులు, అపోస్తోలిక సేవా సంస్థలకు చెందినవారు మరియు సామాన్య విశ్వాసులు సభ్యులుగా నియమింపబడవచ్చు." ఇదివరకు పైన చెప్పబడిన దానికి భిన్నముగా, "పాస్తోర్ బోనుస్" అనే రెండవ జాన్ పౌలు పాపుగారి అపోస్తోలిక పత్రము ఆర్టికల్ 3, 3 స్పష్టముగా తెలియజేసిందేమిటంటే, ఖచ్చితముగా చెప్పాలంటే ఈ రోమను కూరియా విభాగ సభ్యులుగా కేవలము కార్డినళ్ళు, పీఠాధిపతులు. రెండవ పంక్తిలో ఒక విభాగ లక్ష్యాలను బట్టి

గురువులను ఇతర విశ్వాసులను చేర్చవచ్చు అని తెలియపరచినా ప్రత్యేకించి సామాన్య విశ్వాసులు అని స్పష్టముగా తెలుపలేదు. "ఆర్టికల్ 3, §1. ఒక విభిన్న పద్ధతి ఉన్నయెడల తప్ప ఒక ప్రత్యేక లక్ష్యము లేదా ఒక ప్రత్యేక చట్టము ప్రకారము, రోమను కూరియా విభాగాలలో ప్రధాన కార్డినల్ అధికారి లేక వ్యవహరించే అతిమేత్రాణులు, ఒక కార్డినళ్ళ సమూహము, కొంతమంది పీఠాధిపతులు, సహకరించే కార్యదర్శి, సలహాదారులు, అనుభవగ్నులైన కార్యనిర్వాహకులు మరియు తగిన సంఖ్యలో ప్రముఖులతో నిర్మింపబడును. §2, ప్రత్యేక లక్ష్యాలు కలిగిన కొన్ని విభాగాలకు, గురువులు మరియు ఇతర విశ్వాసులు కార్డినళ్ళ, పీఠాధిపతులకు చేర్చవచ్చును. § 3 ఖచ్చితముగా చెప్పాలంటే ఈ రోమను కూరియా సభ్యులుగా కేవలము కార్డినళ్ళు, పీఠాధిపతులు." పీఠాధిపతుల నాయకత్వములో పారదర్శకత, నమ్మకమును పునఃరుత్పత్తిని కలుగజేయుటకు శ్రీసభలో సామాన్య విశ్వాసుల భాగస్వామ్యము తద్యమని ప్రతిపాదన. తరాలుగా కొన్ని బాధ్యతలను గురువులు నిర్వర్తించుట చూడడం అలవాటు కావడం వలన ఆ బాధ్యతలు కేవలము గురువులకే చెందినవని అనుకోకూడదు. కనుక, మనము తరతరాలుగా అర్థముచేసుకొన్న గురువులు, సామాన్య విశ్వాసులు చేపట్టే పనుల విషయములో మనకు కలిగిన ఆలోచనా విధానము నుండి వెలుపలికి రావలసిన అవరము ఎంతో ఉంది.

## జ్ఞానస్నానము, భద్రమైన అభ్యంగనము అను దివ్య సంస్కారాల ద్వారా ఒసగబడిన సేవలు

శ్రీసభ విశ్వాసులలో గురుత్వము పొందిన వారికి, గురుత్వము పొందని వారికి ఒసగబడిన సేవల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలి. జ్ఞానస్నానము పొందిన ప్రతి వ్యక్తి క్రీస్తు ప్రభు త్రివిధ సేవలలో (tria munera) పాలుపంచుకుంటారు. శ్రీసభ జీవనము, ప్రేషిత కార్యములో భాగస్వామ్యమును కలిగియుండ వలసిన బాధ్యత. "ఈ రోజులలో సామాన్య విశ్వాసులు శ్రీసభలో నిర్వహించు సేవలో భాగస్వామ్యమునకు జ్ఞానస్నానము, భద్రమైన అభ్యంగనము మూలమైనవి." శ్రీసభ ప్రేషిత కార్యము చురుకుగా ముందుకు సాగాలంటే సామాన్య విశ్వాసుల సహకారము చాలా ముఖ్యము. "వారి జ్ఞానస్నానము, భద్రమైన అభ్యంగనము

ద్వారా స్వయాన ప్రభుచే వారు సేవకు నియమింపబడ్డారు. అంతేకాక, దివ్య సంస్కారాల ద్వారా, ముఖ్యముగా దివ్య సత్ర్పసాదము ఈ సేవకు ఆయువుపట్టు, పోషణ, అవి దేవుని పట్ల, మానవుని పట్ల ఉదారత్వము కలిగియుండుటకు తోడ్పడతాయి. అయితే ఎక్కడైతే, ఒక ప్రాంతము, కొన్ని పరిస్థితులలో కేవలము సామాన్య విశ్వాసుల ద్వారా మాత్రమే ఈ సేవ భూమికి ఉప్పువలే అందించబడుతుందో ఆ ప్రాంతాలలో ప్రత్యేక విధముగా సామాన్య విశ్వాసుల ద్వారా మాత్రమే శ్రీసభ తన ఉనికిని తెలియజేయగలుగుతుంది."

శ్రీసభ జీవనములో సామాన్య విశ్వాసుల పిలుపు ఎంతో ప్రశస్తమైనది ఎందుకంటే కొన్ని సందర్భాలలో, స్థలాలలో సువార్తా సందేశాన్ని ప్రకటించుటకు మనకు కలిగే ఒకే ఒక్క అవకాశము సామాన్య విశ్వాసుల సాక్షీభూతమైన జీవితము ద్వారా మాత్రమే. సామాన్య విశ్వాసులు వారు లౌకిక వ్యవహారాలలో నిమగ్నమై సత్యానికి సాక్ష్యమిచ్చుట ద్వారా ప్రపంచాన్ని దేవుని రాజ్యమనే పులిసిన పిండితో రూపాంతరము చేయశక్తి కలిగియున్నారు. ఫ్రాన్సిస్ పాపుగారు వారి ఎవాంజేలీ గౌదియుం (Evangelii Gaudium) అనే అపోస్తోలిక ప్రబోధములో, ఈ విధముగా ఉద్బోధించారు, సామాన్య విశ్వాసులు వారి జ్ఞానస్నానము, భద్రమైన అభ్యంగనములో స్థిరత్వమును కలిగి, వారు ఉదారమైన సేవలో, సత్యోపదేశ బోధనలో, విశ్వాస వేడుకలో నిమగ్నమై ఉండగలరు. ఫ్రాన్సిస్ పాపుగారు, వేదాంతము మరియు విశ్వాసమనే రోమను కూరియా విభాగ ప్రధానాధికారికి, దివ్య గ్రంథ పఠనము, దివ్య సత్ర్పసాద సేవకు స్త్రీలను కూడా నియమించు విషయములో వ్రాసిన లేఖలో ఈ విధంగా అన్నారు, "మినిస్తేరియా క్వేదామ్ (Ministeria Quaedam) అనే పత్రములో వ్రాయబడిన విధముగా, జ్ఞానస్నానము, భద్రమైన అభ్యంగనము అనే దివ్య సంస్కారాల ద్వారా "దేవుని ప్రజలను విశ్వాసపాత్రముగా సేవించు విషయములో, విచారణ గురువుల ప్రతిపాదన మేరకు, తగిన తర్ఫీదును పొందిన వారు", కేవలము పురుషులు మాత్రమే కాక స్త్రీలను కూడా దివ్య గ్రంథ పాఠకులుగా (Lectors), దివ్య సత్ర్పసాద సేవకులుగా (Acolytes) నియమించుట సముచితమని నేను భావించుచున్నాను."

6వ పౌలు పాపుగారిమినిస్తేరియా క్వేదామ్ పత్రములో ఈ సేవలు కేవలము క్రైస్తవ విశ్వాసులలో పురుషులకు మాత్రమే కేటాయించబడ్డాయి. శ్రీసభలో తరాలుగా కొనసాగింపబడిన ఆ గౌరవ ప్రదమైన ఆచారము నిమిత్తము ఇప్పటి వరకు ఆవిధముగా కొనసాగింపబడింది. కాని, ఫ్రాన్సిస్ పాపుగారు ఆ సేవలను కేవలము పురుషులకు మాత్రమే కాక స్త్రీలకు కూడా వాటిని ఒసగవచ్చుని మార్పు చేశారు. విశ్వాసులు వారు పొందిన జ్ఞానస్నానము, భద్రమైన అభ్యంగనమును బట్టి శ్రీసభ రక్షణ కార్యములో ఎటువంటి తారతమ్యము లేకుండా భాగస్వామ్యమును కలిగియున్నారు.

సామాన్య విశ్వాసులు వారు పొందిన జ్ఞానస్నానము, భద్రమైన అభ్యంగనము ద్వారా ఇంకొక ముఖ్యమైన సేవాకార్యము నందు నిమగ్నులై ఉండదగినది, దైవ వాక్కు ప్రబోధము. గతములో రోమను కూరియాలో గురువుల విభాగము, కొంతమంది సామాన్య విశ్వాసులకు వారి పునఃవ్రాత పత్రము ద్వారా దివ్యపూజలో, దివ్యపూజ వెలుపల దైవ వాక్కును బోధించు అధికారమును ఐరోపా దేశ కొన్ని పీఠాధిపతుల సమాఖ్యలకు ఒసగినది. కాని ప్రస్తుత శ్రీసభ చట్టము కేవలము దివ్య బలిపూజ వెలుపల మాత్రమే అనుమతిస్తుంది. శ్రీసభలో గురుత్వ అభిషేకమును పొందిన వారికి గురుత్వ అభిషేకము పొందని వారికి ఒసగే సేవా బాధ్యతల పట్ల స్పష్టమైన అవగాహన మనకు,ఎవరి జీవన విధానానికి తగిన సేవా బాధ్యతలు వారు నిర్వహించుటకు, మనవంతు సహకారాన్ని అందించు అవకాశము ఏర్పడుతుంది. “విశ్వాసులకు, శ్రీసభ ప్రేషిత కార్యములో, వారి నిర్దిష్ట పద్దతిలో నిమగ్నమయ్యే అవకాశాన్ని, జ్ఞానస్నాము ద్వారా ఒసగబడే హక్కులను పీఠాధిపతులు గుర్తించాలి.”

## ముగింపు

పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారు పునీత పేతురుగారి వారసునిగా ఎన్నుకైనప్పటి నుండి, అసాధారణంగా, అక్కడ ఉన్న ప్రజలను వారి కోసం ప్రార్థించమని, ఆయన వారిని ఆశీర్వదించే ముందు ఆయనను వారు ఆశీర్వదించాలని కోరారు. పీఠాధిపతి ప్రజలను ఆశీర్వదించే ముందు పీఠాధిపతిపై ప్రజల ఆశీర్వాదము అనేది కలసి పయనించుట అనే సంజ్ఞలను ఆనాడే సూచించింది. శ్రీసభలో

గురుత్వము పొందిన వారిచే, సామాన్య విశ్వాసులచే తరతరాలుగా కొనసాగింపబడిన వివిధ బాధ్యతలను ఇంకా ఇతర అంశాలను ఈ వ్యాసము ఎంపిక చేసుకొని ఆ ఆలోచనా విధానము నుండి బయటకు వచ్చుటకు ఆలోచింపజేయుటకు ప్రయత్నించింది. అనేక సార్లు మనము అతి ముఖ్యమైన మూలాలను పెడచెవిని పెడతాము. అందుకనే ఫ్రాన్సిస్ పాపుగారు వారి ఎవాంజేలీ గౌదియుమ్ అనే అపోస్తోలిక ప్రబోధములో ఈ విధంగా అన్నారు. "ప్రతి ఒక్క సంఘములో సువార్తా సేవ పద్ధతులలో, విధానాలలో, దిశలో మీరందరు ధైర్యముగా, సృజనాత్మకముగా పునఃరాలోచన చేయుటకు ఆహ్వానిస్తున్నాను." (సం. 33) దైవ ప్రజలు అనగా అందరు. గురువులు, దైవాంకిత స్త్రీ పురుషులు, సామాన్య విశ్వాసులు, వారు పొందిన జ్ఞానస్నానము ద్వారా క్రీస్తు ప్రభు త్రివిధ సేవలో భాగస్వామ్యము కలిగి ఉన్నారు. కాబట్టి జ్ఞానస్నానము పొందిన ప్రతి వ్యక్తి తమ రక్షకుడైన క్రీస్తు ద్వారా గురువు, ప్రవక్త, రాజు. ఈ వ్యాసములో వివిధ అంశాలను పరిగణించి, ప్రత్యేకముగా శ్రీసభలో సామాన్య విశ్వాసుల భాగస్వామ్యమును గురించి చర్చించాము. శ్రీసభ ప్రేషిత కార్యములో అందరిని నిమగ్నులను చేయుట ఎంతో ముఖ్యము. ప్రస్తుత కలసిపయనించుదాం అనే పీఠాధిపతుల సమాఖ్య ఈ అంశాలను మన ప్రాంతములో, మన కథోలిక సంఘాలలో వీటి గురించి మరింత అవగాహన కలిగించుటకు, మనమంతా ఆ బాటలో కలసిపయనించుటకు ఒక చక్కటి ఆవకాశాన్నిస్తుంది. ఈ మార్పులను, పరిస్థితులను అవలోకనం చేసుకొనుటకు, అంగీకరించుటకు కొంత సమయము పట్టవచ్చు, కాని ప్రస్తుతము మనందరికి ఈ విషయాలపట్ల విశాల హృదయము ఉన్నట్లైతే ఆ పవిత్రాత్మ సర్వేశ్వరుడే ఇన్ని శతాబ్దాలుగా శ్రీసభలో మనము కనుగొననటువంటి పచ్చని పచ్చికలోనికి మనలను నడిపిస్తారు.

❋ ❋ ❋ ❋

# కలసినడచే శ్రీసభ - మతపరమైన జీవితంలో ఎదుర్కొనే సవాళ్ళు మరియు పరిణామములు

– ఫాదర్ మేడంకి ఆనంద్ ఆండ్రూ, S.T.L., S.T.D.

తెలుగు అనువాదం: బ్రదర్ వంపుగళ్ళ ప్రదీప్ కుమార్

## ఉద్ఘాటన



"కలిసి ప్రయాణించే" శ్రీసభ యొక్క ప్రేషిత కార్యంలో ఎదుర్కొను సవాళ్ళు మరియు పరిణామాలను గూర్చి వివరించునది ఈ వ్యాసం యొక్క ప్రధాన లక్ష్యం "కలిసి పనిచేయు శ్రీసభ లక్ష్యంగా, సహవాసము, భాగస్వాయ్యము, మరియు ప్రేషిత కార్యం" అను వీనిని ఉద్దేశించి పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారి ఆలోచనా దృష్ట్యా విశ్లేషించబడినది. ఇది ప్రత్యేకించి శ్రీసభ స్వభావరిత్యా సహవాసము ఒక గుర్తు (చిహ్నం)గాను, దేవునితోను, సమస్త మానవాళితో అన్యోన్యత మరియు సత్సాంగత్య సంబంధము ఏర్పరచు ఒక సాదనంగా ఉండులాగున ప్రతిష్ఠించబడినది. ఇది జగద్గురువులు నూతనంగా స్థాపించినది కాదు కాని ఇది ఒక నూతన ఆలోచన వైకరి లేక మనోస్థితి. శ్రీసభ యొక్క కలిసి పనిచేయు స్వభావపు నూతనతను పునఃప్రతిష్టించండం అనునది మన అందరిని ఈ 3వ మిలేనియంలో దేవుడు ఏ విధంగా ఒక శ్రీసభగా ఉండడానికి పిలుపు నిచ్చారో అనే విషయం, విధేయితత కలిగి అందరము కలిసి నేర్చుకోవలిసిన ఆవస్వకత ఎంతైనా ఉన్నది. శ్రీసభ ఈ కలిసి పనిచేయు (ప్రయాణమును) ప్రణాళికలను ప్రారంబిస్తూ ఉండగా, దేవుడు మనలను ఒక ఐక్య శ్రీభగా ఉండడానికి, పిలచిన పిలుపును శ్రద్ధతో ప్రామాణికంగా ఆలకించి, సుస్పష్టముగా అర్థం చేసుకొనే అనుభవములోనికి మనల్ని మనం స్థిరపరచుకోవాలి. శ్రీసభ యొక్క ప్రేషిత

కార్యములో దైవ ప్రజలు అందరూ కలిసికట్టుగా ప్రయాణం చేస్తూ ప్రతి ఒక్కరు తమ స్థాయికి తగిన విధంగా కృషిచేస్తూ, వారి విదులను నిర్వహిస్తూ ఒకరితో ఒకరు, అందరు ఐక్యమత్యంగా సహకరించు కొనవలసిన అవసరము తప్పక ఉన్నది. "లోకానికి వెలుగు" శ్రీసభ 32–33 (Lumen Gentiam) ద్వితియ వాటిన్ అధికార పత్రం ద్వారా "జ్ఞానస్నానము పొందిన సామాన్య క్రైస్తవ విశ్వాసులు మరియు శ్రీసభలోని పవిత్ర గురుశ్రేణులు అందరూ కలిసి ఉత్సాహంగా (చైతన్యవంతంగా) శ్రీసభ రక్షణ కార్యంలో భాగస్వామ్యులుగా ఉండుటకు వాటికన్ – 2 మహాసభ ప్రోత్సాహకరంగా ఆహ్వానిస్తుంది. క్రీస్తు దివ్య దేహములో భాగస్వాములైన విశ్వాసులు ప్రతిఒక్కరు తిరుసభను పునరుద్ధరించి, నిర్మించడానికి జ్ఞానస్నానము మరియు పవిత్రాత్మ దృవీకరణ సాంఘ్యముల ద్వారా పవిత్రాత్మ సర్వేసరుని యెక్క ప్రత్యేక కృపావరములు పొదియున్నాము. దివ్య సంస్కారము కేవలము విధివలే నిర్విహించడానికి కాక ప్రత్యేక విదముగా కొనియాడబడవలిసి ఉన్నది. ఈ లోకములో శ్రీసభ యెక్క ప్రేషిత కార్యమును నెరవేర్చుటకే అనే కరకములైన కృపావరములు అన్నియు సమగ్రముగా ఒసగబడినవి అని, ప్రతి ఒక్కరు ఆ ఉన్నతమైన అనుభనము ద్వారా మనకు ఒసగబడిన పిలుపును పరిపూర్తిగా అర్థంచేసుకొని, ప్రతి ఒక్కరు భాగస్వామ్యులుగా సహబాద్యులుగా ఉండుటయే నేటి ఈ మన సినడల్ శ్రీసభ, (కలిసినడచే) శ్రీసభ ప్రక్రియ యెక్క ముఖ్య ఉద్దేశముగా ప్రయాణిస్తున్నది.

## ఉపోద్ఘాతం

2015వ సంవత్సరంలో, అక్టొంబరు మాసం నాటికి. 50 వసంతాలు ముగించుకున్నటువంటి సందర్భంలో సినడ్ అనే అంశం గురించి ప్రస్తుత జగద్గురువులైనటువంటి ఫ్రాన్సిసుగారు ఇలా ప్రకటించారు. ఒక మనిషిగ ఈ యెక్క ప్రపంచంలో మనం నివశిస్తున్నామంటే లేదా జీవిస్తున్నామంటే ఖచ్చితంగా ప్రేమ, సేవ అనే సుగునాలు కలిగి ఉండాలని శ్రీసభ మన నుండి ఆశిస్తుంది. శ్రీసభ తన ప్రేషిత కార్యాన్ని ప్రపంచ నలుములలా వ్యాప్తికోసం మన సహకారం కొరుతుంది. ఈ పిలుపు ద్వారా అందరి సహకారంతో ప్రేషిత కార్యాన్ని ముందుకు సాగించాలని కొరుతుంది. ప్రపంచంలో ఉన్నటువంటి

విశ్వాసులందరికి ఈ ఆహ్వానం మేత్రానుల సినడ్ యొక్క పదహారవ సమావేశం యొక్క మొదటి మెట్టు లేదా దశ, ఈ సమావేశ, సదస్సు యొక్క ముఖ్య అంశం, సినడల్ శ్రీసభ, ఐక్యమత్యం, బాగస్వామ్యము మరియు ప్రేషిత కార్యము, ఈ యొక్క సినడ్ ద్వారా జగద్గురువులు ప్రతి ఒక్కరు వినటానికి మరియు సంబాషణకు  అవకాశం కల్పించడంలో ఒక గొప్ప అంశం దాగి ఉంది. అది ఏమిటంటె శ్రీసభను, దానిలో ఉన్న స్వభావాన్ని తిరిగి కనుగొనాలని, శ్రీసభ యొక్క మూలాలను మరల కనుగొనడంలో దేవుడు మనలను ఈ మూడవ సహస్రాబ్దిలో శ్రీసభగ ఎలా జీవించడానికి పిలుస్తున్నారో వినయంగా కలిసి నేర్చుకునే ప్రక్రియ ఇది.

జగద్గురువులు తెలుసుకున్నటువంటి విషయం ఏమిటంటే నేర్చుకొవడం, వినటం అనేది చాలా నెమ్మదిగా మరియు అలసిపోయే ప్రక్రియ. ముఖ్యంగా మేత్రానులకు, గురువులకు మరియు సాదారణ క్రైస్తవులకు కూడా అని ప్రోత్సహించారు. మన హృదయములు ఇతరుల మాటలకు స్పందించేవి లాగున ఉండవలెను కాని ఇతరులకు అడ్డంకులుగా ఉండకూడదు. మనం ఒకరు చెప్పేది మరొకరు విందాం అని జగద్గురువులు కథోలికులను ప్రోత్సహించారు. వినటు వివేచనకు దారితిస్తుంది మనం సువార్త గ్రంథలలో చూసినట్లుయితే, యేసు ముందు ఉన్న వ్యక్తి మంచివాడు, మతపరమైన వ్యక్తి, ఆజ్ఞలను పాటించటంలో విధేయతను చూపాడు అయితే అతను కేవలం ఆజ్ఞలను పాటించేవాడుగా కాకుండ మంచి సంభాషణ, వివేచనలో నడవడానికి సహాయపడుతుంది. ప్రభువు ఆ వ్యక్తిని ఈ విధంగా ప్రోత్సహిస్తున్నాడు. తనలో తాను హృదయం లోపలికి చూడమని, ప్రభువు తన చూపుల ద్వారా చూపించిన ప్రేమ వెలుగులో చూడమని ప్రోత్సహిస్తున్నాడు మరియు అతని హృదయంలో నిజంగా ఏది విలువైనదో ? ఆ వెలుగును గుర్తించమని, తన జీవితాన్ని మతపరమైన ఆధారాలతో నింపడం కాకుండ తనను తాను పుర్తిగా ఖాళిచేసుకోవడం ద్వారా మరియు దేవునికి మన హృదయంలో చోటు కల్పించటం కోసం, తన హృదయంలో అప్పటికే ఉన్నటువంటి వాటిని అమ్మివేయడం ద్వారా మన హృదయంలో దేవుడికి ఒక స్థానం ఉంటుంది. జగద్గురువులు ఈ యొక్క సినడ్ అనే సమావేశాన్ని “ఆధ్యాత్మిక వివేచన యొక్క

ప్రయాణం” అని వివరించారు.

## 2. పునరుద్ధరణలో సినడాలిటి; మరియు శ్రీసభ పరిచర్యలో పాల్గొనువారు

పరిశుద్ధ ఫ్రాన్సీస్ పాపుగారు శ్రీసభ జీవితానికి మరియు ప్రేషిత కార్యమునకు నిర్ణయాత్మకమైన ఇతివృత్తాన్ని ప్రతిబింబిచమని మనందరిని ఆహ్వానిస్తున్నారు. శ్రీసభ పునరుద్ధరణ నేపథ్యంలో రెండవ వాటికన్ మహాసభ ద్వారా శ్రీసభలో ఎన్నొ మార్పులను తీసుకొని విశ్వశ్రీసభను ఒక త్రాటిపైకి తీసుకురావడానికి ఎన్నొ పనులను చేపట్టింది.

మన జీవిత విదానాలను ఆలోచింపచేస్తూ ఒకరితో ఒకరు కలిసిమెలసి ఉంటూ వారి యొక్క అనుభావాలను, సేవభావాలను ఒకరితో ఒకరు పంచుకోవడంలో పవిత్రాత్మ దేవుడు ఎంతగానో నడిపించాడు. అదేవిధంగా ఈ సినడాలిటి కూడా పవిత్రాత్మ సహాయం ద్వారా క్రీస్తు ప్రభువు సువార్త ప్రకటించండలో దైవ ప్రజలందరు ఏకమై, విశ్వ శ్రీసభను మనదరం కలిసి ముందుకు నడిపించాలని వ్యక్తపరుస్తుంది.

ఈ సినడాలిటి శ్రీసభ యొక్క సాధరణ జీవన విధానం మరియు పని విధానమును వ్యక్తికరించబడాలి. అంతేకాకుండ దైవ ప్రజలందరు కలిసి దేవుని యొక్క వాక్కు ఆలకించాలి. తద్వార మనమందరము శ్రీసభ ద్వారా క్రీస్తు ప్రభువు మన మధ్యలో ఉంచిన సహావాసం భాగ్యస్వామ్యం కల్పింస్తుంది. అంతే కాకుండ మనంలందరిని ప్రభువు వైపుకు నడపించే మార్గం క్రీస్తు.

జ్ఞానస్నాం ద్వారా మనమందరం శ్రీసభలో సభ్యులంగా మరియు శ్రీసభలో పనులలో చురుకుగా పాల్గొనడానికి పిలువబడ్డాము. విచారణలో అయితే చిన్న చిన్న క్రైస్తవ సంఘాలుగా, స్త్రీలు, పురుషులు, యువకులు, వృద్దులు ఇలా అందరు పిలువబడినవారే. దేవుని యొక్క ఆత్మ ద్వారా మన మందరం పవిత్రాత్మ సర్వేశ్వరుని మాటలను ఆలంకించి, ఒకరితో ఒకరు కలిసి వారి బాధలను వినడానికి వారితో కలిసి ప్రయాణించడానికి వారి కష్ట బాధలలో మనం వారికి మార్గదర్శంకులంగా ఉండాడానికి ఈ సినడాలిటిని ప్రారంభించారు. ఈ సినాడాలిటి ద్వారా మన తొటి ప్రజల భావాలను అర్థంచేసుకోని వారి యోగక్షేమం కొరకు ప్రయత్నించాలి.

## 3. సినడల్ శ్రీసభ కలసి ప్రయాణిచే శ్రీసభ

సినడాలిటి ద్వారా ప్రతి క్రైస్తవుని అనగా విశ్వ పీఠాధిపతులు వివిధ మేత్రాసన పీఠాధిపతులు, విచారణ గురువు, విచారణ సలహా సభ్యులు, ఈ సినడ్‌లో భాగంగా అందరికి భాగస్వామ్యాన్ని అందించింది. దీని ద్వారా ప్రతి ఒక్కరు కూడా దేవుని యొక్క ప్రేషిత కార్యంలో భాగస్వాములు అవుతాము. ఇలా దేవుని ప్రేషిత కార్యమును దేవుని ప్రజలతో కలిసి ఉమ్మడి శ్రీసభ సభ కోసం ప్రతి యొక్క క్రైస్తవునితో ఐక్యంగా ఉండాలి. మన సహాక్రైస్తవులతో మన అనుభవాలను పంచుకుంటు వారితో సోదర భావముగా చేసుకొని ఉమ్మడి క్రైస్తవునికి నాందిపలకాలని ఈ సినడ్ మన అందరిని ఆహ్వానిస్తుంది.

రెండవ వాటికన్ మహాసభ ద్వారా ఎన్నొ మార్పులకు నాంది పలికింది దాని ప్రతిఫలములలో ఒకటి ఈ సినడ్ పీఠాధిపతుల అందరు పాపుగారితో కలిసి సమావేశం అవుతారు ఎన్నో ఆధ్యాత్మికమిక విషయాలు గూర్చి మాట్లాడుతారు. కాని ఈ సినడ్ ద్వారా పాపుగారు సినడ్ పీఠాధిపతులతో మాత్రమే కాదు కాని దైవప్రజలందరితో కలిసి దేవుని ప్రేషిత కార్యంలో జ్ఞానస్నానం పొందిన, అభిషక్తులు మరియు సాదారణ క్రైస్తవులు. శ్రీసభతో భాగస్వామ్యం కలిగి ఉండాలి. అదే విధంగా పవిత్రాత్మ దృవీకరణ సంస్కరం ద్వారా పవిత్రాత్మ వరలపొంది క్రీస్మతైలముతో అభ్యంగనము పొందడం ద్వారా నూతన శ్రీసభకు క్రీస్తులో భాగస్థులం అవుతున్నాము.

పరిశుద్ధ ఫ్రాన్సీస్ పాపుగారు మనందరిని ఆహ్వానిస్తున్నారు దేవుని సువార్త వ్యాప్తికోసం మరియు క్రీస్తు అడుగుజాడలో నడుస్తూ మన పూర్వీకులు అనుసరించిన సాంప్రదాయలను ఈ ప్రస్తుత సమాజంలోని ప్రజలలో విశ్వాస పునాదులు వేసింది అని ఈ సినడ్ ద్వారా సృజనాత్మకతనైన క్రీస్తు సువార్త బోధించాలి అని పిలుస్తున్నారు. ఫ్రాన్సీస్ గారు Lumen Gentium ద్వారా శ్రీసభలో ప్రతియొక్కరు సువార్త ప్రచారం చేసే సేవకులు అని మరొక సారి గుర్తుచేస్తున్నారు. ఈ సినాడాలిటి అనే మార్గం ద్వారా సజీవ దేవుని వాక్కు దేవుని బిడ్డలకు అందించాలి. దీని కోసం ప్రతి ఒక్కరు సహకారించాలి దైవశాస్త్ర పండితులు, సామాన్య ప్రజలు, గురువులు, మఠవాసులు, వారి యొక్క జీవిత

విధానాల ద్వారా దైవనుభూతిని పొందాలి, ముఖ్యంగా కుటుంబలో యువతియువకులలో నూతన సువార్త బోధన వారికి బోధించాలి, అని ఈ సినడ్ లోని ఒక అంశము.

ఈ ప్రస్తుత సినడ్ కార్యక్రమంలో జరుగుతన్న సమావేశలలో ఏ విధంగా అందరు కలిసి సువార్త బోధిస్తారు? రకరకాల ప్రజలతో సాంప్రదాయలలో ఉన్న వారందరిని పవిత్రాత్మ సహాయంతో ఈ సినడ్ ద్వారా ఎలా అభివృద్ధి చెందుతుంది ? శ్రీసభ ఈ సినడ్ ద్వారా శ్రీసభలో ప్రతి ఒక్కరి మాటలు వింటూ పవిత్రాత్మ సహాకారం ద్వారా మనలో ఎటువంటి రాగద్వేషలు లేకుండా, పక్షపాతం చూడకుండ ఉంటూ ప్రతి ఒక్కరిలో క్రీస్తును చూస్తూ ఒకరితో ఒకరు ఔనత్యమును పంచుకుంటూ, మానవ సంబంధము వృద్ధి చేసుకొని ఒకరి నుండి ఒకరు సహాయ సహాకారము ఇచ్చిపుచ్చుకొవడము ద్వారా ఒకే రాజ్యం స్థాపనకు కృషిచేయాలి. అని పిలుపునిస్తుంది.

## 4. కలిసినడిచే శ్రీసభ సహవాసము, భాగస్వామ్యము మరియు శ్రీసభ ప్రేషిత కార్యము, దివ్యసంస్కారములు

"జ్ఞానస్నానం పొందిన ప్రతి క్రైస్తవుడు శ్రీసభ మరియు సాంఘీక అవసరతలలో భాగస్వామ్యం పంచుకోవడం ద్వారా మన సమాజ మరియు వ్యక్తి గత మార్పులను మన ప్రభువైన క్రీస్తువలే సాదించగలము" అని ఫ్రాన్సిస్ పాపుగారు సర్వమానవాళి సమాజ శ్రేయస్సు కొరకు పాలుపంచుకొవాలి, అని ఆహ్వానం ఇచ్చారు. దినికి అనుగుణంగా 2022 ఏప్రిల్ మాసంలో ప్రారంబింపబడి 2024 అక్టోబర్ వరకు జరిగే కలిసినడిచే శ్రీసభ పీఠాధిపతుల మహాసదస్సును ప్రారంభిస్తు సంబోధించారు.

ఇందులో ముఖ్యముగా ఎంచబడిన అంశములు, "సహవాసము, భాగస్వామ్యము మరియు ప్రేషిత కార్యము." ఇవి దృడంగాను, అంతర్గతంగా సంబందంగలిగిన అంశములు. ఇవి సినడల్ శ్రీసభకు మూల స్తంబములు. ఒక దానిని విడచి మరొకటి వ్యక్తిగతంగా కాకుండ మూడింటిని కలిపి ధ్యానించ వలసి ఉంది.

## 4.1 సహవాసము

దేవుడు తన ప్రజల ఒసగిన నింధన ద్వారా ఆయన పవిత్ర చిత్తంతో, వివిధ జాతుల ప్రజలను ఒకే విశ్వాసంలోనికి చేరుస్తారు. మనము పంచుకునే ఈ సహవాసము యొక్క లోతైన వేరులు త్రియేక దేవుని యొక్క ప్రేమ మరియు ఐక్యతలో ఇమిడి ఉన్నది. పరిశుద్ధాత్మ దేవుని ద్వారా క్రీస్తు ప్రభువు మనలను తండ్రి దేవునితో సఖ్యత మరియు ఒకరితో ఒకరిని ఐక్య పరుస్తారు. మనము పంచుకునే విశ్వాసము మరియు జీవమిచ్చే శ్రీసభ సాంప్రదాయం ద్వారా, దేవుని వాక్యం వినుట వలన ప్రేరణ పొందటం జరిగింది. దేవుని వాక్యమును గ్రహించి, మరియు పిలుపుకు అనుగుణంగా జీవించే ముఖ్యమైన పాత్రను మనం అందరము పోషించాలి.

## 4.2 భాగస్వామ్యము

దేవుని ఒకే ప్రజగా, సామన్య క్రైస్తవులు, మఠవాసులు, అభిషేకితులకు ఇది సంబద్ధతకు పిలుపుగా, గౌరవప్రదంగా ఒక్కరిని ఒకరు వినుటలో నిమగ్నమవ్వాలి. ఇలా వినుట వలన ఇది మనకు పవిత్రాత్మ దేవుని వినే విధంగ అవకాశమును కలిగించి, మన అభిలాషను సహస్రవత్సర సంక్షేమ శ్రీసభవైపు నడిపిస్తుంది. భాగస్వామ్యం అనేది సకల విశ్వాసులందరు అర్హులైన వారిని మరియు వారు పొందిన పరిశుద్ధాత్మ వరలతో ఒకరికి ఒకరు సేవా చేయాలి, అనే సత్యముపై ఆధారపడి ఉంది. కలిసి ప్రయాణించే శ్రీసభలో, సంఘమంతయు, స్వేచ్ఛతో మరియు యదేష్టమైన భిన్న ప్రజలు అందరు ప్రార్థించుటకు, వినుటకు, విశ్లేషించుటకు, సంభాషించుటకు, గ్రహించుటకు మరియు ప్రేషిత కార్యనిర్ణయాలను తీసుకోవాటానికి, దేవుని చిత్తానికి సమన్వయం అయ్యే సలహాలను ఇవ్వడానికి పిలువబడ్డారు. ఈ ప్రయాణంలో ఎవరైతే మేము అందరము వెలివేయ్యబడినవారము అని భావించేవారిని, కలుపుకోవాటానికి యాధార్థమైన ప్రయత్నములు జరగాలి.

సువార్తలో పరిశీలించి చూచినట్లేతే క్రీస్తు ప్రభువు అందరిని సమతా దృష్టితో చూస్తూ మంచి కాపరివలే ఉండటాన్ని గమనిస్తాం. (యోహాను 10:16) క్రీస్తు ప్రభువు, రక్షణ ప్రణాళికలో నేరవేర్చిన ప్రేషిత కార్యంలో ఎవరిని వేరుపరచి

చూడక అందరిని సమానతతో, రక్షణ కార్యం యొక్క ఫలాలను అందరికి అందుబాటులో ఉండులాగున తన ప్రేషిత కార్యమును నెరవేర్చారు. "మానవులందరు నూతన దైవ ప్రజలు" అని ద్వితీయ వాటికన్‌లో చూస్తున్నాం. దీనికి అనుగుణంగానే మన ఫ్రాన్సిస్ పాపుగారు ఈ సినడల్ కార్యక్రమంలో అందరిని భాగస్వాములుగ చేసి ఎటువంటి తారతమ్యం లేక అందరిని సహ భాగస్వాములుగ నూతన నాంది పలికారు. జ్ఞానస్నానం పొందిన ప్రతి విశ్వాసి సజీవ దేవుని ప్రజల స్వరముగాను వారు పొందుకున పిలుపు, భాగస్వామ్యం, ప్రస్తుత సమాజ పరిస్థితులను చక్కదిద్దేవానిగ జీవించుటకు పిలుపునిచ్చారు. "లోక శ్రేయస్సు, శ్రీసభ శ్రేయస్సు, మానవ దుఃఖం" శ్రీసభ దుఃఖం (జి.యస్. 1). ఇందువలన మనమందరము కుల, మత, వర్గ బేధలకు అతీతంగ కలిసినడుస్తూ సహవాసము, భాగస్వామ్యము, ప్రేషితకార్యముల ద్వారా సత్యమును, మంచిని గ్రహిస్తూ బలహీనులను బలపరచవలెను.

## 4.3 ప్రేషిత కార్యం

సువార్త ప్రభోదానికే శ్రీసభ తన మనుగడను సాగిస్తుంది. మనము ఎప్పుడు కూడ మన పరిదిలో ఉండవలెను. మన ప్రేషిత కార్యం అనేది మానవ జాతి అనే వసుధైక కుటుంబం నడుమ దేవుని ప్రేమకు సాక్షులుగా ఉండట, వారితో కలిసి ప్రయాణించే క్రమమున సువార్త ప్రచార పరిమణామును లోతుగా కలిగి ఉంది. సువిశేషానికి సాక్షిగా, ముఖ్యంగా ఆధ్యాత్మిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ, భౌగొళిక, మరియు ప్రపంచ నలుమూలల జీవించే వారితో ఎక్కువగ కలసివుండే విధంగా శ్రీసభ ప్రోద్భలం చేస్తుంది. ఈ విధంగా ఈ కలిసి ప్రయానించేయుట, అనునది రాబోయే దేవుని రాజ్యానికి సేవ చేస్తు, ఇంకా ఎక్కువగా ఫలవంతంగా శ్రీసభ, ఈ ప్రపంచంలో తన ప్రేషిత కార్యన్ని నిర్వర్తించటానికి ఇది ఇక మార్గం.

## 5. వ్యక్తిని పవిత్రపరచడంలో దివ్య సంస్కారాల పాత్ర

దివ్య సంస్కారాలను జరిపించుకొనుట కంటే ఆనంద దాయకముగా కోనియాడాలి. మనలను రక్షణ వైపు నడిపించడానికి దివ్య సంస్కారాలు క్రీస్తు

చేత స్థాపింపబడ్డాయి. దివ్య సంస్కారాలు స్థాపనలో రెండు ముఖ్య ఉద్దేశాలు మిళితమై ఉన్నాయి : మొదటిది క్రైస్తవ మతాను సారంగా దైవారాధనలో మానవుని దృఢపరచడానికి. రెండవది పాపానికి ఫలితముగా వచ్చే పరిస్థితులను దీటుగా ఎదుర్కొనటకు పరిష్కారము. అత్యంత గొప్ప శ్రీసభ వేద పండితుడైన పునీత థామస్ అక్వినాసు గారు, “దివ్య సంస్కారం శ్రీసభ అనుగ్రహానికి కారకమయ్యే ఒక సూచిన” అని అన్నారు. ఎందుకంటే అది మన మధ్యలో దేవుని ఉనికిని తెలిపే ఒక సూచిక కాబట్టి, రోమీయ కతోలిక శ్రీసభలో ఏడు పవిత్ర దివ్య సంస్కారాలు ఉన్నాయి. అవి దేవుని అనుగ్రహానికి మాధ్యమాలుగా ఉన్నాయి. ప్రతి దివ్య సంస్కారము ఒక్కొక్క బాహ్యాపరమైన కనిపించే సజ్ఞలతో చేయబడి, కనిపించని ఆధ్యాత్మిక కృపావర సంపదను కలిగి ఉంది. అందులో కొన్ని సంస్కారాలు ఒక్కసారి మాత్రమే ఇవ్వబడతాయి విశ్వాసులు పవిత్రతను విశ్వాసాన్ని పెంపొందించడంలో అన్నిటిలో క్రియాశీలకంగా పాలుపంచుకోవాలి. ఒక్కసారి మాత్రమే ఇవ్వబడే దివ్య సంస్కారములో మొట్టమొదటిది జ్ఞానస్నానము. జ్ఞానస్నానము ద్వారా వ్యక్తులు శ్రీసభలో భాగస్తులు అవుతారు అందుకే జ్ఞానస్నానము మిగతా సంస్కారాలకు ద్వారము. ఈ కారణం చేతనే జ్ఞానస్నానం యొక్క స్వభావము ముఖ్య పాత్ర పోషిస్తుంది. అపోస్తుల కార్యములలో రాహనార్ భద్రమైన అభ్యగనమునకు మూలాలను కనుగొన్నాడు. ఆ గ్రంథంలో అపోస్తలుల హస్త నిక్షేపణం ద్వారా ఆత్మ కుమ్మరించబడిందని చెప్పబడింది. ప్రపంచంలో అపోస్తలిక పరిశుద్ధ కార్యాన్ని నెరవేర్చుడానికి భద్రమైన అభ్యంగరం ముఖ్యపాత్ర పోషిస్తుంది.

క్రీస్తు శరీరం నిజస్వరూపం. అందుకే దివ్యబలిపూజ శ్రీసభలో అత్యంత ప్రాముఖ్యమైనది. దివ్యసత్ప్రసాదము క్రీస్తు ప్రభువుని దివ్య శరీరంలో భాగస్తులను చేస్తుంది. ఎందుకంటే రక్షకుడు తన నిజ శరీరాన్ని శ్రీసభలో విడిచిపెట్టారు. ఆ విధంగా క్రైస్తవులు అందరూ ఏకత్వంలో జీవిచాలని కోరుకున్నాడు. పునీత తొమాస్ అక్వినాసు గారు దివ్యసత్ప్రసాదాన్ని శ్రీసభ ఐక్యత దివ్య సంస్కారంగా పరిగణించారు. అని కారల్ రాహనర్ చెప్పారు. శ్రీసభ సభ్యులందరి దివ్య సంస్కారాల వరాలతో నింపుతుంది.

పాప సంకీర్తనం క్రీస్తులో జీవితాన్ని పునఃరుద్ధరించే దివ్య సంస్కారం. రాహనర్ ప్రకారం గురువు శ్రీసభ అధికారిక వ్యక్తి, అన్న మాటకు బైబిల్ పరంగా అధికారికంగా చూపిస్తూ ఉన్నాడు. మత్తయి శుభవార్త 16వ అధ్యాయం 18వ వచనం అక్కడ ఏసుప్రభువు అపోస్తులను అధికారికంగా పాపాలను మన్నించడానికి పంపిస్తున్నారు. దేవుని దయ ఆయన ప్రేమ ఈ పాప సంకీర్తన సంస్కారంలో ఉదితమవుతుంది.

గురు పట్టాభిషేకం వ్యక్తిగత పవిత్రతకు, పవిత్రతను పెంచుతూ అపోస్తులిక వారసత్వాన్ని కొనసాగించేందుకు ఉపయోగపడే ఒక దివ్య సంస్కారం. పవిత్రత గురుత్వ జీవితానికి ముఖ్య అవసరమైనది. ఈ పవిత్రత విశ్వాస సత్యానికి సాక్షిగా ఉంటూ ఉంది.

పునీత పౌలుగారి మాటలలో ఈ విధంగా చెబుతున్నారు వివాహ అంతస్తును గొప్పగా పొగుడుతూ ఉన్నారు. వివాహ జీవితం దేవునికి శ్రీసభకు మధ్య ఉన్న ప్రేమ బంధానికి చిహ్నముగా ఉంది. అందుకే అది వరాలను అనుగ్రహిస్తుంది. రాహనర్ ప్రకారంగా దేవుని రెండవ ఆగమనం శ్రీసభకు ముఖ్య అంశాలలో ఒకటి. కాబట్టి రోగుల అభ్యంగన సంస్కారం మరణాన్ని సులభతరం చేసే ఒక ప్రార్థనగా చూడకూడదు. మనందరినీ ఈ సంస్కారం రాబోయే క్రీస్తుతో జీవితానికి సిద్ధపరుస్తుంది. రాహనర్ రాసిన “ద చర్చ్ అండ్ సాక్రమెట్స్” (శ్రీసభ మరియు దివ్యసంస్కారములు) అనే పుస్తకం వేదాంత పరంగా దివ్య సంస్కారాలను విశదీకరిస్తుంది. దివ్య సంస్కారాల గురించి ఉండే సందేహాలను ఈ పుస్తకం తీరుస్తుంది. కథోలిక శ్రీసభ మతకర్మలను దేవుని అదృశ్య కృపను అందించే కనిపించే సంకేతాలుగా ఎందుకు పరిగణిస్తుంది అనే దానికి ఇది తార్కాణ వివరణ ఇస్తుంది. అతను శ్రీసభను ప్రాథమిక మతకర్మగా మరియు అన్ని మతకర్మలకు మూలంగా అందజేస్తాడు. చర్చి అనేది దయకు కారణమయ్యే సంకేతం ఎందుకంటే ఇది మన మధ్య దేవుని ఉనికికి సంకేతం మరియు చిహ్నం.

జూన్ 29,2022వ సంవత్సరంలో ఫ్రాన్సిస్ పాపుగారు "On the liturgical formation of the people of God" అనే అధికారిక పత్రాన్ని విడుదల చేశారు ఆ పత్రం మహాసభలో పెద్దలు చెప్పిన మతపరమైన విధానాలకు

మేము ఎదురు తిరగలేము అని బెనెడిక్ట్ పాపుగారి మాట ఉపయోగించారు ఈ విధంగా పాపుగారు sacrosanctum concillium లో మొదట చెప్పబడిన మాటలకు నూతన ఒరవడిని దిద్దారు.

## 6. కలిసి పయనించే శ్రీసభ : శ్రీసభ ఉద్దేశ్యం : ఫ్రాన్సిస్ పాపుగారు

సినడ్ సన్నాహక పత్రం ప్రకారం ఫ్రాన్సిస్ పాపుగారు శ్రీసభను దాని జీవితానికి మరియు పేషిత కార్యమునకు అవసరమైన ఇతివృత్తాన్ని ప్రతిబింబించమని ఆహ్వానించారు. ఈ మూడవ సహస్రబ్ది శ్రీసభ నుండి దేవుడు ఖచ్చితంగా కలిసి పయనించే భాగాన్ని ఆశిస్తున్నారు. వాటికన్ 2 ప్రతిపాదించిన శ్రీసభ పునరుద్ధరణ నేపథ్యంలో సాగే ఈ ప్రయాణం ఒక బహుమతి మరియు భాధ్యత, పని, రెండూ కలిసి ప్రయాణించడం ద్వారా, చేసిన ప్రయాణంలో కలిసి ప్రతిబింబించడం ద్వారా, శ్రీసభ తన అనుభవాలను నేర్చుకోగలుగుతుంది, ఈ ప్రక్రియలు తనను తాను ప్రేషితకార్యం ద్వారా భాగస్వామ్యాన్ని సాధించడానికి సహవాసములో జీవించడానికి సహాయపడతాయి. మనం కలిసి ప్రయాణం చేయడం నిజానికి ఒక యాత్రికుడు మరియు దేవుని వేదపరిచారకునిగా ప్రజలుగా శ్రీసభ యొక్క స్వభావాన్ని అత్యంత ప్రభావవంతంగా అమలు చేస్తుంది మరియు వ్యక్తపరుస్తుంది. కలిసి పయనించడానికి సిద్ధమయ్యే ప్రక్రియ అపూర్వమైనది ఎందుకంటే ఇది కేవలం పీఠాధిపతులను మాత్రమే కాకుండా, మేత్రాసన మరియు ప్రాంతీయ స్థాయిలలోని శ్రీసభ సభ్యులను వ్యక్తిగతముగా వినవలసి ఉంటుంది. మామూలు అవరోహణ (టాప్–డౌన్) విధానం కాకుండా మనం చూస్తున్నది ఆరోహణ విధానం. ఇది మరింత కలుపుకొనే, భాగస్వామ్యమైనది.

మనము అందరము రెండవ వాటిన్ చాయలలో నడుస్తున్నాము అని ఇది ఇకపై కొనసాగించబడే ప్రక్రియ అని జ్ఞానపకపరచుకోవాలి. యాత్రిక శ్రీసభగా ఉన్న, క్రీస్తు అనుచరులమైన మనము క్రీస్తుని ప్రేషిత కార్యములో భాగస్తులమై రాజు, యాజకుడు, ప్రవక్తగా భాగసామ్యం పంచుకుంటున్నాం. ఈ ప్రస్తుత పరిస్థితులలో ప్రాంతియ, రాష్ట్రయ, జాతీయ, అంతార్జాతీయ స్థాయిలో అందరము కలిసి ఏకఅభిప్రాయముతో పనిచేస్తూ సహవాసము,

భాగస్వామ్యము మరియు ప్రేషిత కార్యము అనగా కేవలం పరిపాలించడం కాదు అని కలిసి ప్రయాణించడం మరియు కలిసి పనిచేయడం అని జ్ఞాపకము ఉంచుకోవాలి.

ఇది కేవలం ఒక ప్రక్రియ వలె మాత్రమే కాక ఇది ఒక ఫలితంగా చవిచూడాలి, సినడ్ 2024 అనేది కేవలం నూతన అధికార పత్రాలతో వచ్చే, ఉత్తేజం మరియు ప్రేరేపణ ఇచ్చే మరలా మరచిపోయే ప్రక్రియ కాదు అని గ్రహిస్తూ భావితరాల వారికి రెండవ వాటికన్ మహాఆశయాలను ఆచరణలోనికి తెచ్చే నూత్నీకరించబడిన శ్రీసభను అందించగలగాలి.

## 7. కలసి నడిచే విధానమే : శ్రీసభ ముందుబాట

ప్రతి సంస్థకు భవిష్యత్ ప్రణాళికలుంటాయి. అదే విధంగా తల్లి శ్రీసభలో కూడ ఈ ప్రణాళికలు ఉన్నాయి. అధికారిక శ్రీసభలో ఏకగ్రీవంగా పెత్తనం చలాయించడం కాక, అందరితో కలిసి నిర్ణయం తీసుకొని ఏకతాటిపై కలిసి నడిచే ప్రక్రియయే ఈ "సినడాలిటి".

## 8. సినడాలిటి – శ్రీసభ సహవాసమునకు సూచిక

రెండవ వాటికన్ అధికార పత్రమైన "లోకానికి వెలుగు శ్రీసభ" (Lumen Gentium) ద్వారా శ్రీసభ సహవాసము మరియు భాగస్వామ్యం గురించి వివరంగా తెలియజేస్తున్నది. మొదటి అధ్యాంలో శ్రీసభ నిగూఢతత్వం, రెండవదిగా, దైవప్రజలు, మూడవదిగా శ్రీసభ వ్యవస్థలో స్థాయి బేధాలను వివరిస్తూ, శ్రీసభ సేవలు అందించునదిగానూ, అట్లే దేవుని రక్షణ ప్రణాళిక శ్రీసభ ద్వారా కేవలము ప్రక్రియ వలే మాత్రమే కాక, ఫలితంగా కూడా చూపట్టుచున్నది.

సర్వ శ్రీసభ ఒక కర్త, అట్లే శ్రీసభలోని వ్యక్తులందరూ వ్యక్తిగతంగా తాము అందరితో సహవాసం కలిగిన కార్యకర్తలు వలే వర్తించవలసి మరియు ప్రయాణించవలసి వున్నది. సర్వమానవాళి శ్రేయస్సు కొరకు, పరిశుద్ధాత్మ సహవాసములో ప్రతి ఒక్కరు వారికి అప్పగించబడిన భాధ్యతలు క్రీస్తు యాజకత్వంలో పొందుకున్న భాగస్వామ్యంలో నెరవేర్చవలసివున్నది.

రెండవ వాటికన్ ఛాయలలో పరిశుద్ధ పాపుగారు శ్రీసభను "Invented Pyramid" తలక్రిందుల (త్రిభుజముల) పిరమిడ్‌గా సంభోదిస్తూ, అపోస్తులుల వారసత్వం పొందుకున్న పీఠాధిపతులు దైవ ప్రజలను పాలించున్నప్పటికీ వారు కేవలము సేవకులు మాత్రమేనని, దైవప్రజలు శ్రీసభలో ఉన్నత అంతస్తులోవున్నారు అని, సేవకుడు అనే పదానికి మూల అర్థం ఇచ్చే విధం అభిషక్తులు అయిన దైవ సేవకులు వుండాలని వ్యక్తీకరించారు.

## 9.1. సమతుల్య సంఘీభావం : ఉమ్మడి శ్రీసభ v/s ఉమ్మడి శ్రీసభ నిర్మాణం

కలిసినడిచే శ్రీసభ మరియు ఉమ్మడి శ్రీసభ మధ్య గుర్తించదగిన వ్యత్యాసం ఉంది. సినడాలిలిటీ అనేది విశ్వశ్రీసభ పీఠాధిపతుల సమ్మేళంనకు పిలుపునిచ్చేది. ఉమ్మడి శ్రీసభ పవిత్రాత్మ ప్రేరణచే ఏర్పాటు చేయబడిన నిర్మాణం. అది శ్రీసభ పనితత్వమునకు సంపూర్ణ అర్థాన్నిచ్చే అంశంగా నెలకొల్పబడినది.

ఫ్రాన్సిస్ పాపుగారి యొక్క ఈ ప్రయత్నం ఒక ప్రణాళిక పూర్వక నిర్మాణాన్ని సృష్టించడం కాదు, కాని శ్రీసభను మరియు ప్రజలందరిని దేవుని ఆత్మతో నడిపించడం. ఫ్రాన్సిస్ పాపుగారు జర్మనీ దేశ ప్రజలకు వ్రాసిన లేఖలో (2019) "పరిశుద్ధాత్మ మార్గదర్శంలో ఉమ్మడిగా పయనించే అంశం" గురించి వ్యాఖ్యానించారు. అనగా శ్రీసభ మొత్తం ఉమ్మడిగా పవిత్రాత్మ వెలుగులో మరియు ఆయన సహవాసంలో పయనించడం, అలాగే మిలాన్ ప్రజలతో (మార్చి 2017), "దేవుడు మానవాళి ప్రణాళికకు అతీతంగా సాధారణ ప్రజలతో, తిరస్కరింపబడిన ప్రజలతో తనను తాను వ్యక్త పరచుకుంటారు. అని తెలియజేశారు.

## 9.2. ప్రతి ఒక్కరి తీరు ఆలకించబడుతుంది

సార్వత్రిక శ్రీసభలో ప్రతిపాదిత 'సినడ్' గురించి ప్రస్తావించడం/ సంభాషించడం యొక్క ముఖ్యలక్ష్యం తిరుసభలో విశ్వాస భావాన్ని పునఃరుద్ధరించడం మరియు మారుతున్న ప్రస్తుత సామాజిక పరిస్థిలకనుగుణంగా వర్గ బేధాలు లేకుండా అందరు కలిసి పయనించే ఒక నూతన (సాధారణ) మార్గాన్ని కనుక్కోవడం (Syn + odos = with + way = the way). కలిసి

పయనించడం అనేది ఒకరితో ఒకరు ఐక్యంగా జీవించుటకు దారి తీస్తుంది. ఐక్యంగా జీవించడం అంటే, ఒక విషయార్ధమై (ఉమ్మడి నిర్ణయమే సత్యం కాదు). అధిక సంఖ్యాకులైన ప్రజల ఏకాభిప్రాయంతో ముందుకు సాగడం కాదు. కాని ప్రతి ఒక్కరి స్వరాన్ని ఆలకిచడంలోను ఐక్యత దాగివుంది. మరి ముఖ్యముగా కొందరి ఏకాభిప్రాయాలకు వ్యతిరేకించే సలహాలను కూడ పరిగణలోనికి తీసుకోవాలి.

యేసేపును హత్య చేయుటకు 10 మంది అన్నలు కుట్రపన్నిన కూడ రూబేను మాత్రమే హత్యను ఆపగలిగాడు. రాజ్యం మొత్తం సూసన్నను దోషిగ పరిగణించిన ఒక్కడైన దానియేలు మాత్రమే వాస్తవాన్ని తెలియజేసి ఆమె నిర్దోషి అని ప్రజలకు కనువిప్పు కలుగజేశాడు. బెనెడిక్ట్ సభ నిబంధనల యొక్క 3వ అధ్యాయంలో ఈ విధంగా సూచిస్తుంది. మనం ఇప్పుడు అందరిని ఎందుకు ఆహ్వానించాలి, ఆలకించాలని అనుటకు వెనక దాగివున్న సత్యం ఏమిటంటే 'ఏది మంచిది' అని తలచు దేవుడు చిన్నవారిని (అల్పులకు, సాధారణ ప్రజలకు) వెల్లడి చేస్తుంటాడు. ఈ స్ఫూర్తిలోనే శ్రీసభలో జరుగు ప్రతి చర్యలోను (సమావేశం) తారతమ్యాలు లేకుండా ప్రతి స్వరాన్ని పరిగణించాలి. ఇది పవిత్రాత్మ యొక్క మార్గదర్శకత్వానికి మరియు నిష్కపట హృదయానికి సూచికగా ఉంటుంది.

## 9.3. సినడాలిటి : వ్యామోహం కాదు

సినిడాలిటి ప్రాథమికంగా శ్రీసభ యొక్క స్వభావాన్ని, దాని ఆకృతిని, దాని శైలిని, మరియు దాని లక్ష్యాన్ని వ్యక్తపరుస్తుందని ఫ్రాన్సిస్ పాపుగారు తెలిపారు. మేము ఉమ్మడి శ్రీసభ గురించి మాట్లాడుతున్నాము. కానీ కేవలం దానిని ఒక శీర్షికగా పరిగణించకూడదు, మరిముఖ్యముగా దానికి ప్రత్యామ్నయం కలిగించే ధోరణిలో మన ఆలోచనలు ఉండకూడదు. అని ఫ్రాన్సిస్ పాపుగారు భావించారు. 84 ఏళ్ళ వయసు గల పాపుగారు ఇది తన వ్యక్తిగత ఆలోచనల ఆధారంగా కాకుండా అపోస్తుల చట్టాలపై ఆధారపడిన అభిప్రాయమని తెలియజేశారు. దీనిని మత సంప్రదాయాలతో కూడిన ఒక గొప్ప శాస్త్రంగా భావించాలని పేర్కొన్నారు. నూతన నిబంధనలో భాగమైన

అపోస్తుల కార్యములు, శ్రీసభ ప్రారంభ చరిత్రను (ఆదిమ క్రైస్తవులు) గురించి వివరిస్తాయి. అదే విధంగా ఈ సినడల్ ప్రక్రియ ఒక నూతన నాంది అని భావించాలి.

## 9.4. సినడాలిటి : ప్రతి ఒక్కరిని కలిగియుంటుంది

సినడాలిటి అనేది గ్రీకు పదం సినోడస్ నుండి వచ్చింది. దీని అర్థం కలసి ప్రయాణించడం. దీనిని ఫ్రాన్సిసు పాపుగారు రెండు విధాలుగా వివరించారు.

1. సినడాలిటి అనేది ప్రతి ఒక్కరిని కలిగివుంటుంది. ప్రతి ఒక్కరికి విలువనిస్తుంది. ఎవరిని కూడా అదనపు వ్యక్తిగ పరిగణించలేము అని ఫ్రాన్సిస్ పాపుగారు చాలాసార్లు నొక్కి చెప్పారు.
2. సినడాలి అనేది 'కలిసి పయనించడం' సామాజిక కాలానుగుణ పరిస్థితులకు అనుగుణంగా శ్రీసభ స్పందించాలి అలా స్పందించకపోవడం శ్రీసభకు మంచి పరిస్థితి కాదు అని ఆయన వెల్లడించారు. ఈ నూతనత్వానికి నాంది పరిశుద్ధాత్మ ప్రేరణే అనుగ్రహించాలి, విధేయులై ముందుకు సాగాలి. అపోస్తుల కార్యములలో ప్రస్తావించబడిన పునీత పేతురు, పౌలుగార్ల కథాంశమును ఈ విధంగా వివరించారు. వీరిరువురికి విభిన్నమైన దైవ దర్శనములు కలిగాయి. వారు చేస్తున్న కార్యములు (దేవుని వాక్కును ప్రకటించడం) వల్ల వారు ప్రమాదంలోనికి నెట్టివేయబడతారని ఆత్మ ప్రేరణచే వారు గ్రహించినను వెనుకడుగు వేయక, దేవుని వాక్యమును ప్రకటించుటకు ముందుకు సాగారు.

మరో విధంగా చెప్పాలంటే ఆత్మప్రేరణ వారికి ప్రశ్నించే ధైర్యమును, మనస్సులను మార్చుకొనుటకును, మరియు తప్పులను చేయడం, వాటి నుండి నేర్చుకోవడం మరియు కష్టాలను ఎదిరించి జీవించే శక్తిని పొందుకున్నారు. గతంలో కూరుకొని పోవుట కంటె ఇది మంచిది అని ఫ్రాన్సిస్ పాపుగారు అన్నారు. ఎందుకంటే నీరు ప్రవహించకుండా స్థిరంగా ఒక చోటవుంటే నీరు కలుషితం అవుతుంది. మరియు కుళ్ళిన (చెడు) వాసనను కలిగివుంటుంది, అలాగే శ్రీసభ కూడా సామాజికి పరిస్థితుల అనుగుణంగా స్పందించకపోతే

శ్రీసభ కూడా కలుషితమయి అది కాలానుగుణంగా నశించిపోతుంది. అని ఫ్రాన్సిస్ పాపుగారు హెచ్చరించారు. అలా నశించపోకుండా ఉండుటకు మనమందరం కలిసి పయనించాలి కలసి పయనించుటకు ఎదురుయ్యే అపనమ్మకాలు, అధిగమించి నూతన నాందికై ముందుకు సాగాలి. అన్యస్తుడు అయిన శతాధిపతి కొర్నెలియాసును పేతురు కలుసుకున్న కధనం ద్వారా వర్ణింపబడవలసినది ఏమిటంటే, క్రైస్తవులను ఎల్లప్పుడూ మానవీయంగా, మానవ విలువలను పెంపొందించే విధంగా ఉండాలి మరియు ఒకరిపట్ల ఒకరు తారతమ్యాలు ప్రదర్శించకుండా సహోదర భావం కలిగి జీవించాలి అని ఫ్రాన్సిస్ పాపుగారు పిలుపునిచ్చారు.

## 9.5.సినడాలిటి మతాధికారులకు వ్యతిరేకం

శ్రీసభలో వున్న దుర్గుణమైన వాటిలో ఈ వక్ర బుద్ధి కూడా ఒకటి ఈ గుణం పీఠాధిపతులను, గురువులను, ప్రజలనుండి వేరుచేస్తుందా? అని మన పాపుగారు పేర్కొన్నారు. నాయకులు మరియు ఆధీనంలో వున్నవారి మధ్య, బోధించే వారికి మరియు నేర్చుకోవలసిన వారికి మధ్య కఠినంగా గుర్తించబడిన శ్రీసభ యొక్క ప్రతిష్టను అధిగమించడానికి ఇప్పటికి చాలా సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని పాపుగారు విలపించారు. శ్రీసభ యొక్క విశిష్టిత భోధించే వారి మధ్య ,నాయకులు మరియు వారి ఆధీనంలో వున్నవారి మధ్య కఠినంగా వేరుచేస్తుంది. దేవుడు వారి స్థానాలను తిప్పికొట్టడానికి ఇష్టపడతాడని మర్చిపోతున్నారు అని వెల్లడించారు. అదే విధంగా దేవుని విషయాలలో, మేము వ్యత్యాసం చూపలేము అని హెచ్చరించారు. మేము స్వచ్ఛమైన వారము, ఎంపిక అయిన వారము. మేము అన్ని తెలిసి ఈ ఉద్యమానికి చెందిన వాళ్ళం. "శ్రీసభ" అనగా "అందరూ కలిసి వుండుట" అని పాపుగారు పునరుద్ఘాటించారు.

## 9.6. సినడాలిటి అనేది విచారణ కాదు

సినడాలిటి అనేది "తోటివారి మాటలను వినగలిగే చైతన్యం. ఇక్కడ ప్రతి ఒక్కరు, మత సభ్యులు ఒకరినొకరు, ప్రజలు/విశ్వాసులు ఒకరికోకరు అని ఈ విధంగా చెబుతూ, హెచ్చరిస్తూ ఈ సినడాలిటి అనేది అభిప్రాయాలను సేకరించడం/పరిగణలోకి తీసుకురావడం కాదు. దానికి బదులు పరిశుద్ధాత్మను

వినడంలో మరియు ఆత్మయొక్క ఉనికిని తెలుసుకోవడంలో చేసేటటువంటి ప్రయత్నం అని చెప్పారు.

శ్రీసభ శాసనసభ కాదు. ఈ వెలుగు రీత్యా శ్రీసభ అనేది శాసనసభకు సమానం అని భావించడం తప్పు అని పాపుగారు ప్రస్తావించారు.

## 9.7. అడ్డంకులు మరియు అవకాశాల వల్ల కలిగే పరిణామాలు ఏమిటి?

అక్టోబర్ 9,2021 ఫ్రాన్సిస్ పాపుగారు కలిసినడిచే ప్రయాణానికి ఆటంకం కలిగించే కొన్ని ప్రమాదాలను జాబితా చేశారు.

1. ఫార్మాలిజం
2. మేధోవాదం, (వాస్తవం / నిజం)
3. సంతృప్తి వైఖరి.

మేము ఎప్పుడూ ఈ విధంగానే చేశాము. కాని మరో ప్రక్క ఫ్రాన్సిస్ పాపుగారు ఇది ఒక గొప్ప అవకాశం అని అంటున్నారు.

1. అప్పుడప్పుడు కాకుండా నిర్మాణాత్మకంగా సినడల్ శ్రీసభ వైపువెళ్ళడం.
2. మన రోజువారి దినచర్య నుండి బయటపడటానికి మరియు మత సంబంధమైన ఆందోళనల నుండి విరామం పొంది, వినే ప్రజలుగా / శ్రీసభగా మారాలి.
3. శ్రీసభకు సకుటుంబమైన శ్రీసభగా వుండటం దగ్గరగా వుండటం, సమానంగా వుండాలి అని రోమన్ క్యురియాకు ఫ్రాన్సిస్ పాపుగారు వ్రాసారు. పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారు చరిత్రలో నూతన జ్ఞానం మరియు క్రొత్తదననానికి సంబంధించిన చారిత్రక అవసరాలను లక్ష్యంగా చేసుకున్నారు. ప్రపంచ స్పృహ, మరియు ఆ ప్రపంచంలో దాని పని తీరును అమలు చేయడం, చేపట్టడం ద్వితీయ వాటికన్ మహా సభ యొక్క ఆదేశం ఫ్రాన్సిస్ పాపుగారు తన తోటి పీఠాధిపతులను కలిసి వచ్చి పని చేయాలని సవాలు విసిరారు. శ్రీసభ మొత్తం ఏకరీతిగా కలిసి Neo-Scholastee వర్గాల అను ఇనుప సంకెళ్ళ నుండి Beurocrates ఆలోచన మరియు నియమ ఆధారిత తీర్పుల నుండి విముక్తి పొందాలి

అని సవాలు చేశారు. నూతన ఆలోచన చర్యలను సువార్తలో పునరుద్ధరించాలి అని ఆహ్వానిస్తున్నారు. విశ్వాసం యొక్క జీవన సంప్రదాయంలో కలిసి వుండేందుకు నూతన దశగా మారాలనే ఉద్దేశ్యంతో మన పరిశుద్ధ పాపుగారు ఈ నూతన విదానమును ప్రవేశపెట్టారు.

అంతేకాని అనారోగ్యకరంగాను, నిర్భందించడం మరియు అంటి పెట్టుకొనివున్న తన స్వంత భద్రత కలిగిన శ్రీసభ కంటే, గాయాల పాలు అయిన, మురికిగాను, భాదపడుతున్న శ్రీసభను అయిన ఇష్టపడతాను, అని అన్నారు ఎందుకంటే అది వీధి బారిన పడింది. మరల, ఆవేశాలు మరియు వివిధ ప్రక్రియలు కార్య సాధనంగా శ్రీసభవుండటం నేను కోరుకోవడం లేదు.

"దారి తప్పుతుందనే భయం కంటే, మనకు తప్పుడు భద్రతా భావాన్ని కలిగించే నిర్మాణం లోపల నుండి, మనల్ని కఠినమైన న్యాయమూర్తులుగా చేసే నియమాల నుండి, మనకు సురక్షితంగా అనిపించే అలవాట్లు నుండి కదిలించబడతామని నా ఆశ." తన చెంతకు వచ్చిన ప్రజల అవసరతలను / ఆకలిని గుర్తించి వారికి తినుటకు ఏమైన ఇవ్వండి. అని తన శిష్యులకు ఆదేశించాడు క్రీస్తు. ఆ విధంగా శ్రీసభ క్రీస్తును పోలి జీవించుటకు ప్రజల అవసరతలకు అనుగుణంగా కదిలింపబడాలి అని ఫ్రాన్సిస్ పాపుగారు తెలియజేస్తున్నారు.

## 9.8. ప్రేషితకార్యంకు శ్రీసభలో కలిసి పయనించుట

శ్రీసభ సమైక్యతలో మన పరిధులను విస్తృతం చేసుకోవాల్సిన అవసరం వుంది. పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారు రోమన్ కథోలికులకు ప్రేషితకార్యం అనేది కేవలం "సెన్సస్ ఫిదే" జనాభా లెక్కలకు మాత్రమే కాదు. వారు "దేవుని ప్రజలు" అంటే పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడిన ఆత్మ దృష్టిని కలిగి వున్న వాటిని వినే విషయం అని చెప్పారు. అవి ఊహించని ప్రదేశాలలో అవతరించిన అన్ని ప్రస్తుత సంస్థలు కూడా ఇది వింటుందని ఆయన అన్నారు. "పరిశుద్ధాత్మ యొక్క స్వేచ్ఛకు సరిహద్దులు లేవు. మరియు (ఆత్మ యొక్క కదలిక) కలిగి ఉండదు అని పాపుగారు నొక్కివక్కానించి చెప్పారు. అందుకే

దేవాలయాలకు (చర్చి) శ్రీసభకు దూరంగా అనిపించేవారు లేవనెత్తే ప్రశ్నలను మనం కూడా వినాలని ఆయన అన్నారు.

## 9.9. పీఠాధిపతుల సమాక్య మరియు దేవుని ప్రజలకు కూడ బాధ్యత ఎక్కువగా ఉంది

పీఠాధిపతుల సమైక్యతలో సహవాసము, భాగస్వామ్యము, ప్రేషిత కార్యము అను అంశాలను పరిగణించుటకు పిలుపునిచ్చారు. అన్నింటిలో మొదటిది సమావేశం సభ్యత్వం మరియు ఎన్నిక, హక్కులకు సవరణలు ఉండాలి. ఇది కేవలం గృహస్థ క్రైస్తవుల సమావేశం కాదని సంఘ పేరుతోనే మార్పు కూడా అవసరం కావచ్చు. ఇది గత కొన్ని దశాబ్ధాలుగా నేపథ్యంలో మిగిలివున్న ప్రశ్నను తెరుస్తుంది. మరియు కతోలిక పండితులు మరియు గురువులతో నిజమైన నిషిద్ధం ఏర్పడింది. సమైక్యత కీలకపాత్ర పోషిస్తున్న చర్చలలో (జనరల్) సాధారణ సభల యొక్క స్థానం ఏమిటి? ఒక రకంగా చెప్పాలంటే, 2014 నుండి వివిధ సమైక్యత సమావేశాలు చర్చించిన అంశాలు మరియు వాటికి సంబందించి పాపుగారు తీసుకున్న నిర్ణయాలు సార్వత్రిక స్వభావన్ని బట్టి మేము ఇప్పటికే తదుపరి అంశాలను అనుభవిస్తున్నాము. కానీ సాధారణ సభల యొక్క అసలు సమావేశం ఇప్పటికి వెనకనబడి ఉంది. ఇది చాలా వరకు సమావేశం యొక్క జ్ఞాపకశక్తికి కారణంగా ఉంది. ఈ విశ్వశ్రీసభలో సమైఖ్య సమావేశాలు ద్వితీయ వాటికన్ మహాసభ గురించి మరియు గత సమావేశాలలో నిర్వహించిన, భవిష్యత్ సమావేశాలు నిర్వహించే అవకాశం గురించి మనం మాట్లాడే విధానాన్ని సంస్కరణ ప్రక్రియగా చేస్తూనే ఉన్నాయి.

## 9.10. తృతీయ వాటికన్ మహసభ సమయామా?

ఒక వైపు "తృతీయ వాటికన్ మహసభ ఆలోచనను వ్యతిరేకించేవారు శ్రీసభ కోసం వేరొక వైపు సభను అకాలమని వాదిస్తున్నారు, కాని ద్వితీయ వాటికన్ యొక్క బోధనలను ఇప్పుడిప్పుడే "జీర్ణించుకుంటున్నారు". అది నిజం శ్రీసభ ఇప్పటికి గత సమావేశం యొక్క బోధనలను అమలు చేయడంలో పని చేస్తుందా? ప్రపంచంలోని కొన్ని సమస్యలలో, ద్వితీయ వాటికన్ మహాసభ

ఊహించిన దాని కంటే పరిస్థితి అభివృద్ధి చెందింది. మతపరమైన క్రమశిక్షణలో మార్పు పరంగా శ్రీసభ అవసరంతో పోలిస్తే సామరస్య బోధనలు తక్కువగా ఉంటాయి. అయినప్పటికీ, ప్రపంచంలోని ఇతర ప్రాంతంలో, నియో సాంప్రదాయ వాదులు సంయుక్త దేశాలు లేదా (బ్రిటీష్ వంటివి) ద్వితీయ వాటికన్ మహసభలోని బోధనలను పూర్తిగా తిరస్కరించే ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారు. వారు కతోలికులుగా, క్రైస్తవులుగా ఆధునికమైనదిగా కొట్టిపారేశారు. ఫ్రాన్సిస్ పాపుగారి నేతృత్వంలోనికి పీఠాధిపతుల సమైక్య సమావేశాలు రెండవ వాటికన్ మహసభయొక్క ఆలోచన, విదివిదానాలు, నిర్ణయాలకు ప్రతిస్పందించే స్థితిపై వెలుగునిచ్చాయి. అనేది ఖచ్చితంగా ఒక ముఖ్య విషయం.

## 9.11. సయోధ్య నుండి కలిసి పయనించుటలోనికి మార్పు

క్రొత్త కతోలిక సంఘం యొక్క సాధారణ సమావేశాల సభల కోసం అంచనాలు, పీఠాధిపతుల సమైక్య ఆవిర్భావం ద్వారా పునర్నిర్మించబడ్డాయి. మరోవైపు రోమ్‌లోని పీఠాధిపతుల అంతర్జాతీయ సమైఖ్య సమావేశం నుండి మాత్రమే కాకుండా, ఆస్ట్రేలియాలోని 2020-2021 సర్వ సభ్యమండలి లేదా జర్మనీలో ప్రణాళిక చేస్తున్న సమైక్య ప్రక్రియ వంటి ప్రాంతీయ కార్యక్రమాల నుండి కూడ వచ్చింది. సహవాసము, భాగస్వామ్యము, ప్రేషిత కార్యము ఈ మూడు ఇటీవల సమావేశంలో - ట్రెంట్, ప్రధమ వాటికన్, మహసభ మరియు ద్వితీయ వాటికన్ మహాసభ శ్రీసభ చరిత్రలో మినహాయింపులు, ఎందుకంటే శ్రీసభ సామరస్యానికి సంబంధించిన సంఘటనలు (పీఠాధిపతులతో కలిసి పాపుగారు) శ్రీసభలో జరిగినవి, ఇవి శ్రీసభ ప్రేషితకార్యం పట్ల బహిరంగంగా ప్రతికూలంగా ఉన్నాయి. ట్రెంట్ మహాసభ (1545-1563) ప్రతి మూడు సంవత్సరాలకు ప్రాంతీయ సమావేశాలకు మరియు ప్రతి సంవత్సరం మేత్రాసన సమైఖ్యలను పిలవాలని ఆదేశించింది. అయితే ఇది ఎప్పుడు జరుగలేదు. ప్రథమ వాటికన్ మహాసభ (1869-1870) రోమన్ పాపుగారి అధికారాన్ని మరియు దోష రహితము నిర్వచనాలతో ఉన్నతీకరించింది. ద్వితీయ వాటికన్ మహాసభ (1962-1965) స్థానిక సమావేశాలు మరియు తరచుగా సంభవించు

సమైక్య సమావేశం ఇంటువంటి ప్రకటనలకు తప్పని సరిగా దూరంగా ఉంది.

## 9.12. శ్రీసభ పాలన చరిత్రలో క్రొత్త అధ్యాయం

ఐదువేల మంది కంటే ఎక్కువ మంది పీఠాధిపతులను కలిగి ఉన్న విశ్వ శ్రీసభలో సాధారణ సమావేశాలకు భవిష్యత్తు ఉందా? ద్వితియ వాటికన్ మహాసభలో ఉన్న వారికంటే దాదాపు రెట్టింపు మంది పీఠాధిపతులు ఉన్నారు. రోమ్‌లో తృతీయ వాటికన్ మహాసభ ఉంటుందా? ఫ్రాన్సిస్ పాపుగారి సమైక్య సమావేశం వైపు తిరిగి రావడం విజయవంతమైతే, అది శ్రీసభ పాలన చరిత్రలో క్రొత్త అధ్యాయానికి నాంది అవుతుంది. గత ఐదు శతాబ్దాలలో, స్థానిక లేదా జాతీయ సమైక్య సమావేశాలు జరుగకుండా నిరోధించడానికి సామరస్యత తప్పనిసరిగా అసమకూల సమస్యలో ఉంది. కాని ఇప్పుడు అందరు ఒక్కటే అని, శ్రీసభ ఒక్కటే అనే సామరస్యతను కలిగి ఉన్న విధానాన్ని పునఃర్నిర్మిస్తుంది. దీని అర్థం ద్వితీయ వాటికన్ మహాసభ యొక్క వివరణను మరియు శ్రీసభ యొక్క భవిష్యత్తులో సమావేశల పాత్రను తిరిగి ప్రారంభించడం మరియు ఇది శ్రీసభ తనను తాను పరిపాలించే విధానాన్ని తిరిగి గ్రహించడానికి దారితీస్తుంది.

# 10. తీర్మానాలు

ఫ్రాన్సిస్ పాపుగారి యొక్క ముఖ్యలక్ష్యం శ్రీసభలో మరొక కట్టడాన్ని, నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం కాదు. ఇది మొత్తం శ్రీసభ సువార్త పరిచర్యలో పాల్గొనే వైఖరిని అమర్చడం. సమైక్య ప్రక్రియ సమయం మరియు కృషిని తీసుకుంటుంది. ముఖ్యలక్ష్యం సమర్థతకాదు, ప్రభావవంతం మరియు కలిసి బాగస్వామ్యం అనేది క్రీస్తుశరీరం ఎలా కొనసాగుతుందో ప్రభావితం చేయడానికి క్రీస్తు శరీరంలో పాలుపంచుకున్న సభ్యులకు ఇది ప్రారంభమార్గం. ఇది పవిత్రాత్మ సర్వేశ్వరుని నేతృత్వంలోని, దేవుని ప్రజలను రూపొందించే నిర్మాణ ప్రక్రియ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేత్రాణులతో స్థానిక సమైక్య సమావేశంను అనుసరిస్తున్నాయి. రెండు సంవత్సరాలలో, ఓర్పుతో వినడం మరియు వివేచన తరువాత, పీఠాధిపతుల సమైక్యను పూర్తిచేయడానికి 2024 అక్టోబరులో

మరోసారి రోమ్‌లో (వాటికన్‌లో) సమావేశమవుతారు. ఈ పీఠాధిపతుల సమైక్యలో ప్రక్రియ యొక్క ముఖ్య లక్ష్యం పునరుద్ధరించడం జరుగుతుంది.

- శ్రీసభ ఈ క్రింది వాటిని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా శ్రీసభ మరియు దాని భవిష్యత్తును సమిష్టిగా గుర్తించగలుగుతుంది.
- సాధారణ కతోలికుల విశ్వాసుల భాగస్వామ్యాన్ని పెంచేమార్గాలు.
- నిలకడలేని మరియు కాలం చెల్లిన శ్రీసభ ప్రపంచ శైలులు మరియు సమాధానాలను సంస్కరించడం.
- మిషనరీ సువార్తీకరణపై దృష్టి సారిస్తోంది.
- శ్రీసభలో వెనుకబడివున్న వారికి చేరువవుతుంది.

ఫ్రాన్సిస్ పాపుగారి ప్రకారం పీఠాధిపతుల సమైక్య ఉద్దేశ్యం పత్రాలను రూపొందించడం కాదు, కానీ, కలలను సహకారం చేయడం, ప్రవచనాలు మరియు దర్శనాలను రూపొందించడం, ఆశయాలను వర్ధిల్లడానికి అనుమతించడం, నమ్మకాన్ని ప్రేరేపించడం, గాయాలను కట్టడం, అ సంబంధాలను వ్యతిరేకించడం, ఆశల ఉదయాన్ని మేలుకొల్పడం నేర్చుకోవడం, ఒకరి నుండి ఒకరు ప్రకాశవంతమైన వనరులను సృష్టించుకోవడం అది మనస్సులకు, వెచ్చని హృదయాలను ప్రకాశవంతం చేస్తుంది. మరియు మన చేతులకు బలాన్ని ఇస్తుంది.

దేవుని ప్రజలు మొత్తం, శ్రీసభ ప్రేషిత కార్యం అనుభవంలో పాల్గొనాలి. అయినప్పటికి వివిధ మార్గాల్లో వారి విశ్వాసం (విశ్వాసుల సంఖ్య)తో జ్ఞానస్నాం పొందినవారు, జ్ఞానస్నానం పొందనివారు తమ అంతరతృష్ణలను మరియు దృక్కోణాలను అందజేస్తారు. తద్వారా శ్రీసభ వాటిని స్వీకరించడానికి మరియు దానిని అమలు చేయడానికి వీలుకల్పిస్తుంది. (AG.P).



తెలుగు అనువాదం:
**బ్రదర్ వి. ప్రదీప్ కుమార్**

❋ ❋ ❋ ❋


FOR A SYNODAL CHURCH : COMMUNION, PARTICIPATION
AND MISSION IN TELUGU REGION






**భక్త యోహాను ప్రచురణలు**

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం

రామంతపురం, హైదరాబాదు - 500 013. ఫోన్ : 91-040-29561761, 29561762

e-mail: stjohnshyd2@gmail.com | www.stjohnseminaryhyd.org

Printed at : Jeevan Institute of Printing